అనుదినం... జనస్వరం

www.navatelangana.com

# నవతెలంగాణ

బుధవారం 07-10-2026

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 12 | సంచిక : 278 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50


## భౌతికశాస్త్రంలో ఫ్రాన్సిస్ హాల్జెన్ కు నోబెల్

ఐస్‌క్యూబ్ న్యూట్రినో అబ్జర్వేటరీ ఏర్పాటుకు విశేష కృషి

ఖగోళ మూలాలు కలిగిన అత్యుత్తమ శక్తివంతమైన న్యూట్రినోలను కనుగొన్నందుకు పురస్కారం 3




### ఆ 45 ఎకరాల గుర్తింపునకు

# సర్వే చేయండి

ఆ భూముల్లో తెలంగాణ అమరవీరుల కాలనీ ఏర్పాటు

వెలికట్టలో ఎడ్యుకేషన్ హబ్

మల్లన్నసాగర్ నీరు అక్రమ వినియోగదారులపై చర్యలు : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి, శివారు వెంకటాపురం గ్రామాల పరిధిలో 45 ఎకరాల భూముల ఆచూకీ లభ్యం కానుందున, వాటి గుర్తింపునకు వెంటనే సర్వే నోటిఫికేషన్ విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. 22 -ఏపై శాసనసభలో గత నెల 16వ తేదీన నిర్వహించిన చర్చలో ఆ భూములపై విచారణకు ఆయన ఆదేశించారు. ఆ విచారణ పురోగతిపై ఎంసీఆర్ హెచ్ ఆర్డీ బోధీ పెవిలియన్ లో ముఖ్యమంత్రి మంగళవారం రాత్రి సమీక్ష నిర్వహించారు. సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, భూ అక్రమాలపై విచారణకు వేసిన కమిటీ, ధరణి అక్రమాలపై ఏర్పాటు చేసిన విచారణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విచారణ పురోగతిపై సీఎం కమిటీ సభ్యులను ప్రశ్నించారు. ఎర్రవల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 325లో మొత్తం 388 ఎకరాల భూమి ఉన్నట్లు రికార్డుల్లో 15లో

## రాహుల్ పోరాటానికి వణుకుతున్న కేంద్రం

సర్ రద్దు... సీఈసీ జ్ఞానేశ్ రాజీనామా చేసే వరకు విశ్రమించేది లేదు : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టీకరణ 8

రాహుల్, ప్రియాంక, కేసీ, ఎంపీల అరెస్టులకు తీవ్ర ఖండన

# సేవ్ డెమోక్రసీ

## సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ను తొలగించాలి

మకర్‌ద్వార్ నుంచి నిర్వాచన్ సదన్‌కు ఇండియా బ్లాక్ ఎంపీల భారీ మార్చ్

అడ్డుకున్న ఢిల్లీ పోలీసులు, కేంద్ర బలగాలు

ఎంపీలను ఈడ్చుకెళ్లి అరెస్టులు... తీవ్ర ఉద్రిక్తత

పోలీసుల చర్యల్లో పలువురు ఎంపీలకు గాయాలు






**నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో**

'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి', 'సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలి' అని డిమాండ్ చేస్తూ దేశ రాజధానిలో ప్రతిపక్ష ఎంపీలు భారీ ఆందోళన చేపట్టారు. పార్లమెంట్‌లోని మకర్‌ద్వార్ నుంచి ఎన్నికల కమిషన్ కార్యాలయం 'నిర్వాచన్ సదన్'కు 'ఇండియా బ్లాక్' ఎంపీలు భారీ మార్చ్ చేపట్టారు. 'జ్ఞానేశ్.. ఇట్స్ డన్.. బ్రో.. టైం టు రిజైన్', ''ఓట్ చోర్.. గద్దీ చోడ్'' ప్లకార్డులు చేబూని నినాదాలు హోరెత్తించారు.ఈ మార్చ్‌లో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే, సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యుడు అమ్రారామ్, సీపీఐ(ఎం) లోక్‌సభ పక్షనేత కె. రాధాకృష్ణన్, సీపీఐ(ఎం) రాజ్యసభ పక్షనేత జాన్ బ్రిట్టాస్, ఎంపీలు ఎఎ రహీం, వి. శివదాసన్, ఎస్. వెంకటేశన్, జి. సచ్చిదానందం, సీపీఐ ఎంపీలు పి. సంతోష్‌కుమార్, పి.పి. సునీర్, ఎస్పీ నేత అఖిలేశ్ యాదవ్, టీఎంసీనేత అభిషేక్ బెనర్జీ, ఎన్‌సీపీ ఎంపీ సుప్రియా సూలే, ఎంపీ ప్రియాంక గాంధీ తదితరులు పాల్గొన్నారు. మకర్‌ద్వార్ నుంచి ప్రారంభమైన మార్చ్ ఆకాశవాణి భవన్ సమీపంలోకి రాగానే 8లో



### 13.30 కోట్ల ఓట్లను

## పునరుద్ధరించాలి

సీఈసీ రాజీనామా చేయాలి : వామపక్షాలు, కాంగ్రెస్, టీజేఎస్, ఎస్పీ, ఆర్జేడీ డిమాండ్

కలెక్టరేట్ల ఎదుట నిరసన ర్యాలీలు.. ధర్నాలు

8న లోక్‌భవన్ ముట్టడి 8

నవంబర్ 1న 'చలో ఢిల్లీ'కి పిలుపు



## సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఆపరేశ్ కుమార్

బాధ్యతల స్వీకరణ

**న్యూఢిల్లీ :** సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ ఆపరేశ్ కుమార్ సింగ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న ఆయన చేత సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేయించారు. సుప్రీంకోర్టులో సీజేఐతో కలిపి మొత్తం మంజూరైన జడ్జీ పోస్టుల సంఖ్య 38 కాగా, తాజా నియామకాలతో ఈ సంఖ్య 37కి చేరింది.

## దిగజారిన ట్రంప్ రేటింగ్

రిపబ్లికన్ పార్టీకి దూరమవుతున్న హిస్పానిక్‌లు

పెరుగుతున్న జీవనవ్యయంపై అమెరికన్ల ఆగ్రహం

రాయిటర్స్/ఇప్సోస్ తాజా సర్వే వెల్లడి

వివరాలు 3లో



## విద్యుత్ చార్జీలు పెంచొద్దు

రూ.5,420 కోట్ల ట్రూఅప్ చార్జీలను ప్రభుత్వమే భరించాలి

లేదంటే మరో ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడతాం

సీపీఐ(ఎం), సీపీఐ కలిసి రావాలి : మాజీమంత్రి హరీశ్‌రావు



**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం బేషరతుగా ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి టి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. దసరా, దీపావళి పండగల వేళ ప్రజలకు శుభవార్తచెప్పాల్సిన ప్రభుత్వం, విద్యుత్ బిల్లులు పెంచి, భారాలు మోపి పిడుగు వేయొద్దని కోరారు. కరెంటు బిల్లులను పెంచితే మరో ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. చంద్రబాబు హయాంలో పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం), సీపీఐ ఉద్యమించాయని గుర్తు చేశారు. ఇప్పుడు రేవంత్‌రెడ్డి కూడా చంద్రబాబు తరహాలోనే విద్యుత్ చార్జీలను పెంచే ఆలోచన చేస్తున్నారనీ, దానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ చేపట్టే ఉద్యమంలో సీపీఐ(ఎం), సీపీఐ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు.మంగళవారం హైరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో 15లో



8 వేల మెగావాట్ల విద్యుత్

## అదనపు భారం

అయినా కోతలేవ్.. : డిప్యూటీ సీఎం భట్టి

పులిచింతలలో 70శాతం తగ్గిన ఉత్పత్తి : భారీ నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

వివరాలు 15లో

### కరువు పరిస్థితులపై

## నివేదిక ఇవ్వండి

320 మండలాల్లో ఎల్‌నినో ఎఫెక్ట్

12 ప్రామాణికాలతో మండలాల గుర్తింపు : రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



**నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి- హైదరాబాద్**

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో ఏర్పడిన కరువు పరిస్థితులపై సమగ్ర నివేదికను వెంటనే సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖపై మంగళ వారం డా.బీ.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో 15లో




### రూ.10 వేల కోట్లతో

## ఎస్ఎంఈ గ్రోత్ ఫండ్

కేంద్ర క్యాబినెట్ ఆమోదం

రవాణా, లాజిస్టిక్స్ కోసం సమగ్ర ప్రాధికార సంస్థ ఏర్పాటు

వివరాలు 3లో



### నైజీరియాలోకూలిన

## మిలిటరీ విమానం

ప్రమాదంలో 32 మంది మృతి

ఒండో రాష్ట్రంలో ప్రమాదం

వివరాలు 3లో






# ముంచుకొస్తున్న కరెంటు కష్టాలు

## పడిపోతున్న జల, పవన విద్యుదుత్పత్తి...మెయింటెనెన్స్‌లో బొగ్గు ప్లాంట్లు

**న్యూఢిల్లీ :** దేశంలోని పలు రాష్ట్రాలలో విద్యుత్ సంక్షోభం రోజురోజుకూ తీవ్రమవుతోంది. బగ్గు ఆధారిత విద్యుదుత్పత్తి పెరిగినప్పటికీ జల విద్యుత్ ఉత్పత్తి పడిపోవడం, మెయింటెనెన్స్ పనుల కారణంగా కొన్ని ప్లాంట్ల నుంచి సరఫరాలు తగ్గడంతో అనేక రాష్ట్రాలలో కరెంటు కోతలు...ముఖ్యంగా రాత్రి సమయంలో అధికమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాలు కేంద్రం నుంచి అదనపు విద్యుత్ కేటాయింపులు కోరుతున్నాయి. పునరుద్పాదక ఇంధన రంగంలో అగ్రగామిగా ఉన్న రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీలు కేంద్రం నుంచి అదనపు విద్యుత్ సరఫరాను కోరుతున్నాయని కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు తెలిపారు.

**విద్యుత్ కొరతకు కారణాలివే**

పగటిపూట డిమాండ్‌లో అధిక భాగాన్ని సౌర విద్యుత్ తీర్చగలదు. కానీ బ్యాటరీ నిల్వలు చాలినంతగా లేకపోవడంతో అదనపు సౌర విద్యుత్‌ను సాయంత్రం, రాత్రి సమయాల అవసరాలకు మళ్లించడం కష్టమవుతోంది. అదే సమయంలో జల విద్యుత్ ఉత్పత్తి బలహీనపడడంతో ఒత్తిడి మరింత పెరిగింది. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గిపోవడంతో గత సంవత్సరంతో పోలిస్తే సెప్టెంబరులో జల విద్యుదుత్పత్తి 30 శాతం 15లో

గంటల తరబడి కోతలు.. పరిశ్రమల నుంచి పెరుగుతున్న డిమాండ్

అదనపు సరఫరాల కోసం కేంద్రం వైపు చూస్తున్న రాష్ట్రాలు



### రాష్ట్రాల డిమాండ్‌ను తీర్చేదెలా ?

బొగ్గు, జల విద్యుత్ ప్లాంట్ల నుంచి కేంద్రానికి సుమారు 14-15 గిగావాట్ల విద్యుత్ అందుబాటులో ఉంటుంది. దీనిని విద్యుత్ కొరత ఏర్పడిన సమయంలో రాష్ట్రాలకు కేంద్రం కేటాయిస్తుంది. అయితే జల విద్యుదుత్పత్తి పడిపోవడంతో కేంద్రం వద్ద అవసరమైన మేరకు విద్యుత్ అందుబాటులో లేదు. సెప్టెంబరులో పంజాబ్ లోని కొన్ని ప్రాంతాలలో రోజుకు 14 గంటల వరకూ విద్యుత్ కోత విధించారు. దీంతో కేంద్రం ఇప్పటికే ఆ రాష్ట్రానికి అదనపు విద్యుత్‌ను కేటాయించాల్సి వచ్చింది. మన దేశంలో పునరుద్పాదక ఇంధన సామర్థ్యం వేగంగా విస్తరిస్తున్నప్పటికీ రాత్రి సమయంలో ఎదురవుతున్న అధిక విద్యుత్ డిమాండ్‌ను తీర్చడం కష్టమవుతోంది. దీంతో రాష్ట్రాల డిమాండ్లను ఎలా తీర్చాలో అర్థం కాక కేంద్రం తల పట్టుకుంటోంది.

నవతెలంగాణ పై స్పందన

ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు.

నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది.

ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పత్రికపై మీ అభిప్రాయాలను 9490099916కు తెలియచేయవచ్చు.

- మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి.
- ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికి కృతజ్ఞతలు.

మీ అభిప్రాయాలు ✓ సూచనలు ✓ విమర్శలు ✓ సలహాలు

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్: స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నం. 21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ 20


## బంగారం - వెండి ధరలు

06-10-2026

**బంగారం**

| | | |
|---|---|---|
| 24 క్యారెట్లు (10 గ్రాములు) | ₹1,50,220 | ↑ ₹1,040 పెరుగుదల |
| 22 క్యారెట్లు (10 గ్రాములు) | ₹1,37,700 | ↑ ₹950 పెరుగుదల |

**వెండి**

| | | |
|---|---|---|
| 10 గ్రాములు | ₹2,450 | మార్పులేదు |
| 1000 గ్రాములు | ₹2,45,000 | మార్పులేదు |

## హైదరాబాద్‌లో కోడి గుడ్ల ధరలు..

| | |
|---|---|
| ఒక్క గుడ్డు ధర | రూ.5.85 |
| ట్రే ధర | రూ.175 |

# అవినీతిని ప్రశ్నించినందుకే క్రిశాంక్ అక్రమ అరెస్టు

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎనుముల కుటుంబ అవినీతిని ఆధారాలతో ప్రశ్నించినందుకే బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌ను అక్రమంగా అరెస్ట్ చేయించారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. ఈ మేరకు మంగళవారం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లక్ష్యంగా స్పందించారు. దేశానికి ప్రధాని కావాలనుకుంటున్న రాహుల్ గాంధీ ఒక పిరికివాడిలా, నిరంకుశంగా, అప్రజాస్వామికంగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. ఢిల్లీలో రాజ్యాంగం గురించి ఉపన్యాసాలు దంచుతూ తెలంగాణలో రేవంత్ రెడ్డి ద్వారా అరాచక పాలన సాగిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బరితెగించి పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తోందని తెలిపారు. గల్లీలో తిరుగుతూ 'ఓటు చోరీ' అని అరిచే రాహుల్ తెలంగాణలోనే అతిపెద్ద ఓట్ల దొంగ, ఓటుకు నోటు సూత్రధారికే ముఖ్యమంత్రి కుర్చీ కట్టబెట్టారని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ ఎవరిపై పడితే వారిపై నిరాధార ఆరోపణలు చేయొచ్చు కానీ, ఆధారాలతో ప్రశ్నిస్తే క్రిశాంక్‌ను జైలుకు పంపుతారా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా రేవంత్‌ను అదుపులో పెట్టుకో రాహుల్ అని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడం ఇకనైనా ఆపాలని కోరారు.



**కానిస్టేబుల్ శంకర్ వైద్య ఖర్చులు నేనే భరిస్తా : కేటీఆర్**

విధి నిర్వహణలో బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై కిమ్స్ సికింద్రాబాద్‌లో చికిత్స పొందుతున్న మెదక్ టౌన్ కానిస్టేబుల్ దేవసోత్ శంకర్ కుటుంబానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా నిలిచారు. శంకర్ వైద్యానికి అయ్యే ఖర్చు మొత్తం తానే భరిస్తానని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు కేటీఆర్ తెలిపారు. ఈ విషయాన్ని శంకర్ కుటుంబ సభ్యులకు తెలియజేయాలని ఆయన మంగళవారం కోరారు. శంకర్ పూర్తిగా కోలుకునే వరకు కుటుంబానికి అండగా ఉంటామని కేటీఆర్ భరోసా ఇచ్చారు. శంకర్ ఆరోగ్య పరిస్థితి, ఆయన కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందుల గురించి తెలుసుకున్న కేటీఆర్ మానవతా దృక్పథంతో స్పందించారు. శంకర్ కుటుంబ సభ్యులు ఇప్పటికే వైద్య ఖర్చుల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బంధువులు, స్నేహితులు, సహచర పోలీసులు కలిసి ఇప్పటివరకు సుమారు రూ.1.5 లక్షలు సమకూర్చి ఆపరేషన్ చేయించారు. ప్రస్తుతం ఐసీయూలో శంకర్ చికిత్స పొందుతున్నారు. మరోసారి భారీగా వైద్య ఖర్చులు అవసరం కావడంతో సహచర పోలీసులు ఒక్కొక్కరు తమకు తోచినంత సాయం చేస్తున్నారు. శంకర్ కుటుంబాన్ని పరామర్శించిన సందర్భంగా వారి దయనీయ పరిస్థితిని చూసి బీఆర్ఎస్ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన శంకర్ విధి నిర్వహణలోనే తీవ్ర అనారోగ్యానికి గురైనా, అత్యవసర సమయంలో ఈహెచ్ఎస్ ద్వారా తక్షణ వైద్య సహాయం అందకపోవడంపై కుటుంబ సభ్యులు బాధపడ్డారు. కేటీఆర్ స్పందనపై ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల శాంతి భద్రతల కోసం రోజుకు గంటల తరబడి విధులు నిర్వహించే పోలీసులకు అత్యవసర సమయంలో కూడా వైద్య భద్రత లేకపోవడం ప్రభుత్వ వైఫల్యమని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు. ఈహెచ్ఎస్ కింద చికిత్స విషయంలో ఆస్పత్రులు, ప్రభుత్వం మధ్య నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.


తెలంగాణ ప్రభుత్వము

GHMC గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

నిట్ నెంబర్: NIT No.37/EE/Cir-36/KZ/GHMC/2026-27, తేదీ: 06-10-2026

పని పేరు : 4 సివిల్ పనులు. మొత్తం అంచనా వ్యయం: రూ.175.70 లక్షలు. బిడ్‌ల ప్రారంభ తేదీ/ చివరి తేదీ & సమయం: పనులు ప్రారంభం: 06/10/2026 సాయంత్రం 4.00 గంటల నుండి. ముగింపు: 09/10/2026 సాయంత్రం 4.00 గంటల వరకు. అధికారి పేరు & చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-36, కె.జెడ్ (ఖైరతాబాద్ జోన్), జిహెచ్ఎంసి, ఖైరతాబాద్. ఫోన్ నంబర్: 9989930414. ఇతర పూర్తి వివరాల కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ చూడవచ్చు: telangana.gov.in కమిషనర్, జిహెచ్ఎంసి.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

DIPR R.O.No.11373-PP/CL/ADVT/2026-27, Dt: 06.10.2026 సర్కిల్-36, (కెజెడ్) జిహెచ్ఎంసి



GOVERNMENT OF TELANGANA
LABOUR DEPARTMENT
O/o the Commissioner of Labour, Telangana, Hyderabad
Website: www.labour.telangana.gov.in

TENDER NOTICE

Notice No. F2/427104/2026 Date: 06-10-2026

Sealed tenders are invited for the supply of food/refreshments (veg/non-veg) to the VIP and VVIP guests of the Telangana Global Summit 2026, proposed to be held in December 2026.

The participants are expected to possess: 1. Latest S & E Renewal certificate of Registration, 2. Valid FSSAI License, 3. GST registration, 4. PAN, 5. Past experience of catering to more than 5,000 delegates, especially at Government functions or events. The bidder shall also provide 50 trained ushers/hosts for the event. The tender box is available on the 2nd floor, O/o the Commissioner of Labour, Telangana, Hyderabad.

**Submission of tenders:** 07-10-2026 to 12-10-2026

**Last date and time for submission:** 12-10-2026, by 5:00 PM

**Opening of tenders:** 13-10-2026, at 11:30 AM

For further details and tender forms, please visit the department website: www.labour.telangana.gov.in

Sd/-
Commissioner of Labour
Telangana, Hyderabad


# మూడు వారాల్లో పెన్షన్ బకాయిలు చెల్లించాలి

**నిమ్స్ డైరెక్టర్‌కు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఆదేశం**

**లేదంటే స్వయంగా కమిషన్‌కు హాజరు కావాలి**

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రి అనస్థీషియాలజీ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ మంత శ్రీనివాస్ కు మూడు నెల్లో పెన్షన్ ప్రయోజనాలు చెల్లించాలని నిమ్స్ డైరెక్టర్‌ను తెలంగాణ మానవ హక్కుల కమిషన్ ఆదేశించింది. డాక్టర్ శ్రీనివాస్ 2014 నవంబర్ 13న స్వచ్ఛంద పదవీ విరమణ పొందారు. 12 సంవత్సరాలుగా ప్రయోజనాలను 12 సంవత్సరాలుగా చెల్లించకపోవడంపై హెచ్ఆర్సీ చైర్ పర్సన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ అధ్యక్షతన కమిషన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. పెన్షన్ ప్రయోజనాలను విడుదల చేయాలని ప్రభుత్వం 2023 లో ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఇప్పటి వరకు ఆయనకు రావాల్సిన పెన్షన్ ప్రయోజనాలు చెల్లించలేదని కమిషన్ గమనించింది. పెన్షన్ అనేది ఉద్యోగి తన సేవల ద్వారా సంపాదించుకున్న విలువైన హక్కు అని గుర్తు చేసింది. వృద్ధాప్యంలో ఆర్థిక భద్రతతో పాటు గౌరవప్రదమైన జీవితం గడపడానికి అది అవసరమని కమిషన్ పేర్కొంది.

ఇంత సుదీర్ఘకాలం పెన్షన్ ప్రయోజనాలను పెండింగ్‌లో ఉంచడంపై నిమ్స్ అధికారుల నిర్లక్ష్య వైఖరిని కమిషన్ తీవ్రంగా తప్పుబట్టింది. డాక్టర్ శ్రీనివాస్‌కు చెల్లించాల్సిన మొత్తం పెన్షన్ ప్రయోజనాలను మూడు వారాల్లోగా విడుదల చేసేలా నిమ్స్ డైరెక్టర్ వ్యక్తిగతంగా ఈ విషయాన్ని పర్యవేక్షించాలని తెలిపింది. అలాగే చర్యల నివేదికను కమిషన్‌కు సమర్పించాలని ఆదేశించింది. నిర్దేశించిన గడువులోగా చర్యలు తీసుకోకపోతే నిమ్స్ డైరెక్టర్ స్వయంగా కమిషన్ ఎదుట హాజరు కావాల్సి ఉంటుందని హెచ్చరించింది. అంతేకాకుండా, ఆదేశాల అమలులో వైఫల్యానికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఈ కేసును నవంబర్ 2న అమలు నివేదిక కోసం విచారణకు వాయిదా వేసింది.


IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISRICT AT: MAHESHWARAM
OS.No. 154 Of 2026

Between:
Bakaram Sushma and others ...Plaintiffs
AND
Tahasildar, Maheshwaram and another ...Defendants

SUMMONS/NOTICE

To
All Concerned

That in this case, the plaintiffs herein. 1.Bakaram Sushma, 2. Bakaram Rithvik Reddy, 3.Bakaram Avyukth Reddy, and 4. Bakaram Padma vathi being wife, children and mother filed the suit to declare that the plaintiffs are the legal heirs of deceased Bakaram Vishnuvardhan Reddy, s/o Bakaram Buchi Reddy, r/o Imamaguda, Maheshwaram, R.R.Dist who died intestate on 01-04-2026. Please take notice that the above case is posted on 27-10-2026. If any person's interested to contest the case, he/she/they may appear by person's or through his/her/their advocate on the said dey at 10:30 AM before the Hon'ble Court, if fails to appear the case will be decided as per law.

// BY ORDER OF THE COURT//
D.AMARENDER REDDY
J.RAMESH & K.RAMESH
Advocates
17-1-382-R-96-B, RTC OFFICERS COLONY. CHAMPAPET, HYDERABAD-79,Cell.9246580655


## 'తప్పుడు శస్త్రచికిత్స పై నివేదిక ఇవ్వాలి'

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సిరిసిల్లకు చెందిన కొమ్ము వెంకమ్మకు ఎడమ కంటికి బదులుగా కుడి కంటికి శస్త్రచికిత్స చేసినట్లు వచ్చిన వార్తా కథనంపై తెలంగాణ మానవ హక్కుల కమిషన్ (టీజీహెచ్ఆర్సీ) సుమోటోగా స్వీకరించింది. ఈ ఆరోపణలు నిజమైతే, వైద్య నిర్లక్ష్యం, రోగి భద్రత, శస్త్రచికిత్సకు సంబంధించి పొందిన సమ్మతి వంటి అంశాలపై తీవ్రమైన ఆందోళనలు తలెత్తుతున్నాయని కమిషన్ పేర్కొంది.

# ప్రజా సమస్యలను గాలికొదిలేసి దోచుకున్న ఆస్తులపై చర్చలా?

**కాంగ్రెస్, బీజేపీపై ఏలేటి ఆగ్రహం**

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



ప్రజా సమస్యలను గాలికొదిలేసి.. ఎవరు ఎంత దోచుకున్నారో అనే అంశాలపై చర్చలా? అంటూ బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి కేటీఆర్ ఆస్తుల చిట్టా... కేటీఆర్ వర్గం సీఎం రేవంత్ కుటుంబ ఆస్తుల చిట్టా బయటపెట్టారని, వాళ్ళు బయటపెట్టింది కేవలం ఒక శాతం దోపిడీ మాత్రమేనన్నారు. దోపిడీ బాగోతం బయటపడుతుందనే భయంతోనే 'ఫొరెన్సిక్ ఆడిట్ రిపోర్ట్'ను కాంగ్రెస్ ప్రభుత్వం తొక్కిపెట్టిందని ఆరోపించారు.

అన్యాక్రాంతమైన లక్షల ఎకరాల భూములపై తక్షణమే సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న ల్యాండ్ హీస్ట్ పై తమ వద్ద 200 కేస్ స్టడీస్ ఉన్నాయని తెలిపారు. దీనిపై ఈ నెల 10న బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఆధారాలతో సహా కాంగ్రెస్, బీఆర్ఎస్ బండారం బద్దలు కొడతామని హెచ్చరించారు. కథలుగా చెప్పుకునేలా గత బీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వాల అవినీతి బాగోతం సాగిందని విమర్శించారు. ధరణిపై చేపట్టిన ఫొరెన్సిక్ ఆడిట్ రిపోర్టును కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఎందుకు తొక్కిపెట్టిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. లక్షల కోట్ల రూపాయల భూకుంభకోణాల పూర్తి నిజాలు వెలుగులోకి రావాలంటే తక్షణమే ఫొరెన్సిక్ ఆడిట్ రిపోర్టును అసెంబ్లీలో ప్రవేశపెట్టి, ప్రజాబాహుళ్యంలో ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు. 22A, ధరణి, భూభారతి ద్వారా లక్షల కోట్ల రూపాయలు ఎలా కొల్లగొట్టారో ప్రజలకు కండ్లకు కట్టినట్లు చూపిస్తామని, అదే వేదికగా ఈ భూదోపిడీపై బీజేపీ చేపట్టబోయే భవిష్యత్ ప్రజా పోరాట కార్యాచరణను కూడా వెల్లడిస్తామని ఆయన స్పష్టం చేశారు.


తెలంగాణ ప్రభుత్వము

మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్

కార్యనిర్వాహక ఇంజనీర్(ఎం), ఎంఎంసి (హెచ్‌క్యూ) కార్యాలయం, తార్నాక పాండా కాంప్లెక్స్, హైదరాబాద్. ఈ-మెయిల్ : eem.mmchq@gmail.com

కోటేషన్ ప్రకటన

కోటేషన్ ప్రకటన సంఖ్య : ఎసిఐ ఇఇ నం. 18/ఇఇ/ఎంఎంసి(హెచ్‌క్యూ)/2026-27, తేదీ: 06-10-2026

| క్ర.సం. | వివరణ | కావలసిన కొటేషన్ |
|---|---|---|
| 1 | [illegible] | రేటు/ ఒక్కొక్కదానికి |
| 2 | [illegible] | రేటు/ ఒక్కొక్కదానికి |
| 3 | [illegible] | రేటు/ ఒక్కొక్కదానికి |

నిబంధనలు:

1. [illegible]
2. ఎటువంటి కారణం తెలపకుండానే కొటేషన్లను రద్దు చేసే హక్కు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎం) ఎంఎంసి(హెచ్‌క్యూ) కి ఉంది.

సంబంధిత అధికారి చిరునామా: శ్రీ కె. రమేష్ బాబు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఎం), ఎంఎంసి(హెచ్‌క్యూ), తార్నాక, హైదరాబాద్.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఎం) కొరకు మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ (హెచ్‌క్యూ), తార్నాక.

DIPR R.O.No.11341-PP/CL/ADVT/2026-27, Dt: 06.10.2026



గౌవరనీయులైన రుణ వసూలు ట్రిబ్యునల్-II సమక్షంలో
1వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్

O.A. No.694/2026

ఇరువురి మధ్య:
మెసర్స్ ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, అధీకృత అధికారి వారి ద్వారా రిప్రెజెంట్ చేయబడుతున్నారు. ....అప్లికంట్
మరియు
మెసర్స్ సోల్మెడ్ లైఫ్‌సైన్సెస్ ప్రయివేట్ లిమిటెడ్ ....డిఫెండంట్

టు,
(డి1) మెసర్స్ సోల్మెడ్ లైఫ్‌సైన్సెస్ ప్రయివేట్ లిమిటెడ్, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న డైరెక్టర్లు: శ్రీ వినయ్ బాబు పత్తి& శ్రీమతి పద్మజ పత్తి మలేషియన్ టౌన్‌షిప్ రెయిన్, ట్రీ పార్క్, బ్లాక్ నెం.3, ఫ్లాట్ నెం.204, కూకట్‌పల్లి, ఫోరమ్‌మాల్ 5 దగ్గర, హైదరాబాద్-500 072.

పేపర్‌లో ప్రచురణ ద్వారా జారీ చేయబడిన సమ్మన్లు

దయచేసి తమరికి తెలియజేయునది ఏమనగా అప్లికంట్ వారి ద్వారా తమరి నుంచి అనగా డిఫెండంట్ నుంచి తేది:06-06-2026 నాటికి రావాల్సిన బకాయి మొత్తం **రూ.22,58,142.90 పై. (రూపాయలు ఇరవై రెండు లక్షల యాభై ఎనిమిది వేల ఒక వంద నలభై రెండు మరియు తొంభై పైసలు మాత్రమే)** రాబట్టుకోవాలనే ఉద్దేశంతో అప్లికంట్ దాఖలు చేసిన పైన పేర్కొన్న ఓ.ఏ. కు సంబంధించి సమ్మన్లు స్వీకరించండి. గౌరవ ట్రిబ్యునల్ వారు తమరికి పత్రికలో ప్రచురణ ద్వారా సమ్మన్లు జారీ చేయడమైనది మరియు కేసుకు సంబంధించిన విచారణను తేది:03-11-2026కు వాయిదా వేయడమైనది.

సదరు యాక్ట్‌లోని సెక్షన్ 19 సబ్ సెక్షన్ 4 ప్రకారం తమరు, ప్రతివాదులకు దిగువ నిర్దేశాలు జారీ చేయడమైనది.

1) సమ్మన్ల యొక్క సర్వీస్ చేయబడిన తేదీ నుంచి ముప్పై రోజుల్లోపు ఓఏలో కోరబడిన ఊరటను ఎందుకు మంజూరు చేయకూడదో కారణం తెలియజేయాల్సి ఉంటుంది.
2) ఆస్తుల యొక్క పూర్తి వివరాలు తెలియజేయాల్సి ఉంటుంది లేదా పైన పేర్కొన్న ఆస్తులు కాకుండా ఇతర ఆస్తుల వివరాలు కచ్చితంగా తెలియజేయాలి, ఈక్రమంలో ఒరిజినల్ అప్లికేషన్‌లో క్రమ సంఖ్య 3ఎ వద్ద అప్లికంట్ తెలియజేయాల్సి ఉంటుంది.
3) ఇందుమూలంగా తమరికి తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ ఆస్తుల పట్ల వ్యవహారాలు చేపట్టడం లేదా అప్లికేషన్ ఇతర పెండింగ్ కేసులు ఉన్నట్టయితే మరియు ఒరిజినల్ అప్లికేషన్‌లోని క్రమ సంఖ్య 3ఎ ప్రకారం తెలియజేయబడిన ఆస్తులకు సంబంధించి తెలియజేయాల్సి ఉంటుంది.
4) పెండింగ్ దశలో ఉన్న కేసుల విచారణ మరియు అప్లికేషన్ యొక్క డిస్‌పోజల్ సెక్యూర్డ్ ఆస్తుల యొక్క అటాచ్‌మెంట్స్ ఉన్నట్టయితే వీటి నుంచి దూరంగా ఉండాల్సి ఉంటుంది.
5) [illegible]

రిజిస్ట్రార్, ఋణ వసూలు ట్రిబ్యునల్-2, 1వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్



భౌతికంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank — బ్రాంచి ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంకు లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హొసూరు మెయిను రోడ్డు, బెంగళూరు-560068.

ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, ది సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్& ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండు నోటీసులు జారీచేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

ఆ విధంగా రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింది సంతకందారు ఇందు దిగువ పేర్కొన్న తేదీలలో స్వాధీనంచేసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కు చెల్లించుటకులోబడి ఉంటుంది.

| క్ర.సం. | రుణగ్రహీత పేరు/ రుణ ఖాతా నంబరు | ఆస్తి వివరణ/ భౌతిక స్వాధీనతా తేది | డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులోని మొత్తాలు (రూ) | బ్రాంచి పేరు |
|---|---|---|---|---|
| 1. | సతీష్ కుమార్ రావి / రావి సురేశ్/ LBHYD00005161212 | (రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లు) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కాప్రా సర్కిల్ & మండలం పరిధుల్లో కాప్రా గ్రామం, శివసాయి ఎంక్లేవ్, బ్లాక్ నం.1 వద్దగల 2700చ.అ.ల నిర్మాణ ఏరియాతో సర్వే నం.657 లో 14 ఎకరాల 19 గుంటల విస్తీర్ణపు ల్యాండ్ యొక్క మొత్తం భాగంతో ఈ సదరు ప్లాట్లు. 202.5చ.గ.లు లేదా 169.29చ.మీ.ల విస్తీర్ణంతో ప్లాట్ నం.లు 98పార్ట్ & 97పార్ట్ పై నివాసిత అసంపూర్తి డ్యూప్లెక్స్ ఇల్లు మొత్తం. మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.97 పార్ట్, దక్షిణం: ప్లాట్ నం.98 పార్ట్, తూర్పు: 30'0" వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నం.లు 89 & 90 / భౌతిక స్వాధీనతా తేది: 03.10.2026. | 21/04/2026 Rs. 65,37,837.62/- | హైదరాబాద్ |

పై పేర్కొన్న రుణగ్రహీతలు/ హామీదారు, ఇందుమూలంగా మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా ఇందుమూలంగా, 30 రోజుల ప్రకటన ఇవ్వబడుచున్నది, లేనిచో తాకట్టుపెట్టిన ఆస్తులను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8&9 క్రింది నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 30 రోజులు ముగిసిన తరువాత విక్రయించబడుతుంది.

తేది: అక్టోబర్ 07, 2026
ప్రదేశం: మంచిర్యాల / హైదరాబాద్

సం/- అధీకృత అధికారి,
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున.



భౌతిక స్వాధీనతా ప్రకటన

ICICI Bank — బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హొసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ఏదైతే, దిగువ సంతకందారుడు ICICI బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరపదలచిన వారు ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

| క్ర.సం. | రుణగ్రహీత(లు) యొక్క పేరు/ లోన్ అకౌంట్ నెంబర్ | ఆస్తి వివరణ/ భౌతిక స్వాధీనతా తేది | డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ. | బ్రాంచ్ పేరు |
|---|---|---|---|---|
| 1. | కరకాయల దీపక్/ కరకాయల పద్మావతి/ LBVPM00005375085 | తూర్పు గోదావరి జిల్లా, శ్రీ కడియం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, రాజమండ్రి రూరల్ మండలం, ధవళేశ్వరం గ్రామ పంచాయతీ, ధవళేశ్వరం గ్రామం; రిజిస్ట్రేషన్ నం. 84/1 (పాత 9వ బ్లాక్, ప్రస్తుతం 17వ బ్లాక్) లోని 117 చదరపు గజాల స్థలంలో నేను నిర్మించిన డాబా ఇల్లు (భవనం) - ఇంటి నం. 2-238/1, అసెస్‌మెంట్ నం. 556. ఈ ఇంటితో కూడిన స్థలం యొక్క సరిహద్దులు: తూర్పున 27 అడుగులు - కొరడ సూర్యారావు గారి ఇల్లు; దక్షిణాన 39 అడుగులు - సుంకర బుల్లెమ్మ గారి స్థలం; పడమరన 27 అడుగులు - సుంకర బుల్లెమ్మ మరియు పిన్నింటి సాంబశివరావు గారి ఇల్లు; ఉత్తరాన 39 అడుగులు - దారి (లేన్). ఈ సరిహద్దుల మధ్య ఉన్న 117 చదరపు గజాల లేదా 97.82 చదరపు మీటర్ల స్థలంలో (డాబా ఇల్లు) భవనం ఉంది. భౌతిక స్వాధీనం తేదీ: 03-10-2026. | 28.08.2024 Rs. 44,95,622.40/- | విశాఖపట్నం |

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్టయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులను విక్రయించబడును.

తేది: 07 అక్టోబర్, 2026
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు



భౌతికంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank — బ్రాంచి ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంకు లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హొసూరు మెయిను రోడ్డు, బెంగళూరు-560068.

ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, ది సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్& ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండు నోటీసులు జారీచేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

ఆ విధంగా రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింది సంతకందారు ఇందు దిగువ పేర్కొన్న తేదీలలో స్వాధీనంచేసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కు చెల్లించుటకులోబడి ఉంటుంది.

| క్ర.సం. | రుణగ్రహీత పేరు/ రుణ ఖాతా నంబరు | ఆస్తి వివరణ/ భౌతిక స్వాధీనతా | డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్‌నోటీసులోని మొత్తాలు (రూ) | బ్రాంచి పేరు |
|---|---|---|---|---|
| 1. | పద్మ ప్రియ ఎంటర్‌ప్రైజెస్, వెంపటి వెంకట రెడ్డి, వి. రాధ, ప్రతినిధియైన దీని పార్టనర్స్ వెంపటి వెంకట రెడ్డి, వి. రాధ, నం.4/133/30/4, కురుమ నగర్, ఫీర్జాదిగూడ, హైదరాబాద్-500039 / 132005002978 | (రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లు) ఆస్తి-1: ఎస్ఆర్ఓ ఉప్పల్ పరిధిలో రంగారెడ్డి జిల్లా, ఉప్పల్ మండలం& మున్సిపాలిటీ, ఉప్పల్ భగాయత్ గ్రామం, శాంతినగర్ దగ్గరలోగల సర్వే నం.221 లో 208.66చ.గ.ల విస్తీర్ణంతో ప్లాట్ నం.3 పై ఇంటి నం.3-133/30/3 తో కవరైన ఆస్తి మొత్తం. మరియు సరిహద్దులు: ఉత్తరం: సర్వే నం.221 లో ల్యాండ్, దక్షిణం: 24 వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నం.2, పడమర: ప్లాట్ నం.4. ఆస్తి-2: ఎస్ఆర్ఓ ఉప్పల్ పరిధిలో రంగారెడ్డి జిల్లా, ఉప్పల్ మండలం& మున్సిపాలిటీ, ఉప్పల్ భగాయత్ గ్రామం, శాంతినగర్ దగ్గరలోగల సర్వే నం.221 లో 978.35చ.గ.లు లేదా 817.90చ.మీ.ల విస్తీర్ణంతో ప్లాట్ నం.4 పై ఇంటి నం.3-133/30/4 తో కవరైన ఆస్తి మొత్తం. మరియు సరిహద్దులు: ఉత్తరం: సర్వే నం.221 లో ల్యాండ్ & 24' వెడల్పు రోడ్డు, దక్షిణం: సర్వే నం.221 లో ల్యాండ్, తూర్పు: ప్లాట్ నం.3, పడమర: ప్లాట్ నం.5. భౌతిక స్వాధీనతా తేది: 01 అక్టోబర్ 2026. | July 06, 2024 Rs. 3,26,96,996.00/- | హైదరాబాద్ |

పై పేర్కొన్న రుణగ్రహీతలు/ హామీదారు, ఇందుమూలంగా మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా ఇందుమూలంగా, 30 రోజుల ప్రకటన ఇవ్వబడుచున్నది, లేనిచో తాకట్టుపెట్టిన ఆస్తులను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8&9 క్రింది నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 30 రోజులు ముగిసిన తరువాత విక్రయించబడుతుంది.

తేది: అక్టోబర్ 07, 2026
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి,
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున.



Home First Finance Company India Limited
CIN: L65990MH2010PLC20703 Website:homefirstindia.com
Ph: 18003008425 Email ID:loanfirst@homefirstindia.com

POSSESSION NOTICE

రెఫరెన్స్: ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 యొక్క సబ్-రూల్ (1) క్రింద స్వాధీనతా ప్రకటన

**ఏదైతే,** క్రింది సంతకందారు **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం నం.54 ఆఫ్ 2002) క్రింద దిగువ ఇవ్వబడిన దాని సదరు తేదీలలో జారీచేయబడిన డిమాండ్ నోటీసు అనుసరించి మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, మీరు రుణగ్రహీతలను సదరు నోటీసులు స్వీకరించిన తేది నుండి 60 రోజుల్లోగా బకాయి మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. మీరు రుణగ్రహీత అందరు, నిర్ణీత సమయంలోగా సదరు బకాయి మొత్తాలను చెల్లించుటలో విఫలం చెందియున్నందున, **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** అనునది సర్ఫసీ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) యొక్క నియమాల క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తుంది మరియు దాని క్రింద, ఇందు దిగువ పేర్కొన్నట్లుగా సెక్యూర్డ్ అసెట్స్‌ను **స్వాధీనం చేసుకుంటుంది.**

| క్ర.సం. | రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు | తాకట్టుపెట్టిన ఆస్తి వివరణ | డిమాండ్ నోటీసు తేది | డిమాండ్ నోటీసు తేదీ నాటికి పూర్తి బకాయి మొత్తాలు (రూ.లలో) | స్వాధీనతా తేది |
|---|---|---|---|---|---|
| 1. | రాగుల యాదయ్య, రాగుల ప్రశాంత్, రాగుల ఇందిర | ప్లాట్ నం.5 పార్ట్, 5 దక్షిణ భాగం, సర్వే నం.291 పార్ట్, వన్నిగూడెం, కీసర గ్రామం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ, హైదరాబాద్-501301. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నం.6, పడమర: 20" వెడల్పు రోడ్డు, ఉత్తరం: 15" వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.3. | 03-08-2026 | 8,37,603 | 05-10-2026 |
| 2. | సయ్యద్ ఇఫ్తెకార్, రయీసా బేగం | ఇ.నం.12-1-1119/2 యొక్క భాగం, శాంతినగర్, నార్త్ లాలాగూడ, సికింద్రాబాద్, తెలంగాణ, హైదరాబాద్-500017. సరిహద్దులు: తూర్పు: లేన్, పడమర: పార్టీ నం.4 కు కేటాయించిన ఇ.నం.12-1-1119/2 యొక్క భాగం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ఉమ్మడి దారి. | 03-08-2026 | 12,35,463 | 05-10-2026 |
| 3. | అక్కపల్లి మహేశ్, అక్కపల్లి శ్రీనివాస్, అక్కపల్లి సుగుణ | యాదారం గ్రామం, శామీర్‌పేట్ మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్-501401 వద్దగల సర్వే నం.178లో ఒపెన్ ప్లేస్. సరిహద్దులు: తూర్పు: 15' వెడల్పు రోడ్డు, పడమర: దాత యొక్క ఒపెన్ ప్లేస్, ఉత్తరం: 15' వెడల్పు రోడ్డు, దక్షిణం: 15' వెడల్పు రోడ్డు. | 03-08-2026 | 9,85,039 | 05-10-2026 |
| 4. | సంగం సురేందర్, సంగం శారధ | చేగుంట గ్రామం & మండలం, మెదక్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-5022255 వద్దగల బ్లాక్ నం.8, సర్వే నం.25, 26, 72, ఇంటి నం.8-6/15. సరిహద్దులు: తూర్పు: ఇంటి నం.8-6/114, పడమర: నార గౌడ్ యొక్క ప్లాటు, ఉత్తరం: పొరుగువారి ఇల్లు, దక్షిణం: 80' వెడల్పు రోడ్డు. | 03-08-2026 | 16,30,533 | 05-10-2026 |
| 5. | రాయి నవీన్, రాయి మల్లమ్మ | శామీర్‌పేట్, తూముకుంట మున్సిపాలిటీ, శామీర్‌పేట్, మేడ్చల్-మల్కాజిగిరి, తెలంగాణ-500078 వద్దగల గ్రామకంఠం లో ఇంటి నం.4-99/1 (పిటిన్ నం.1231901561). సరిహద్దులు: తూర్పు: రాజు యొక్క ఇంటి నం.4-102, పడమర: ఆర్. నరసింహా యొక్క ఇంటి నం.4-99, ఉత్తరం: 7 అ.ల వెడల్పు దారి, దక్షిణం: కె. లక్ష్మి యొక్క ఒపెన్ ప్లేస్. | 03-08-2026 | 11,57,443 | 05-10-2026 |
| 6. | జక్కల శ్రీనివాస్, జక్కల అభిరామ్ | దోమల్‌గూడ, గగన్‌మహల్ రోడ్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500029 వద్దగల ఇ.నం.1-2-212/4/సి (పిటిన్ నం.1090119453). సరిహద్దులు: తూర్పు: ఇంటి నం.1-2-212/4/డి, పడమర: 6 అ.ల దారి & ఇంటి నం.1-2-121/4, ఉత్తరం: పొరుగువారి ఇల్లు, దక్షిణం: పొరుగువారి ఇల్లు & 6అ.లు. | 03-08-2026 | 12,10,373 | 05-10-2026 |

రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత/ హామీదారు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు పై పేర్కొన్న తేదీన సదరు రూల్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనంచేసుకున్నారు.

**రుణగ్రహీతలు/ హామీదారులు మరియు సర్వజనులను** ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, పై పేర్కొన్న ఆస్తులు/సెక్యూర్డ్ అసెట్స్‌తోకాని దాని భాగంలోగాని లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తులతో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్**కు బకాయి మొత్తాలను దానిపై వడ్డీని పూర్తిగా చెల్లించుటకులోబడి ఉంటుంది.

సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీత శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

తేది: 07.10.2026,
ప్రదేశం: హైదరాబాద్.

సం/- అధీకృత అధికారి,
హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్



స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, బెంగళూర్
బ్రాంచ్ చిరునామా: 2వ అంతస్తు, ఆఫీస్ కాంప్లెక్స్ భవనం, ఎస్‌బిఐ ఎల్‌హెచ్‌ఓ క్యాంపస్, నెం.65, మార్ఫ్ రోడ్డు, బెంగళూర్-560001.
సంప్రదించాల్సిన వ్యక్తి: శ్రీ గజానన్ వి రాథోడ్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్, మొబైల్ నెంబర్: 9004113270
శ్రీ మనిష్ కుమార్, మొబైల్ నెంబర్: 8985627720, ల్యాండ్ లైన్ నెంబర్ (కార్యాలయం): 080-2594 3489, ఇ-మెయిల్ ఐడి: bi.04209@sbi.co.in

వాహనం యొక్క ఇ-వేలం (బస్సులు) ఇ-వేలం తేది:15-10-2026

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి ప్రకటన ద్వారా మరియు రుణగ్రహీతలకు ప్రత్యేకించి తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న వాహనాలు సెక్యూర్డ్ క్రెడిటార్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బెంగళూర్ వారి వద్ద హైపొథికేట్ చేయబడినవి మరియు సదరు వాహనాలకు సంబంధించి రుణాలను తిరిగి చెల్లించని కారణంగా తేది:31-01-2026 నాటికి బకాయి ఉన్న మొత్తం **రూ.15,55,56,971/- (రూపాయలు పదిహేను కోట్ల యాభై ఐదు లక్షల యాభై ఆరు వేల తొమ్మిది వందల డెబ్బై ఆరు మాత్రమే)** తిరిగి రాబట్టుకునేందుకు మరియు 01-02-2026 తేదీ నుంచి కాంట్రాక్చువల్ వడ్డీ రేటుతో పాటుగా భవిష్య వడ్డీ మరియు ఇన్సిడెంటల్ వ్యయాలు, కాస్ట్స్ మరియు ఛార్జీలతో పాటుగా కలుపుకొని రుణగ్రహీత **మెసర్స్ ఆరంజ్ ప్యాసింజర్ ట్రాన్స్‌పోర్ట్ ప్రయివేట్ లిమిటెడ్ (లోన్ అకౌంట్ నెంబర్లు : టీఎల్-42598685445)** వారి వద్ద నుంచి రాబట్టుకునేందుకు తేది:15-10-2026న **"ఎక్కడ ఎలా ఉన్నదో అదే" "ఏదైతే ఉన్నదో అదే" "ఏదైతే ఉన్నదో అదే ప్రాతిపదికన"** నిర్వహించబడును.

ఇ-వేలానికి సంబంధించిన రిజర్వ్ ధర, ధరావత్తు (ఇఎండి), బిడ్ పెంపు మొత్తం మరియు సమయం మరియు కెవైసి డాక్యుమెంట్లతో పాటుగా ఇఎండి సమర్పణకు చివరి తేది, విక్రయించే వాహనం యొక్క /ఆస్తుల యొక్క కెవైసి డాక్యుమెంట్ల వివరాలు తదితరమైనవి దిగువ చూపబడినవి.

| క్ర.సం. | ఆస్తి ఐడి | వాహనం యొక్క రిజిస్ట్రేషన్ నెంబర్ | వాహనం తయారీ మరియు మోడల్ | రిజర్వ్ ధర (దిగువ పేర్కొన్న మొత్తం కంటే తక్కువ ధరకు వాహనం విక్రయించబడదు) (రూ.ల్లో) | ధరావత్తు (ఇఎండి) (రూ.ల్లో) | బిడ్ పెంపు మొత్తం (రూ.ల్లో) |
|---|---|---|---|---|---|---|
| 1 | SBINAJ8074 | KA-51-AJ-8074 | VOLVO 9600 B8R 6X2 1SMBSVI/2024 | రూ.86,00,000/-(రూపాయలు ఎనభై ఆరు లక్షలు మాత్రమే) | రూ.8,60,000/- (రూపాయలు ఎనిమిది లక్షల అరవై వేలు మాత్రమే) | రూ.1,00,000/ - (రూపాయలు లక్ష మాత్రమే) |
| 2 | SBINB3243 | NL-01-B-3243 | VOLVO 9600 B8R 6X2 1SMBSVI/2024 | రూ.86,00,000/- (రూపాయలు ఎనభై ఆరు లక్షలు మాత్రమే) | రూ.8,60,000/- (రూపాయలు ఎనిమిది లక్షల అరవై వేలు మాత్రమే) | రూ.1,00,000/ - (రూపాయలు లక్ష మాత్రమే) |
| 3 | SBINB3145 | NL-01-B-3145 | VOLVO 9600 B8R 6X2 1SMBSVI/2024 | రూ.86,00,000/- (రూపాయలు ఎనభై ఆరు లక్షలు మాత్రమే) | రూ.8,60,000/- (రూపాయలు ఎనిమిది లక్షల అరవై వేలు మాత్రమే) | రూ.1,00,000/ - (రూపాయలు లక్ష మాత్రమే) |

| | |
|---|---|
| ఇ-వేలం తేది: 15-10-2026 | 15.10.2026 |
| ఇ-వేలం సమయం: | ఉ.గం.11-00 నుంచి సా.గం.4-00 వరకు |
| కెవైసి డాక్యుమెంట్లతో పాటుగా ఇఎండి సమర్పణ కోసం చివరి తేది: | 15-10-2026, మ.గం.3-00కు లేదా అంతకంటే ముందుగా |

విక్రయానికి సంబంధించి చట్టబద్ధంగా జారీ చేయబడిన 7రోజుల ప్రకటన

రుణగ్రహీతకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్న బకాయి ఉన్న మొత్తాన్ని ఈయొక్క ప్రకటన ప్రచురితమైన తేదీ నుంచి 7రోజుల్లో తిరిగి చెల్లించాల్సి ఉంటుంది, ఒకవేళ చెల్లించడంలో విఫలమైనట్టయితే బ్యాంక్ వారు ఆస్తులను/ వాహనాలను https://Baanknet.com ద్వారా ఇ-వేలం నిర్వహించి నిర్వహించబడును.

వాహనాల యొక్క తనిఖీకి సంబంధించిన షరతుల కోసం ఔత్సాహిక బిడ్డర్ దయచేసి అధీకృత అధికారి వారిని పైన పేర్కొన్న విధంగా లేదా బ్యాంక్ యొక్క ఆమోదిత రిజల్యూషన్ ఏజెంట్ మెసర్స్ ఎఎస్ అసోసియేట్స్ (సంప్రదించాల్సిన వ్యక్తి : శ్రీ అయూబ్ బి. 9611442115)

విక్రయానికి సంబంధించి షరతులు మరియు నిబంధనల కోసం, దయచేసి సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క లింక్‌లను రిఫర్ చేసుకోవాల్సిందిగా కోరడమైనది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, ఎస్ఎఎంబి బ్రాంచ్ (04209), అనగా 1) www.sbi.bank.in & 2) https://baanknet.com

ప్రదేశం: బెంగళూర్
తేది:06-10-2026

సం/-
అధీకృత అధికారి

# జాబ్‌లెస్ యూత్

## ప్రపంచ వ్యాప్తంగా పాలకులకు పెనుసవాల్

ఉద్యోగాల కంటే యువత పెరుగుదలే అధికం
120 కోట్ల మంది యువతకు పని అవసరం..
దక్కేది 40 కోట్ల ఉద్యోగాలే

భారత్‌లోనూ ఉపాధి కల్పన మారకపోతే సామాజిక అస్థిరత తప్పదు
ప్రపంచ బ్యాంకు అంచనాలు.. హెచ్చరిస్తున్న నిపుణులు

**ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కనిపించని పెను సంక్షోభం ముంచుకొస్తోంది. వచ్చే పదేండ్లలో ప్రపంచ దక్షిణ దేశాల్లో సుమారు 120 కోట్ల మంది యువత పని చేసే వయసుకు చేరుకోనున్నారు. అయితే అదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా సృష్టించగల ఉద్యోగాలు 40 కోట్లకు మించకపోవచ్చని ప్రపంచ బ్యాంకు అంచనా వేస్తోంది. అంటే దాదాపు 80 కోట్ల మందికి తగిన ఉపాధి దొరకని పరిస్థితి ఏర్పడనుంది. జనాభా పెరుగుదల ఆర్థిక అభివృద్ధికి వరంగా మారాల్సిన చోట.. నిరుద్యోగం, పేదరికం, వలసలు, సామాజిక అస్థిరతకు కారణమయ్యే ప్రమాదం కనిపిస్తోంది.**

### చిన్న, మధ్య తరహా సంస్థలకు ఊతమివ్వాలి

ఉద్యోగాల సంక్షోభాన్ని ఎదుర్కోవాలంటే చిన్న, మధ్య తరహా సంస్థలకు మరింత అవకాశాలు కల్పించాలని ప్రపంచ బ్యాంకు సూచిస్తోంది. అధిక వడ్డీ రేట్లు, సంక్లిష్టమైన నిబంధనలు, అనిశ్చిత ప్రభుత్వ విధానాలు, అధిక పన్నులు కొత్త వ్యాపారాల ఏర్పాటుకు అడ్డంకులుగా మారుతున్నాయి. నిబంధనలను సరళీకరించడం, పారదర్శక పాలన, బలమైన చట్టపరమైన వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా పెట్టుబడులను ఆకర్షించవచ్చు. చిన్న, మధ్య తరహా సంస్థలు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలను సృష్టించగలవు. మౌలిక వసతుల అభివృద్ధి కూడా కీలకమే. విద్యుత్ అంతరాయాలు, అధిక రవాణా ఖర్చులు, అధ్వాన్నమైన రహదారులు, నౌకాశ్రయాల్లో జాప్యాలు వ్యాపారాల వృద్ధికి అడ్డంకులుగా ఉన్నాయి. మౌలిక వసతుల నిర్మాణం తక్షణమే ఉద్యోగాలను కల్పించడమే కాకుండా.. తర్వాత వ్యాపార నిర్వహణ ఖర్చులను కూడా తగ్గిస్తుంది.




### భారత్‌కు అతి పెద్ద సమస్య

ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ ఈ సంక్షోభానికి కేంద్రంగా ఉంది. ప్రతి ఏడాది లక్షలాది మంది యువత ఉద్యోగ మార్కెట్‌లోకి వస్తున్నారు. కానీ అదే స్థాయిలో ఉద్యోగాలు మాత్రం పెరగడం లేదు. నైపుణ్యాలు–ఉద్యోగ మార్కెట్ మధ్య అంతరం, పాక్షిక ఉపాధి, మహిళల తక్కువ ఉద్యోగ భాగస్వామ్యం ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. వ్యవసాయం ఇప్పటికీ దేశంలో దాదాపు సగం మందికి ఉపాధి కల్పిస్తున్నప్పటికీ.. దేశ స్థూల దేశీయోత్పత్తిలో దాని వాటా 2023–24లో సుమారు 16 శాతమే. 30 ఏండ్లలోపు సగటు వయసు ఉన్న భారత్‌కు ఇది కీలక దశ. యువ జనాభాను ఉత్పాదక శక్తిగా మార్చగలిగితే అది గొప్ప ఆర్థిక అవకాశంగా మారుతుంది. లేకపోతే నిరుద్యోగం, అసంతృప్తి, వలసలు, సామాజిక ఉద్రిక్తతలు పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు, విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

### ఉపాధి సంక్షోభం కొనసాగితే వలసలు అనివార్యం

ఉద్యోగాలు లేకపోవడం వల్ల యువతలో ప్రభుత్వాలపై నమ్మకం తగ్గి, సామాజిక విభజనలు పెరిగి, నేరాలు, తీవ్రవాద భావజాలాలకు అనుకూల పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని చెప్పున్నారు. ప్రపంచ దక్షిణ దేశాల్లో ఉపాధి సంక్షోభం కొనసాగితే.. మెరుగైన జీవనోపాధి కోసం అభివృద్ధి చెందిన దేశాలకు వలసలు కూడా పెరగవచ్చని అంటున్నారు. అందుకే అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు, అభివృద్ధి చెందిన దేశాలు తక్కువ ఖర్చుతో దీర్ఘకాలిక ఆర్థిక సహాయం, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ అందించాలని సూచిస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలు కూడా పాలనా సంస్కరణలు, నైపుణ్యాభివృద్ధి, మౌలిక వసతులు, ఉపాధి కల్పించే పరిశ్రమలపై దృష్టి పెట్టాలనీ, యువతకు పని, గౌరవప్రదమైన జీవితం కల్పించడంలో ప్రపంచం విఫలమైతే.. 21వ శతాబ్దపు జనాభా ప్రయోజనం ప్రపంచవ్యాప్త సంక్షోభంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

### రంగాలవారీగా ఉపాధి వ్యూహాలు

వ్యవసాయాన్ని ఆధునికీకరించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో భారీగా ఉద్యోగాలు సృష్టించవచ్చు. అధిక దిగుబడి పంటలు, వ్యవసాయ సాంకేతికత, శీతల గిడ్డంగులు, ఆహార ప్రాసెసింగ్, వాతావరణ మార్పులకు తట్టుకునే వ్యవసాయ పద్ధతులకు పెట్టుబడులు పెంచాలి. దీంతో గ్రామీణ యువతకు స్థానికంగానే మెరుగైన ఉపాధి లభిస్తుంది. నగరాలకు వలస వెళ్లే పరిస్థితి తగ్గుతుంది. ఆరోగ్య, సంరక్షణ రంగాలు కూడా పెద్దఎత్తున ఉద్యోగాలను సృష్టించగలవు. వైద్య సిబ్బంది, నర్సులు, ఆరోగ్య కార్యకర్తలు, వృద్ధుల సంరక్షణ నిపుణులకు డిమాండ్ పెరుగుతోంది. ముఖ్యంగా యువతులతో పాటు మహిళలకు ఈ రంగాలు పెద్దఎత్తున ఉపాధి కల్పించగలవు. పర్యాటకం, సాంస్కృతిక రంగాలు కూడా తక్కువ నైపుణ్యం ఉన్నవారికి ఉపాధి కల్పించే అవకాశాలను కలిగి ఉన్నాయి. రవాణా, వసతి, హస్తకళలు, స్థానిక సేవలతో అనేక వర్గాలకు ఆదాయం లభిస్తుంది. తయారీ రంగంలోనూ కొత్త అవకాశాలను అన్వేషించాలి. సౌర పరికరాలు, విద్యుత్ ద్విచక్ర వాహనాలు, ఇంధన పొదుపు పరికరాల తయారీ వంటి హరిత పరిశ్రమలను అభివృద్ధి చేయడంతో పాటు.. అవసరమైన నైపుణ్య శిక్షణ అందించాలి.

**న్యూఢిల్లీ :** యువత అధికంగా ఉండటం ఒక దేశానికి ఆర్థికంగా గొప్ప అవకాశంగా భావిస్తారు. పనిచేసే వయసులో ఉన్నవారి సంఖ్య పెరిగితే ఉత్పత్తి, పొదుపు, పెట్టుబడులు పెరిగి దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని ఆర్థిక నిపుణుల అంచనా. అయితే ఇప్పుడు ఆ పరిస్థితి తారుమారవుతోంది. యువత సంఖ్య పెరుగుతున్న వేగానికి అనుగుణంగా ఉద్యోగాలు పెరగడం లేదు. ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా చేసిన హెచ్చరిక ప్రకారం.. రాబోయే పదేండ్లలో ప్రపంచ దక్షిణ దేశాల్లో 120 కోట్ల మంది యువత ఉద్యోగ మార్కెట్‌లోకి ప్రవేశించనుండగా.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ సృష్టించగల ఉద్యోగాలు 40 కోట్ల వరకు మాత్రమే ఉండొచ్చు. దీంతో 80 కోట్ల ఉపాధి అవకాశాల లోటు ఏర్పడే ప్రమాదం ఉంది.

**జనాభా వరం.. సంక్షోభంగా మారే ప్రమాదం**

దశాబ్దాలుగా అభివృద్ధి చెందుతున్న దేశాలకు 'జనాభా ప్రయోజనం' ఆర్థిక పురోగతికి ప్రధాన బలంగా భావిస్తున్నారు. జననాల రేటు తగ్గి, పనిచేసే వయసు వారితో పోలిస్తే పిల్లలు, వృద్ధుల సంఖ్య తగ్గినప్పుడు దేశానికి అధిక ఉత్పాదకత, పొదుపు, పెట్టుబడులకు అవకాశం లభిస్తుంది. తూర్పు ఆసియా దేశాల ఆర్థిక విజయానికి ఇదే ఒక కారణంగా నిలిచింది. కానీ ప్రస్తుత పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. భారత్ సహా అనేక అభివృద్ధి చెందుతున్న దేశాల్లో యువత సంఖ్య వేగంగా పెరుగుతున్నా.. వారికి తగిన ఉద్యోగాలు కల్పించే స్థాయిలో మార్కెట్లు, మౌలిక వసతులు, సంస్థాగత వ్యవస్థలు అభివృద్ధి చెందడం లేదు. దీంతో జనాభా ప్రయోజనం కాస్తా నిరుద్యోగ సంక్షోభంగా మారే ప్రమాదం ఉంది.

**పరిశ్రమల్లో ఉద్యోగాలకు కోత**

గతంలో పేద దేశాలు వ్యవసాయం నుంచి పరిశ్రమల వైపు మారే సమయంలో తక్కువ నైపుణ్యం ఉన్న లక్షలాది మంది కార్మికులకు తయారీ రంగం ఉద్యోగాలు కల్పించేది. అయితే ఇప్పుడు యంత్రాలు, రోబోలు, ఆధునిక సాంకేతికత కారణంగా తయారీ రంగంలో మానవ శ్రమ అవసరం తగ్గుతోంది. ఫలితంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు తగిన ఆదాయ స్థాయికి చేరకముందే పరిశ్రమల్లో ఉద్యోగాలు తగ్గిపోతున్నాయి.

అలాగే ఆధునిక ఆర్థిక వ్యవస్థలో అధిక నైపుణ్యం, డిజిటల్ పరిజ్ఞానం ఉన్నవారికే ఎక్కువ అవకాశాలు లభిస్తున్నాయి. నాణ్యమైన విద్య, వృత్తి శిక్షణ, డిజిటల్ సదుపాయాలు అందుబాటులో లేని కోట్లాది మంది యువత ఉద్యోగ పోటీ ప్రపంచంలో వెనుకబడుతున్నారు.

---

## భౌతికశాస్త్రంలో ఫ్రాన్సిస్ హాల్జెన్‌కు నోబెల్

### ఐస్‌క్యూబ్ న్యూట్రినో అబ్జర్వేటరీ ఏర్పాటుకు విశేష కృషి

**ఖగోళ మూలాలు కలిగిన అత్యుత్తమ శక్తివంతమైన న్యూట్రినోలను కనుగొన్నందుకు పురస్కారం**





**స్టాక్ హోమ్ :** ప్రఖ్యాత శాస్త్రవేత్త ఫ్రాన్సిస్ హాల్జెన్ కు భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి వరించింది. ఐస్‌క్యూబ్ న్యూట్రినో అబ్జర్వేటరీ ఏర్పాటుకు అందించిన విశేష సేవలతో పాటు ఖగోళ మూలాలు కలిగిన శక్తివంతమైన న్యూట్రినోలను కనుగొన్నందుకు ఆయన ఈ పురస్కారాన్ని గెలుచుకున్నారు. స్టాక్‌హోమ్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఫ్రాన్సిస్ హాల్జెన్ పేరును అకాడమీ అధికారికంగా వెల్లడించింది. 2026 నోబెల్ ప్రకటనల్లో భాగంగా బుధవారం రసాయనశాస్త్రం, గురువారం సాహిత్య పురస్కారాలను ప్రకటించనున్నారు. శుక్రవారం శాంతి నోబెల్, ఈనెల 12న ఆర్థికశాస్త్రంలో నోబెల్ విజేతలను వెల్లడించనున్నారు.ఈ ఏడాది నోబెల్ బహుమతి నగదు బహుమానం 1.2 మిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉంది.

న్యూట్రినోలను భూత కణాలు (ఘోస్ట్ పార్టికల్స్)గా భావిస్తుంటారు. ఇవి మన చుట్టే తిరుగుతుంటాయి. న్యూట్రినోలు అనేవి ఊహించలేనంత చిన్న ద్రవ్యరాశి కలిగిన సూక్ష్మమైన విశ్వ కణాలు. అయినప్పటికీ అవి ప్రతిచోటా ఉన్నాయి. అవి సూర్యుని వంటి నక్షత్రాల నుంచి వెలువడతాయి. ప్రతి సెకనుకు లక్షల కోట్ల కణాలు మన శరీరాల గుండా దూసుకుపోతాయి. వీటిని గుర్తించడం దాదాపు అసాధ్యం. ఎందుకంటే ఈ రేణువులకు ద్రవ్యరాశి గానీ విద్యుదావేశం గానీ ఉండవు. ఇతర రేణువులతో ఢీకొట్టటమూ అంతంతే. ఈ కణాలను గుర్తించేందుకు దక్షిణ ధ్రువం వద్ద ఉన్న మంచును ఉపయోగించవచ్చని ఫ్రాన్సిస్ హాల్జెన్ కనుగొన్నారు. మంచు, కాంతి సెన్సార్లతో కూడిన ఐస్‌క్యూబ్ న్యూట్రినో అబ్జర్వేటరీ స్థాపనలో ఆయన కీలక పాత్ర పోషించారు. గతేడాది సబ్ అటామిక్ కణాల వింత ప్రవర్తనపై పరిశోధనలు చేసిన ముగ్గురు శాస్త్రవేత్తలకు భౌతికశాస్త్రంలో నోబెల్ లభించింది. వారి క్వాంటం టన్నెలింగ్ పరిశోధనల వల్లే ఎంఆర్ఐ మెషీన్లలో అత్యంత సున్నితమైన కొలతలు సాధ్యమయ్యాయి. మెరుగైన సెల్‌ఫోన్లు, వేగవంతమైన కంప్యూటర్ల తయారీకి అది పునాది వేసింది. ఈ సందర్భంగా నోబెల్ ఫిజిక్స్ కమిటీ ఛైర్మెన్ మార్క్ పియర్స్ మాట్లాడుతూ ఫ్రాన్సిస్ హాల్జెన్ అంతర్జాతీయ పరిశోధకులు, ఇంజినీర్ల బృందానికి నాయకత్వం వహించి ప్రపంచానికి అద్భుతమైన పరికరాన్ని అందించారని, ఆయన పట్టుదల, శాస్త్రీయ దృక్పథం సరికొత్త ఖగోళ శాస్త్రానికి బాటలు వేశాయని కొనియాడారు. బెల్జియంలో జన్మించిన 82 ఏండ్ల శాస్త్రవేత్త ఫ్రాన్సిస్ హాల్జెన్ అమెరికాలోని విస్కాన్సిన్-మాడిసన్ విశ్వవిద్యాలయంలో సేవలందిస్తు న్నారు.. నోబెల్ బహుమతికి ఎంపికైన హాల్జెన్ మాట్లా డుతూ ''నేను నోబెల్ బహుమతి గెలుస్తానని ముందే అంచనా వేశా. అయినప్పటికీ ఈ ప్రకటన వింతగా అనిపించింది'' అని అన్నారు.

**ఆల్ఫ్రెడ్ నోబెల్ జ్ఞాపకార్థం**

స్వీడెన్ కు చెందిన దిగ్గజ రసాయన శాస్త్రవేత్త, ఇంజినీర్, వ్యాపారవేత్త అయిన ఆల్ఫ్రెడ్ నోబెల్‌కు గుర్తుగా ఏటా డిసెంబర్ 10న ఈ పురస్కారాలు అందిస్తారు. వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారిని నోబెల్ కమిటీ ఇందుకు ఎంపిక చేస్తుంది. వాస్తవానికి ఆల్ఫ్రెడ్ నోబెల్ జీవిత చరమాంకంలో ఒక వీలునామా రాశారు. అందులో తన జ్ఞాపకార్థం, మానవాళికి గొప్ప ప్రయోజనం చేకూర్చిన వారికి నోబెల్ బహుమతి ఇవ్వాలని సూచించారు. ఇందుకోసం తన సంపద మొత్తాన్ని కేటాయించారు. దీనితో 1900 సంవత్సరం జూన్ 29న నోబెల్ ఫౌండేషన్ ఏర్పాటైంది. ఆల్ఫ్రెడ్ నోబెల్ చనిపోయే సమయానికి, నోబెల్ ఫౌండేషన్ పరిధిలోని ఆయన ఆస్తుల విలువ రూ.29.34 కోట్లు. 2024 సంవత్సరం వచ్చేసరికి ఆయన సంపదల విలువ బాగా పెరిగిపోయి ఏకంగా రూ.2,300 కోట్లకు చేరడం విశేషం.

---

## రూ.10 వేల కోట్లతో ఎస్ఎంఈ గ్రోత్ ఫండ్

### కేంద్ర క్యాబినెట్ ఆమోదం

**రవాణా, లాజిస్టిక్స్ కోసం సమగ్ర ప్రాధికార సంస్థ ఏర్పాటు**

**నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో**

చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు (ఎస్ఎంఈ) దీర్ఘకాలిక మూలధనం అందించేందుకు రూ.10 వేల కోట్లతో ఎస్ఎంఈ గ్రోత్ ఫండ్ ఏర్పాటు చేయడానికి కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. మంగళవారం ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్రమంత్రి వర్గం సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అలాగే దేశంలో రవాణా, లాజిస్టిక్స్ రంగాల ప్రణాళిక, పర్యవేక్షణ, ప్రాజెక్టుల పరిశీలన కోసం ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ లాజిస్టిక్స్ అథారిటీ (ఐటీఎల్ఏ) ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. రూ.500 కోట్లు, అంతకంటే ఎక్కువ వ్యయంతో చేపట్టే కేంద్ర ప్రభుత్వ మౌలిక వసతుల ప్రాజెక్టులకు ఐటీఎల్ఏ సాంకేతిక మదింపు నిర్వహించనుంది. ప్రధాని మోడీ 25 ఏండ్ల రాజకీయాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా, ఆయనను అభినందిస్తూ కేంద్ర మంత్రివర్గం తీర్మానాన్ని ఆమోదించింది. కేంద్ర మంత్రివర్గ తీర్మానంలోని పది కీలక అంశాలు ఉన్నాయి.

---

## నైజీరియాలో కూలిన మిలిటరీ విమానం

**32 మంది మృతి**




**ఇగ్బోకోడా:** ఒండో రాష్ట్రంలోని ఇగ్బోకోడా సమీపంలో నైజీరియా వైమానిక దళానికి చెందిన ''ఏటీఆర్-42' మిలిటరీ విమానం సోమవారం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో ఏడుగురు సిబ్బంది సహా 32 మంది ప్రాణాలు కోల్పోయారు. బెనిన్ నుంచి ఆర్థిక రాజధాని లాగోస్‌కు సాధారణ రవాణా విధి నిర్వహణలో భాగంగా వెళ్తున్న విమానం ఉదయం 9 గంటల సమయంలో రాడార్‌తో సంబంధాలు కోల్పోయింది. అనంతరం నావికాదళ స్థావరానికి సమీపంలోని నది ఒడ్డున కూలిపోయింది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం... వైమానిక విమానం నది తీరంలోని చెట్లను తాకుతూ కూలిపోయింది. ప్రమాదం జరిగిన ప్రాంతంలో శరీర భాగాలు, దుస్తులు చెల్లాచెదురుగా కనిపించడంతో అక్కడ తీవ్ర భయాందోళన నెలకొంది. సమాచారం అందుకున్న వెంటనే సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. గాలింపు, సహాయక చర్యలను ముమ్మరం చేశాయి. విమానం కూలిన సమయంలో అందులో మొత్తం 32 మంది ఉన్నారు. వీరిలో 25 మంది ప్రయాణికులు కాగా ఏడుగురు వైమానిక దళ సిబ్బంది ఉన్నారు. బెనిన్ నుంచి లాగోస్‌కు సాధారణ కార్యనిర్వహణలో భాగంగా వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్టు సమాచారం.

**ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు : టినుబు**

విమాన ప్రమాదానికి గల కారణాలను గుర్తించేందుకు తక్షణమే సమగ్ర దర్యాప్తు ప్రారంభించాలని అధ్యక్షుడు టినుబు నైజీరియా వైమానిక దళాన్ని ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.''ఇది మన సాయుధ దళాలకు, యావత్ దేశానికి ఒక బాధాకరమైన క్షణం. మన వైమానిక దళ సిబ్బంది నైజీరియాను సురక్షితంగా ఉంచడానికి ప్రతిరోజు తమ ప్రాణా లను పణంగా పెడుతున్నారు. వారి త్యాగాన్ని ఎన్నటికీ మరచిపోలేం. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా నివారించడానికి, ఈ ప్రమాదానికి గల కారణాలపై తక్షణ సమగ్ర దర్యాప్తు ప్రారంభించాలని నైజీరియా వైమానిక దళాన్ని ఆదే శించాం'' అని తెలిపారు.

**సహాయక చర్యలకు ప్రశంసలు**

విమాన ప్రమాదం జరిగిన వెంటనే గాలింపు, సహాయక చర్యలు చేపట్టిన వైమానిక దళాన్ని టినుబు అభినందించారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలకు స్పందించిన తొలి స్పందనదారులను, ఒండో రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా ప్రశంసించారు.

ప్రమా దంలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

అలాగే నైజీరియా వైమానిక దళానికి ప్రభుత్వ మద్దతు కొనసాగుతుందని హామీ ఇచ్చారు.

### మూడు రోజుల జాతీయ సంతాపం

ఈ ఘటనపై నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వైమానిక దళ సిబ్బందికి గౌరవార్థం మూడు రోజుల జాతీయ సంతాప దినాలను ప్రకటించారు. దేశవ్యాప్తంగా జాతీయ జెండాలను సగం వరకు అవనతం చేయాలని ఆదేశించినట్లు సమాచారం. మృతుల కుటుంబాలకు టినుబు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ప్రమాదం నైజీరియా సాయుధ దళాలకు, యావత్ దేశానికి బాధాకరమైన క్షణమని అన్నారు. దేశాన్ని సురక్షితంగా ఉంచేందుకు వైమానిక దళ సిబ్బంది ప్రతిరోజు తమ ప్రాణాలను పణంగా పెడుతున్నారనీ, వారి త్యాగాన్ని ఎప్పటికీ మరచిపోలేమని అన్నారు.

---

# దిగజారిన ట్రంప్ రేటింగ్

రాయిటర్స్/ ఇప్సోస్ తాజా సర్వే వెల్లడి

## రిపబ్లికన్ పార్టీకి దూరమవుతున్న హిస్పానిక్‌లు / పెరుగుతున్న జీవనవ్యయంపై అమెరికన్ల ఆగ్రహం

**వాషింగ్టన్ :** మధ్యంతర ఎన్నికలు సమీపిస్తున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రేటింగ్ దారుణంగా పడిపోతోంది. ఆయన పనితీరును హిస్పానిక్‌లు (అమెరికాలో నివసించే, స్పానిష్ భాష మాట్లాడే లాటిన్ అమెరికన్ సంతతికి చెందిన వారు) తీవ్రంగా విమర్శిస్తున్నారు. మధ్యంతర ఎన్నికలలో రిపబ్లికన్ పార్టీని వ్యతిరేకించాలని మెజారిటీ హిస్పానిక్‌లు నిర్ణయించుకున్నారని తెలుస్తోంది. దీంతో ఇటీవలి కాలంలో ఎన్నడూ లేని విధంగా ట్రంప్ ఆమోద రేటింగ్ కనిష్ట స్థాయికి చేరుకుంది. రాయిటర్స్/ ఇప్సోస్ ఆరు రోజుల పాటు జరిపిన పోల్ సోమవారం ముగిసింది. ఈ పోల్‌లో కేవలం 32 శాతం మంది అమెరికన్లు మాత్రమే ట్రంప్‌కు మద్దతు తెలిపారు. గత నెలలో జరిగిన పోల్‌లో కూడా దాదాపుగా ఇదే అభిప్రాయం వ్యక్తమైంది.

**పనితీరుపై పెదవివిరుపు**

2020 అధ్యక్ష ఎన్నికలలో ట్రంప్‌కు మూడింట ఒక వంతు హిస్పానిక్‌లు ఓటు వేశారు. 2024 ఎన్నికలలో ఆయన దాదాపుగా సగం మంది హిస్పానిక్‌ల ఓట్లు సాధించడంతో విజయం సాధించగలిగారు. అయితే ఇరాన్‌పై యుద్ధం కారణంగా దేశంలో ద్రవ్యోల్బణం పెరగడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తోంది. దీంతో అధ్యక్షుడికి ప్రజామోదం రోజురోజుకూ తగ్గిపోతోంది. అధ్యక్షభవనంలో ట్రంప్ పనితీరును ఇప్పుడు కేవలం 24 శాతం హిస్పానిక్‌లు మాత్రమే సమర్థిస్తున్నారు. ట్రంప్ రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత హిస్పానిక్‌లలో ఆయన రేటింగ్ ఈ స్థాయిలో పడిపోవడం ఇదే మొదటిసారి. ఇది రిపబ్లికన్ అభ్యర్థుల విజయావకాశాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని విశ్లేషకులు చెబుతున్నారు.

### డెమొక్రాట్లకే స్వతంత్ర ఓటర్ల మద్దతు

తాజా పోల్‌లో డెమొక్రాట్లను 44 శాతం మంది, రిపబ్లికన్లను 37 శాతం మంది సమర్థించారు. స్వతంత్రులలో కూడా 37 శాతం మంది డెమొక్రాట్లను సమర్థిస్తుండగా 21 శాతం మందే రిపబ్లికన్ల వెంట ఉన్నారు. స్వతంత్రులలో 28 శాతం మంది ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం గమనార్హం. ట్రంప్ పదవీకాలంలోని చివరి రెండు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్‌లోని ఉభయ సభలపై నియంత్రణ ఎవరిదనే విషయాన్ని నిర్ణయించే ఈ ఎన్నికలలో కేవలం 26 శాతం మంది హిస్పానిక్ ఓటర్లు మాత్రమే రిపబ్లికన్ పార్టీని సమర్థిస్తున్నారు. హిస్పానిక్ ఓటర్లలో 52 శాతం మంది డెమొక్రటిక్ అభ్యర్థులకే మద్దతు ఇస్తున్నారు. ఇది హిస్పానిక్‌లలో రిపబ్లికన్లకు ఉన్న మద్దతు కంటే రెట్టింపు కాగా ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి డెమొక్రాట్లకు ఇదే అతి పెద్ద ఆధిక్యత.



### కీలకం కాబోతున్న 'జీవనవ్యయం'

ప్రతినిధుల సభలో డెమొక్రాట్లు మెజారిటీ సాధిస్తారని, సెనెట్‌పై కూడా నియంత్రణ సాధించే అవకాశం ఉన్నదని పలువురు విశ్లేషకులు అంచనా వేశారు. మధ్యంతర ఎన్నికలలో 'జీవనవ్యయం' కీలక అంశం కాబోతోందని తాజా పోల్ తెలిపింది. ఇరాన్‌పై ట్రంప్ సాగించిన యుద్ధం కారణంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. ఫలితంగా వినియోగదారుల ద్రవ్యోల్బణం కూడా బాగా పెరిగింది. కాగా 50 సంవత్సరాలకు పైబడిన వారిలో మాత్రం రిపబ్లికన్ పార్టీ వైపు స్వల్పంగా మొగ్గు కన్పిస్తోంది. ఈ వయసు వారిలో 44 శాతం మంది రిపబ్లికన్ పార్టీని, 42 శాతం మంది డెమొక్రటిక్ పార్టీని సమర్థిస్తున్నారు. అయితే 50 సంవత్సరాల లోపు వయసున్న వారిలో డెమొక్రాట్లకు స్పష్టమైన ఆధిక్యత ఉంది. ఈ వయసు వారిలో రిపబ్లికన్ల కంటే వీరికి 18 పాయింట్ల ఆధిక్యత ఉంది.

ఇతరులలో మంచిని చూడకపోవటం, మనలో మంచితనం లేకపోవడాన్నే సూచిస్తుంది - ఎడిసన్

సంపాదకీయం

# 'ట్రూ అప్' కత్తి



చివరకు అనుకున్నట్టే అయింది. విద్యుత్ రంగాన్ని మార్కెట్ లెక్కలకు కట్టిపడేస్తే ఆ భారం చివరకు వినియోగదారుడి నెత్తినే పడుతుందని వామపక్షాలు, ప్రజాసంఘాలు మొదటి నుంచీ హెచ్చరిస్తూనే ఉన్నాయి. ఈఆర్‌సీ ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ అభ్యంతరాలను చెబుతూనే ఉన్నాయి. కానీ, ప్రభుత్వానికి ప్రజల ఆందోళనలకంటే సంస్కరణల లెక్కలే ముఖ్యమయ్యాయి. ఇప్పుడు ఆ భారమే సామాన్యుడి కరెంటు బిల్లుపైకి చేరింది. ఓవైపు నిత్యావసరాల ధరలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ భారాలతో కుటుంబ బడ్జెట్లు కుదేలవుతున్న వేళ, మరోవైపు ఎల్‌నినో కరువు వెంటాడుతున్న సమయంలో ట్రూ అప్ పేరుతో మరో మోతకు రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. అయితే ఏడాది పాటు ట్రూ అప్‌ను వాయిదా వేయాలని ఈఆర్‌సీకి సర్కార్ లేఖ రాసినప్పటికీ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ ఒప్పుకోకపోగా వచ్చే నెల నవంబర్ నుంచి వసూళ్లు చేయాలని డిస్కమ్‌లకు చెప్పింది.

ప్రభుత్వ శాఖలు వేల కోట్ల బకాయిలు పెట్టి సామాన్యుడికి మాత్రం బిల్లు సకాలంలో చెల్లించాలని చెప్పే విధానం మారాలి. విద్యుత్ బిల్లు ప్రతి కుటుంబ బడ్జెట్‌లోని ఒక ముక్క. ఆ ముక్కును మరింతగా భారం చేసే ముందు పాలకులు ప్రజల బతుకును కూడా చూడాలి. అందుకే విద్యుత్ ధరల విషయంలో పాలకులకు బషీర్‌బాగ్ ఉద్యమం ఒక చారిత్రక హెచ్చరిక. ఆ చరిత్రను మరచిపోయి మళ్లీ విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపడం మంచిది కాదు. విద్యుత్‌ను మార్కెట్ సరుకుగా కాక ప్రజల జీవితావసరంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. లేదంటే ప్రజాతీర్పుకు మూల్యం చెల్లించక తప్పదు.

ట్రూ-అప్ అంటే గతంలో అంచనా వేసిన విద్యుత్ కొనుగోలు వ్యయానికి, వాస్తవంగా అయిన వ్యయానికి మధ్య తేడాను సర్దుబాటు చేయడమే. అయితే ఇక్కడ 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాలకు గాను రూ.7,635.22 కోట్ల ట్రూఅప్‌కు ఈఆర్‌సీ అనుమతించింది. అందులో రూ.5,420.23 కోట్లను వినియోగదారుల నుంచే వసూలు చేయనుంది. నవంబరు నుంచి దక్షిణ డిస్కమ్‌లో 29 నెలలు, ఉత్తర డిస్కమ్‌లో 26 నెలలు ఈ భారం కొనసాగనుంది. తొలి నెల యూనిట్‌కు 30 పైసలు, ఆ తర్వాత 50 పైసల చొప్పున అదనపు భారం పడనుంది. వంద యూనిట్లు వాడుకున్న వినియోగదారునికి 30పైసల చొప్పున రూ. ముప్పై భారం మిగతా అన్నింటితో కలుపుకుంటే బిల్లు తడిసి మోపెడవుతుంది. యాభై పైసలకు కూడా ఇదే లెక్క. అయినా ప్రతి అదనపు భారమూ పేద వినియోగదారుడికి బిల్లే అయితే, విద్యుత్ సంస్థల ప్రణాళిక, కొనుగోలు విధానం, ఆర్థిక నిర్వహణ, ప్రభుత్వ బాధ్యతలన్నీ ప్రశ్నార్థకమే కదా.

ఇక్కడ ఈఆర్‌సీ మర్మం చెప్పాలి. ఇప్పుడు వసూలు చేయాలనుకుంటున్నవి గడిచిన రెండేండ్లకు సంబంధించిన విద్యుత్ ఖర్చు. ఆ లెక్కనే చూస్తే అప్పుడు వంద యూనిట్లు వాడుకున్న వ్యక్తి, ఈ కాలంలో కూలర్, రిఫ్రిజిరేటర్‌నో కొనుక్కుంటే వంద యూనిట్లు కాస్త రెండు వందల యూనిట్లు అయ్యాయనుకుందాం. దాన్ని పూడ్చుకోవడానికి ఈఆర్‌సీ ఇప్పుడు ఎంత వాడుకుంటే అన్ని యూనిట్లపై భారాన్ని వేయడం న్యాయ సమ్మతం కాదు. ఈ లెక్కన వినియోగదారులను దోపిడీ చేస్తుందన్న మాట. అలాగే తెలంగాణ డిస్కమ్‌లకు వివిధ ప్రభుత్వ శాఖల నుంచి రూ.57,336 కోట్ల బకాయిలు రావాల్సి ఉంది. అందులో నీటిపారుదల శాఖ బకాయిలే రూ.29,264 కోట్లు. ఈ బకాయిలను సకాలంలో వసూలు చేయలేదు. ప్రజలమీద భారాలు వేసేందుకు ఉన్న తొందర బకాయిలపై శ్రద్ధ లేదు. గతంలోనూ ట్రూఅప్ పేరుతో రూ.12,718 కోట్ల భారాన్ని ప్రజలపై వేయకుండా రాష్ట్ర ప్రభుత్వమే ఐదేండ్లలో యేటా రూ.2,543.6 కోట్ల చొప్పున చెల్లించేందుకు అంగీకరించింది. కానీ ఒక్క యేడు కూడా చెల్లించకుండానే అప్పటి ప్రభుత్వం దిగిపోయింది. ఆ తర్వాత వచ్చిన సర్కార్ కూడా ఆ బకాయిలను చెల్లించలేదు. పాలకులు మారినా భారం మాత్రం ప్రజలపైనే మిగిలింది.

ఇదంతా రాష్ట్రానికి పరిమితమైన విషయం కాదు. కేంద్రం ప్రతిపాదిస్తున్న విద్యుత్ సంస్కరణలు కూడా ఈ పరిణామాలకు విస్తృత నేపథ్యాన్ని ఇస్తున్నాయి. 2025 విద్యుత్ సవరణ బిల్లు విద్యుత్ టారిఫ్‌లు ఖర్చుకు అనుగుణంగా ఉండేలా చేయడం, కొన్ని సందర్భాల్లో నియంత్రణ సంస్థలకు స్వయంగా టారిఫ్ నిర్ణయించే అధికారం కల్పించడం వంటి ప్రతిపాదనలు చేసింది. కేంద్రం వీటిని విద్యుత్ రంగ ఆర్థిక స్థిరత్వానికి అవసరమైన సంస్కరణలుగా చెబుతోంది. అయితే విద్యుత్ ఇంజినీర్లు, ఉద్యోగ సంఘాలు వినియోగదారుల ప్రయోజనాలు, ప్రభుత్వ డిస్కమ్‌లు, రాష్ట్రాల అధికారాలపై పడే ప్రభావాలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. 'ఖర్చుకు తగ్గట్టే చార్జీ' అనే విధానం బలపడితే పేదలు, చిన్న వినియోగదారులు, రైతులకు విద్యుత్‌ను అందుబాటులో ఉంచే సబ్సిడీ బాధ్యత రాష్ట్రాలపై మరింతగా పడే అవకాశం ఉంది. ఇప్పటికే రాష్ట్రంలో ఎన్నికల హామీ అయిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించే 'గృహజ్యోతి' పథకం కొనసాగిస్తారా లేదా అన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

విద్యుత్ సంస్థలకు ఆర్థిక క్రమశిక్షణ అవసరమే. డిస్కమ్‌లు నష్టాల్లో కూరుకుపోతే నాణ్యమైన సరఫరా కూడా దెబ్బతింటుంది. కానీ ప్రభుత్వాల వైఫల్యాల ఖర్చును ప్రజల బిల్లుల్లో రాసేయడం న్యాయం కాదు. కేంద్రం సంస్కరణల పేరుతో రాష్ట్రాలపై విధాన భారాన్ని మోపుతుంది. ప్రభుత్వ శాఖలు వేల కోట్ల బకాయిలు పెట్టి సామాన్యుడికి మాత్రం బిల్లు సకాలంలో చెల్లించాలని చెప్పే విధానం మారాలి. విద్యుత్ బిల్లు ప్రతి కుటుంబ బడ్జెట్‌లోని ఒక ముక్క. ఆ ముక్కను మరింతగా భారం చేసే ముందు పాలకులు ప్రజల బతుకును కూడా చూడాలి. అందుకే విద్యుత్ ధరల విషయంలో పాలకులకు బషీర్‌బాగ్ ఉద్యమం ఒక చారిత్రక హెచ్చరిక. ఆ చరిత్రను మరచిపోయి మళ్లీ విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపడం మంచిది కాదు. విద్యుత్‌ను మార్కెట్ సరుకుగా కాక ప్రజల జీవితావసరంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. లేదంటే ప్రజాతీర్పుకు మూల్యం చెల్లించక తప్పదు.

# కేటాయింపుల్లేని "ఖేలో ఇండియా"





ఎం కోటేశ్వరరావు
8331013288

ఆదివారం నాడు జపాన్‌లోని అచి-నగాయా లో 20వ ఆసియా గేమ్స్ ముగిశాయి. సెప్టెంబరు 19 నుంచి అక్టోబరు నాలుగువరకు జరిగిన క్రీడల్లో 45 దేశాలు, ఒక సంస్థ నుంచి 10,787 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. దాదాపు సగం మంది మహిళలు పాల్గొన్నారని అంచనా. ఈ పోటీలకు 56 కోట్ల డాలర్లు ఖర్చు కాగా 30శాతం ప్రాయోజిత సంస్థ నుంచి నిధులు వచ్చాయి. చైనా తన ఆధిపత్యాన్ని కొనసాగించగా భారత్ గతం కంటే తన స్థానాన్ని మెరుగుపరుచుకుంది. అయితే ప్రతిష్టాత్మ కంగా భావించే బంగారు పతకాల సాధనలో వెనుకబడింది. గతంలో జనాభా విషయంలో ముందున్న చైనాను మనదేశం వెనక్కు నెట్టింది. ఇరు దేశాలూ దాదాపు ఒకే సంఖ్యలో జనాలను కలిగి ఉన్నప్పటికీ చైనా తాజా ఆసియా క్రీడల్లో 169 బంగారు పతకాలతో సహా మొత్తం 341 గెలుచుకోగా మనం 21 స్వర్ణాలతో సహా అన్నీ కలిపి 85 మాత్రమే తెచ్చుకొని నాలుగవ స్థానంలో నిలిచాం. మనతో సమంగా ఒక చిన్నదేశం ఉజ్బెకిస్తాన్ 21 స్వర్ణాలు సాధించింది. ఆసియా క్రీడలు, ఒలింపిక్ పోటీలలో మనదేశ క్రీడాకారులు సాధించిన విజయాలను కచ్చితంగా అభినందించాల్సిందే. అనేక మంది అనుభవాలు, పట్టుదలను చూసినపుడు వారి స్వయంకృషి, కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో పోల్చితే ప్రభుత్వాలు ఇస్తున్న మద్దతు తీరుతెన్నులను అంతే కరాఖండితంగా విమర్శించాల్సిందే. అన్ని దేశాలూ ఇలానే ఉన్నాయా ? లేవు. చైనా సాధిస్తున్న ఆర్థిక విజయాలను చూసి అది నిరంకుశ ప్రభుత్వమండీ, బలవంతంగా చేయిస్తారు అని సొల్లు కబుర్లు చెప్పే పడక కుర్చీరాయుళ్లు ఎక్కడబడితే అక్కడ కనిపిస్తారు. పోనీ మిగతా దేశాలన్నీ ప్రజాస్వామ్య వ్యవస్థలు అనుకుంటే ఆ దేశాల మాదిరి మనం ఎందుకు సాధించటం లేదు. నూతన ఆవిష్కరణలు చేసే శాస్త్రవేత్తలు, పరిశోధకులను గుర్తించటం, ప్రోత్సాహకాలు ఎలా అవసరమో క్రీడాకారులకూ అదే వర్తిస్తుంది.ఈ పని ఎవరు చేయాలి? జపాన్ పోటీలకు వెళ్లిన ఒక యువతి తన బూట్లు, ఇతర అవసరాల కోసం మేకలను అమ్ముకోవాల్సి వచ్చిందన్న వార్తలను చదివిన తరువాత ఈ దేశానికి ఏమైంది, పాలకులు, ఉన్నత అధికార యంత్రాంగానికి చర్మం అంత మెక్కిందా అన్న సందేహాలు కలుగు తున్నాయి.

## నిధుల కొరత, మౌలిక వసతుల లేమి

నూతన ఆవిష్కరణలు, క్రీడల్లో ప్రతిభాపాటవాలు ఎంతగా ప్రదర్శితమైతే అంతగా ప్రపంచంలో దేశ ప్రతిష్ట ఇనుమడించు తుంది. మనదేశంలో యేటా క్రీడలకు కేటాయిస్తున్న సొమ్ము 40 నుంచి 53 కోట్ల డాలర్లవరకు ఉంది. అదే చైనాలో 2వేల నుంచి 3,300 కోట్ల డాలర్లు. ఇంత తక్కువ కేటాయిస్తే పోడియం సంగతి దేవుడెరుగు అసలు పోటీల్లో పాల్గొనేందుకు మనకు అర్హత వస్తుందా అన్నది ప్రశ్న. చైనాలో చిన్నా, పెద్ద స్టేడియాలు 1,70,000 ఉండగా మనదేశంలో వెయ్యి స్టేడియాలు, వాటిలో అంతర్జాతీయ ప్రమాణాలు ఉన్నది కేవలం వందచోట్ల మాత్రమే. పెద్ద మొత్తంలో రాబడి వచ్చే క్రికెట్ స్టేడియాల గురించి చెప్పనవసరం లేదు, పోనీ వాటి ద్వారా వస్తున్న ఆదాయాన్ని ఇతర క్రీడలకు వెచ్చిస్తున్నారా అంటే అదీ లేదు. చైనాలో నాలుగు నుంచి ఆరేండ్ల వయస్సున్న బాలబాలి కలలో ఉన్న ప్రతిభను దేశవ్యాపితంగా గుర్తించి వారిలో జిమ్నాస్టులుగా ఎవరు పనికి వస్తారు, ఎత్తు అవసరమైన వాలీబాల్, బాస్కెట్ బాల్ వంటి క్రీడలకు ఎవరన్నది గుర్తించి వారిని ప్రత్యేకమైన క్రీడా పాఠశాలలకు పంపుతారు. క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించిన వారి గౌరవ ప్రదమైన జీవితాలకు చైనాలో ఎలాంటి ఢోకా ఉండదు.అక్కడి కోచ్‌లు పూర్తి కాలపు ప్రభుత్వ ఉద్యోగులు, వారు తయారు చేసే అథ్లెట్లను బట్టి వారికి వేతనాలు, ఉద్యోగోన్నతులు ఉంటాయి. ఖేలో ఇండియా పథకాన్ని 2017లో ప్రారంభించారు. దేశాన్ని ప్రపంచ క్రీడాశక్తిగా మారుస్తామని చెప్పారు. అంతకు ముందున్న పథకాలన్నింటినీ దీన్లో విలీనం చేశారు.బడ్జెట్ కేటాయింపులు నామమాత్రం. నిపుణులు, పార్లమెంటరీ కమిటీలు ఈ పథకం విఫలమైందన్న విమర్శల తరువాత 2026-31 సంవత్సరాల మధ్య రూ36,441 కోట్లు ఖర్చు చేయాలని కేంద్రం నిర్ణయించింది. అంతకు ముందు యేటా వెచ్చిస్తున్నది 1,300-1,600 కోట్లు మాత్రమే ఉంది. గత మూడేండ్లలో తగిన సామర్థ్య ప్రదర్శనలేదని, డోపింగ్ సమస్యలతో 1,342 మంది అథ్లెట్లను పథకం నుంచి బయటకు పంపినట్లు ఈ ఏడాది ప్రారంభంలో కేంద్ర క్రీడా మంత్రిత్వశాఖ వెల్లడించింది. తగిన ప్రణాళికలు, కేంద్రం-రాష్ట్రాల మధ్య సమన్వయం లేకపోవటంతో నిర్దిష్ట కార్యక్రమా లకు కేటాయించిన నిధులను ఖర్చు చేయకపోవటం, ఇతర అవసరాలకు మళ్లించినట్లు ఒక పార్లమెంటరీ కమిటీ నివేదిక పేర్కొన్నది. క్రీడాకారులకు రవాణా, ఆహారం సమకూర్చటం వంటి అంశాల్లో కూడా అనేక ఫిర్యాదులు ఉన్నాయి. నిధుల కేటాయింపు లేకుండా ఎన్ని కబుర్లు చెప్పినా ప్రయోజనం లేదు. మన దేశంలో క్రీడలకు యేటా తలసరి ఖర్చు కేవలం రూ.24 మాత్రమే. చైనా దీనికి ఎనిమిది రెట్లు, ఆస్ట్రేలియా 30 రెట్లు, అమెరికా అంతకంటే ఎక్కువగా ఖర్చు చేస్తున్నది. ఉదాహరణకు 2024-25లో మనదేశంలో కేంద్రం, రాష్ట్రాలు కేటాయించిన మొత్తం రూ.12,500-14,600 కోట్ల మధ్య ఉండగా చైనా 85వేల నుంచి లక్ష కోట్లుకేటాయించింది. చైనా క్రీడా పరిశ్రమ విలువ 750 బిలియన్ డాలర్ల నుంచి లక్ష కోట్ల వరకు ఉండగా మనదేశంలో 15-20 బిలియన్ డాలర్లు మాత్రమే ఉంది. ఈ కాలంలో కార్పొరేట్లకు ఇచ్చిన సబ్సిడీలు భారీ ఎత్తున పెరిగాయి.

## అధిపత్యాన్ని చాటిన చైనా

ఇటీవలి కాలంలో వివిధ అంతర్జాతీయ క్రీడల్లో మన క్రీడాకారుల రికార్డులు పేలవంగా ఉన్నాయి. అది యుపిఏ పాలన అయినా ఎన్డీయే ఏలుబడిలో కూడా అదే తీరు. చైనా విషయానికి వస్తే 2010 నుంచి ఆసియాలో ప్రథమ, ఒలింపిక్స్‌లో ద్వితీయ స్థానంలో కొనసాగుతోంది.అమెరికాను అధిగమించాలనే లక్ష్యంతో ముందుకుపోతోంది. పారిస్ పోటీలలో అమెరికాతో సమంగా బంగారు పతకాలను పొందింది. అమెరికన్లు మొత్తం 126 సాధించగా చైనీయులు 91 పొందారు. మనదేశం బంగారు పతకాలకు సుదూరంగా ఉండటమే కాదు, ఇతర పతకాలూ చెప్పుకోదగ్గ స్థాయిలో లేవు. స్వాతంత్ర్యా నికి ముందు మూడు, తరువాత ఐదు స్వర్ణాలను హాకీలో సాధించాము. వ్యక్తిగతంగా అభినవ్ భింద్రా, నీరజ్ చోప్రా బంగారు పతకాలను సాధించారు. టోకియో పోటీల్లో మొత్తం ఏడు పతకాలు సాధించగా పారిస్‌లో ఆరు వచ్చాయి. ఇప్పటివరకు మన దేశానికి వచ్చిన మొత్తం పతకాలు కేవలం 41 మాత్రమే. ఆసియా క్రీడల్లో గతంలోనూ, తాజాగా నాలుగో స్థానంలో మనదేశం ఉంది. కమ్యూనిస్టు చైనాను ఐక్యరాజ్యసమితిలోనే కాదు, ఒలింపిక్స్‌లో కూడా 1980వరకు గుర్తించలేదు. తొలిసారి 1984 లాస్ ఏంజల్స్‌లో ఐదు స్వర్ణాలతో బోణీ చేసింది. బీజింగ్ ఒలింపిక్స్ 2008లో గరిష్టంగా 48 సాధించింది. అంతర్జాతీయ స్థాయి అథ్లెట్‌ను తయారు చేయాలంటే పది-పన్నెండు సంవత్సరాలు పడుతుంది. పది నుంచి పదిహేనువేల గంటలపాటు సాధన చేయాల్సి ఉంటుంది. ఇది చిన్నతనం నుంచే సాధ్యం. ఇందుకయ్యే ఖర్చు కూడా ఎక్కువే. ప్రభుత్వాలు భరిస్తే తప్ప మనవంటి దేశాల్లో సామాన్యులకు సాధ్యం కాదు. క్రీడల నుంచి రిటైరైన తరువాత గౌరవ ప్రదమైన వేతనంతో కూడిన ఉపాధి లేకపోతే వారి పరిస్థితి అగమ్యగోచరమే. మనదేశం తరపున అంతర్జాతీయ పోటీల్లో ప్రాతినిధ్యం వహించేవారిలో 35 నుంచి 40శాతం వరకు పంజాబ్, హర్యానాల నుంచే ఉంటున్నారు. వాటి జనాభాతో పోలిస్తే ప్రాతినిధ్యం చాలా ఎక్కువ. ఇతర రాష్ట్రాలు ఎందుకు వాటి మాదిరి ప్రోత్సహించటం లేదన్నది ప్రశ్న.

## భారత్‌లో పునాది స్థాయిలోనే నిర్లక్ష్యం

ఉన్నంతలో దక్షిణాదిలో తమిళనాడు, కేరళ ముందున్నాయి. విషాదం ఏమిటంటే ప్రభుత్వ పాఠశాలల్లో పిఈటిలను నియమించకుండా, ప్రైవేటు పాఠశాలలకు క్రీడా స్థలాలు లేనప్పటికీ అనుమతిస్తున్న పాలకపార్టీల పెద్దలు ఉట్టికి ఎగరలేక పోయినా స్వర్గానికి తీసుకుపోతామన్నట్లుగా ఒలింపిక్స్ క్రీడల నిర్వహణల గురించి మాట్లాడుతుంటే దేంతో నవ్వాలో అర్థం కావటం లేదు. విద్యాహక్కు చట్టం ప్రకారం బోధన టీచర్లు, పిఈటిలు ఎందరుండాలో నిర్దేశించారు. సిబిఎస్ఈ అనుబంధ స్కూళ్లలో ప్రతి దశ ప్రైమరి, సెకండరీ, సీనియర్ స సెకండరీలకు ఒక్కో పిఈటి ఉండాలి. ప్రతి ఐదు వందలకు ఒక పిఈటి నియామకం జరగాలి. వంద మంది విద్యార్థులున్నా ఒక పిఈటి నియామకం జరగాలి. రాష్ట్ర ప్రభుత్వాలు వేర్వేరు నిబంధనలను పాటిస్తున్నాయి. ప్రతి ఏడు వందల మందికి ఒక పిఈటి నియామకం అంటూ తమిళనాడు ప్రభుత్వం నిబంధనలు మారిస్తే అక్కడ తీవ్ర వ్యతిరేకత వెల్లడైంది. ప్రైవేటు స్కూళ్లకు ఆటస్థలాలు లేకపోయినా తల్లిదండ్రులు ఎగబడి వాటిలో పిల్లల్ని చేర్చటం చూస్తున్నాం. తాజా యుడిఐఎస్ఈ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్) 2025-26 నివేదిక ప్రకారం దేశంలో 14లక్షల 66వేల స్కూళ్లున్నాయి. మిడిల్, సెకండరీ, సీనియర్ సెకండరీ స్కూళ్లు 5-6లక్షల ఉన్నాయనుకుంటే కనీసం అంతే సంఖ్యలో పిఈటిలు అవసరం. పదిలక్షలకు పైగా ప్రభుత్వ స్కూళ్లు ఉన్నట్లు అంచనా. ఉదాహరణకు ఒక గ్రామంలో రెండు లేదా మూడు ప్రాథమిక పాఠశాలలు ఉంటే వాటన్నింటికీ కనీస ఒక పిఈటి అయినా నియమించాలి. విషాదం ఏమిటంటే అసలు ఎందరు పిఈటిలు కావాలనే లెక్కలే మనదేశంలో లేవు. అయినా ఒలింపిక్స్ గురించి మాట్లాడతాము. విద్యారంగ నిపుణుల అంచనా ప్రకారం ప్రవేటు లేదా ప్రభుత్వ స్కూళ్లలో 1.2లక్షల నుంచి 1.5లక్షల వరకు పిఈటిలు ఉన్నారు. అయితే కనీసంగా 5.5 నుంచి ఆరులక్షలు అవసరం. కర్నాటకలో 45 తెలంగాణాలో 38శాతం స్కూళ్లలో పిఈటిలు లేరన్నది ఒక సమాచారం.

ఆరెస్సెస్ సంస్థ ఆరోగ్య విభాగమే " ఆరోగ్య భారతి ". అది గర్భ విజ్ఞాన సంస్కారం పేరుతో ఒక కార్యక్రమాన్ని చేపట్టింది. సాంప్రదాయ ఆయుర్వేద పద్ధతిలో గర్భాలను శాస్త్రీయంగా శుద్ధి చేసి ఉత్తమ సంతతిని పెంపొందింప చేయాలన్న ఒక అశాస్త్రీయ లక్ష్యాన్ని ప్రకటించారు. వారి ప్రయోగంలో పాల్గొన్న దంపతులు కనే పిల్లలు మంచి రంగు, రూపు, పొడవుగా ఉంటారని, మంచి ఆరోగ్యం, తెలివితేటలతో పాటు పూర్తి స్థాయిలో సాంస్కృతిక విలువలు కలిగి ఉంటారని చెప్పారు. మూడు నెలల పాటు ఆ ప్రయోగంలో పాల్గొనే దంపతులు ఎప్పుడు సంయోగ ప్రక్రియలో పాల్గొనాలో, పురుషులు శుక్రకణాలు, మహిళల అండాలను ఎలా శుద్ధి చేయించుకోవాలో నిర్దేశిస్తారు. ఆరెస్సెస్ చేస్తున్న ఈ ప్రయోగాల గురించి 2017లో వెల్లడి కావటంతో తీవ్ర విమర్శలు వచ్చాయి. ఆర్యజాతిని పరిశుద్ధంగా ఉంచాలంటే మలినులైన యూదులను అంతం చేయాలని జర్మన్ హిట్లర్ వారిని ఊచకోత కోసిన సంగతి తెలిసిందే. మనదేశంలో అలాంటి మారణ కాండ సాధ్యం కాదు గనుక ''ఉత్తమ జాతి'' ప్రతిసృష్టికి ఆరెస్సెస్ పూనుకుంది.

## అసంబద్ధ ప్రయోగాలతో ఆరెస్సెస్

ఆరెస్సెస్ సంస్థ ఆరోగ్య విభాగమే " ఆరోగ్య భారతి ". అది గర్భ విజ్ఞాన సంస్కారం పేరుతో ఒక కార్యక్రమాన్ని చేపట్టింది. సాంప్రదాయ ఆయుర్వేద పద్ధతిలో గర్భాలను శాస్త్రీయంగా శుద్ధి చేసి ఉత్తమ సంతతిని పెంపొందింప చేయాలన్న ఒక అశాస్త్రీయ లక్ష్యాన్ని ప్రకటించారు. వారి ప్రయోగంలో పాల్గొన్న దంపతులు కనే పిల్లలు మంచి రంగు, రూపు, పొడవుగా ఉంటారని, మంచి ఆరోగ్యం, తెలివితేటలతో పాటు పూర్తి స్థాయిలో సాంస్కృతిక విలువలు కలిగి ఉంటారని చెప్పారు. మూడు నెలల పాటు ఆ ప్రయోగంలో పాల్గొనే దంపతులు ఎప్పుడు సంయోగ ప్రక్రియలో పాల్గొనాలో, పురుషులు శుక్రకణాలు, మహిళల అండాలను ఎలా శుద్ధి చేయించుకోవాలో నిర్దేశిస్తారు. ఆరెస్సెస్ చేస్తున్న ఈ ప్రయోగాల గురించి 2017లో వెల్లడి కావటంతో తీవ్ర విమర్శలు వచ్చాయి. ఆర్యజాతిని పరిశుద్ధంగా ఉంచాలంటే మలినులైన యూదులను అంతం చేయాలని జర్మన్ హిట్లర్ వారిని ఊచకోత కోసిన సంగతి తెలిసిందే. మనదేశంలో అలాంటి మారణ కాండ సాధ్యం కాదు గనుక ''ఉత్తమ జాతి'' ప్రతిసృష్టికి ఆరెస్సెస్ పూనుకుంది. దేశంలో అత్యధిక రాష్ట్రాల్లో తాము లేదా తమ మిత్రులే అధికారంలో ఉన్నట్లు బీజేపీ చెప్పుకుంటున్నది, వాస్తవం కూడా. చిన్నతనం నుంచి దేశ భక్తి పేరుతో మగపిల్లలతో,దుర్గావాహిని పేరుతో ఆడపిల్లలతో కర్రలు కత్తులు, త్రిశూలాలు పట్టించేందుకు, హిందుత్వ రక్షణ పేరుతో మతోన్మాదాన్ని ఎక్కించేందుకు పనిచేస్తున్నది. ఆరెస్సెస్ గత వందేండ్లుగా వారిని దేశ ప్రతిష్టను పెంచే క్రీడలవైపు ఎందుకు ప్రోత్సహించటం లేదన్నది ప్రశ్న!

# యువతకేదీ ఉపాధి?

చదువులు పూర్తిచేసినా ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు దొరకక విద్యార్థులు, నిరుద్యోగ యువత తీవ్ర నిరాశకు గురవుతున్నారు. దేశంలో ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా ఉన్నప్పటికీ, వారికి తగిన ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. 2025 పిఎల్ఎఫ్ఎస్ గణాంకాల ప్రకారం దేశంలో 15-29 ఏళ్ల యువతలో నిరుద్యోగిత రేటు 9.9 శాతంగా ఉంది. తెలంగాణలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. యువతకు చదువు పూర్తయిన తర్వాత గౌరవప్రదమైన, స్థిరమైన ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. చదువుకు తగ్గ ఉద్యోగాలు లభించకపోవడంతో చాలామంది యువత తక్కువ వేతనాలతో, తమ విద్యార్హతలకు సంబంధం లేని ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తూ నిస్తేజంగా జీవిస్తున్నారు. నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కొరత యువత భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతోంది. దేశంలోని దాదాపు 250 జిల్లాల్లో 15–29 ఏళ్ల యువతలో 25 శాతానికి పైగా ఉద్యోగం, విద్య లేదా వృత్తి శిక్షణ-ఈ మూడింటిలో ఏదీ పొందడం లేదనే గణాంకాలు పరిస్థితి తీవ్రతను తెలియజేస్తున్నాయి.

కేంద్ర ప్రభుత్వం 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని ప్రకటిస్తూ యేటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చింది. తెలంగాణలోనూ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి ఏడాదిలోనే ఉద్యోగ క్యాలెండర్, రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ వంటి హామీలు ఇచ్చినా వాటి అమలుపై యువతలో నిరాశ నెలకొంది. ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలు కేవలం ప్రచారానికి పరిమితం కాకుండా, నిర్దిష్ట





కాలపరిమితిలో అమలు చేయాలి. ఖాళీగా ఉన్న ప్రభుత్వ పోస్టులను గుర్తించి పెద్ద ఎత్తున నోటిఫికేషన్లు విడుదల చేసి నియామకాలు చేపట్టాలి.ప్రభుత్వ ఉద్యోగాలకే పరిమితం కాకుండా దేశంలో ఉన్న సహజ వనరులు, సాగుభూమి, విస్తారమైన మానవ వనరులను సమర్థంగా వినియోగించుకోవాలి. ప్రజల అవసరాలకు అనుగుణంగా స్థానికంగానే వస్తువులు, సేవలు ఉత్పత్తి చేసే విధంగా పరిశ్రమలను అభివృద్ధి చేయాలి. స్థానిక మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పరిశ్రమలను ఏర్పాటు చేసి, వాటికి అవసరమైన నైపుణ్యాలను స్థానిక యువతకు అందిస్తే చదువు పూర్తయిన తర్వాత ఉపాధి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి తగ్గుతుంది.

పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయాల వరకు స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులను విద్యలో భాగం చేయాలి. ప్రతి జిల్లాలో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేసి స్థానిక మార్కెట్, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించాలి. చదువుతో పాటు నైపుణ్యం, నైపుణ్యంతో పాటు ఉపాధి లభించేలా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దాలి. 'లెర్నింగ్‌తో పాటు ఎర్నింగ్' అనే విధానానికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా యువతను స్వయం ఉపాధి వైపు కూడా ప్రోత్సహించాలి.

విద్యారంగానికి తగినంత బడ్జెట్ కేటాయించి నాణ్యమైన విద్యను అందించాలి. మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయులు లేకుండా పాఠశాలలను మూసివేయడం భవిష్యత్తు మానవ వనరులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. పాఠశాలలను మూసివేయడం కంటే వాటిని బలోపేతం చేసి, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు భవిష్యత్తులో ఉపాధి పొందేందుకు అవసరమైన నైపుణ్యాలను అందించాలి. విద్యపై పెట్టుబడి పెట్టడం ద్వారా మాత్రమే దేశ మానవ వనరులను సమర్థంగా అభివృద్ధి చేయగలం.నిరుద్యోగ యువతకు సబ్సిడీ రుణాలు అందించి స్వయం ఉపాధి అవకాశాలను ప్రోత్సహించాలి. యువత తమకు ఉన్న నైపుణ్యాలతో చిన్న వ్యాపారాలు, ఉపాధి కార్యక్రమాలు ప్రారంభించేందుకు ప్రభుత్వాలు ఆర్థిక సహాయం అందించాలి. ఒక యువకుడికి స్వయం ఉపాధి కల్పించడం ద్వారా అతని కుటుంబ ఆదాయం పెరగడమే కాకుండా మరికొందరికి కూడా ఉపాధి కల్పించే అవకాశం ఉంటుంది. దీనివల్ల వ్యక్తిగత ఆదాయాలు పెరగడంతో పాటు రాష్ట్ర, దేశ ఆర్థిక వ్యవస్థ కూడా బలోపేతమవుతుంది.

దేశంలో ఉన్న విస్తారమైన మానవ వనరులను సక్రమంగా వినియోగించుకుంటే నిరుద్యోగ సమస్యను అవకాశంగా మార్చుకోవచ్చు. స్థానిక అవసరాలకు అనుగుణంగా చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించడం, యువతకు శిక్షణ ఇవ్వడం, స్వయం ఉపాధికి రుణాలు అందించడం ద్వారా కుటుంబ ఆదాయాలు పెరగడంతో పాటు దేశ ఆర్థిక వ్యవస్థ కూడా బలపడుతుంది. యువతను కేవలం ఓటు వేసే యంత్రాలుగా కాకుండా దేశ భవిష్యత్తును నిర్మించే శక్తిగా ప్రభు త్వాలు గుర్తించాలి. ఉద్యోగాలు, నైపుణ్యాలు, పరిశ్రమలు, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించినప్పుడే యువతలో విశ్వాసం పెరుగుతుంది. నిరుద్యోగ సమస్యను పరిష్కరించ కుండా కేవలం ఎన్నికల హామీలతో యువతను మభ్యపెట్టే రోజులు ఎక్కువ కాలం ఉండవు. రాబోయే రోజుల్లో విద్యార్థి, నిరుద్యోగ యువత తమ సమస్యలపై ప్రభుత్వాలను నిలదీసి ప్రశ్నించే పరిస్థితి తప్పదు.



అనంతుల మధు,
9505866698

# పార్టీ మార్పిళ్ల ప్రజాస్వామ్యం



సంగిరెడ్డి హనుమంత రెడ్డి,
94902 04545

2022-26 మధ్య నూట పదకొండు మంది చట్ట నిర్మాతలు పార్టీలు మార్చారని ప్రజాస్వామ్య సంస్కరణల సంస్థ (ఎడిఆర్), జాతీయ ఎన్నిక కాపలా (ఎన్.ఈ.డబ్లు) తాజాగా నివేదించాయి. ఈ మార్పిళ్లు పదిహేడు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో జరిగాయి. కొన్ని ప్రభుత్వాలను మార్చాయి. కేంద్ర ప్రభుత్వ బలాన్ని పెంచాయి. 1990-2000 మధ్య గోవాలో పదమూడు మంది ముఖ్యమంత్రులు మారారు. 2014 తర్వాత మహారాష్ట్రలో ముప్ఫయి నెలల్లో మూడుసార్లు ప్రజాస్వామ్యం భ్రష్టుపట్టింది. రాష్ట్రపతిని ఫాసిమైల్ సంతకానికి దిగజార్చింది. గోవా, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, కర్నాటక, మధ్య ప్రదేశ్, పుదుచ్చేరిలలో మార్పిళ్లు ప్రభుత్వాలను మార్చాయి. ఈ మార్పిళ్ల అతిపెద్ద లబ్ధిదారు బీజేపీ. 2016-20 మధ్య పార్టీలు మార్చిన చట్ట నిర్మాతల్లో 45శాతం బీజేపీలో చేరారు. త్రిపుర, బెంగాల్‌లో కాంగ్రెస్, తృణముల్, వామపక్ష సభ్యులను చేర్చుకుంది బీజేపీ.

కృష్ణుడే నిన్ను పాంచాలి ఆరవ పతిని చేస్తానన్నా కర్ణుడు పక్షం మారలేదు. ఇది కర్ణుల కరువు కాలం. విభీషణ భాతృ వంచన రాజ్యం. బీజేపీ ప్రజాస్వామ్య పతన యజ్ఞం. బీజేపీ ప్రతిపక్షాలను మార్పిళ్ల హోమంలో మాడుస్తోంది. మోడీ విధేయ ఫాసిమైల్ ప్రెసిడెంట్ల, సంఘ్ గవర్నర్ల, పాలకపక్ష స్పీకర్ల మద్దతుతో క్రతువు కాలుతోంది. కొన్ని పార్టీలు తమ అభ్యర్థులను ఆలయాలు, చర్చిలు, దర్గాలలో తిప్పి పార్టీ వదలమని ప్రమాణాలు చేయించుకున్నాయి. కొన్ని పార్టీలు ప్రమాణపత్రాలు రాయించుకున్నాయి. దేవుళ్లు కాని, నైతిక వాగ్దానాలు కాని, మార్పిళ్ల వ్యతిరేక చట్టం కాని అంగళ్ల మార్పిళ్లను ఆపలేదు.

వెంకయ్య ఉపాధ్యక్షునిగా మార్పిళ్లపై నీతులు చెప్పారు. కాని టీడీపీ రాజ్యసభ సభ్యుల చట్టవ్యతిరేక బీజేపీ చేరికను నీతితప్పి ఆమోదించారు. తెలంగాణ టీడీపీ సభ్యుల టీఆర్ఎస్ ప్రవేశాన్ని విమర్శించిన చంద్రబాబు ఏపీలో పాత పార్టీ సభ్యత్వం వదలని ఫిరాయింపుదార్లను మంత్రులను చేశారు. నాడు టీడీపీ-బీజేపీ మిత్రపక్షం. ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, బీజేపీకి చెడ్డపేరు రాకూడదని నాటి బీజేపీ మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు, కాంగ్రెస్ పూర్వ కేంద్ర మంత్రి పురంధరేశ్వరి మోడీ, షాలకు రాశారు. ఇది చంద్రన్నపై కోపమే కాని ప్రజాస్వామ్య నిబద్ధత కాదు. బీజేపీలోకి మార్పిళ్లను ఈ "ప్రజాస్వామ్యవాది" వ్యతిరేకించలేదు.

ప్రజాస్వామ్య పునాదుల పెకలింపుకు ఒక పార్టీ నుంచి మరో పార్టీకి గెంతితే చాలని మాజీ కేంద్ర మంత్రి, లోకసభ స్పీకర్, సామ్యవాద నాయకుడు, గాంధీయవాది కీ.శే. రబీ రే అన్నారు. పార్టీ మార్పిళ్లు వికృతమై ప్రజాస్వామ్యానికే చీడగా మారతాయని రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేదు. రాజ్యాంగం అమలైన 35 ఏండ్లకు అత్యధిక సంఖ్యాబలం ఉన్న రాజీవ్ ప్రభుత్వం 'మార్పిళ్ల వ్యతిరేక చట్టం' చేయాల్సి వచ్చింది. ఈ చట్టం 'రాజ్యాంగ 10వ షెడ్యూల్, రాజ్యాంగ (52వ సవరణ) చట్టం, 1985 ద్వారా ప్రవేశ పెట్టబడి, రాజ్యాంగ (91వ సవరణ) చట్టం, 2003 ద్వారా సవరించబడింది. ఈ చట్టం పార్టీ మార్పిళ్లను చట్టవిరుద్ధం చేయలేదు. క్లుప్తంగా 10వ షెడ్యూల్ నిబంధనలు: 1. చట్టసభలకు ఒక పార్టీ నుంచి ఎన్నికైన నియమించబడిన సభ్యుడు ఆ పార్టీ సభ్యత్వాన్ని ఐచ్ఛికంగా వదులుకున్నా, సభలో ఆ పార్టీ ఆదేశాలకు వ్యతిరేకంగా ఓటేసినా, ఓటింగ్ నుండి తప్పుకున్నా సభా సభ్యత్వానికి అనర్హుడు అవుతాడు 2. స్వతంత్ర సభ్యుడు రాజకీయ పార్టీలో చేరితే అనర్హుడవుతాడు 3. ఏ పార్టీకీ చెందని నియామక సభ్యుడు ఆరునెల్ల తర్వాత రాజకీయ పార్టీలో చేరితే అనర్హుడవు తాడు 4. మూడింట రెండొంతుల సభ్యుల ఆమోదంతో



ఒక పార్టీ ఇంకో పార్టీలో విలీన మైతే అనర్హత కాదు 5. దిగువ సభల సభాధిపతులు, ఉప సభాధిపతులు, ఎగువ సభల అధ్యక్ష ఉపాధ్యక్షులు తమ పార్టీతో సంబంధం తెంచుకోటం అనర్హత కాదు 6. అనర్హతను సభాధ్యక్షుడు నిర్ణయిస్తారు. సభాధ్యక్షుని అనర్హతను నిర్ణయించవలసివస్తే సభ ఎన్నుకున్న మరొక సభ్యుడు ఆ పనిచేస్తారు 7. 10వ షెడ్యూల్ అమలుకు నియమాలుచేసే అధికారం సభాధ్యక్షునిదే. అయితే వాటిని సభ ముందుంచాలి. సభ వాటిని సవరించవచ్చు. తిరస్కరించవచ్చు. 8. పార్లమెంటుకు, ఎంపీలకు ప్రత్యేక అధికారాలు, హక్కులు, మినహాయింపులనిచ్చే రాజ్యాంగ నిబంధనలు 105, 194 ల నిమిత్తం లేకుండా 10వ షెడ్యూల్ నియమాల తిరస్కరణ సభాహక్కుల ఉల్లంఘనగా పరిగణించబడుతుంది.

1985 డిసెంబర్‌లో లోకసభ స్పీకర్ ప్రతిపాదించిన 10వ షెడ్యూల్ 8వ పేరా నియమాలు 18 మార్చి1986 నుంచి అమలయ్యాయి. సభ్యత్వ అనర్హత నిర్ణయాధికారం స్పీకర్లదే. స్పీకర్లు పాలక పార్టీకి రాజీనామా చేయరు. దానితో సంబంధాలు కొనసాగిస్తారు. (ఇది 10వ షెడ్యూల్ 5వ నిబంధన ఉల్లంఘన.) తమ నాయకునికి నమ్మినబంటులా ఉంటారు. ఆయన అభీష్టాన్ని నెరవేర్చకుంటే తమ పదవి ఊడుతుందని వారికి తెలుసు. చట్టాన్ని నిష్పక్షపాతంగా అమలుచేయరు. ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన స్పీకర్లు అధికార పక్షీయులుగా పాలక పార్టీల ప్రయోజనాలు కాపాడు తున్నారు. పార్టీ ఫిరాయించిన వ్యక్తి పాత పార్టీ సభ్యత్వాన్ని 'ఐచ్ఛికంగా' వదులుకున్నట్లే. 10వ షెడ్యూల్ ఒకటో నిబంధన ప్రకారం ఆ సభ్యుడు చట్టసభ సభ్యత్వానికి అనర్హుడు. స్పీకర్లు విజ్ఞత, విచక్షణలను వాడరు. అనర్హతను ప్రకటించరు. 8వ నిబంధన ప్రకారం ఇది సభాహక్కుల ఉల్లంఘన.

ప్రభుత్వ ఏర్పాటుకు ఆధిక్యత లేకపోతే ప్రతినిధులు ఫిరాయిస్తారు. పార్టీ మారి ప్రభుత్వాలను పడగొట్టిన, నిలబెట్టిన సందర్భాలు ఎన్నో. ఇప్పుడు పార్టీ మారి పాలకపార్టీలో దూరుతున్నారు. గుత్తసంస్థల అధిపతులు రాజకీయులయ్యారు. దొడ్డిదార్లలో వ్యాపార అభివృద్ధి, ఆస్తుల సంపాదన, అక్రమాస్తుల రక్షణ వారి ప్రధాన అవసరాలు. అధికారసుఖాలు మరిగినవారు కుర్చీ లేకుండా బతక లేరు. పాలక పార్టీకి మారుతారు. దానితో 'నీకిది నాకది' సూత్రంలో ఆర్థిక, అధికార పంపకాలు, తప్పుల నుంచి తప్పించుకోవడం, అవినీతి కుంభకోణాలు, ఆస్తుల జప్తులు, న్యాయ విచారణల నుంచిరక్షణ, అక్రమ సంపాదన కొనసాగింపు/ఏర్పాటు ఫిరాయింపుల లక్ష్యం. పాలక పార్టీలు తమ తప్పుడు విధానాలను, నిరంకుశ పాలనను ప్రశ్నించే ప్రతిపక్షాలను బలహీనపరుస్తున్నాయి. బలహీన ప్రతిపక్షం, ప్రతిపక్షరాహిత్యం ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తాయి. ఏ పార్టీ దీనికి అతీతంకాదు. తమవారు పార్టీమారితే విమర్శ. ఇతర్లు తమ పార్టీలోకొస్తే ప్రోత్సాహం. ఇతర సందర్భాల్లో మౌనం. ఒక పార్టీ సిద్ధాంతాలపై, ప్రణాళికపై ఐదేండ్లకు ఎన్నుకోబడిన ప్రతినిధులు పార్టీ మారితే పాత పార్టీ సిద్ధాంతాలు, ప్రణాళికలపై తమను ఎన్నుకున్న ప్రజలను మోసగించడమే. పాత పార్టీ నుంచిపొందిన ప్రాతినిధ్యాన్ని, పదవులను, హోదాలను వదిలేయాలి.

స్పీకర్ పార్టీరహితంగా, తటస్థంగా ఉండాలని రాజ్యాంగ లక్ష్యం. పార్టీ మార్పిళ్లలో అనర్హత ప్రకటనలో స్పీకర్ల పాత్రను పునరాలోచించమని 2020లో సుప్రీంకోర్టు పార్లమెంటుకు గట్టిగా సూచించింది. స్పీకర్ పదవులను ఏ పార్టీకీ చెందని రాజ్యాంగ నిపుణులకు ఇవ్వాలి. సభ్యత్వ అనర్హత నిర్ణయాధికారాన్ని ఎన్నికల సంఘానికో, న్యాయవ్యవస్థకో, స్వాధికార సంస్థకో అప్పజెప్పాలి. నిర్ణయాన్ని వెంటనే ప్రకటించాలి. అనర్హులు సభ్యులుగా కొనసాగే అవకాశమివ్వరాదు. పార్టిమార్పిళ్లకు ముందే రాజీనామా తప్పనిసరి చేయాలి. నేటి ఎన్నిక విధానం పాలకపక్షాల అనుకూలం. చట్టసభల్లో ప్రత్యామ్నాయ పక్షాల ఉనికికి ఎన్నికల సంస్కరణలు అవసరం. దామాషా పద్ధతిలో వ్యక్తిని కాక పార్టీని ఎన్నుకుంటారు. మార్పిళ్లు ఉండవు. ఓటమి ప్రసక్తి లేనప్పుడు ప్రజలు కమ్యూనిస్టులకు ఓటేస్తారు. వామపక్షాలు ఎన్నికల సంస్కరణలకు ఉద్యమించాలి. బలమైన పౌరసంఘాలను నిర్మించాలి. మార్పిళ్లను నిరసించేటట్లు ప్రజలను చైతన్యపర్చాలి. ఫిరాయింపుల్లో పదవుల రాజీనామాకు వత్తిడి పెంచాలి.

# ఇక రెండు రోజులే

## ఆర్టీసీ ఎన్నికలకు సమాయత్తం
## జోరుగా సంఘాల ప్రచారం
## దద్దరిల్లుతున్న డిపోలు
## సమస్యలు కొలిక్కి వచ్చేనా !?



**నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్**

తెలంగాణ ఆర్టీసీ ఎన్నికలకు సమయం దగ్గర పరడింది. ఇక రెండు రోజులే మిగిలాయి. ఈ నెల తొమ్మిది శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఇందుకోసం కార్మిక శాఖ ప్రోటోకాల్‌ను పూర్తిచేసింది. ఆ శాఖ సంయుక్త కమిషన్ సునీతా గోపాల్‌దాస్ ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం సైతం ఆర్టీసీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నది. ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు, సిబ్బంది సమస్యల పరిష్కారం గుర్తింపు సంఘం ఎన్నికలతో ముడిపడి ఉన్నాయి. అలాగే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం ఇందులో మరింత కీలకం. ఇప్పటికే పలు దఫాలుగా చర్చలు జరిగినా, విలీనంతో అనేక సమస్యలు పరిష్కారమవుతాయని ఇటు సంఘాలు, అటు కార్మికుల అంచనగా ఉంది. ప్రభుత్వం మాత్రం ఆర్టీసీని సర్కారులో విలీనం చేస్తే తమకు ప్రత్యేక అధికారాలు వస్తాయనే భావనతో ఉంది. ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్లకు ఆర్టీసీ స్థలాన్ని కేటాయించిన నేపథ్యంలో అటు ఆర్టీసీ యాజమాన్యం, అటు ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కార్పొరేషన్‌కు ప్రత్యేక చట్టం ఉందని అంటూనే విలువైన స్థలాన్ని ప్రభుత్వానికి ఆర్టీసీ యాజమాన్యం అప్పగించడం విమర్శలు వస్తున్నాయి. తర్వాత ఈ సమస్యపైనా గొంతు పెకిలే అవకాశాలు లేకపోలేదని సంఘాల నేతలు అంటున్నారు. ఇప్పటికే ఆందోళన వ్యక్తమవుతున్నా, సంఘాలు, నాయకులంతా ఎన్నికల పనుల్లో తీరికలేకుండా ఉండటంతో దీనిపై అనుకున్నంత స్థాయిలో స్పందన రాలేదని సంఘాల అభిప్రాయం. ఈనెల తొమ్మిదిన పోలింగ్ జరగనుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 97 డిపోల్లో ఎన్నికల పోలింగ్ చేపట్టనున్నారు. ఉదయం ఐదు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. అలాగే మరో 11 వర్క్‌షాపుల్లో చేపడతారు. మొత్తం 48,327 మంది ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో డ్రైవర్లు 19,420 మంది, కండక్టర్లు 18,110, మెకానిక్‌లు 6,200 మంది, సిబ్బంది 4,597 మంది పాల్గొంటారు. అలాగే విధుల్లో ఉన్న దూరప్రాంత సర్వీసుల సిబ్బందికి ఈనెల 14 , 15 తేదీల్లో ఓటేయడానికి పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పిస్తారు. ఈనెల 17 శనివారం హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో ఓట్ల లెక్కింపు చేపడతారు. అనంతరం ఫలితాలను ప్రకటిస్తారు. ఎన్నికల్లో పోటీచేయడానికి కేవలం 12 సంఘాలు మాత్రమే అర్హత సాధించిన విషయం తెలిసిందే.

### ఎన్నికల్లో కీలక అంశాలు

ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు, సిబ్బంది కోసం ప్రభుత్వం ఇప్పటికే మూడు ప్రధాన డిమాండ్లను అంగీకరించింది. ఇందులో 11 శాతం పీఆర్సీ ఒకటి. కాగా ఇంకా అమల్లో కి రాలేదు. ఎన్నికల తర్వాతే ఇది అమలయ్యే అవకాశం ఉన్నట్టు ఇటు అధికారులు, అటు సంఘాల నేతలు చెబుతున్నారు. రూ. 8,431 కోట్ల మేర రిటైర్మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది.

ప్రభుత్వంలో విలీనం డిమాండ్ విషయంలో అన్ని సంఘాలు ఒక్కటిగా ఉన్నాయి. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం నేపథ్యంలో కండక్టర్లపై పనిభారం రెట్టింపు అయిందని సంఘాలు చెబుతున్నాయి. ఇందుకు టికెట్‌కు రూ. 3 ప్రోత్సాహకం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాయి.

**జోరుగా ప్రచారం**

**ఎన్నికల ప్రచారాన్ని సంఘాలు భారీస్థాయిలో చేపడుతున్నాయి. సాధారణ ఎన్నికల తరహాల్లో ప్రచారం నడుస్తున్నది. ఆయా సంఘాల నేతలు రాష్ట్రంలోని ప్రతి డిపో, వర్క్‌షాపు వెళ్లి తమ సంఘానికే ఓటేయాలని కోరుతున్నారు. తమను ఎన్నుకుంటే సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని కార్మికులు, ఉద్యోగులకు హామీనిస్తున్నారు. రాజకీయ ప్రచారం తరహాలో సాగుతున్నది. జోరుగా డిపోల ప్రాంగణాల్లో ఎక్కడికక్కడ విందులు నడుస్తున్నాయి. ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కొన్ని యూనియన్లు ఓట్ల కోసం నానాతిప్పలు పడుతున్నారు. ఓట్లను కొనుగోలు చేసే పరిస్థితులు సైతం ఉత్పన్నమవుతున్నాయి. పోటీ పెరగడంతో ఎలాగైనా గెలవాలనే తపన అన్ని సంఘాల్లోనూ పెరిగింది. మొబైల్ ఫోన్ల ద్వారా కూడా కీలక నేతలు ఓట్లను అడుగుతున్నారు. ముఖ్యులతో సంప్రదింపులు చేస్తున్నారు.**

# రైతుల ఆదాయాన్ని పెంచే సంస్కరణలకు సిద్ధంగా ఉన్నాం

## కేంద్రం తీసుకొచ్చే సంస్కరణల అమలులో ముందువరుసలో ఉంటాం :
## సంస్కరణ ఉత్సవం -2026లో రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి కె.సురేంద్రమోహన్

**నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్**

రైతుకు ఆదాయాన్ని పెంచే సంస్కరణలు అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామనీ, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే సంస్కరణల అమలులో ముందువరుసలో ఉంటామని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ కార్యదర్శి కె.సురేంద్రమోహన్ ప్రకటించారు. కేంద్ర జౌళి శాఖ, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సీసీఐ), సెంట్రల్ సిల్క్ బోర్డు(సీఎస్‌బీ) ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 'సంస్కరణల ఉత్సవం-2026'ను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కె. సురేంద్ర మోహన్ మాట్లాడుతూ.. రవాణా, పత్తి, జౌళి రంగాల బలోపేతం కోసం ప్రభుత్వ సంస్థలు, వ్యవసాయ విభాగాలు, పరిశ్రమల ప్రతినిధులు, రైతులు కలిసికట్టుగా పనిచేయడం అవసరమని స్పష్టం చేశారు. సాంప్రదాయిక పద్ధతులతో పోలిస్తే హై-డెన్సిటీ ప్లాంటింగ్ సిస్టమ్ (హెచ్‌డీపీఎస్) వల్ల కలిగే ప్రయోజనాలను అభినందించారు. అంకోలాకు వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, రైతులను తీసుకెళ్లి ఆ పద్ధతిపై అధ్యయనం చేయిస్తామనీ, తెలంగాణలో అమలు ఎంత మేర అమలుకు సాధ్యమనే దానిని పరిశీలిస్తామని తెలిపారు. తెలంగాణలో కపాస్ కిసాన్ యాప్ వచ్చే ముందుకు కొంత ఆందోళనలు వ్యక్తమయ్యాయనీ, ఆ యాప్ ద్వారా రైతులకు ఎంతో మేలు జరిగిందని చెప్పారు.

రైతులను రిజిస్టర్ చేయించడంలో తెలంగాణ ముందు వరుసలో ఉందన్నారు. ఏరువాల పోర్టల్‌ను కూడా విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. సీసీఐ సీఎండీ లలిత్‌కుమార్ గుప్తా మాట్లాడుతూ..పత్తి రైతుల ప్రయోజనాలను కాపాడటంలో సంస్థ ప్రయత్నాన్ని, పారదర్శకత, సాంకేతికత, రైతు సంక్షేమం, వ్యాపార నిర్వహణ సౌలభ్యం, వంటి విషయాల్లో సీసీఐ తీసుకొచ్చిన సంస్కరణలను వివరించారు. పత్తి రైతులకు డిజిటల్ అనుసంధానాన్ని సులభతరం చేస్తూ పత్తి కొనుగోళ్లకు సంబంధించిన సమాచారాన్ని అందించే 'కపాస్ కిసాన్ యాప్'... దేశంలో పత్తి దిగుబడి, నాణ్యతను పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్న 'పత్తి ఉత్పాదకత మిషన్ – కపాస్ క్రాంతి'... జౌళి పరిశ్రమకు ముడిసరుకు సులభంగా లభించేలా పత్తిపై ఉన్న నాణ్యత నియంత్రణ ఉత్తర్వులను (క్యూసీవోలను) తొలగించడం, పత్తి బేళ్ల-గింజల బిల్లింగ్ ప్రక్రియను పూర్తిగా డిజిటలైజ్ చేసి పనితీరును వేగవంతం చేసే 'కాట్‌బిజ్' వంటి వినూత్న డిజిటల్ వ్యవస్థల గురించి తెలిపారు. మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్ మాట్లాడుతూ.. పత్తి రైతులకు అండగా నిలవడంలో సమర్థమైన కొనుగోలు ఏర్పాట్లు, ప్రభుత్వ సంస్థల మధ్య సమన్వయం, అడ్డంకులు లేని పారదర్శక విధానం ఎంతో కీలకమని ప్రస్తావించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధన విభాగం సంచాలకులు డాక్టర్ ఎం. బలరాం మాట్లాడుతూ... పత్తి దిగుబడి, నాణ్యతను పెంచడం కోసం శాస్త్రీయ సాగు పద్ధతులు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ సంస్థలు, రైతులు, పరిశ్రమల మధ్య ఉమ్మడి సహకారం అవసరమని నొక్కి చెప్పారు. సిల్క్‌మార్క్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా సీఈవో, సంయుక్త కార్యదర్శి (టెక్నికల్) డాక్టర్ నరేష్ బాబు మాట్లాడుతూ... సిల్క్‌మార్క్ డిజిటలైజేషన్, సెరీ-టూరిజం ప్రణాళికలను వివరించారు. తెలంగాణ కాటన్ మిల్లర్స్, ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... కస్తూరి కాటన్ నాణ్యత, కొనుగోలు, ప్రాసెసింగ్ విధానాలపై జిన్నింగ్, ప్రెస్సింగ్ పరిశ్రమ దృక్పథాన్ని పంచుకున్నారు. పత్తి నాణ్యతను పెంచడంలో, రైతులకు-జౌళి పరిశ్రమకు మధ్య బంధాన్ని బలోపేతం చేయడంలో వ్యాపార భాగస్వాముల పాత్రను ప్రస్తావించారు. రైతులు, ఆయా సంస్థల ప్రతినిధులు తమ అనుభవాలను పంచుకున్నారు.

# రేట్లు పెంచినా తాగుడు తగ్గట్లే..

## డిండికి శ్రీశైలం బ్యాక్ వాటర్ తెచ్చే ఆలోచన
## రెండు ఎమ్మెల్సీలు మావే :ఇష్టాగోష్ఠిలో మంత్రి జూపల్లి



**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

రేట్లు పెంచింతే తాగుడు తగ్గుతుందని భావిస్తే... అలా కాకుండా ఆదాయం పెరుగుతోందని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. మంగళవారం హైదరాబాద్ గాంధీభవన్ లో ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా ముచ్చటించారు. బీఆర్ఎస్ పదేండ్లలో 260 శాతం రేట్లు పెంచితే రూ.10 వేల కోట్ల నుంచి రూ.36 వేల కోట్లకు, తాము పెంచిన రేట్లతో రూ.4 వేల కోట్లకు ఆదాయం పెరిగిందని చెప్పారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం అభ్యర్థుల ఎంపికతోనే సగం గెలిచిందన్నారు. ఎన్నికలు జరిగే రెండు సీట్లను తామే గెలుస్తామని ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు. కల్వకుర్తి పథకం కింద ఆయకట్టు2 లక్షల ఎకరాల నుంచి 4 లక్షలకు పెరిగిందని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. దీంతో 2 లక్షల ఎకరాలకు నీటి కొరత వచ్చిందని చెప్పారు. దీనిపై చర్చించామనీ, డిండి కి శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి తీసుకోవాలనే ఆలోచన ఉందన్నారు. దాంతో తెలంగాణ పూర్తి వాటా వినియోగించుకోవచ్చన్నారు. అధికారుల ను అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని ఇప్పటికే సీఎం ఆదేశించారు. నివేదిక వచ్చిన తర్వాతే నిర్ణయం తీసుకుం టారన్నారు. బ్యాక్ వాటర్ నుంచి నీళ్ళు తీసుకుంటే అచ్చంపేట కి కూడా కలిసి వస్తుందని తెలిపారు. కర్ణాటక ప్రభుత్వం నీళ్ళు ఇస్తుందనీ, ఇబ్బంది లేదని చెప్పారు. సాగు నీటి సమస్య ఉన్న మాట వాస్తవమనీ అంగీకరించారు. లండన్ లో కార్ వాష్, గార్డెనింగ్ కి కూడా నీళ్ళు వాడొద్దు అని చెబుతున్నారని ఉదహరిస్తూ, ప్రపంచమంతా కరువు ఉందని తెలిపారు.

### చెమటలు సహజంగా వస్తాయి

చెమటలు ఎవరో పట్టిస్తే రావనీ, నాచురల్ గా వస్తాయని బీఆర్ఎస్ కొడంగల్ సభ సందర్భంగా చేసిన హెచ్చరికలను జూపల్లి కొట్టిపారేశారు. ఆస్తులపై వ్యవస్థలు చూసుకుంటాయనీ, సీఎం చెప్పిన అసైన్డ్ భూములపై నివేదిక వచ్చిన తర్వాత అంతా బయటికి వస్తుందని తెలిపారు. జూబ్లీహిల్స్ లో మాదిరి ఫలితాలే ఖైరతాబాద్ లో వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. తాను ఓడిపోతే కేటీఆర్ కూడా బాధపడ్డారనీ, కేసీఆర్ ను ప్లానింగ్ బోర్డు అడగాలనీ కేటీఆర్ తనకు సూచించినా తాను అడగలేదని తెలిపారు.


**SREE DATTHA INSTITUTE OF PHARMACY** ESTD 2005
Approved by PCI, New Delhi, Affiliated to JNTUH & Accredited with NAAC A+ Grade
Sheriguda (V) Ibrahimpatnam (M) Greater Hyderabad-501510
Email: admissions@sreedattha.ac.in Ph: 8686888686, 8801099946

**EAPCET-B SPOT ADMISSION NOTIFICATION-2026**

Few Seats are available in B.Pharmacy & Pharm-D. Interested candidates can apply with all relevant documents at college campus. The admission will be finalized as per the guidelines of TG EAPCET-B Convenor 2026.

**SREE DATTHA GROUP OF INSTITUTIONS, CODE-SDGI**
AUTONOMOUS (Approved by AICTE, Affiliated to JNTUH, NAAC A+ and NBA accredited)
Sheriguda(V),Ibrahimpatnam(M), R.R.Dist,
Greater Hyderabad-501510 PH: 8801099946 / 8686888686

**SPOT ADMISSIONS FOR M.TECH – TG-PGECET–2026**

Seats are available for Spot Admissions in M.Tech. in: CSE-2. Candidates interested in Spot Admissions may report to the College with all relevant documents and prescribed tuition fee. Admissions will be made strictly as per the TG-PGECET–2026 Spot Admission Guidelines and availability of seats.


**MOSCHIP®**

**MOSCHIP TECHNOLOGIES LIMITED**
CIN: L31909TG1999PLC032184
Regd Office : 7th Floor, "My Home Twitza", Hyderabad Knowledge City, Hyderabad - 500081. Tel: +91 40 66229292
email: investorrelations@moschip.com website:https://moschip.com

**వాటాదారులకు ప్రకటన**

**భౌతిక రూపంలో ఉన్న ఈక్విటీ వాటాల బదిలీ అభ్యర్థనలను తిరిగిసమర్పించడానికి ప్రత్యేక వెసులుబాటు**

మెసర్స్ మోస్‌చిప్ టెక్నాలజీస్ లిమిటెడ్‌తన వాటాదారులకు తెలియజేయునదేమనగా, సెబీ తన సర్క్యులర్ నెం.HO/38/13/(3)2026-MIRSD-POD/I/3763/2026, తేదీ: జనవరి 30, 2026 ద్వారా భౌతిక రూపంలో ఉన్న ఈక్విటీ షేర్ల బదిలీ అభ్యర్థనలను తిరిగిసమర్పించడానికి ఒక ప్రత్యేక విండోను తిరిగి తెరుస్తున్నట్లు ప్రకటించింది.

పెట్టుబడి ప్రక్రియను సులభతరంచేయడానికి మరియు పెట్టుబడిదారులు కొనుగోలుచేసిన సెక్యూరిటీలకు సంబంధించి వారి హక్కులను పరిరక్షించడానికి, ఏప్రిల్ 1, 2019కి ముందు మొదటగా రూపొందించ బడిన భౌతిక బదిలీపత్రాలను తిరిగిసమర్పించడం కోసం మాత్రమే ఈ ప్రత్యేక విండో ఏర్పాటు చేయబడింది.

ఈ ప్రత్యేక వెసులుబాటు 5 ఫిబ్రవరి, 2026 నుండి 4 ఫిబ్రవరి, 2027 వరకు అందుబాటులో ఉంటుంది; దీనివల్ల వాటాదారులు తమ భౌతిక బదిలీ అభ్యర్థనలను తిరిగి సమర్పించుకోవడానికి ఒక సంవత్సరం సమయం లభిస్తుంది.

పైన పేర్కొన్న సర్క్యులర్‌ను మరింత స్పష్టంగా అర్థం చేసుకోవడానికి, దయచేసి దిగువ ఇవ్వబడిన పట్టికనుచూడండి:

| ట్రాన్స్‌ఫర్ డీడ్ అమలు చేసిన తేదీ | ఏప్రిల్ 01, 2019కి ముందే బదిలీ కోసం సమర్పించారా? | ఒరిజినల్ సెక్యూరిటి సర్టిఫికేట్ అందుబాటులో ఉందా? | ప్రస్తుత విండోలో సమర్పించడానికి అర్హత ఉందా? |
|---|---|---|---|
| ఏప్రిల్ 01, 2019కి ముందు | లేదు (ఇది కొత్తగా సమర్పించడం) | అవును | అవును |
| | అవును (ఇది ఇంతకు ముందే తిరస్కరించబడింది/తిరిగి పంపబడింది) | అవును | అవును |
| | అవును | కాదు | కాదు |
| | కాదు | కాదు | కాదు |

అర్హులైన వాటాదారులు మరిన్ని వివరాల కోసం సర్క్యులర్లను పరిశీలించాలని మరియు ఈ సౌకర్యం యొక్క ప్రయోజనాన్ని పొందడానికి, ప్రత్యేక విండో కాలవ్యవధిలో బదిలీ కోసం తమ భౌతిక వాటాలను కంపెనీ 's ఆర్‌టిఏ, కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్, యూనిట్: మోస్‌చిప్ టెక్నాలజీస్ లిమిటెడ్, సెలీనియం బిల్డింగ్, టవర్-బి, ప్లాట్ నెం.31&32, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రామ్‌గూడ, శేరిలింగం పల్లి, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ-500032, ఇమెయిల్: einward.ris@kfintech.com చిరునామాకు తిరిగిసమర్పించాలని కోరడమైనది.

తదుపరి వివరాల కోసం, పెట్టుబడిదారులు https://tinyurl.com/29ab3727 వద్ద అందుబాటు లో ఉన్న సెబీ సర్క్యులర్‌ను పరిశీలించవచ్చు.

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 07 అక్టోబర్, 2026

For MosChip Technologies Limited
సం/-
సురేష్ బచ్చలకూర
కంపెనీ సెక్రటరీ

# డీఏ జీవోల విడుదల

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించిన డీఏల విడుదలపై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల ఆయా సంఘాలతో నిర్వహించిన చర్చల్లో రెండు డీఏలను విడుదల చేసేందుకు ప్రభుత్వం అంగీకరించిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో 1.1.2024 నుంచి విడుదల చేయాల్సిన డీఏకు సంబంధించి మొత్తం 33 వాయిదాల్లో చెల్లిస్తామని, 1.07.24 నుంచి విడుదల చేయాల్సిన డీఏకు సంబంధించి మొత్తం 27 వాయిదాల్లో చెల్లిస్తామంటూ ప్రభుత్వం ఆ జీవోల్లో పేర్కొంది.

# దేశవ్యాప్తంగా ఆరు స్థానాల్లో ఉపఎన్నికలు

## నంద్రిగామ్, రెజీనగర్‌లో బీజేపీ అక్రమాలు
## రీపోలింగ్ నిర్వహించాలని కాంగ్రెస్ డిమాండ్

**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా దేశంలోని మూడు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతాల్లో ఆరు స్థానాలకు మంగళవారం ఉప ఎన్నికలు నిర్వహించారు. ఇందులో ఐదు అసెంబ్లీ స్థానాలు కాగా, మరొకటి లోక్‌సభ స్థానం. ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా, సాయంత్రం 6 గంటల వరకూ పోలింగ్ జరిగింది. బెంగాల్‌లోని నందిగ్రామ్, రెజినగర్, తమిళనాడులోని మధురాంతకం, ధర్మపురం, పుదుచ్చేరిలోని తట్టంచవాడి అసెంబ్లీ స్థానాలకు, అస్సాంలోని నాగావ్ లోక్‌సభ స్థానానికి ఈ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల సందర్భంగా బెంగాల్‌లోని మేదినీపూర్ జిల్లాలోని నందిగ్రామ్‌లో, ముర్షిదాబాద్‌లోని రెజినగర్‌లో అధికార బిజెపి అక్రమాలు పాల్పడింది. ఈ రెండు స్థానాల్లోనూ అధికార బీజేపీ "ఓట్ల చోరీ, ఓటర్లను బెదిరించడం''కు పాల్పడిం దని, పోలీసులు, భద్రతా దళాలు పక్షపాతంతో వ్యవహరించారని కాంగ్రెస్ ఆరోపించింది. ఈ నియోజకవర్గాల్లోని అన్ని బూత్‌ల్లోనూ రీపోలింగ్ నిర్వహించాలని పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభంకర్ సర్కార్ డిమాండ్ చేశారు. కొల్‌కతాలోని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం 'బిధాన్ భవన్'లో జరిగిన విలేకరుల సమావేశంలో సర్కార్ మాట్లాడుతూ 'వందకు పైగా బూత్‌ల నుంచి మా ఏజెంట్లను బలవంతంగా బిజెపి గూండాలు బలవంతంగా వెళ్లగొట్టారు.

**THE HYDERABAD DISTRICT CO-OP. CENTRAL BANK LTD.**
HDCCB Reg.No.21603
RBI Licence No: RPCD(H)/CO-OP/6/05.08.03/2011-12
Head Office: Nampally Station Road, Hyderabad - 500001 Phone Nos.: 040-66758303/04/05/06/08/09 & 66756508. Email: ceo_hyd@hyddccb.org Website: https://hyderabadccb.in

**BALANCE SHEET**

| LIABILITIES | Sched. No. | As on 31.03.2026 | As on 31.03.2025 |
|---|---|---|---|
| Capital | 1 | 1,06,11,16,412.99 | 90,99,24,431.99 |
| Reserves and Surplus | 2 | 81,30,21,527.11 | 55,63,51,688.39 |
| Deposits | 3 | 7,55,01,71,094.05 | 6,87,03,79,611.03 |
| Borrowings | 4 | 15,94,23,44,763.00 | 9,22,27,18,795.00 |
| Other Liabilities and Provisions | 5 | 1,48,25,59,343.38 | 1,28,44,94,785.66 |
| Total | | 26,84,92,13,140.53 | 18,84,38,69,312.08 |

| ASSETS | Sched. No. | As on 31.03.2026 | As on 31.03.2025 |
|---|---|---|---|
| Cash and Bank Balances with Reserve Bank of India | 6 | 22,43,34,288.14 | 25,08,46,426.62 |
| Balances with Banks & Money at Call and Short Notice | 7 | 7,02,10,978.73 | 6,52,68,345.27 |
| Investments | 8 | 5,86,69,53,913.00 | 3,38,25,20,315.78 |
| Advances | 9 | 19,26,89,23,655.72 | 14,28,44,89,649.85 |
| Fixed Assets | 10 | 27,22,65,700.77 | 7,38,87,199.27 |
| Other Assets | 11 | 1,14,65,24,604.17 | 78,68,57,375.29 |
| Total | | 26,84,92,13,140.53 | 18,84,38,69,312.08 |
| Contingent Liabilities | 12 | 9,04,83,943.91 | 8,03,13,654.96 |
| Accounting Policies | 17 | | |
| Notes on Accounts | 18 | | |

**PROFIT AND LOSS ACCOUNT**

| INCOME | Sched. No | As on 31.03.2026 | As on 31.03.2025 |
|---|---|---|---|
| Interest Earned | 13 | 1,73,93,69,156.90 | 1,25,05,07,492.42 |
| Other Income | 14 | 6,78,74,013.61 | 13,43,17,236.79 |
| Total | | 1,80,72,43,170.51 | 1,38,48,24,729.21 |
| **EXPENDITURE** | **Sched. No** | **As on 31.03.2026** | **As on 31.03.2025** |
| Interest Expended | 15 | 1,22,32,58,393.75 | 88,50,39,378.78 |
| Operating Expenses | 16 | 43,71,39,344.46 | 39,53,88,493.91 |
| Provisions and Contingencies | | 2,47,27,166.74 | 5,10,48,446.18 |
| Total | | 1,68,51,24,904.95 | 1,33,14,76,318.87 |
| Profit / Loss before tax for the Year | | 12,21,18,265.56 | 5,33,48,410.34 |
| Income Tax | | 3,24,68,062.00 | 1,09,00,000.00 |
| Earlier Income Tax Provision Reversed | | 0.00 | 39,28,016.00 |
| Special Reserve IT Section 36(1)(viii) | | 95,00,000.00 | 25,00,000.00 |
| Deferred Tax Income | | 35,42,950.00 | 91,29,790.00 |
| Profit After Tax / Net Profit / Loss forward | | 7,66,07,253.56 | 3,47,46,636.34 |
| Appropriations | | | |
| Transfer to Statutory Reserves | | 0.00 | 1,73,73,318.17 |
| Transfer to Other Reserves | | 0.00 | 1,21,61,322.72 |
| Dividend | | 0.00 | 52,11,995.45 |
| Balance Carried Over to Balance Sheet | | 7,66,07,253.56 | 3,47,46,636.34 |

**INDEPENDENT AUDIT REPORT**

To
The Members,
The Hyderabad District Co-operative Central Bank Limited

**Report on the Audit Financial Statements**

**Opinion**

We have audited the accompanying financial statements of the Hyderabad District Co-operative Central Bank Limited which comprise the Balance Sheet as on March 31, 2026 and the Profit and Loss account, the statement of cash flows for the year then ended and a summary of significant accounting policies and other explanatory information. Incorporated in these financial statements are the returns of 35 Branches & Head Office audited by us.

In our opinion and to the best of our information and according to the explanations given to us, the aforesaid financial statements give the information required by the Banking Regulation Act, 1949, the Telangana Cooperative Societies Act, 1964 (TSCS Act) and the Rules made thereunder, the guidelines issued by the Reserve Bank of India ("RBI"), in the manner so required and give a true and fair view in conformity with the accounting principles generally accepted in India, of the state of affairs of the Bank as at March 31, 2026 and its profit and its Cash Flows for the financial year ended on that date.

**Basis for Opinion**

We conducted our audit in accordance with the Standards on Auditing (SAs) issued by The Institute of Chartered Accountants of India (ICAI). Our responsibilities under those Standards are further described in the Auditor's Responsibilities for the Audit of the Financial Statements section of our report. We are independent of the Bank in accordance with the Code of Ethics issued by the ICAI together with ethical requirements that are relevant to our audit of the financial statements under the provisions of the Banking Regulations Act, 1949 and the rules made thereunder and under the provisions of the TSCS Act and the rules made thereunder and we have fulfilled our other ethical responsibilities in accordance with these requirements and the code of ethics. We believe that the audit evidence we have obtained is sufficient and appropriate to provide a basis for our opinion.

**Emphasis of matter**

1. We draw attention to the Financial Statements concerning long-standing debit and credit balances in sundry suspense. These balances have remained outstanding for over three years, requiring reconciliation and balance confirmation.
2. We draw your attention to the Financial Statements, bank has implemented Automatic Identification of Non-Performing Assets (NPA) in the Core Banking Solution (CBS) during the year, but not fully automated. However, on our recommendation, the bank has manually marked these accounts as NPAs.
3. We draw your attention to of Schedule 12, Sl.no: 16, where the bank currently holds non-banking assets at Kethireddypalli, Moinabad. The Reserve Bank of India (RBI), vide letter S169/05.04.008/2023-24 dated June 23, 2023, directed the bank to dispose of the asset. However, the bank has not disposed of the asset due to the matter currently under litigation before the Cooperative Tribunal, and the bank is awaiting its judgment.
4. Refer to LFAR for other observations and suggestions.

**Information Other than the Financial Statements and Auditor's Report thereon**

The management and governance of the Bank are presently vested with a Person-in-Charge (PIC) appointed by the competent authority. Smt. Priyanka Ala, IAS, is currently functioning as the Person-in-Charge of the Bank.The Person-in-Charge exercises the powers of the Board and is responsible for overseeing the affairs of the Bank

The Bank's Board is responsible for the preparation of other information. The other information comprises the information included in the Board including other explanatory information, but does not include the Financial Statements and our auditor's report thereon. The report of the Board is expected to be made available to us after the date of the auditor's report.

Our opinion on the Financial Statements does not cover the other information and we do not express any form of assurance conclusion thereon. In connection with our audit of the Financial Statements, Our responsibility is to read the other information and, in doing so, consider whether the other information is materially inconsistent with the Financial Statements or our knowledge obtained in the audit or otherwise appears to be materially misstated.

**Responsibilities of Management and those Charged with Governance for the Financial Statements**

The Bank's Board of Directors is responsible for the preparation of these Financial Statements that give a true and fair view of the financial position, financial performance and cash flows of the Bank in accordance with accounting principles generally accepted in India, including the Accounting Standards issued by ICAI, provisions of The Banking Regulation Act, 1949 and the Rules made thereunder, provisions of TSCS Act and the Rules made thereunder and circulars and guidelines issued by RBI from time to time. This responsibility also includes maintenance of adequate records in accordance with the provisions of the Acts for safeguarding of assets of the Bank and for preventing and detecting frauds and other irregularities; selection and application of appropriate accounting policies; making judgements and estimates that are reasonable and prudent; and design, implementation and maintenance of adequate internal financial controls, that were operating effectively for ensuring the accuracy and completeness of the accounting records, relevant to the preparation and presentation of the Financial Statements that give a true and fair view and are free from material misstatement, whether due to fraud or error. In preparing the Financial Statements, management is responsible for assessing the Bank's ability to continue as a going concern, disclosing, as applicable, matters related to going concern and using the going concern basis of accounting unless management either intends to liquidate the Bank or to cease operations, or has no realistic alternative but to do so. The Boards of Director are responsible for overseeing the Bank's financial reporting process.

**Auditor's Responsibility for the Audit of the Financial Statements**

Our objectives are to obtain reasonable assurance about whether the financial statements as a whole are free from material misstatement, whether due to fraud or error, and to issue an auditor's report that includes our opinion. Reasonable assurance is a high level of assurance, but is not a guarantee that an audit conducted in accordance with SAs will always detect a material misstatement when it exists. Misstatements can arise from fraud or error and are considered material if, individually or in the aggregate, they could reasonably be expected to influence the economic decisions of users taken on the basis of these financial statements.

As part of an audit in accordance with SAs, we exercise professional judgment and maintain professional scepticism throughout the audit. We also:

- Identify and assess the risks of material misstatement of the financial statements, whether due to fraud or error, design and perform audit procedures responsive to those risks, and obtain audit evidence that is sufficient and appropriate to provide a basis for our opinion. The risk of not detecting a material misstatement resulting from fraud is higher than for one resulting from error, as fraud may involve collusion, forgery, intentional omissions, misrepresentations, or the override of internal control.
- Obtain an understanding of internal control relevant to the audit in order to design audit procedures that are appropriate in the circumstances, but not for the purpose of expressing an opinion on the effectiveness of the Bank's internal control. Evaluate the appropriateness of accounting policies used and the reasonableness of accounting estimates and related disclosures made by management.
- Conclude on the appropriateness of management's use of the going concern basis of accounting and, based on the audit evidence obtained, whether a material uncertainty exists related to events or conditions that may cast significant doubt on the Bank's ability to continue as a going concern. If we conclude that a material uncertainty exists, we are required to draw attention in our auditor's report to the related disclosures in the financial statements or, if such disclosures are inadequate, to modify our opinion. Our conclusions are based on the audit evidence obtained up to the date of our auditor's report. However, future events or conditions may cause the Bank to cease to continue as a going concern.
- Evaluate the overall presentation, structure and content of the financial statements, including the disclosures, and whether the financial statements represent the underlying transactions and events in a manner that achieves fair presentation.

We communicate with those charged with governance regarding, among other matters, the planned scope and timing of the audit and significant audit findings, including any significant deficiencies in internal control that we identify during our audit.

We also provide those charged with governance with a statement that we have complied with relevant ethical requirements regarding independence, and to communicate with them all relationships and other matters that may reasonably be thought to bear on our independence, and where applicable, related safeguards.

**Report on Financial Status of the Bank as on 31-03-2026:**

1. MEMBERS AND SHARE CAPITAL: The share capital of the members (including the Societies and members) amounted to Rs 10,611.16 Lakhs at the end of the year as against Rs 9,099.24 Lakhs at the beginning of the year.
2. DEPOSITS AND BORROWINGS: The Deposits have increased from Rs.68,703.80 Lakhs at the beginning of the year to Rs.75,501.71 Lakhs at the end of the year. The Borrowings of the Bank increased from Rs.92,227.19 Lakhs at the beginning of the year to Rs.1,59,423.45 Lakhs at the end of the year.
3. LOANS ISSUED TO MEMBERS: The loans outstanding beginning of the year amounted to Rs 1,42,844.90 Lakhs and a sum of Rs 1,92,689.24 Lakhs is outstanding from the members (including the Societies and members) at the end of the year.
4. NET PROFIT: The bank earned Net profit before Tax of Rs. 1221.18 Lakhs for the F.Y 2025-26, an amount of Rs 324.68 Lakhs made provision for Tax Leaving a Balance of Rs. 766.07 Lakhs as Profit After Tax.
5. CLASSIFICATION OF AUDIT: The bank has got "92.45" aggregate Marks as detailed in the classification and hence classified as "A" Class Bank as per the Circular No.83/DoS-13/2013, Dated 06 May 2013 corrections carried in Circular No.152/DoS-17/2013 Dated 24 July 2013 of National Bank for Agriculture and Rural Development (NABARD).

**Report on Other Legal and Regulatory Matters:**

1. The Balance Sheet and the Profit and Loss Account have been drawn up in Forms A & B respectively of the Third Schedule to the Banking Regulations Act, 1949 and TSCS Act and rules.

**We report that:**

a) We have obtained all the information and explanations which, to the best of our knowledge and belief, were necessary for the purpose of our Audit and have found them to be satisfactory.
b) In our opinion, proper books of account as required by law have been kept by the Bank so far as it appears from our examination of those books and proper returns adequate for the purposes of our audit have been received from the branches or offices.
c) The transactions of the Bank, which have come to our notice, have been within the powers of the bank.
d) The Balance Sheet, Profit and Loss Account and Cash flow statement dealt with by this report are in the agreement with the books of account and the returns.

For Ambrish Chandarana & Co.,
Chartered Accountants
Firm Registration No. 010459S
CA Sundeep Kumar Chandarana
Partner
M.NO 211705
UDIN : 26211705UIZWYC5598
Place: Hyderabad, Date: 02.06.2026

Sd/-
Shri.C Sudhakar, Member
Official Person In-Charge Committee
District Cooperative Officer,
Ranga Reddy District

Sd/-
Shri. Kadhiravan Palani, Member
Official Person In-Charge Committee
Additional Collector(Rev),
Hyderabad District

Sd/-
Dr.Priyanka Ala, Chairperson
Official Person In-Charge Committee
Collector & District Magistrate,
Hyderabad District

Sd/- A.Phani Sriram, General Manager
Sd/- P.Prabhakar Reddy, General Manager
Sd/- J. Bhaskara Subrahmanyam, Chief Executive Officer

**బహిరంగ ప్రకటన**

**ICICI Bank** బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హెూసూర్ మెయిన్ రోడ్డు, బెంగళూర్-560068.

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు ఐసిఐసిఐ బ్యాంక్ నుంచి పొందిన రుణాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో విఫలమైన కారణంగా వారి యొక్క రుణాలను నాన్ పెర్ఫామింగ్ అస్సెట్స్ (ఎన్‌పిఏ)గా వర్గీకరించడం జరిగింది. సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం బ్యాంక్ వారి వద్ద ఉన్న వారి యొక్క చివరిగా తెలిసిన చిరునామాలకు నోటీసు పంపడం జరిగింది. ఏదేమైనప్పటికీ, ఇది వారికి చేరకపోయిన కారణంగా ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయనైనది.

| క్ర. సం. | రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారుడు పేరు/ (లోన్ అకౌంట్ నెంబర్) & చిరునామా | ఎన్‌ఫోర్స్ చేయాల్సిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరాలు | నోటీసు పంపిన తేదీ/ నోటీసు తేదీ నాటికి బకాయి ఉన్న మొత్తం | ఎన్‌పిఎ తేదీ |
|---|---|---|---|---|
| 1. | రామ్ గోపాల్ వర్మ పెనుమత్స / పెనుమత్స చంద్ర శేఖర్/విజయ లక్ష్మి అల్లూరి/సూర్యవతి పెనుమచ్చ/ ఇ.నెం.16/3 ఆర్‌టి, ఎంసిహెచ్ నెం.6-3-712/105, పంజగుట్ట, హైదరాబాద్-500082/ LBHYD00004846103 | (లోన్ డాక్యుమెంట్‌లో పొందుపర్చిన వివరాల ప్రకారం/ ఆస్తి పత్రాల్లోని వివరాల ప్రకారం ఇంటి నెం.16/3ఆర్‌టి, ఎంసిహెచ్ నెం.6-3-712/105, విస్తీర్ణం 259.16చ.గ. లేదా 216.68చ.మీ. పంజాగుట్ట, హైదరాబాద్ మరియు హద్దులు: ఉత్తరం: ఇంటి నెం.15/3ఆర్‌టి, దక్షిణం: రోడ్డు, తూర్పు:రోడ్డు, పడమర:ఇంటి నెం.1/3 ఆర్‌టి | 10/09/2026 Rs. 66,68,421.00/- | 08/06/2026 |
| 2. | గల్లా సాయి కృష్ణ ప్రసాద్/ వెంగల లక్ష్మీ తనూజ/ ఇ.నెం.6-107/డి, దుర్గ ఎస్టేట్స్, దీప్తి శ్రీ నగర్, మదీనగూడ, మియాపూర్, హైదరాబాద్, హైదరాబాద్-500049 LBHYD00005632086 | ఆస్తికి సంబంధించి ప్లాట్ నె ంబర్స్ 22,23 & 29 యొక్క మొదటి షెడ్యూల్: ఆస్తికి సంబంధించి ప్లాట్ నెంబర్లు 22,23& 29, సర్వే నెంబర్లు 22/పి, 23,24,25& 26, విస్తీర్ణం 520.00చ.గ. లేదా 434.72చ.మీ. నెక్నంపూర్ గ్రామం మరియు మణికొండ మున్సిపాలిటీ, గండిపేట్ మండలం, రంగారెడ్డి జిల్లా, టిఎస్ మరియు హద్దులు: దిగువ పేర్కొనబడినవి. ఉత్తరం: ప్లాట్ నెంబర్లు 24& 28, దక్షిణం: పొరుగువారి ఆస్తి, తూర్పు:30'-0" వెడలల్పు రోడ్డు& పొరుగువారి ఆస్తి, పడమర:30'-0" వెడల్పు రోడ్డు, రెండో షెడ్యూల్: ఫ్లాట్ నెం.302, ఆస్తికి సంబంధించి ఫ్లాట& ఔం.302, మూడో అంతస్తు "హిల్‌కన్" విస్తీర్ణం 1380చ.అ. (కామన్ ఏరియాస్‌తో పాటుగా & కారు పార్కింగ్), దీనితో పాటుగా అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 59.88చ.గ. లేదా 23.4చ.మీ. మొత్తం స్థలం యొక్క విస్తీర్ణం 520చ.గ. ప్లాట్ నెంబర్లు 22, 23& 29, సర్వే నెంబర్లు 22/పి, 23,24,25& 26, నెక్నంపూర్ గ్రామం మరియు మణికొండ మున్సిపాలిటీ, గండిపేట్ మండలం, రంగారెడ్డి జిల్లా, టిఎస్ మరియు హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: లిఫ్టు, కారిడార్& మెట్లు. | 09/09/2026 Rs. 51,84,491.00/- | 29/07/2026 |
| 3. | కటూరి దినేష్ కుమార్/ తాట అమృత వల్లి/ 3-6-54-1, వివేకానంద నగర్, కూకట్‌పల్లి, సోసైటీ స్టాఫ్ క్వార్టర్స్, వివేకానంద నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్- 500072/ TBMBN00006885778/ TBMBN00006885779 | ఆస్తియొక్క షెడ్యూల్: ఆస్తికి సంబంధించి స్థలం యొక్క సర్వే నెంబర్లు 36, విస్తీర్ణం ఎ.1.38గుం. లేదా 9438 చ.గ. & 37, విస్తీర్ణం ఎ.0.22 గుం. లేదా 2662చ.గ. మొత్తం విస్తీర్ణం ఎ.2.20 గుంటలు లేదా 12100చ.గ. మేడిపల్లి గ్రామం, పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్, మేడిపల్లి మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మరియు హద్దులు: ఉత్తరం: సర్వే నెం.39, దక్షిణం: సర్వే నెం.33& 34, తూర్పు: సర్వే నెంబర్లు 31,32& 37లోని మార్గం, పడమర: పొరుగువారి ఆస్తి, ఫ్లాట్ యొక్క షెడ్యూల్: ఆస్తికి సంబందించి ఇంటి నెం.14-63/ఎ-112, (పిటిఐఎన్ నెం.1198017416) రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.ఎ-112, మొదటి అంతస్తు "ఎవి ఇన్‌ఫో ప్రైడ్" సూపర్ బిల్టప్ ఏరియా 1525చ.అ. కామన్ ఏరియాస్ మరియు రెండు కారు పార్కింగ్‌ల ఏరియా, రెండింటిని కలుపుకొని అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 70.15చ.గ. లేదా 58.64చ.మీ. మొత్తం విస్తీర్ణం 12100చ.గ. స్థలం యొక్క సర్వే నెంబర్లు 36&37, మేడిపల్లి గ్రామం, పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్, మేడిపల్లి మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మరియు హద్దులు:ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: 6'-6" వెడల్పు ఓపెన్ టు స్కై, తూర్పు:4'-0" వెడల్పు కారిడార్, పడమర: 6'-6" వెడల్పు ఓపెన్ టు స్కై. | 09/09/2026 Rs. 73,33,322.45/- | 03/08/2026 |
| 4. | లూనావత్ కోటేశ్వర రావు/ లూనావతు నాగమణి/ఇ.నెం.2-1/4, కాకతీయ స్కూల్ ప్రక్కన, తుర్కయాంజల్ గ్రామం, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ, హైదరాబాద్- 501510/ LBHYD00006831341 / TBHYD00006817617 | (లోన్ డాక్యుమెంట్‌లో పొందుపర్చిన వివరాల ప్రకారం/ ఆస్తి పత్రాల్లోని వివరాల ప్రకారం స్థలం యొక్క ప్లాట్ నెం.14, విస్తీర్ణం 200 చ.గ. లేదా 167.23చ.మీ.కు తత్సమానం, సర్వే నెంబర్ 231పార్ట్, కమ్మగూడ, హెచ్/ఓ తుర్కయాంజల్ గ్రామం, అబ్దుల్లాపూర్ మెట్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా, తుర్కయాంజల్ మున్సిపాలిటీ, రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ పరిధి, వనస్థలిపురం మరియు హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.15, దక్షిణం: ప్లాట్ నెం.13, తూర్పు: ప్లాట్ నెం.11, పడమర: 20' వెడల్పు రోడ్డు. | 09/09/2026 Rs. 57,85,180.24/- | 08/08/2026 |
| 5. | మొహమ్మద్ అహ్మద్ అలీ/ రెహానా బేగం/ నెం.9-11-238/7/ఏ, జమాలి దర్వాజా, గోల్కొండ, హైదరాబాద్, హైదరాబాద్- 500008/ LBHYD00007451195/ TBHYD00007439210 | (లోన్ డాక్యుమెంట్‌లో పొందుపర్చిన వివరాల ప్రకారం/ ఆస్తి పత్రాల్లోని వివరాల ప్రకారంఫ్లాట్ నెం.203 (మున్సిపల్ డోర్ నెం.2-4-46/2/203) పిటిఐఎన్ నెం.1060201062) రెండో అంతస్తు, "హ్యాపీ హెూమ్స్ టవర్స్" బ్లాక్ నె ం.2, సర్వే నెంబర్లు 35& 36, సూపర్ ఫ్లింత్ ఏరియా 590చ.అ. (వాల్ మందం మరియు కామన్ ఏరియాతో పాటుగా టెర్రెస్ రైట్స్ మినహాయించుకొని) అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 23.6చ.గ. సోగ్‌బౌలి గ్రామం ఉప్పర్‌పల్లి, జిహెచ్‌ఎంసి పరిధి, రాజేంద్రనగర్ సర్కిల్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం, మరియు హద్దులు: ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఫ్లాట్ నెం.206, పడమర: ఫ్లాట్ నెం.202 | 09/09/2026 Rs. 24,33,801.05/- | 08/08/2026 |
| 6. | జల్లి శ్రీలత/ జల్లి సిద్దులు/ నెం.3-13-100 -150-1, బాబా హౌసింగ్ కాలనీ, బిఎస్ రెడ్డి చికెన్ సెంటర్ దగ్గర, మల్లాపూర్, హైదరాబాద్- 500077/ LBHYD00003952939 | (లోన్ డాక్యుమెంట్‌లో పొందుపర్చిన వివరాల ప్రకారం/ ఆస్తి పత్రాల్లోని వివరాల ప్రకారం పాక్షికంగా నిర్మాణం పూర్తయిన నివాసం యొక్క ఇంటి నెం.తో కూడిన ప్లాట్ నెం.535పడమటి భాగం, సర్వే నెంబర్లు 76/1 నుంచి 76/6, విస్తీర్ణం 100చ.గ. లేదా 83.6చ.మీ. (దీని యొక్క ఫ్లింత్ ఏరియా 880చ.అ.) "క్రాంతి నగర్ కాలనీ" ఫేజ్-1, చెంగిచర్ల గ్రామం, బోడుప్పల్ మున్సిపాలిటీ, మేడిపల్లి మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఎస్ఆర్ఓ నారపల్లి మరియు హద్దులు: ఉత్తరం: 25' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.548, తూర్పు: ప్లాట్ ఔం.535 తూర్పు భాగం, పడమర: ప్లాట్ నెం.534. | 09/09/2026 Rs. 18,52,873.00/- | 06/08/2026 |
| 7. | ప్రతిగడప ఫణిరాజు/ వి హైమావతి/ ప్లాట్ నెం.3 (ఈస్టర్న్ పార్ట్) మరియు ప్లాట్ నెం.4 (పార్ట్), సర్వే నెం.90, బాగ్‌హయత్‌నగర్ గ్రామం& మం, వార్డు నెం.4, బ్లాక్ నెం.9, ఎల్‌బినగర్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500060/ LBHYD00001734642 | (లోన్ డాక్యుమెంట్‌లో పొందుపర్చిన వివరాల ప్రకారం/ ఆస్తి పత్రాల్లోని వివరాల ప్రకారం ఆస్తికి సంబంధించి కొత్తగా నిర్మితమైన నివాసం ఓపెన్ ప్లాట్‌తో పాటుగా ప్లాట్ నెం.3 (తూర్పుభాగం) మరియు ప్లాట్ నెం.4 (భాగం), విస్తీర్ణం 64చ.గ. ప్రతి ఒక్కటి, 128చ.గ. లేదా 107.008చ.మీ.కు తత్సమానం, సర్వే నెం.90, లెక్చరర్స్ కాలనీ, బాగ్ హయత్‌నగర్ గ్రామం, హయాత్‌నగర్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా, వార్డు నెం.4 బ్లాక్ నెం.9, జిహెచ్‌ఎంసి, ఎల్‌బి నగర్ సర్కిల్, రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ హైదరాబాద్ ఈస్ట్, మరియు హద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.3 యొక్క (తూర్పుభాగం) యొక్క భాగం మరియు ప్లాట్ నెం.4 (భాగం), తూర్పు: ప్లాట్ నెం.4 (భాగం), పడమర:ప్లాట్ నెం.3 యొక్క భాగం (తూర్పు భాగం) | 09/09/2026 Rs. 9,37,997.68/- | 08/08/2026 |

సబ్‌స్టిట్యూటెడ్ విధానాల ద్వారా నోటీసులు పంపేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. పైన పేర్కొన్న రుణగ్రహీత/లు)/ మరియు/లేదా వారి యొక్క హామీదారులకు (వర్తింపదగినట్లయితే) ఇందుమూలంగా కోరడమేమనగా నోటీసు ప్రకటన తేదీ నుంచి బకాయి ఉన్న మొత్తాన్ని 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలి, ఒకవేళ నిర్దిష్ట గడువులోపు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనట్లయితే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేయనైనది.

తేదీ: అక్టోబర్ 07, 2026, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు

## రామగుండంలో
# సింగరేణి థర్మల్ కేంద్రం
### ఏరియా ఆస్పత్రుల్లో ప్రతినెలా మెడికల్ బోర్డు సమావేశం : ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



సింగరేణి ఆద్వర్యంలో రామగుండంలో థర్మల్ విద్యుత్ కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో సింగరేణి ప్రాంత మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, గడ్డం వివేక్ వెంకట స్వామితో పాటు పలువురు ఎమ్మెల్యేలతో కలిసి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. మెడికల్ ఇన్వాలిడేషన్ కోసం కార్మికులు కొత్తగూడెం వరకు ప్రయాణించాల్సిన అవసరం లేకుండా, సింగరేణి పరిధిలోని అన్ని ఏరియా ఆస్పత్రుల్లో ప్రతి నెలా బోర్డు మీటింగ్ నిర్వహించాలన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను, ప్రాంతీయ అభివృద్ధికి సంబంధించిన పలు విజ్ఞప్తులను ప్రజాప్రతినిధులు ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా, తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న డిపెండెంట్ ఆర్డర్లు, ఇతర లీగల్ ప్రాసెస్‌లను 15 రోజుల్లో పూర్తి చేసి అభ్యర్థులకు అందజేయాలన్నారు. కరోనా సమయంలో లేదా ఇతర స్థానిక కారణాల వల్ల విధులకు హాజరుకాక ఉద్యోగాల నుండి తొలగించబడిన కార్మికుల విషయంలో వన్ టైం ఆప్షన్ కింద తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించారు.

విధులు నిర్వహించకుండా సమ్మెకు పిలుపునిచ్చిన లేదా సమ్మెలో పాల్గొన్న అధికారులపై, దానికి నాయకత్వం వహించిన వారిపై నాన్ మెయింటెనెన్స్ ఆఫ్ డ్యూటీస్ కింద హెచ్చరిక జారీ చేయాలని సూచించారు.

సింగరేణి వద్ద ప్రస్తుతం ఉన్న 1250 ఎకరాల భూమిలో జీవో నెంబర్ 76 ప్రకారంగా అర్హులకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. బొగ్గు గనులు, ఓవర్ బర్డెన్ డంప్‌ల దుమ్ము వల్ల స్థానికంగా నివాసం ఉంటే ప్రజల్లో క్యాన్సర్ ముప్పు పెరుగుతోందని పలు అధ్యయనాలు తెలుపుతున్నందున, ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలన్నారు. సింగరేణి పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లు, ఆస్పత్రులు, ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని వ్యవసాయ పరిశోధనా కేంద్రం ఏర్పాటుకు సింగరేణి స్థలం కేటాయించాలనీ, బదులుగా ఉపయోగపడని రెవెన్యూ భూమికి సంబంధించి నివేదికను సమర్పించాలని సూచించారు. సమీక్షలో సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు ప్రేమ్ సాగర్ రావు, మట్టా రాగమయి, కోరం కనకయ్య, మాలోతు రాందాస్ నాయక్, పాయం వెంకటేశ్వర్లు, కూనంనేని సాంబశివరావు, గండ్ర సత్య నారాయణ రావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, గడ్డం వినోద్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

## ఎయిర్‌పోర్ట్ ప్రయాణికులకు
# గుడ్‌న్యూస్
### 'పుష్పక్' బస్సు చార్జీలు 40శాతం తగ్గింపు

నవతెలంగాణ-సిటీబ్యూరో



శంషాబాద్ విమానాశ్రయానికి రాకపోకలు సాగించే ప్రయాణికులకు టీజీఎస్‌ఆర్టీసీ తీపి కబురు అందించింది. గ్రేటర్ హైదరాబాద్ నుంచి ఎయిర్‌పోర్టుకు నడిచే 'పుష్పక్' ఏసీ బస్సుల చార్జీలను 40 శాతం వరకు తగ్గిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. సవరించిన ఈ నూతన చార్జీలు ఈనెల 7వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఈడీ) అంచూరి శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారీగా తగ్గిన చార్జీలతో ప్రయాణికులు తక్కువ ఖర్చుతో ఏసీ బస్సుల్లో ఎయిర్‌పోర్టుకు సౌకర్యవంతంగా ప్రయాణించొచ్చని పేర్కొన్నారు.

#### రూట్ల వారీగా తగ్గిన చార్జీల వివరాలు

**మియాపూర్ మార్గం**

మియాపూర్ ఎక్స్ రోడ్- రూ.350 నుంచి రూ.250
జేఎన్‌టీయూ -రూ.350 నుంచి రూ.200
శిల్పారామం- రూ.300 నుంచి రూ.200
గచ్చిబౌలి- రూ.300 నుంచి రూ.150

**లింగంపల్లి రూట్**

ఆల్విన్ ఎక్స్ రోడ్- రూ.350 నుంచి రూ.200
లింగంపల్లి- రూ.300 నుంచి రూ.200
కొండాపూర్- రూ.300 నుంచి రూ.200
కొత్తగూడ, గచ్చిబౌలి- రూ.300 నుంచి రూ.150

**జేబీఎస్ (సికింద్రాబాద్) మార్గం**

జేబీఎస్ నుంచి ఎయిర్‌పోర్ట్- రూ350 నుంచి రూ.200
ఎయిర్‌పోర్ట్ నుంచి జేబీఎస్- రూ.400 నుంచి రూ.300
జేబీఎస్ నుంచి మెహిదీపట్నం, ఆరంఘర్, మందమల్లమ్మ వరకు చార్జీ రూ.100 మాత్రమే.

# ఏడాదిలోపే ఇందిరమ్మ టవర్స్ పూర్తి
### వేగంగా నిర్మించే కాంట్రాక్టర్లకు ప్రత్యేక ప్రోత్సాహకాలు :మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

#### వెంటనే లబ్దిదారుల చేతికి తాళాలిస్తాం
#### గాజులరామారంలో ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన



నవతెలంగాణ-సిటీబ్యూరో/కుత్బుల్లాపూర్

'క్యూర్' పరిధిలో తొలివిడత ప్రయోగాత్మకంగా నిర్మిస్తున్న లక్ష ఇండ్ల ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలను పారదర్శకంగా, వేగంగా పూర్తి చేసి ఏడాదిలోగా అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలూ తీసుకుంటోందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా కాంట్రాక్టర్లకు ఏడాది గడువును నిర్దేశించామని, నెల ముందుగా పూర్తి చేస్తే రూ.45 లక్షలు, రెండు నెలల ముందుగా పూర్తి చేస్తే రూ.90 లక్షల ప్రోత్సాహకం బహుమతిగా ఇస్తామని చెప్పారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారంలో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు మంగళవారం జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే కె పి.వివేకానంద, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ 23 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్స్‌ను నిరంతర ప్రక్రియగా నిర్మిస్తామని తెలిపారు. నియోజకవర్గంలో ఇండ్ల కోసం 7వేల మందికి పైగా దరఖాస్తులు అందగా, పరిశీలన అనంతరం 5,218 మంది అర్హులుగా తేలారని చెప్పారు. లబ్ది దారుల ఎంపికను బహిరంగంగా లక్కీ డ్రా ద్వారా చేపట్టి 480 మంది లబ్దిదారులతో తుది జాబితాను సిద్ధం చేశామని వెల్లడించారు. ఎంపిక ప్రక్రియను ఆన్‌లైన్ విధానంలో పారదర్శకంగా నిర్వహించామని, ఎవరికి ఏ విధంగా ఇల్లు మంజూరైందనే వివరాలను కూడా లబ్దిదారులకు తెలియజేయడంతో పాటు సంబంధిత ధ్రువపత్రాలను అందజేస్తామని చెప్పారు. మరో మూడు విడతల్లోనూ ఇండ్ల నిర్మాణం చేపడతామన్నారు. ప్రస్తుతం సుమారు 7.5 ఎకరాల స్థలం అందుబాటులో ఉందని, నియోజకవర్గంలో ఉన్న ఇతర ప్రభుత్వ, హౌసింగ్ శాఖ భూములను గుర్తించి అక్కడ కూడా పేదలకు ఇండ్లు నిర్మించే చర్యలు చేపడతామని తెలిపారు.

#### పేదల ఆర్థిక స్థితిగతులు మెరుగవ్వాలి: మంత్రి శ్రీధర్ బాబు

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేదల ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఐటీ, పరిశ్రమలు, రంగారెడ్డి జిల్లా ఇన్ చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నా పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ఎంత వ్యయమైనా భరించాలని తమ ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిపారు. కొత్తగా నిర్మించే టవర్స్ సముదాయంలో ఆలయాలు, మసీదులు, చర్చి లాంటి ప్రార్థనా మందిరాలను నిర్మించుకునేందుకు ప్రత్యేకంగా స్థలం కేటాయించేలా పరిశీలించాలని కలెక్టర్‌ను ఆదేశించినట్టు తెలిపారు. 'క్యూర్' పరిధిలోని కాలుష్య పరిశ్రమలను వెలుపలికి తరలించి స్వచ్ఛమైన గాలి ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ శాఖ సెక్రెటరీ వి.పి.గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల చేతుల్లోనే దేశ భవిష్యత్
### టీశాట్ సీఈవో వేణుగోపాల్ రెడ్డి




నవతెలంగాణ-హైదరాబాద్

తరగతి గదుల్లో విద్యను బోధించే ఉపాధ్యాయుల చేతుల్లోనే భారతదేశ బంగారు భవిష్యత్ ఆధారపడి ఉందని టి-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ టి-సాట్ కార్యాలయంలో పీఎం ఈ-విద్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కెపాసిటీ బిల్డింగ్ ప్రొగ్రాంకు ముఖ్యఅతిథిగా హాజరైన వేణుగోపాల్ రెడ్డి ఉపాధ్యాయులనుద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులకు నాణ్యమైన కంటెంట్ అందించడం వల్లే విద్యను నేర్చుకోగలుగుతారని చెప్పారు. తద్వారా మంచి ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ కంటెంట్ చూసే విధంగా విద్యార్థులను ప్రోత్సహించే బాధ్యత ఉపాధ్యాయులదేనని గుర్తుచేశారు. డిజిటల్ కంటెంట్ పైనే దేశ భవిష్యత్ అని గుర్తుచేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విద్యపై ప్రత్యేక శద్ధతో అధిక నిధులు కేటాయించడమే కాకుండా డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తున్నారని గుర్తుచేశారు. పీఎం ఈ-విద్య డిజిటల్ ఛానళ్ల ఢిల్లీ ఇన్ ఛార్జ్ ప్రొఫెసర్ అభయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకు ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత విద్య కోసం కేంద్ర ప్రభుత్వం ఐదు డిజిటల్ ఛానళ్లను కేటాయించిందనీ, వాటి ద్వారా ప్రసారం చేసే డిజిటల్ కంటెంట్ ను విద్యార్థులు ఉపయోగించుకునే విధంగా ఉపాధ్యాయులు చొరవ చూపాలని కోరారు. సాట్ కాం డైరెక్టర్ (గుజరాత్) రాజేష్ పటేల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రసారం చేస్తున్న 200 ఛానళ్లలో ఐదు తెలంగాణా రాష్ట్రానికి కేటాయించిందని గుర్తుచేశారు. ఐదు ఛానళ్ల ప్రసారానికి సంబంధించిన వివరాలను ఉపాధ్యాయులకు తెలియజేసారు. పీఎం ఈ-విద్య ఛానళ్ల హెచ్వోడీ పుర్వి చాజెద్, ప్రొడ్యూసర్ బినితారాయ్, అకడమిక్ కన్సల్టెంట్స్ కోమల్ అరోరా, వైశాలి, రుచి ఎల్ ఖత్రీ, టి-సాట్ ఎగ్జుక్యూటీవ్ డైరెక్టర్ ఎండీ సాధిక్, జీఎం లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

#### నాలుగు రోజుల శిక్షణ

డిజిటల్ కంటెంట్ తయారు చేయడంలో తెలంగాణలోని సుమారు 100 మంది ఉపాధ్యాయులకు నాలుగు రోజుల పాటు పీఎం ఈ-విద్య ఆధ్వర్యంలో మంగళవారం వీడియో ప్రొడక్షన్-హార్డ్వేర్, రెండవ రోజు కాపీ రైట్ అండ్ ఎథికల్ యూజ్ ఆఫ్ ఏఐ, మూడవ రోజు రికార్డింగ్ ఆఫ్ డెవెలప్డ్ స్క్రిప్ట్ చివరి రోజైన నాల్గవ రోజు వీడియో ప్రజంటేషన్ అండ్ ఎవాల్యూయేషన్ పై శిక్షణ ఉంటుంది.

# సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి
### 10న దేశవ్యాప్తంగా నిరసనలు
#### రాష్ట్రంలో వెయ్యి కేంద్రాలో కాగడాల ప్రదర్శనలు : విలేకర్ల సమావేశంలో సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నేతలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



రాజ్యాంగం పట్ల ఏ మాత్రం విశ్వాసం ఉన్నా సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, తెలంగాణ రైతు సంఘం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ అరిబండి ప్రసాదరావు డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని సీఐటీయూ రాష్ట్ర కార్యాలయంలో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న సీఈసీ జ్ఞానేశ్ కుమార్ కుమార్ రాజీనామా చేయాలంటూ సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు ఈ నెల 10న దేశవ్యాప్త నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చాయని చెప్పారు. 'సర్'ను రద్దు చేయాలనీ, తొలగించిన అర్హత కలిగిన ఓట్లన్నింటినీ తిరిగి చేర్చాలనీ, ఎన్నికల వ్యవస్థను పూర్తిగా సంస్కరించాలనీ, 2023కి ముందు ఉన్న ఎన్నికల కమిషన్ నిబంధనలనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. జ్ఞానేశ్ కుమార్ చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా కొనసాగడం దేశానికి, దేశ ప్రజలకు, భారత రాజ్యాంగానికి అవమానకరమని చెప్పారు. కోర్టులు వ్యాఖ్యానాలు చేస్తున్నా, ప్రజలు తీవ్ర స్థాయిలో నిరసనలు వ్యక్తం చేస్తున్నా, రాజ్యాంగాన్ని రక్షించాల్సిన రాష్ట్రపతి మౌనంగా ఉండటం దేశానికి మంచిది కాదని తెలిపారు. జ్ఞానేశ్ కుమార్ చేపట్టిన చర్యలు ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తున్నాయన్నారు. 75 ఏండ్ల స్వాతంత్ర్య భారత ప్రజాస్వామ్య అస్తిత్వానికి ఉల్లంఘన జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. తొలగించిన ఓట్లపై న్యాయపరమైన అంశాలను కూడా ప్రస్తావిస్తూ, ఓటును తొలగించడం అంటే శరీరం నుంచి ఆత్మను తీసేయడం లాంటిదని, అది రాజ్యాంగంపై దాడి అని సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఉజ్జల్ భూయాన్ వ్యాఖ్యానించారని గుర్తు చేశారు.

ఎన్నికల్లో ఓటును తీసేస్తే మనిషి శరీరం ఉన్నా హృదయం లేనట్టేనని ఆయన పేర్కొన్న విషయాన్ని ఉటంకించారు. తొలగించిన ఓట్లలో వలస కూలీలు, అసంఘటిత కార్మికులు, వ్యవసాయ కార్మికులు, వృత్తిదారులు, దళితులు, మైనారిటీలు, గిరిజనులు, ఓబీసీలు ఉన్నారని చెప్పారు. సమాజంలో ఉత్పత్తికి ప్రధాన కారకులుగా ఉన్న వర్గాలు తమ ఓటు ప్రాధాన్యతను గుర్తించి రాజ్యాంగ ప్రక్రియలో భాగస్వాములు అవుతున్న సమయంలో వారి ఓట్లను లేకుండా చేయడం ఆందోళన కలిగిస్తున్నదన్నారు.ఓటును తొలగించడం అంటే ప్రజాస్వామ్యాన్ని తొలగించడం, నియంతృత్వాన్ని తీసుకురావడమేనని చెప్పారు. ఆధిపత్య భావజాలాలకే హక్కు ఉందని, సాధారణ ప్రజలకు ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగం లేదని చెప్పే విధంగా ఓట్ల తొలగింపు ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని కాగితం మీద ఉంచి నియంతృత్వాన్ని తీసుకురావడానికి జరుగుతున్న ప్రక్రియను అడ్డుకుంటామని హెచ్చరించారు.

#### వెయ్యి కేంద్రాలో కాగడాల ప్రదర్శనలు

ఓటు హక్కును తొలగించే ప్రక్రియను బీజేపీ కుట్రపూరితంగా చేపడుతోందని పాలడుగు భాస్కర్ విమర్శించారు. ఇప్పటివరకు సర్ పేరుతో జరిగిన ఓటర్ వెరిఫికేషన్, నమోదు ప్రక్రియలో తొలగించిన ఓటర్లను తిరిగి ఓటర్ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఓటర్ల తొలగింపుకు కారణమైన ఫామ్-6లో చేసిన మార్పులను ఉపసంహరించుకోవాలన్నారు. స్వయం ప్రతిపత్తి, స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ఎన్నికల కమిషన్‌లోని సభ్యుల ప్రజాస్వామ్యబద్ధమైన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా, మోడీ కనుసన్నల్లో దుర్మార్గానికి పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలనీ, లేదంటే తొలగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వెయ్యి కేంద్రాలు ఈ నెల 10న కాగడాలతో నిరసన తెలపనున్నామని చెప్పారు.

#### నైతిక బాధ్యతతో జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల్సిందేనని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి నాగయ్య, ఆర్ వెంకట్రాములు డిమాండ్ చేశారు. ఆర్‌ఎస్‌ఎస్ కనుసన్నల్లో బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని, రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తున్నదని విమర్శించారు. రాజ్యాంగ సంస్థల్లో బాధ్యతలు నిర్వహిస్తున్న వ్యక్తులను పావులుగా ఉపయోగించుకునే పరిస్థితి దాపురించిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు, ప్రజాతంత్రవాదులు, ఓట్ల తొలగింపుతో బాధితులైన అసంఘటిత రంగ కార్మికులు, బలహీన వర్గాలు, వలస కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోరాటంతో కేంద్ర ప్రభుత్వం తలొగ్గకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.అరిబండి ప్రసాదరావు మాట్లాడుతూ దేశంలో కుట్ర రాజకీయాలు జరుగుతున్నాయని, అందులో భాగంగానే చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేసే కార్యక్రమాన్ని చేపట్టారని విమర్శించారు. ఎన్నికల కమిషన్ ఒక్క మనిషిపై ఆధారపడదని, ముగ్గురితో కలిసి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని, ఏకాభిప్రాయం లేనప్పుడు మెజారిటీ నిర్ణయం చేయాల్సి ఉంటుందని తెలిపారు. అధికారిక సమాచారం ఉన్నప్పటికి ఈ సూత్రాన్ని పాటించకుండా వాయిదాలు వేస్తూ రావడం ప్రజాస్వామ్యానికి హానికరమని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, ముఖ్యంగా పేదల ఓటు హక్కులను రక్షించడానికి పోరాటం తప్పదన్నారు. విలేకర్ల సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వీ రమ, కార్యదర్శి జె వెంకటేశ్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొప్పిని పద్మ పాల్గొన్నారు.

## 'సర్' అభ్యంతరాలకు
# నేడే చివరి రోజు
### 7,56,180 క్లెయిమ్‌లకు 41,776 మాత్రమే పరిష్కారం
### విచారణ దశలో 7,14,401 దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో సర్ ప్రక్రియలో అభ్యంతరాలు, క్లెయిమ్‌ల దరఖాస్తుల గడువు నేటితో ముగియనుంది. జూన్ 25 నుంచి మొదలైన ఎన్యూమరేషన్ల పంపిణీ, వాటి స్వీకరణ అనంతరం మొత్తం 73,39,234 ఓట్లను ఎన్నికల సంఘం తొలగించింది. అందులో మరణించిన వారు 9,22,230, శాశ్వతంగా వలస వెళ్లిన వారు 45,18,961, ఆచూకీ లభించని ఓటర్లు 11,25,546, ఇప్పటికే ఎన్‌రోల్ అయిన ఓటర్లు 6,70,203, ఇతరులు 1,02,294 మంది ఉన్నారు.

వీటికి సంబంధించి ఇప్పటి వరకు 7,56,180 అభ్యంతరాలు, క్లెయిమ్‌లు వచ్చినట్టు ఎన్నికల సంఘం వెల్లడించింది. జీహెచ్‌ఎంసీ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల నుంచే 4,64,685 ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కువగా ఫామ్-6లే వచ్చాయి. కొత్తగా ఓటు కోసం 4,40, 942 మంది దరఖాస్తు చేసుకున్నారు. అందులో 41,776 పరిష్కరించగా, 7,14,401 దరఖాస్తులు ఇంకా విచారణ దశలోనే ఉన్నాయి. అభ్యంతరాలు, క్లెయిమ్‌ల పరిష్కారానికి నవంబరు 5 వరకు గడువు ఉంది. నోటీసుల జారీ, ఈఆర్‌ఓ, ఏఈఆర్‌ఓ ఆధ్వర్యంలో అభ్యంతరాలపై విచారణ పూర్తి చేసి తుది ఓటరు జాబితాను నవంబరు 9న ప్రచురించనున్నారు.

## 10న జంతర్‌మంతర్ వద్ద ఆందోళన
### సీఈసీ రాజీనామా, సర్ రద్దు చేయాలి
### ఎన్నికల సంస్కరణలు చేపట్టాలి : ఐదు విద్యార్థి సంఘాల సంయుక్త పిలుపు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయటంతో పాటు ఆయనపై కేంద్రం చర్యలు తీసుకోవాలి. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్) రద్దు చేయాలి.., ఎన్నికల కమిషన్‌లో సంస్కరణలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 10న జంతర్‌మంతర్ భారీ ఆందోళన చేపట్టనున్నట్టు ఐదు విద్యార్థి సంఘాల నేతలు తెలిపారు. మంగళవారం నాడిక్కడ హరికిషన్ సింగ్ సుర్జీత్ భవన్‌లో ఎస్‌ఎఫ్ఐ, ఏఐఎస్‌ఎఫ్, ఏఐఎస్‌ఏ, పీఎస్‌యూ, ఏఐఎస్‌బీ నేతలు సమావేశం జరిగింది. అనంతరం ఎస్‌ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి సృజన్ భట్టాచార్య, ఏఐఎస్‌ఎఫ్ ప్రధాన కార్యదర్శి దినేష్ శ్రీరంగరాజన్, ఏఐఎస్‌ఏ ప్రధాన కార్యదర్శి ప్రసేంజీత్ కుమార్, పీఎస్‌యూ ప్రధాన కార్యదర్శి బాలరామ్ సజీవ్, ఎఐఎస్‌బీ అఖిల భారత కన్వీనర్ అమిత్ సింగ్ సంయుక్తంగా ప్రకటన విడుదల చేశారు. జ్ఞానేశ్ కుమార్‌పై దేశవ్యాప్తంగా నిరసనలు రోజురోజుకూ తీవ్రతరమవుతున్నాయని పేర్కొన్నారు. ఢిల్లీతో పాటు దేశంలోని పలు ప్రాంతాల్లో వేలాది మంది ప్రజలు ఆందోళనల్లో పాల్గొంటున్నారని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు సామాజిక, సాంస్కృతిక నేపథ్యాలు, రాజకీయ అనుబంధాలకు అతీతంగా ప్రజలు ఒక్కతాటిపైకి వస్తున్నారని పేర్కొన్నారు.శాంతియుతంగా జరుగుతున్న నిరసనలపై ప్రభుత్వ యంత్రాంగం అణచివేతకు పాల్పడుతోందని విద్యార్థి సంఘాలు విమర్శించారు. నిరసనకారులపై ఢిల్లీ పోలీసులు లాఠీచార్జి చేయడం, వారిని ఈడ్చుకెళ్లడం, దాడులకు పాల్పడటం వంటి చర్యలకు దిగుతున్నారని దుయ్యబట్టారు. మహిళా నిరసనకారుల పట్ల అనుచితంగా వ్యవహరిస్తున్నారని, జర్నలిస్టులను కూడా పోలీసులు వదలడం లేదని విమర్శించారు. ఈ నేపథ్యంలో ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను పరిరక్షించేందుకు విస్తృత ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని విద్యార్థి సంఘాలు పేర్కొన్నారు. ఐదు విద్యార్థి సంఘాలు ఐక్యంగా అక్టోబర్ 10న జంతర్‌మంతర్‌కు మార్చ్ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ ఆందోళనలో భారీ స్థాయిలో విద్యార్థులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఇదే డిమాండ్లపై ఆందోళనలకు సిద్ధమవుతున్న వివిధ ప్రజాస్వామిక సంస్థలతో కలిసి ఉద్యమాన్ని విస్తరిస్తామని ప్రకటించారు. రాజ్యాంగ విలువలను విశ్వసించే ప్రజాస్వామిక శక్తులు, వ్యక్తులంతా ఈ ఆందోళనలో పాల్గొని నిరసన గళాన్ని మరింత బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు.



# మన్నె క్రిశాంక్‌కు ఊరట
### నోటీసులు ఇచ్చాకే చర్యలుండాలి :
### హైకోర్టు స్పష్టం

**హైదరాబాద్** : బీఆర్‌ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్‌పై నమోదైన కేసులో చట్టప్రకారం నోటీసులు జారీ చేసిన తర్వాతే చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించింది. సీఎం రేవంత్‌రెడ్డి కుమార్తె నైనిషా రెడ్డికి చెందిన ఫార్మాస్యూటికల్ కంపెనీల్లో భాగస్వామ్యాలున్నట్లు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన మెట్టు సాయికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. అరెస్టు చేసే అవకాశాల నేపథ్యంలో క్రిశాంక్ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌ను జస్టిస్ మాధవీదేవి విచారించారు. ఆర్నేష్‌కుమార్ కేసులో సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం బీఎన్‌ఎస్‌ఎస్ సెక్షన్ 35(3) కింద నోటీసులు జారీ చేయాలని, ఆ తర్వాతే చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. దర్యాప్తునకు సహకరించాలని క్రిశాంక్‌కు సూచించి విచారణ ముగించారు.

# పీఆర్సీపై సానుకూల నిర్ణయం
### రెవెన్యూ శాఖలో సమూల సంస్కరణలు
### ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నాం
### తహశీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతులు
### 61 ఏండ్లు పైబడిన వీఆర్‌ఏ వారసుల నియామకాలు : వంగ రవీందర్‌రెడ్డి ఉద్యోగ విరమణలో మంత్రి పొంగులేటి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



రాష్ట్రంలో రెవెన్యూ శాఖలో సమూల సంస్కరణలు చేపడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువగా, పారదర్శకంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు ఉద్యోగుల అనుభవం, సూచనలు, సహకారం ఎంతో అవసరమని చెప్పారు. ఉద్యోగ సంఘాలు కోరుతున్న పీఆర్సీ అంశంపై కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకునే దిశగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. మంగళవారం హైదరాబాద్ రవీంద్రభారతి లో తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) రాష్ట్ర అధ్యక్షుడిగా సుదీర్ఘకాలం సేవలందించిన వంగ రవీందర్ రెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి పొంగులేటి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు మంచి పనులు చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అనేక సంస్కరణలను క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు చేయడంలో రెవెన్యూ ఉద్యోగుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. రెవెన్యూ శాఖలో సంస్కరణలు కేవలం అధికారులు లేదా ప్రభుత్వ పెద్దల ఆలోచనలతో మాత్రమే సాధ్యం కావనీ, గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పనిచేస్తున్న ఉద్యోగుల సూచనలు, అనుభవాలు కలిస్తేనే సమర్థవంతమైన మార్పులు సాధ్యమవుతాయని వివరించారు. "వందకు వంద శాతం సంస్కరణలు తీసుకొచ్చామని చెప్పను. కానీ సాధ్యమైనన్ని సంస్కరణలు తీసుకొచ్చి రెవెన్యూ వ్యవస్థను ట్రాక్‌పైకి తీసుకువస్తున్నామని మాత్రం ధైర్యంగా చెప్పగలను" అని మంత్రి స్పష్టం చేశారు.

#### అప్పుడే నిజమైన సార్థకత

ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మారుమూల గ్రామాలు, గూడేలు, తండాల్లో నివసించే చివరి వ్యక్తికి అందినప్పుడే నిజమైన సార్థకత ఉంటుందని మంత్రి పొంగులేటి అన్నారు. రెవెన్యూ ఉద్యోగులు నిబద్ధతతో పనిచేస్తేనే ప్రభుత్వం రూపొందించే విధానాలకు పూర్తి స్థాయిలో ఫలితాలు వస్తాయని చెప్పారు. ఉద్యోగుల వ్యక్తిగత, సేవా సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కొన్ని అంశాల్లో పరిమితులు ఉన్నప్పటికీ ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు.

తాను రెవెన్యూ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టే నాటికి పెండింగ్‌లో ఉన్న వేలాది ఉద్యోగుల వైద్య బిల్లులను పరిష్కరించానని గుర్తు చేశారు. ఉద్యోగుల పదోన్నతుల విషయంలోనూ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని వివరించారు. సుమారు 15 మందికి ఐఏఎస్ కన్ఫర్మేషన్‌తోపాటు, వివిధ స్థాయిల్లో పెద్ద ఎత్తున పదోన్నతులు కల్పించడం పట్ల సంతోషంగా ఉందన్నారు.

#### ఉద్యోగులు భయాలకు గురికావొద్దు

ప్రభుత్వ ఉద్యోగులు ఎలాంటి భయాలకు గురికావాల్సిన అవసరం లేదని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఏ ఒక్క ఉద్యోగిపైనా కక్షపూరితంగా వ్యవహరించే విధానం ఈ ప్రభుత్వానికి లేదన్నారు. నిష్పక్షపాతంగా, నిస్వార్థంగా విధులు నిర్వహించే ఉద్యోగులకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. కొంతమంది ఉద్దేశపూర్వకంగా చేసే ఆరోపణలు, విమర్శలకు ఉద్యోగులు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. తహశీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగా కల్పించడం, 61 ఏండ్లు పైబడిన వీఆర్‌ఏల వారసుల నియామకాలు, మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు, తహశీల్దార్లకు సొంత జిల్లాలకు బదిలీ కల్పించే అంశం, రెవెన్యూ ఉద్యోగుల ఇతర సర్వీసు సమస్యలను ట్రెసా ప్రతినిధులతో చర్చించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వంగ రవీందర్ రెడ్డి సేవలను మంత్రి అభినందించారు.ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై మరోసారి ఉద్యోగ సంఘాలతో చర్చిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో అధ్యక్షులు మారం జగదీశ్వర్, టీజీవో అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, అధికారులు ఏనుగు నరసింహారెడ్డి, వి విక్టర్, కె చంద్రకళ, సిహెచ్ కృష్ణమూర్తి, మఠం శివశంకర్, కె లక్ష్మయ్య, కె చంద్రమోహన్, ట్రెసా రాష్ట్ర అధ్యక్షులు కె గౌతమ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఎల్ రామన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప దేవాలయానికి చరిత్ర లేకుండా చేస్తారా?

## బొగ్గు తవ్వకాల ప్రతిపాదనను విరమించుకోవాలి : మాజీ ఎంపీ వినోద్‌కుమార్ డిమాండ్

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

కాకతీయులు 800 ఏండ్ల కింద నిర్మించిన రామప్ప దేవాలయానికి చరిత్ర లేకుండా చేస్తారా?అని బీఆర్ఎస్ మాజీ ఎంపీ బి వినోద్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ రామప్ప దేవాలయం దగ్గర సింగరేణి కాలరీస్ ఓపెన్ కాస్ట్ మైనింగ్ చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని చెప్పారు. ఆ గనికి మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరు పెట్టారని అన్నారు. బంగారం దొరికినా రామప్ప దేవాలయానికి నష్టం కలిగించడానికి వీల్లేదని అన్నారు. మధ్యప్రదేశ్‌లో ప్రఖ్యాత ఖజురహో దేవాలయం దగ్గర వజ్రాలు దొరుకుతాయనీ, ఆ దేవాలయానికి ఉన్న ప్రాముఖ్యత దృష్ట్యా అక్కడ వజ్రాలు వెలికి తీయడం లేదని గుర్తు చేశారు. రామప్ప దేవాలయం దగ్గర బొగ్గు వెలికి తీసేందుకు ఆర్కియాలజీ సంస్థ అనుమతి తప్పనిసరని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. సింగరేణి ఆ అనుమతిని పక్కన బెట్టి ఏవో సంస్థలు చెప్పాయనే కారణంతో రామప్ప దగ్గర ఓపెన్ కాస్ట్ మైనింగ్‌కు సిద్ధమవుతోందని అన్నారు. వెంకటాపురం దగ్గర ఓపెన్ కాస్ట్ మైనింగ్ ఆలోచనను విరమించుకుని రామప్ప దేవాలయాన్ని రక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, బీఆర్ఎస్ నేత లక్ష్మణ్ రావు, లీగల్ సెల్ ప్రతినిధి సి కళ్యాణ్ రావు తదితరులు పాల్గొన్నారు.



**ప్రశ్నిస్తే వేధింపులా : సుమిత్రానంద్**

సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యుల దోపిడీని, అవినీతిని ప్రశ్నిస్తే నిర్బంధించడం, వేధింపులకు గురిచేయడం సరైంది కాదని టీజీపీఎస్సీ మాజీ సభ్యురాలు సుమిత్రానంద్ అన్నారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ దళితనేత క్రిశాంక్‌ను పోలీసులు అకారణంగా అరెస్టు చేశారని చెప్పారు. క్రిశాంక్ రిమాండ్‌ను కోర్టు తిరస్కరించడం రాష్ట్ర ప్రభుత్వానికి చెంప పెట్టు అని అన్నారు. క్రిశాంక్ లేవనెత్తిన ప్రశ్నలకు సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేటీఆర్‌ను హెచ్చరించే స్థాయి ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా నేతలు మమత, అన్నపూర్ణమ్మ, షకీలా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో అన్ని పథకాలకూ డిజిటల్ క్రాప్ బుకింగ్

## ఫార్మర్స్ రిజిస్ట్రీలో ముందంజలో తెలంగాణ

### ఖరీఫ్‌లో ఎరువుల పంపిణీ విజయవంతం : మంత్రి తుమ్మల

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

వ్యవసాయ రంగంలో డిజిటల్ క్రాప్ బుకింగ్ ప్రక్రియను తెలంగాణలో విజయవంతంగా అమలు చేస్తున్నామనీ, భవిష్యత్తులో వ్యవసాయ పథకాల వర్తింపునకు డిజిటల్ క్రాప్ బుకింగ్‌ను ప్రాతిపదికగా తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతుకు సంబంధించిన సమాచారం డిజిటల్ విధానంలో అందుబాటులో ఉంటే ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అర్హులైన రైతులకు మరింత సమర్థవంతంగా అందించవచ్చునని తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం 2.33 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలున్నాయనీ, ఎరువుల కొరత లేదని స్పష్టం చేశారు. యూరియా యాప్ ద్వారా అక్రమ నిల్వలను, పక్కదోవ పట్టడాన్ని అడ్డుకోగలిగామనీ, గత ఖరీఫ్తో పోల్చితే 35 వేల టన్నుల వాడకం తక్కువైందని వివరించారు. ఖరీఫ్‌లో ఫెర్టిలైజర్ యాప్ ద్వారా పంపిణీని పర్యవేక్షించడం వంటి చర్యలతో ఎరువుల పంపిణీని సక్రమంగా నిర్వహించామని పేర్కొన్నారు. అయితే జాతీయ ఫెర్టిలైజర్ యాప్ ప్రారంభ దశలో కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తాయని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని రెవెన్యూ గ్రామాల మ్యాపింగ్ పూర్తిగా అందుబాటులో లేకపోవడం వల్ల అక్కడక్కడా ఇబ్బందులు ఎదురయ్యాయనీ, అధికారులు సమన్వయం చేసుకుంటూ ఆ సమస్యలను పరిష్కరించే చర్యలు తీసుకున్నారని వివరించారు. అక్టోబర్‌లో రాష్ట్రానికి మొత్తం 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా ప్రణాళిక ఉండగా, ఇప్పటివరకు 0.18 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా అయినట్లు మంత్రి తెలిపారు. ఇందులో దేశీయ ఉత్పత్తి ద్వారా 0.87 లక్షల మెట్రిక్ టన్నుల ప్రణాళిక ఉండగా, దిగుమతుల ద్వారా 1.13 లక్షల మెట్రిక్ టన్నుల ప్రణాళిక ఉందని తెలిపారు. రైతులకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని డిజిటల్‌గా అందుబాటులోకి తీసుకురావడంలో తెలంగాణ ముందంజలో ఉందనీ, ఫార్మర్స్ రిజిస్ట్రీని బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. రైతు ఎంత విస్తీర్ణంలో ఏ పంట సాగు చేస్తున్నాడనే సమాచారాన్ని డిజిటల్ రూపంలో పొందుపరుస్తున్నామని తెలిపారు. డిజిటల్ క్రాప్ సర్వే 75.9 శాతం పూర్తయిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో డిజిటల్ క్రాప్ సర్వే ఆధారంగానే పంటల కొనుగోళ్లు, యాంత్రీకరణ, సబ్సిడీపై విత్తనాల పంపిణీ వంటి అన్ని పథకాలు వర్తింప చేస్తామని స్పష్టం చేశారు.




# రాజ్యాంగ పీఠిక పఠనంపై పిటిషన్

## తోసిపుచ్చిన సుప్రీం

న్యూఢిల్లీ : పాఠశాలల్లో ఉదయంపూట అసెంబ్లీ సమయాల్లో విద్యార్థులు రాజ్యాంగ పీఠికను పఠించాలని ఆదేశించాలని కోరుతున్న పిటిషన్‌ను సుప్రీం కోర్టు మంగళవారం తోసిపుచ్చింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ అగస్టిన్ జార్జి మాసి, జస్టిస్ సందీప్ మెహతాలతోకూడిన బెంచ్ ఈ మేరకు ఆదేశించింది. విద్యా హక్కు గురించి మాట్లాడుతున్న రాజ్యాంగంలోని 21ఎఅధికరణను పిటిషనర్ తరపు న్యాయవాది ప్రస్తావించారు. 6వ తరగతిలోని విద్యార్థులకు ఇప్పటికే రాజ్యాంగ పీఠికను బోధిస్తున్నారని బెంచ్ వ్యాఖ్యానించింది. అందువల్లే ఆ పిటిషన్‌ను డిస్మిస్ చేసినట్టు తెలిపింది.


కార్మిక రాజ్య బీమా సంస్థ
కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ,
భారత ప్రభుత్వం
कर्मचारी राज्य बीमा निगम
(श्रम एवं रोजगार मंत्रालय, भारत सरकार)
EMPLOYEES' STATE INSURANCE CORPORATION
(Ministry of Labour & Employment, Govt of India)
क. रा. बी. नि.
E.S.I.C.

सत्यमेव जयते

ప్రాంతీయ కార్యాలయం: తెలంగాణ,
హిల్ ఫోర్ట్ రోడ్, హైదరాబాద్
क्षेत्रीय कार्यालय, 5-9-23, हिल फोर्ट रोड, आदर्शनगर
हैदराबाद, तेलंगाना – 500 063
Regional Office, 5-9-23, Hill Fort Road,
Adarshnagar, Hyderabad, Telangana – 500 063
Phone: 040-23232357/58/59
Email id: ins4.ts@esic.nic.in

**ప్రకటన**

ఉద్యోగుల రాష్ట్ర బీమా చట్టం, 1948 లోని సెక్షన్ 45-A కింద కల్పించబడిన అధికారాలను వినియోగిస్తూ, క్రింద పేర్కొన్న యజమానులకు ప్రతి కేసుకు సంబంధించి జారీ చేసిన C-18 నోటీసుల నేపథ్యంలో, సంబంధిత అధీకృత అధికారి ఎదుట హాజరు కావలసిందిగా ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది.

| క్రమ సంఖ్య | యజమాని కోడ్ | కర్మాగారం / సంస్థ పేరు మరియు చిరునామా | యజమాని పేరు మరియు చిరునామా | నోటీసు తేదీ | బకాయి కాలం | చెల్లించవలసిన విరాళాల క్లెయిమ్ మొత్తం |
|---|---|---|---|---|---|---|
| 1 | 52000669870001019 | ఎం/ఎస్. డెక్కన్ హాస్పిటాలిటీ సర్వీసెస్ హెచ్. నం. 10-05/1, పీవీఎన్ కాలనీ, మిర్జాల్‌గూడ, మల్కాజ్‌గిరి – 500047 | ఎం/ఎస్. ఎం. పద్మావత హెచ్. నం. 1-7-164/2, బక్రుముషీరాబాద్, హైదరాబాద్, వై.జి. – 500020 | 1)C-18 (అడ్-హాక్) తేదీ: 08/08/2025 2) C-18 (అడ్-హాక్) తేదీ: 08/08/2025" | 1) 04/22 నుండి 09/22, 2) 06/24 నుండి 03/25 | 1)రూ.1,30,284 2)రూ.1,53,026 |
| 2 | 52000660300000999 | ఎం/ఎస్. పార్శ్వఎన్‌షైన్ సర్వీసెస్ #1-1-307/78, శ్రీరామ్ నగర్ కాలనీ, ఈసీఐఎల్, సికింద్రాబాద్ – 500062 | శ్రీ/శ్రీమతి ఏటనేని సతీష్ #1-1-307/78, శ్రీరామ్ నగర్ కాలనీ, ఈసీఐఎల్, సికింద్రాబాద్ – 500062 | C-18 (అడ్-హాక్) తేదీ 28-04-2025 | 04/20 నుండి 09/24 | రూ.5,73,804/- |
| 3 | 52000668780001009 | ఎం/ఎస్. గ్లోబల్ కాంట్రాక్ట్స్, #22-110/1, వెస్ట్ ఆర్.ఓ. నం. 2, వినాయక హిల్స్, అల్మాస్‌గూడ, సరూర్‌నగర్, ఆర్.ఆర్., తెలంగాణ – 500058 | శ్రీ/శ్రీమతి బి. గ్లోబల్ కాంట్రాక్ట్స్, #22-110/1, వెస్ట్ ఆర్.ఓ. నం. 2, వినాయక హిల్స్, అల్మాస్‌గూడ, సరూర్‌నగర్, ఆర్.ఆర్., తెలంగాణ – 500058 | C-18 (అడ్-హాక్) తేదీ. 08-02-2023 | 12/17 నుండి 09/22 | రూ.3,22,823/- |
| 4 | 52000658650000999 | ఎం/ఎస్. ఎస్ఎస్ఆర్ మేనేజ్ మెంట్ సర్వీసెస్, హెచ్. నం. 1-24/6, సూర్య నగర్ కాలనీ, ముకుంద్ థియేటర్ సమీపంలో, మెద్చల్ – 501401 | శ్రీ/శ్రీమతి బి. సైనీలా హెచ్. నం. 2-24, గిరాంపూర్, మెద్చల్, కె.వి. రంగారెడ్డి, టి.జి. – 501401 | C-18 (అడ్-హాక్) తేదీ. 18-03-2025 | 04/20 నుండి 09/24 | రూ.11,72,556/- |
| 5 | 52000652920000999 | ఎం/ఎస్. శ్రీ విజయ దుర్గ ఎలక్ట్రికల్ & సివిల్ కాంట్రాక్టర్స్, హెచ్. నం. 4-11-549, నీలగిరి కాలనీ, డీవీకే రోడ్, నల్గొండ – 508001 | శ్రీ/శ్రీమతి చిట్టిమల్ల జానయ్య హెచ్. నం. 8-1-868/1, రైల్వే స్టేషన్ రోడ్, ఆర్టీసీ కాలనీ, నల్గొండ, తెలంగాణ – 508001 | C-18 (అడ్-హాక్) తేదీ: 02-08-2022 | 11/17 నుండి 12/21 | రూ.2,88,750/- |
| 6 | 52000663940001099 | ఎం/ఎస్. ఇక్యా ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్లాట్ నం. 403, బ్లాక్-ఏ, రాయల్స్ స్క్వేర్స్ అపార్ట్‌మెంట్స్, గౌతమ్ మోడల్ స్కూల్ పక్కన, 5వ ఫేజ్, కేపీహెచ్‌బీ, హైదరాబాద్ – 500007 | శ్రీ/శ్రీమతి రాజశేఖర్ దేవిరెడ్డి ప్లాట్ నం. 78, 3వ అంతస్తు, శిల్పా అవెన్యూ కాలనీ, కాల్వరీ టెంపుల్ సమీపంలో, మియాపూర్, మెద్చల్ మల్కాజ్‌గిరి – 500072 | C-18 (అడ్-హాక్) తేదీ: 29-04-2025 | 04/20 నుండి 09/24 | రూ.4,98,960/- |
| 7 | 52000668000000999 | ఎం/ఎస్. సాయి గణేష్ ఎలక్ట్రికల్ వైండింగ్ వర్క్స్, 24-10, రంగారెడ్డి నగర్, బాలానగర్, హైదరాబాద్ – 500037 | శ్రీ/శ్రీమతి వెంకట నారాయణ దొమ్మేటి బి బ్లాక్, 18పీ, పాపిరెడ్డి నగర్, ఆల్విన్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్ – 500072 | C-18 (అడ్-హాక్) తేదీ: 19-09-2025 | 08/20 నుండి 03/22 | రూ.1,01,640/- |
| 8 | 52000653550000099 | ఎం/ఎస్. మధుప్రియ క్యాటరర్స్ ప్లాట్ నం. 303, ప్లాట్ నం. 56, జనప్రియ అపార్ట్‌మెంట్స్, మోతీనగర్, హైదరాబాద్ – 500072 | శ్రీ/శ్రీమతి ఐ. శ్రీనివాసరావు ప్లాట్ నం. 303, ప్లాట్ నం. 56, జనప్రియ అపార్ట్‌మెంట్స్, మోతీనగర్, హైదరాబాద్ – 500072 | C-18 (అడ్-హాక్) తేదీ: 06-11-2024 | 11/19 నుండి 03/24 | రూ.9,23,076/- |
| 9 | 52000665510001102 | ఎం/ఎస్. జేఎండీ ఫుడ్స్ ఎల్ఎల్‌పీ ప్లాట్ నం. 332 & 333, డైమండ్ హిల్స్, కేర్ హాస్పిటల్ ఎదురుగా, హైటెక్ సిటీ ఓల్డ్ ముంబై హైవే, సెరిలింగంపల్లి, రంగారెడ్డి – 500052 | శ్రీ/శ్రీమతి అమిత్ కుమార్ ప్లాట్ నం. 332 & 333, డైమండ్ హిల్స్, కేర్ హాస్పిటల్ ఎదురుగా, హైటెక్ సిటీ ఓల్డ్ ముంబై హైవే, సెరిలింగంపల్లి, రంగారెడ్డి – 500032 | C-18 (అడ్-హాక్) తేదీ. 25-10-2023 | 10/18 నుండి 03/23 | రూ.1,37,734/- |
| 10 | 52000663660000999 | ఎం/ఎస్. ఎం.డి. సమీవుద్దీన్ హెచ్. నం. 2-3-603/67/28, పటేల్‌నగర్, అంబర్‌పేట్, హైదరాబాద్ – 500013 | శ్రీ/శ్రీమతి మొహమ్మద్ సామి ఉద్దీన్ హెచ్. నం. 2-3-603/67/28, పటేల్‌నగర్, అంబర్‌పేట్, హైదరాబాద్ – 500013 | C-18 (అడ్-హాక్) తేదీ. 13-03-2024 | 01/19 నుండి 09/23 | రూ.2,80,665/- |
| 11 | 52000652350001303 | ఎం/ఎస్. ఐడియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ, హెచ్. నం. 1-2-49/8, అల్లాపూర్ హౌసింగ్ సొసైటీ, నిజాంపేట్ రోడ్ – 500072 | శ్రీ/శ్రీమతి హరిపాల్ బిల్లా హెచ్. నం. బి-747, ఎన్‌జీఓ కాలనీ వనస్థలిపురం, హైదరాబాద్ – 500072 | C-18 (అడ్-హాక్) తేదీ. 21-09-2023 | 09/18 నుండి 03/23 | రూ.4,52,760/- |
| 12 | 52000659470000999 | ఎం/ఎస్. జి. శ్రీనివాస్ సాగర్ హెచ్. నం. 12-10-590/12/1, వారాసిగూడ, సీతాఫల్‌మండి, సికింద్రాబాద్ – 500061 | శ్రీ/శ్రీమతి జి. శ్రీనివాస్ సాగర్ హెచ్. నం. 12-10-590/12/1, వారాసిగూడ, సీతాఫల్‌మండి, సికింద్రాబాద్ – 500061 | C-18 (అడ్-హాక్) తేదీ. 24-11-2023 | 12/18 నుండి 03/23 | రూ.2,03,694/- |
| 13 | 52000663920000908 | ఎం/ఎస్. అల్లోజీ కన్‌స్ట్రక్షన్ వర్క్స్ 4-249, కోకాపేట్, రాజేంద్రనగర్ –500075 | శ్రీ/శ్రీమతి అల్లోజీ కొడిదల 4-249, కోకాపేట్, రాజేంద్రనగర్ – 500075 | C-18 (అడ్-హాక్) తేదీ. 20-02-2024 | 02/19 నుండి 09/23 | రూ.4,37,052/- |
| 14 | 52000656780000999 | ఎం/ఎస్. ఎం. శంకర్ లేబర్ కాంట్రాక్ట్ #1-144/2, రామాజీపేట, యాదగిరిగుట్ట మండలం, యాదాద్రి భువనగిరి, తెలంగాణ – 508286 | ఎం/ఎస్. మొగిలిపాక శంకర్ #1-144/2, రామాజీపేట, యాదగిరిగుట్ట మండలం, యాదాద్రి భువనగిరి, తెలంగాణ – 508286 | C-18 (అడ్-హాక్) తేదీ. 04-11-2024 | 11/19 నుండి 03/24 | రూ.3,32,640/- |
| 15 | 52000661020000999 | ఎం/ఎస్. శ్రీ ప్రథ్యే కృతి ఎలక్ట్రికల్ & సివిల్ వర్క్స్, హెచ్. నం. 5-62, హన్మాపూర్, భువనగిరి, నల్గొండ – 508116 | శ్రీ/శ్రీమతి అనుగు నవీన్ కుమార్ రెడ్డి హెచ్. నం. 5-62, హన్మాపూర్, భువనగిరి, నల్గొండ – 508116 | C-18 (అడ్-హాక్) తేదీ.02-08-2021 | 04/19 నుండి 09/23 | రూ.2,58,143/- |
| 16 | 52000665540000999 | ఎం/ఎస్. జనతా సెవెన్ సీటర్ ఆటో అసోసియేషన్, హెచ్. నం. 7-1-634/A/1, ఎస్.ఆర్. నగర్, టీబీ హాస్పిటల్ ఎదురుగా, అమీర్‌పేట్, సంజీవరెడ్డి నగర్, హైదరాబాద్, తెలంగాణ – 500038 | శ్రీ/శ్రీమతి మొహద్ సిద్దిఖ్ హెచ్. నం. 8-3-228/678/980/54, కరీంనగర్, యూసుఫ్‌గూడ, ఖైరతాబాద్, హైదరాబాద్ – 500045 | C-18 (అడ్-హాక్) తేదీ.26-10-2025 | 10/20 నుండి 03/25 | రూ.2,49,480/- |
| 17 | 52000668540000999 | ఎం/ఎస్. ఎస్ఎన్‌జే ఎంటర్‌ప్రైజెస్ ప్లాట్ నం. 107, సుగ్రా మాన్షన్, ప్లాట్ నం. 109, ఆర్టీసీ కాలనీ, తిరుమలగిరి, సికింద్రాబాద్ – 500015 | శ్రీ/శ్రీమతి సెల్లి విజయ భాస్కర్ ప్లాట్ నం. 107, సుగ్రా మాన్షన్, ప్లాట్ నం. 109, ఆర్టీసీ కాలనీ, తిరుమలగిరి, సికింద్రాబాద్ – 500015 | C-18 (అడ్-హాక్) తేదీ:12-03-2024 | 08/22 నుండి 09/23 | రూ.9,57,264/- |
| 18 | 52000664440000999 | ఎం/ఎస్. ఎడీవర్ మ్యాన్ పవర్ & సెక్యూరిటీ సర్వీసెస్, హెచ్. నం. 2-27, దేశ్‌ముఖ్ గ్రామం, పోచంపల్లి మండలం, నల్గొండ జిల్లా – 508284 | శ్రీ/శ్రీమతి దుర్గం జంగయ్య హెచ్. నం. 2-27, దేశ్‌ముఖ్ గ్రామం, పోచంపల్లి మండలం, నల్గొండ జిల్లా – 508284 | C-18 (అడ్-హాక్) తేదీ:23-04-2024 | 02/19 నుండి 09/23 | రూ.6,82,894/- |
| 19 | 52000550070000999 | ఎం/ఎస్. అన్వర్ అహ్మద్ అన్సారీ వర్క్స్ హెచ్. నం. 14-1-121/11/16, మెరాజ్ నగర్, న్యూ అల్లాపూర్, బోరబండ, హైదరాబాద్ – 500018 | శ్రీ అన్సారీ అన్వర్ అహ్మద్ ఎం/ఎస్. అన్వర్ అహ్మద్ అన్సారీ వర్క్స్ హెచ్. నం. 14-1-121/11/16, మెరాజ్ నగర్, న్యూ అల్లాపూర్, బోరబండ, హైదరాబాద్ – 500018 | C-18 (అడ్-హాక్) తేదీ09.04.2025 | 04/20 నుండి 02/25 | రూ.2,72,580/- |
| 20 | 52000630580001099 | ఎం/ఎస్. ఎం.ఎస్. కెరీర్ డ్రైవర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నం. 494/A, హెచ్. నం. 8-2-293/82/A/494/A, రోడ్ నం. 22, జూబ్లీ హిల్స్, హైదరాబాద్ – 500033, మొబైల్ నం.: 9849256818 | శ్రీ/శ్రీమతి చెన్నోక్కాల్వల రాజేంద్ర 8-7-164, సాయి రెసిడెన్సీ, రాజారెడ్డి కాలనీ, ఓల్డ్ బోయిన్‌పల్లి, సికింద్రాబాద్ – 500011 | C-18 (అడ్-హాక్) తేదీ 27-10-2022 | 08/17 నుండి 03/22 | రూ. 5,52,726/- |
| 21 | 52000552190000911 | ఎం/ఎస్. మాష్‌కామ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, నం. 301, హెచ్ఎండీఏ మైత్రీవనం, అమీర్‌పేట్, హైదరాబాద్ – 500038 | శ్రీ సి. సుబ్బ రామి రెడ్డి ఎం/ఎస్. మాష్‌కామ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సర్వే నం. 12,13 & 14, హెచ్. నం. 17/1/ఎస్‌టీ, బి-బ్లాక్, ఫ్లాట్ నం. 201, సూర్య టవర్స్, ఇజ్జత్ నగర్, హైటెక్ సిటీ, హైదరాబాద్, తెలంగాణ – 500084 | C-18 (అడ్-హాక్) తేదీ 24-05-2024 | 01/2019 నుండి 03/2023 | రూ.4,67,641/- |
| 22 | 52000648640001009 | ఎం/ఎస్. టెర్రాకాన్ ఇన్‌ఫ్రా, ప్లాట్ నం. 9, ఫ్లాట్ 102, శ్రీ లక్ష్మి సదా, స్నేహపురి కాలనీ, బోరబండ, హైదరాబాద్, తెలంగాణ – 500018 | శ్రీ/శ్రీమతి దుర్గ శివ ప్రసాద్ హెచ్. నం. 8-4-369/378/511, మోతీనగర్, స్నేహపురి, బోరబండ, హైదరాబాద్ – 500018 | C-18 (అడ్-హాక్) తేదీ 27-02-2023 | 11/17 నుండి 03/22 | రూ. 3,02,610/- |
| 23 | 52000673110001019 | ఎం/ఎస్. శ్రీ వైష్ణవి కన్‌స్ట్రక్షన్స్, ప్లాట్ నం. 11, ప్రగతి నగర్, మూసాపేట్, కూకట్‌పల్లి, హైదరాబాద్ – 500018 | శ్రీ/శ్రీమతి లక్ష్మీ నారాయణ ప్లాట్ నం. 11, ప్రగతి నగర్, మూసాపేట్, కూకట్‌పల్లి, హైదరాబాద్ – 500018 | C-18 (అడ్-హాక్) తేదీ 11/02/2026 | 06/21, 12/21, 05/22-09/22, 11/22, 09/23, 11/23-12/23, 03/24-04/24, 06/24, 08/24-09/24 & 11/24-03/25 | రూ. 16,00,830 |
| 24 | 52000679330001099 | ఎం/ఎస్. గణపతి ఎంటర్‌ప్రైజెస్ లహరి ఎన్‌క్లేవ్, 1వ అంతస్తు, ఫ్లాట్ నం. 141,142, ఉషోదయ కాలనీ, ఫేజ్-II, యూఎంసీసీ హాస్పిటల్, గజులరామారం రోడ్, జీడిమెట్ల, హైదరాబాద్, మెద్చల్ మల్కాజ్‌గిరి – 500055 | శ్రీ/శ్రీమతి జి. జై గణేశన్ లహరి ఎన్‌క్లేవ్, 1వ అంతస్తు, ఫ్లాట్ నం. 141,142, ఉషోదయ కాలనీ, ఫేజ్-II, యూఎంసీసీ హాస్పిటల్, గజులరామారం రోడ్, జీడిమెట్ల, హైదరాబాద్, మెద్చల్ మల్కాజ్‌గిరి – 500055 | C-18 (అడ్-హాక్) తేదీ 24/11/2023 | 04/20-03/23 | రూ. 99,792 |
| 25 | 52000656330000999 | ఎం/ఎస్. విజన్ ఇంజినీరింగ్ సిస్టమ్స్ 1-9-1487, బాప్టిస్ట్ చర్చి సమీపంలో, రామ్ నగర్, ముషీరాబాద్ – 500020 | ఎం/ఎస్. విజన్ ఇంజినీరింగ్ సిస్టమ్స్ ప్లాట్ నం. 347, సదరన్ పార్క్, వెస్టర్న్ బ్లిస్, వంపుగూడ, అన్‌నేమ్డ్ రోడ్, వాటర్ ట్యాంక్, కాప్రా, మెద్చల్ మల్కాజ్‌గిరి, టి.జి. – 500094 | C-18 (అడ్-హాక్) తేదీ 19-03-2026 | 01/21 నుండి 09/25 | రూ.5,26,680/- |
| 26 | 52000665030001099 | ఎం/ఎస్. సింగిరెడ్డి సురేందర్ రెడ్డి వర్క్స్ కాంట్రాక్టర్, 1-102, గౌరిదేవిపల్లి, గోపాల్‌పేట్, నాగర్‌కర్నూల్ – 509235 | శ్రీ/శ్రీమతి సింగిరెడ్డి సురేందర్ రెడ్డి 1-102, గౌరిదేవిపల్లి, గోపాల్‌పేట్, నాగర్‌కర్నూల్ – 509235 | C-18 (అడ్-హాక్) తేదీ 11-04-2023 | 02/18 నుండి 03/22 | రూ.2,80,088/- |
| 27 | 52000666180001099 | ఎం/ఎస్. మైటీ ఎంటర్‌ప్రైజెస్, 12-17, శ్రీనగర్ కాలనీ, పటాన్‌చెరు, మెదక్ – 502319 | శ్రీ/శ్రీమతి మల్లుల శ్రీనివాస్ హెచ్. నం. 8-120/B, జె.పి. కాలనీ, రోడ్ నం. 3, పటాన్‌చెరు, సంగారెడ్డి, టి.జి. – 502319 | C-18 (అడ్-హాక్) తేదీ 21-09-2023 | 08/18 నుండి 03/23 | రూ.2,90,483/- |
| 28 | 52000631110000999 | ఎం/ఎస్. శ్రీ బాలాజీ ఇండస్ట్రియల్ క్యాటరర్స్, ఫ్లాట్ నం. 301, జి.ఎల్.ఆర్. వెంకట సాయినివాస్, కె.ఎస్.ఆర్. ఎన్‌క్లేవ్, చందానగర్, రంగారెడ్డి – 500050 ఫోన్: 9160202002 | శ్రీ/శ్రీమతి ఎన్. ప్రభాకర్ రెడ్డి, ఫ్లాట్ నం. 301, జి.ఎల్.ఆర్. వెంకట సాయినివాస్, కె.ఎస్.ఆర్. ఎన్‌క్లేవ్, చందానగర్, రంగారెడ్డి – 500050 ఫోన్: 9160202002 | C-18 (అడ్-హాక్) తేదీ 20-02-2026 | 11/21 నుండి 09/25 | రూ. 2,47,220/- |
| 29 | 52000617230001302 | ఎం/ఎస్. నలంద ఎడ్యుకేషనల్ సొసైటీ నలంద హై స్కూల్, హెచ్. నం. 2-3-512/ B/65 & 66, చెన్నారెడ్డి నగర్, అంబర్‌పేట్, హైదరాబాద్ – 500013 | శ్రీ రల్లబండి శేషు, సి/ఓ. ఎం/ఎస్. నలంద ఎడ్యుకేషనల్ సొసైటీ నలంద హై స్కూల్, హెచ్. నం. 2-3-512/B/65 & 66, చెన్నారెడ్డి నగర్, అంబర్‌పేట్, హైదరాబాద్ – 500013 | C-18 (అడ్-హాక్) తేదీ. 16.05.2025. | 05/20 నుండి 03/25 | రూ.2,72,580/- |
| 30 | 52000682930001001 | ఎం/ఎస్. ఝాన్సీ లక్ష్మి హౌస్ కీపింగ్ సర్వీసెస్, హెచ్. నం. 4-3-119, ఫేజ్-II, శ్రీ సాయి కాలనీ, హయత్‌నగర్ | శ్రీ/శ్రీమతి కొనముట్ల వెంకట్ రావు, హెచ్. నం. 4-1-36, ఫేజ్-II, శ్రీ సాయి కాలనీ, హయత్‌నగర్, హైదరాబాద్ – 501505 | C-18 (అడ్-హాక్) తేదీ. 07.11.2025. | 10/20-01/23 | Rs 4,91,568/- |
| 31 | 52000662540000606 | ఎం/ఎస్. ఇంటిగ్రేటెడ్ ఇంజినీరింగ్, వర్క్స్, 3-1-41/9, గ్రీన్ హిల్స్ కాలనీ, మల్లాపూర్ – 500070 | శ్రీ/శ్రీమతి మానులత ఎడిగ, 3-1-41/9, గ్రీన్ హిల్స్ కాలనీ, మల్లాపూర్ – 500070 | 1. C-18 (అడ్-హాక్) తేదీ. 01-11-2025 | 9/24 | రూ.2310/- |
| 32 | 52000683140000499 | ఎం/ఎస్. గునిగంటి మైన్స్ & మినరల్స్, ప్రైవేట్ లిమిటెడ్, జీహెచ్ఎంసీ నం. 3-6-517, ఫ్లాట్ నం. 302, స్ట్రీట్ నం. 6, సాయి దత్త ఆర్కేడ్, హిమాయత్‌నగర్, హైదరాబాద్ – 500027 | శ్రీ/శ్రీమతి గునిగంటి రవీందర్ రావు 6-1-72, మహాలక్ష్మి మెడోస్, లక్డీకాపూల్, ఖైరతాబాద్, హైదరాబాద్ – 500004 శ్రీ/శ్రీమతి లక్ష్మీకాంత రావు పడకంటి 503, స్ట్రీట్ నం. 2, నాచారం పీఎస్ సమీపంలో, కార్తికేయ నగర్, ఉప్పల్, హైదరాబాద్ – 500027 | C-18 (అడ్-హాక్) తేదీ. 16.04.2024. | 03/20-03/23 | Rs 1,99,894/- |
| 33 | 52000684300001099 | ఎం/ఎస్. శ్రీకృప ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్లాట్ నం. 450, హెచ్. నం. 2-23-408, హెచ్ఎంటీ హిల్స్, ప్రగతి నగర్ రోడ్, కూకట్‌పల్లి, హైదరాబాద్ – 500081 | శ్రీ/శ్రీమతి రవీంద్ర బాబు బట్టు డి. నం. 32-11/1-2A1, ఆర్‌సీఎం చర్చి 2వ స్ట్రీట్, మొగల్‌రాజ్‌పురం, విజయవాడ – 520010 | C-18 (అడ్-హాక్) తేదీ. 24/11/2023 | 07/19-03/23 | Rs 4,15,800/- |
| 34 | 52000672640000099 | ఎం/ఎస్. యువర్ ఎస్టిమేట్ సొల్యూషన్స్ 3-3-34, ఆర్య నగర్, జహీరాబాద్ – 502220 ఫోన్ నం.: 9160306419, ఎం/ఎస్. యువర్ ఎస్టిమేట్ సొల్యూషన్స్, ప్లాట్ నం. B-24/83/24, శాంతి నగర్ కాలనీ, జహీరాబాద్ – 502220 | శ్రీ/శ్రీమతి బిస్వజిత్ ఘరాయి 3-3-34, ఆర్య నగర్, జహీరాబాద్ – 502220 ఫోన్ నం.: 9160306419 | C-18 (అడ్-హాక్) తేదీ. 05/03/2026 | 04/23-09/25 | రూ. 2,77,200/- |
| 35 | 52000676630001001 | ఎం/ఎస్. బ్లూ హాక్ సెక్యూరిటాస్ & మెయింటెనెన్స్ సర్వీసెస్, హెచ్. నం. 24-63/1, B04, శివపురి కాలనీ, ఆనంద్‌బాగ్, హైదరాబాద్ – 500047 | ఎం/ఎస్. బ్లూ హాక్ సెక్యూరిటాస్ & మెయింటెనెన్స్ సర్వీసెస్, హెచ్. నం. 19-12/6/3, గౌతమ్ నగర్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్ – 500047 శ్రీ/శ్రీమతి చింతల సురేష్, హెచ్. నం. 19-12/6/3, గౌతమ్ నగర్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్ – 500047 | C-18 (అడ్-హాక్) తేదీ. 01/12/2025 | 11/23-09/25 | రూ. 10,626/- |
| 36 | 52000630070001001 | శ్రీ/శ్రీమతి సుగాలి శంకర నాయక్ 57/2-1, 4వ ఫేజ్, కూకట్‌పల్లి, రంగారెడ్డి – 500072, ఫోన్: 9100130029 | ఎం/ఎస్. ఫస్ట్‌ఎయిడ్ సెక్యూరిటీ సర్వీసెస్ హెచ్. నం. 140/8, 1వ అంతస్తు, అంబేద్కర్ విగ్రహం సమీపంలో, ఫేజ్ 4వ రోడ్, కేపీహెచ్‌బీ కాలనీ, కూకట్‌పల్లి, రంగారెడ్డి – 500072 | C-18 (అడ్-హాక్) తేదీ 19-03-2026 | 02/21 - 08/25 | రూ. 12,01,200/- |
| 37 | 52000639770001102 | ఎం/ఎస్. పి.వి. రత్నం క్యాటరర్స్, 1-8-72/33/28, నల్లకుంట, పద్మ కాలనీ, విద్యానగర్, హైదరాబాద్ – 500044 | శ్రీ/శ్రీమతి పెండ్యాల వెంకట రత్నం 1-8-702/33/26, పద్మ కాలనీ, నల్లకుంట, హైదరాబాద్ – 500044 | C-18 (అడ్-హాక్) తేదీ:02/02/2023 | 12/17 నుండి 09/22 | రూ. 3,22,823/- |
| 38 | 52000595210000999 | ఎం/ఎస్. అంజనీ పుత్ర సిరామిక్స్ సర్వే నం. 203/3, కొత్తపల్లి (గ్రామం), తాండూర్ మండలం, ఆదిలాబాద్ – 504272 | శ్రీ కోడూరి రమేష్, 8-7, నార్లాపూర్ (వి), మందమర్రి మండలం, జిల్లా మంచిర్యాల – 504231 | C-18 (అడ్-హాక్) తేదీ: 24-01-2026 | 10/24 నుండి 09/25 | రూ.60,984/- |
| 39 | 52000595890001302 | ఎం/ఎస్. బాలభారతి ఎడ్యుకేషనల్ సొసైటీ, ఎస్‌బీఐ బ్యాంక్ సమీపంలో, సిర్పూర్‌కాగజ్‌నగర్ – 504296 | శ్రీ/శ్రీమతి ఎం. హరినాథ్ సి/ఓ. బాలభారతి జూనియర్ కాలేజ్, ఎస్‌బీఐ బ్యాంక్ సమీపంలో, సిర్పూర్‌కాగజ్‌నగర్ – 504296 | C-18 (అడ్-హాక్) తేదీ: 14-05-2025 | 10/23 నుండి 03/25 | రూ.66,528- |
| 40 | 52000606010001001 | ఎం/ఎస్. కాకతీయ శానిటరీ వర్క్స్ అసోసియేషన్ – నిజాంపుర, హెచ్. నం. 14-8-149, నిజాంపుర, మండీ బజార్, వరంగల్ – 506001 | శ్రీ మొలంగూర్ నర్సయ్య, హెచ్. నం. 14-8-149, నిజాంపుర, మండీ బజార్, వరంగల్ – 506001 | C-18 (అడ్-హాక్) తేదీ 22-09-2025 | 06/21 నుండి 03/24 | రూ.6,006/- |
| 41 | 52000639170001101 | ఎం/ఎస్. ధన లక్ష్మి రెస్టారెంట్ నర్సాపూర్, సంగారెడ్డి – 502319 | శ్రీ/శ్రీమతి పొన్న ధన లక్ష్మి హెచ్. నం. 15-99, శివాలయం, నర్సాపూర్, సంగారెడ్డి – 502319 | C-18 (అడ్-హాక్) తేదీ 22-11-2023 | 09/18 నుండి 03/22 | రూ.1,38,485/- |
| 42 | 52000711670001099 | ఎం/ఎస్. శ్రీ నిధి ఎంటర్‌ప్రైజెస్ హెచ్. నం. 5-73/5, పైప్‌లైన్ రోడ్, ఫతేనగర్, బాలానగర్, హైదరాబాద్ – 500018 | శ్రీ/శ్రీమతి లావణ్యవల్లి చెకూరి ఫ్లాట్ నం. 405, భాగ్యనగర్ కాలనీ, కూకట్‌పల్లి – 500072 | C-18 (అడ్-హాక్) తేదీ 22/05/2026 | 04/21 నుండి 09/25 | రూ.2,49,480/- |
| 43 | 52000715460001002 | ఎం/ఎస్. స్టోన్ లైఫ్ ఎల్ఎల్‌పీ, సర్వే నం. 252/5, వట్టినాగులపల్లి గ్రామం, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ – 500075 | శ్రీ/శ్రీమతి సంతోష్ పవన్ కుమార్ గుండా 1-10-72/5/1/5 & 6, ప్లాట్ నం. 6, సర్వే నంబర్లు 29 & 189, చికోటి గార్డెన్స్, బేగంపేట్ – 500016 | C-18 (అడ్-హాక్) తేదీ 26-05-2026 | 05/22 నుండి 09/25 | రూ.8,49,520/- |

యజమానులు సంబంధిత అన్ని రికార్డులు మరియు పత్రాలతో వ్యక్తిగతంగా లేదా అధీకృత ప్రతినిధి ద్వారా వ్యక్తిగత విచారణకు హాజరు కావాలి. ఈ ఆదేశాన్ని పాటించకపోతే, అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా తదుపరి సూచన లేకుండానే ఏకపక్షంగా విచారణను ముగించి, CoSS, 2020 లోని సెక్షన్ 125 ప్రకారం (పూర్వం ESI చట్టం, 1948 లోని సెక్షన్ 45-A కింద) చెల్లించవలసిన విరాళాల బాధ్యతను నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేయబడును. అదనంగా, ఆలస్యంగా చెల్లించిన మొత్తాలపై అమలులో ఉన్న చట్టంలోని నిబంధనల ప్రకారం వడ్డీ మరియు నష్టపరిహారం విధించబడుతుంది. ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 30 రోజులలోపు అధీకృత అధికారి ఎదుట హాజరు కావాలని యజమానులకు సూచించబడుతోంది. ఇది యజమానులకు కల్పించబడుతున్న చివరి అవకాశంగా పరిగణించబడుతుంది.

నవతెలంగాణ
బుధవారం 07 అక్టోబర్ 2026

# సేవాభావంతో పనిచేసి ప్రజల విశ్వాసం పొందండి

## డబ్బు కంటే నిజాయితీ, సేవకే ప్రాధాన్యతనివ్వాలి :

## కొత్త జిల్లా రిజిస్ట్రార్లకు మంత్రి పొంగులేటి దిశానిర్దేశం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వ ఉద్యోగం అంటే కేవలం ఒక పదవి కాదనీ, ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశమని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గ్రూప్-1 ద్వారా నియమితులైన శిక్షణ పొందిన అనంతరం వివిధ జిల్లాలకు నూతనంగా నియమితులైన జిల్లా రిజిస్ట్రార్లు డి చౌనిక (నల్గొండ), సయ్యద్ యూసుఫ్ అలీ(ఎంవీఏ నల్గొండ), షగుఫ్తా ఫిర్దౌస్ (వరంగల్) డి సందీప్ కుమార్ (సంగారెడ్డి), బొంగు మాధవ్ (హైదరాబాద్- సౌత్), పి దీపక్ (మహబూబ్‌నగర్) మంగళవారం సచివాలయంలో మంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పొంగులేటి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా బాధ్యతతో పనిచేయాలని సూచించారు. సేవాభావంతో పనిచేసి ప్రజల విశ్వాసం పొందాలని కోరారు. రిజిస్ట్రేషన్ శాఖ నేరుగా ప్రజల ఆస్తులు, భూములు, ఆర్థిక వ్యవహారాలతో ముడిపడి ఉన్నందున అధికారులు అత్యంత బాధ్యతా యుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. చిన్న వయసులోనే ఉద్యోగం సంపాదించారని, సర్వీస్ చాలా ఉందని చెప్పారు. పని తీరుతోనే మంచి పేరు వస్తుందని, ప్రజలకు అందుబాటులో ఉంటూ, సేవా దృక్పథంతో పనిచేయాలని సూచించారు. కెరీర్‌లో డబ్బు ఒక్కటే ప్రధానం కాదని, ప్రజలకు నమ్మకంతో కూడిన సేవలు అందించడమే నిజమైన సంపద అని వివరించారు. నిజాయితీగా, పారదర్శకంగా పనిచేసే అధికారులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ విధానాలను అమలు చేయాలని, ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, నిబంధనల పరిధిలో వేగంగా పరిష్కారాలు చూపాలని కోరారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించాలన్నారు. పేదలు, సామాన్య ప్రజలు తమ రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయాలకు వచ్చినప్పుడు వారికి గౌరవంగా, సహాయకారిగా వ్యవహరించాలని సూచించారు.



## ఆశాల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్యం

### 27న సమ్మె సన్నాహక సదస్సు :

### కార్మిక సంఘాల సమావేశంలో యూనియన్ నేతలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆశా వర్కర్ల సమస్యల పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నదని కార్మిక సంఘాల నేతలు విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆశాల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా భవిష్యత్ పోరాట నిర్దేశం కోసం సీఐటీయూ, బీఆర్‌టీయూ, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూ అనుబంధ ఆశా యూనియన్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు జి రాంబాబు. ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఎస్ మూర్తి మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. వారికి పనిభారం బాగా పెరిగిందనీ, నిత్యవసర వస్తువుల ధరలు కూడా ఆకాశాన్నంటుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి స్థితిలో ఆశాలకు వేతనాలు పెరగకపోవటంతో అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఇప్పటివరకు యూనియన్స్ వారీగా విడివిడిగా అనేక పోరాటాలు జరిగాయని గుర్తు చేశారు. వినతి పత్రాలు అందజేసినట్టు తెలిపారు. అయినా ప్రభుత్వంలో చలనం కనిపించటం లేదని చెప్పారు. ఆశా వర్కర్లకు సమ్మె తప్ప మరో మార్గం లేదని స్పష్టం చేశారు. ఈ నెల 27న సమ్మె సన్నాహక రాష్ట్ర సదస్సును హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నట్టు ప్రకటించారు. సమావేశంలో ఆశా యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి ఆర్. నీలాదేవీ, కోశాధికారి పి. గంగమణి, ఆశా యూనియన్ (బీఆర్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.సంతోష, ఆశా యూనియన్ (ఏఐటీయూసీ ) రాష్ట్ర అధ్యక్షురాలు కవిత, ప్రధాన కార్యదర్శి రజిని, ఆశా యూనియన్ (ఐఎన్‌టీయూసీ) రాష్ట్ర అధ్యక్షురాలు మైముద, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీదేవి పాల్గొన్నారు.

## రాహుల్ పోరాటానికి వణుకుతున్న కేంద్రం : సీఎం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటంతో కేంద్ర ప్రభుత్వం వణికిపోతోందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. అస్తవ్యస్తంగా మారిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) రద్దు, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసే వరకు కాంగ్రెస్ పార్టీ విశ్రమించబోదని ఆయన స్పష్టం చేశారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు గొడ్డలిపెట్టులా మారిన ...సర్ రద్దు కోసం కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఓటు బచావో... దేశ్ బచావో(ఓటును రక్షిద్దాం.. దేశాన్ని రక్షిద్దాం) ఉద్యమంలో భాగంగా అహింసాయుతంగా ఆందోళన చేస్తున్న విపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ముఖ్య నేతలు కేసీ వేణుగోపాల్, ప్రియాంక గాంధీ, కాంగ్రెస్, ఇండియా కూటమి ఎంపీలను ఢిల్లీలో అరెస్టు చేయడాన్ని ముఖ్యమంత్రి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య, చట్ట విరుద్ధమైన ఈ అరెస్టులు బీజేపీ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శమని సీఎం పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలోనూ స్వల్ప కారణాలకే మహాత్మా గాంధీ, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, సర్దార్ పటేల్ వంటి నేతలను నాటి వలస ప్రభుత్వం అరెస్టు చేసేదని, ఇప్పుడు బ్రిటిష్ జనతా పార్టీ (బీజేపీ) కూడా అలానే రాహుల్ గాంధీని అరెస్టు చేసిందని సీఎం విమర్శించారు. అక్రమ అరెస్టులు, జైళ్లు కాంగ్రెస్ నేతలకు కొత్త కాదని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి ఓటు హక్కును, దేశ ప్రజాస్వామిక వ్యవస్థను, దేశ భవిష్యత్తును రక్షించుకునేందుకు ప్రజలు, యువత రాహుల్ పోరాటంలో స్వచ్ఛందంగా భాగస్వా ములవుతున్నారనే విషయాన్ని కేంద్రం గుర్తించాలని హెచ్చరించారు. అక్రమ అరెస్టులు, జైళ్లు, లాఠీఛార్జీలు కాంగ్రెస్, ఇండియా కూటమి చేస్తున్న ఉద్య మాన్ని అణిచివేయలేవని, తమ పోరాటాన్ని మరింత బలోపేతం చేస్తా యని సీఎం తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం వందేళ్లకు పైగా పోరాడిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉందనే విషయం ప్రధాని మోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా గుర్తుంచుకోవాలని సీఎం పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పరిర క్షణ కోసం రాహుల్ గాంధీ నాయకత్వంలో తుది వరకు పోరాడతామని, ఈ పోరాటంలో విజయం సాధించే వరకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని సీఎం స్పష్టం చేశారు.

# 13.30 కోట్ల ఓట్లను పునరుద్ధరించాలి

### వామపక్షాలు, కాంగ్రెస్, టీజేఎస్, ఎస్పీ, ఆర్జేడీ డిమాండ్

### కలెక్టరేట్ల ఎదుట నిరసన ర్యాలీలు.. ధర్నాలు

### 8న లోక్‌భవన్ ముట్టడి

### నవంబర్ 1న 'చలో ఢిల్లీ'కి పిలుపు




నవతెలంగాణ- సిటీబ్యూరో/ మొఫసిల్ యంత్రాంగం

సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తక్షణమే బర్తరఫ్ చేయాలని, లేనిపక్షంలో ఆయనే నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని వామపక్షాలు, 'ఇండియా' కూటమి డిమాండ్ చేశాయి. దేశంలో రాజ్యాంగ విరుద్ధంగా తొలగించిన 13 కోట్ల 30 లక్షల ఓట్లను వెంటనే పునరుద్ధరించాలని గళమెత్తాయి. రాజ్యాంగాన్ని ధిక్కరిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని, సీఈసీ తీరును నిరసిస్తూ తొమ్మిది వామపక్ష పార్టీలు, కాంగ్రెస్, టీజేఎస్, ఎస్పీ, ఆర్జేడీల ఆధ్వర్యంలో పలు జిల్లాల కలెక్టరేట్లతోపాటు హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. అంతకుముందు లక్డీకాపూల్ డైమండ్ టీ స్టాల్ నుంచి హైదరాబాద్ కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం డీఆర్వో డాక్టర్ నారాయణకు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ.. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌరుల ప్రాథమిక హక్కు అయిన 'ఓటు హక్కు'ను తొలగిస్తున్న సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎన్నికల కమిషన్‌ను వారి జేబు సంస్థగా మార్చుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 18 ఏండ్లు నిండిన ప్రతి పౌరుడికీ ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత కమిషన్‌పై ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసినా.. యథేచ్ఛగా ఓట్ల చోరీకి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**సుప్రీంకోర్టును మోసం చేసిన 'గజదొంగ'**

**సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎం.వెంకటేష్, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈటీ నరసింహ**

సాక్షాత్తూ సుప్రీంకోర్టును సైతం బురిడీ కొట్టించిన 'గజదొంగ' జ్ఞానేశ్ కుమార్ అని సీపీఐ(ఎం) , సీపీఐ నాయకులు ఎం.వెంకటేష్, ఈటీ నరసింహ విమర్శించారు. నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తూ మోడీ, అమిత్ షా, ఆర్ఎస్ఎస్ ఎజెండానే అమలు చేస్తున్నారని, తక్షణమే సర్ ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్, ఖైరతాబాద్, సికింద్రాబాద్ జిల్లాల అధ్యక్షులు సైఫుల్లా, మోతే రోహిత్, దీపక్ జాన్ మాట్లాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజీలేని ఉద్యమాలు నిర్మిస్తామని, ఇందులో భాగంగా ఈనెల 8న హైదరాబాద్‌లోని లోక్‌భవన్ ముట్టడి, నవంబర్ 1న దేశ రాజధానిలో నిర్వహించే 'చలో ఢిల్లీ' కార్యక్రమాలను జయప్రదం చేయాలని విపక్ష నేతలు పిలుపునిచ్చారు.

**యాదాద్రి భువనగిరి జిల్లాలో..**

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సీపీఐ(ఎం), కాంగ్రెస్, సీపీఐ, సీపీఐ(ఎంఎల్) ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ.. సమగ్ర ఓటర్ సర్వే పేరుతో ఓటర్లను తొలగించిన సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల ఓటు హక్కు తొలగించిన వారిపై.. ఆ ప్రక్రియలో జరుగుతున్న అవకతవకులపై రాష్ట్రపతి జోక్యం చేసుకొని సమగ్ర విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్, సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర నాయకులు మామిడాల బిక్షపతి పాల్గొన్నారు.

**ఉమ్మడి రంగారెడ్డిలో..**

సర్ ప్రక్రియతో ఓట్ల తొలగింపులో కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆయనను వెంటనే తొలగించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అలాగే వికారాబాద్ పట్టణంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ తీసి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.

**ఉమ్మడి ఆదిలాబాద్‌లో..**

సర్ ప్రక్రియలో పారదర్శకతపై ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన, ధర్నా నిర్వహించారు. కుమురంభీం ఆసిఫాబాద్‌లో ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. అనంతరం కలెక్టర్ హరితకు వినతిపత్రం అందించారు.

### కరీంనగర్‌లో భారీ ర్యాలీ..

**సర్వే ప్రక్రియను వెంటనే నిలుపుదల చేయాలని, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను బర్తరఫ్ చేయాలని 'ఇండియా' కూటమి నాయకులు డిమాండ్ చేశారు. కాంగ్రెస్, సీపీఐ, సీపీఐ(ఎం), సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీల ఆధ్వర్యంలో కరీం నగర్‌లోని గీతాభవన్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు.**

## ఎయిర్ స్టాఫ్ చీఫ్‌గా ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్



**న్యూఢిల్లీ :** తదుపరి ఎయిర్ స్టాఫ్ చీఫ్‌గా ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్‌ను కేంద్ర ప్రభుత్వం మంగళవారం నియమించింది. అశుతోష్ దీక్షిత్ ప్రస్తుతం ఎయిర్ స్టాఫ్ వైస్ చీఫ్‌గా బాధ్యతల్లో ఉన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఎయిర్ స్టాఫ్ చీఫ్‌గా అమర్ ప్రీత్ సింగ్ ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్నారు. అదే రోజు మధ్యాహ్నం ఎయిర్ చీఫ్ మార్షల్ హోదాలో అశుతోష్ దీక్షిత్ బాధ్యతలు స్వీకరిస్తారు. కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకారం 29వ చీఫ్ ఆఫ్ ది ఎయిర్ స్టాఫ్‌గా అశుతోష్ దీక్షిత్ నియమితులవుతారు. ఫైటర్ పైలట్‌గా దాదాపు 40 ఏళ్ల అనుభవం అశుతోష్ దీక్షిత్ సొంతం.మిరాజ్-2000, మిగ్ వేరియంట్లు, జాగ్వార్, ఐఎల్-78, హాక్, తేజస్‌తో సహా పలు రకాల యుద్ధ విమానాలలో 3,500 గంటలకు పైగా విమానయాన అనుభవం ఉంది. 1986 డిసెంబర్ 6న భారత వైమానిక దళంలోకి ప్రవేశించిన దీక్షిత్, అనేక కీలక ఆపరేషనల్, స్టాఫ్ పదవులను నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న వైస్ చీఫ్ ఆఫ్ ది ఎయిర్ స్టాఫ్‌గా బాధ్యతలు స్వీకరించడానికి ముందు, హెడ్‌క్వార్టర్స్ ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్‌లో చైర్మన్, చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ కమిటీ (సిఐఎస్‌సి)కి చీఫ్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్‌గా, సెంట్రల్ ఎయిర్ కమాండ్‌కు ఎయిర్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్‌గా పనిచేశారు. అలాగే, పశ్చిమ సెక్టార్‌లోని ఒక ఎయిర్ బేస్‌కు, దక్షిణ సెక్టార్‌లోని ఒక ఫైటర్ శిక్షణా స్థావరానికి కమాండ్‌గా వ్యవహరించారు. అదేవిధంగా ఆపరేషన్ సతేద్ సాగర్, ఆపరేషన్ రక్షక్, ఆపరేషన్ సిందూర్ వంటి అనేక ఆపరేషన్లు ,విన్యాసాలలో పాల్గొన్నారు. తన సేవలకు గాను 2006లో వాయు సేన పతకం, 2011లో విశిష్ట సేవా పతకం, 2023లో అతి విశిష్ట సేవా పతకం, 2026లో పరమ విశిష్ట సేవా పతకంను అశుతోష్ దీక్షిత్ అందుకున్నారు.

## సినిమా థియేటర్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### కార్మిక శాఖ కమిషనర్‌కు వినతి :

### తెలంగాణ సినిమా థియేటర్స్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ)




నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సినిమా థియేటర్స్ లో పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ సినిమా థియేటర్స్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) డిమాండ్ చేసింది. మంగళవారం హైదరాబాద్‌లోని కార్మిక శాఖ కమిషనర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె వెంకటేశ్,సినిమా థియేటర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మారన్న మాట్లాడుతూ కోట్ల రూపాయలతో నిర్మించిన సినిమాలను ప్రేక్షకుల కు చూపిస్తున్న సినిమా థియేటర్ కార్మికులు చాలీచాలని వేతనాలతో బతుకుతున్నారని తెలిపారు. మల్టీప్లెక్స్ సినిమా థియేటర్ల లో కార్పొరేట్ సంస్థలు వచ్చిన తర్వాత ఒకే చోట 8 నుండి 10 స్క్రీన్లు ఏర్పాటు చేసి 50 మంది చేయాల్సిన పనిని 15-20 మంది తోనే చేయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మల్టీప్లెక్స్ థియేటర్ల లో ఉదయం 9 గంటలకు వస్తే రాత్రి 2 దాటేవరకు కూడా పని చేయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రోజుకు 12 నుంచి 14 గంటల పని చేసి రాత్రి సమయాల్లో పని నుండి ఇంటికి వెళ్లేందుకు రవాణా సౌకర్యం కల్పించడం లేదని తెలిపారు. ప్రొజెక్టర్ ఆపరేటర్ గా లైసెన్స్ ఉన్న వారు మాత్రమే సినిమాలు నడిపించాలని నిబంధనలు ఉన్నప్పటికీ దీనికి భిన్నంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. కొన్ని మల్టీప్లెక్స్ సినిమా థియేటర్లలో పనిచేస్తున్న మహిళలకు రక్షణ లేదని చెప్పారు. పీవీఆర్ ఐనాక్స్ మల్టీప్లెక్స్ మహిళా కార్మికులు వాష్ రూమ్ కి వెళ్లాలంటే కూడా ముగ్గురు నలుగురు పర్మిషన్ తీసుకొని పోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. షర్ట్ ఎమౌంట్ వచ్చిందనే పేరుతో కార్మికుల జీతాలలో కోతలు విధిస్తున్నారని తెలిపారు. ఈ సమస్యలపై కార్మిక శాఖ స్పందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నగర ప్రధాన కార్యదర్శి జె కుమార్, ట్రాన్స్‌పోర్టు యూనియన్ రాష్ట్ర నాయకులు కె అజయ్‌బాబు, యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె అరుణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి పుల్లారావు,రాష్ట్ర నాయకులు శ్రీనివాసరెడ్డి, కమలాకర్‌గౌడ్,మురళి, యాదగిరి, చలం, రాజు, నాగేందర్, భరత్, ప్రదీప్, సుధాకర్, వీరనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా వీసాకు రూ.18 లక్షల బాండ్

### 50 దేశాల పౌరులకు కొత్త నిబంధన

### పర్యాటక, బిజినెస్ వీసాలకే వర్తింపు

### భారత్‌కు మినహాయింపు

**న్యూఢిల్లీ :** అమెరికా వెళ్లాలనుకునే 50 దేశాల పౌరులకు కొత్త చిక్కులు ఎదురయ్యాయి. పర్యాటక, బిజినెస్ వీసాలు (బీ1/బీ2) ఇచ్చే ముందు అవసరమైతే 10 వేల, 15 వేల లేదా 20 వేల డాలర్ల బాండ్‌ను చెల్లించాలని అమెరికా ప్రభుత్వం నిర్ణయించింది. అంటే గరిష్ఠంగా సుమారు రూ.18 లక్షల వరకు హామీ మొత్తాన్ని ముందుగానే చెల్లించాల్సి ఉంటుంది. అయితే భారతీయ పాస్‌పోర్టు కలిగిన వారికి ఈ నిబంధన నుంచి మినహాయింపు లభించింది.

**వీసా బాండ్ ఎందుకు?**

అమెరికా వీసా నిబంధనల్లో భాగంగా ఈ బాండ్ విధానాన్ని తీసుకొచ్చినట్టు ఆ దేశ విదేశాంగ శాఖ తెలిపింది. ముఖ్యంగా ఆయా దేశాల నుంచి అమెరికాకు వెళ్లినవారు వీసా గడువు ముగిసిన తర్వాత కూడా అక్కడే ఉండిపోతున్న ఘటనలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొంది. బీ1/బీ2 వీసాలపై అమెరికాలో ఉండే గడువు ముగిసిన తర్వాత తిరిగి వెళ్లని వారి శాతాన్ని ఆధారంగా చేసుకుని దేశాలను ఈ జాబితాలో చేర్చినట్టు తెలిపింది.

**అందరికీ బాండ్ తప్పనిసరి కాదు**

జాబితాలో ఉన్న దేశానికి చెందిన ప్రతి వ్యక్తి బాండ్ చెల్లించాల్సిందేనని కాదు. వీసా ఇంటర్వ్యూ సమయంలో దౌత్యాధికారి అవసరమని భావిస్తేనే బాండ్ విధిస్తారు. ఎంత మొత్తం చెల్లించాలో కూడా అదే సమయంలో నిర్ణయిస్తారు. 10 వేల, 15 వేల, 20 వేల డాలర్లలో ఏదో ఒక మొత్తాన్ని నిర్ణయించే అధికారం అధికారికి ఉంటుంది.

**భారత్ పక్క దేశాలకు మాత్రం..**

ఈ జాబితాలో దక్షిణాసియా దేశాలైన బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్ ఉన్నాయి. కానీ భారత్ మాత్రం జాబితాలో లేదు.

# సేవ్ డెమోక్రసీ




(మొదటిపేజీ తరువాయి)

పోలీసులు, కేంద్ర బలగాలు భారీగా బారికేడ్లు ఏర్పాటు చేసి మార్చ్‌ను అడ్డుకున్నారు. దీంతో వారు అక్కడే ధర్నాకు దిగారు. బారికేడ్లు దాటేందుకు ఎంపీలు ప్రయత్నించడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈడ్చుకెళ్లి అరెస్టు చేశారు. ఈ క్రమంలోనే పోలీసులను నెట్టుకుంటూ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బారికేడ్లపైకి ఎక్కారు. ఓ బారికేడ్‌పై నిలబడి రాహుల్ గాంధీ జాతీయ జెండాను ఊపారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఎంపీలకు మద్దతుగా ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు, నాయకులు కూడా అక్కడికి చేరుకున్నారు. సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా నిరసనకు సంఘీభావం తెలిపారు. పోలీసుల చర్యల్లో పలువురు ఎంపీలు గాయపడినట్టు ప్రతిపక్ష పార్టీల ఎంపీలు పేర్కొన్నారు.

**ఎంపీలను ఈడ్చుకెళ్లిన పోలీసులు**

ఎన్నికల కమిషన్ కార్యాలయానికి మార్చ్‌గా బయలు దేరిన ప్రతిపక్ష ఎంపీలను పోలీసులు ఈడ్చుకెళ్లి అరెస్టు చేశారు. వృద్ధులు, మహిళా ఎంపీల పట్ల దురుసుగా వ్యవహరించారు. ఈ ఘటనలో కొందరి దుస్తులు చిరిగిపోయాయి. మార్చ్‌లో పాల్గొన్నవారిని పోలీసులు అరెస్టు చేయడం ప్రారంభించడంతో వామపక్ష ఎంపీలు రోడ్డుపైనే బైఠాయించారు. అమ్రారామ్, జాన్ బ్రిటాస్, ఎఎ. రహీం, ఎస్. వెంకటేశన్, జి. సచ్చిదానందం, పిపి. సునీర్, జోస్ కె. మాణి తదితర ఎంపీలు రోడ్డుపై పడుకుని నిరసన తెలిపారు. కాంగ్రెస్ ఎంపీ హైబీ ఈడెన్ కూడా వామపక్ష ఎంపీలతో కలిసి నిరసనలో పాల్గొన్నారు. వామపక్ష ఎంపీలపై ఢిల్లీ పోలీసులు దాష్టీకానికి పాల్పడ్డారు. పోలీసుల దాడిలో సీపీఐ(ఎం) ఎంపీ ఎఎ రహీం వీపుపై గాయాలైన చిత్రాలు వెలుగులోకి వచ్చాయి. జాన్ బ్రిట్టాస్, వి. శివదాసన్, ఎఎ రహీం తదితరులను పోలీసులు రెండుసార్లు అరెస్టు చేశారు. తొలుత ఎంపీలను ఈడ్చుకెళ్లి బలవంతంగా పోలీసు బస్సుల్లోకి ఎక్కించారు. ఆందోళన తీవ్రతరం కావడంతో కొంతసేపటి తరువాత వారిని పోలీసులు విడుదల చేశారు. అయితే అరెస్టులకు భయపడకుండా ఎంపీలు తిరిగి ఆందోళన ప్రాంతానికి చేరుకున్నారు. ఎన్నికల కమిషన్ కార్యాలయం వరకు మార్చ్ కొనసాగించాల్సిందేనని పట్టుబట్టారు. దీంతో పోలీసులు వారిపై మరోసారి విరుచుకుపడ్డారు. ముగ్గురు ఎంపీలను ఈడ్చుకుంటూ వెళ్లి రెండోసారి అరెస్టు చేశారు. అనంతరం మందిర్ మార్గ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గంటల తరబడి నిర్బంధించిన అనంతరం వారిని పోలీసులు విడుదల చేశారు.

మార్చ్‌ను అడ్డుకోవడంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఆకాశవాణి భవన్ గేటు దాటి ఎన్నికల కమిషన్ కార్యాలయానికి వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారినీ అడ్డుకోవడంతో వారు అక్కడే గంటల తరబడి బైఠాయించారు. ఎన్నికల కమిషన్‌ను కలిసి తమ డిమాండ్లను వినిపించేందుకు అనుమతించాలని, అంతవరకు కదిలేది లేదని భీష్మించుకు కూర్చున్నారు.

**భారీగా భద్రతా బలగాల మోహరింపు**

నిరసనలను అడ్డుకునేందుకు ఢిల్లీలో భారీగా భద్రతా బలగాలను మోహరించడంపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఢిల్లీ పోలీసులు, ఆర్‌పీఎఫ్‌తో పాటు సీఆర్‌పీఎఫ్, సీఐఎస్ఎఫ్, బీఎస్ఎఫ్ సిబ్బందిని కూడా నిరసన ప్రాంతాల్లో మోహరించినట్టు పేర్కొన్నాయి. దాదాపు 3వేల మంది ఢిల్లీ పోలీసులు, భద్రతా బలగాలు మోహరించాయి. రహదారులపై పెద్దఎత్తున బారికేడ్లు ఏర్పాటు చేయడంతో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపాయి. ఇంటర్నెట్ సేవలపై ఆంక్షలు విధించారని, మీడియా ప్రతినిధులను నిరసన ప్రాంతానికి వెళ్లకుండా అడ్డుకున్నారని ప్రతిపక్షాలు ఆరోపించాయి. ఎన్నికల కమిషన్ వ్యవస్థను కాపాడాలని, జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సాగుతున్న ఆందోళనలను అణచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం పోలీసులను ప్రయోగిస్తోందని వామపక్ష నేతలు విమర్శించారు.

మకర్ ద్వార్ నుంచి ప్రారంభమైన మార్చ్‌లో కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ, ఎన్‌సీపీ, ఎస్పీ, శివసేన, టీఎంసీ, సీపీఐ(ఎంఎల్), నేషనల్ కాన్ఫరెన్స్, కేరళ కాంగ్రెస్, జేఎంఎం, వీసీకే, ఐయూఎంఎల్, ఆర్ఎస్పీ, బీజేడీ తదితర ప్రతిపక్ష పార్టీల ఎంపీలు పాల్గొన్నారు. అయితే తొలిసారి ఒడిశాకు చెందిన బీజేడీ ఎంపీలు కూడా ఈ ఆందోళనలో పాల్గొన్నారు. బీజేడీ ఎంపీలు మానస్ మంగరాజ్, సులతా దేవ్ ఉన్నారు. పార్టీ అధినేత, ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్ ఆదేశాల మేరకే నిరసనలో పాల్గొన్నట్టు మంగరాజ్ తెలిపారు.

**ఇదొక చారిత్రాత్మక పోరాటం : సీపీఐ(ఎం) రాజ్యసభ పక్షనేత జాన్ బ్రిట్టాస్**

'' మేము పార్లమెంట్ వీధిలో ఉన్నాం. ఎన్నికల సంఘం కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్నాం. ఎన్నికల సంఘం తన విశ్వసనీయతను ఒక సెకను పాటు కూడా కొనసాగించే అర్హతను కోల్పోయింది. మేము ఈ ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేస్తున్నాం. ఇది కేవలం ఒక ప్రారంభం మాత్రమే. ఈ చారిత్రాత్మక ఆందోళన ప్రతిధ్వని ఈ దేశపు నలుమూలలా వినిపిస్తుంది. వారు ప్రపంచానికి సరైన సందేశం ఇవ్వాలి. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి. లేదంటే తొలగించాలి. ఆయనను ఢిల్లీ హైకోర్టుకు పంపాలి. పోలీసులను చూడండి... వారు భారీ సంఖ్యలో మోహరించారు. మేము ఈ దేశానికి శత్రువులమని వారు భావిస్తున్నారు. వారు ఒకటి అర్థం చేసుకోవాలి. ఈ దేశానికి నిజమైన శత్రువు మోడీ, షా...సర్కార్ చేతిలో రక్షించబడుతున్నారు. ఈ ఆందోళన దేశాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి. రాబోయే రోజుల్లో మన దేశంలో మరింత ఉత్సాహంతో, అంకితభావంతో, నిబద్ధతతో కూడిన పెద్ద ఎత్తున ఆందోళనలు చూస్తాం''

**ఈ పోరాటం నిరంతరం సాగుతుంది : సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు, లోక్‌సభ ఎంపీ అమ్రారామ్**

''సీఈసీ జ్ఞానేశ్ కుమార్, మోడీ కలిసిపోయి ఉన్నారు. ఈ 'సర్' చేయడానికి ముందే మోడీ ప్రభుత్వం ప్రధాన ఎన్నికల కమిషనర్‌పై ఎక్కడా పిటిషన్ దాఖలు కాకూడదు, వారిపై ఎలాంటి కేసు నమోదు కాకూడదనే చట్టాన్ని చేసింది. ఆ తరువాత 'సర్' ప్రక్రియ చేపట్టి దేశవ్యాప్తంగా 13 కోట్లకు పైగా ఓట్లను తొలగించారు. ఎవరైతే ఓట్లు కోల్పోయారో వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కానీ సుప్రీంకోర్టు కూడా విచారకరంఇగా 'తదుపరి అవకాశం ఇవ్వండి' అని చెప్పింది. ఓటు హక్కును హరించే ఈ చర్య ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ హక్కులను హతమార్చడమే.

కచ్చితంగా ఇలాంటి ప్రజాస్వామ్య వ్యతిరేక ప్రభుత్వం, దాని సాధనంగా ఉన్న జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి. ప్రజల ఓట్లను తిరిగి చేర్చాలి. సీఈసీపై దేశద్రోహ చట్టం కింద చర్యలు తీసుకోవాలి. మేము రోడ్లపై నుండి పార్లమెంట్ వరకు ఈ పోరాటాన్ని కొనసాగిస్తాం. సాధారణ ప్రజలను జాగృతం చేస్తాం. 13 కోట్ల మంది ఓట్లను తిరిగి చేర్చే వరకు, సీఈసీపై దేశద్రోహ చట్టం కింద కేసు పెట్టే వరకు ఈ పోరాటం నిరంతరం సాగుతుంది. బీజేపీ తన తప్పులను దాచివేయడానికి ప్రయత్నిస్తోంది. జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై దాడులు చేయడం, లాఠీచార్జి చేయడం, కేసులు బనాయించడం లాంటివి చేశారు. కానీ చివరికి ధర్మేంద్ర ప్రధాన్ కూడా రాజీనామా చేయాల్సి వచ్చింది. అలాగే జ్ఞానేష్ కుమార్ కూడా రాజీనామా చేసి జైలుకు వెళ్లాల్సి వస్తుంది. మేము లాఠీలకు, తూటాలకు భయపడేవాళ్ళం కాదు''

**ఈసీ బీజేపీ కోసం పనిచేస్తోంది : సీపీఐ(ఎం) రాజ్యసభ ఎంపీ వి.శివదాసన్**

''దేశంలో ఎన్నికల ప్రక్రియను, ఎన్నికల సంఘం పని తీరును ప్రశ్నిస్తూ పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతున్నాయి. ఈ ఆందోళనలు ప్రభుత్వ వ్యతిరేక పోరాటంగా, బీజేపీ, ఆర్ఎస్ఎస్ విధానాలకు వ్యతిరేకంగా సాగుతున్నాయి. ఎన్నికల సంఘం ఒక స్వతంత్ర సంస్థలా దేశం కోసం కాకుండా కేవలం బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల కోసమే పని చేస్తున్నట్టు కనిపిస్తోంది. ప్రజాస్వామ్యాన్ని రక్షించడం కోసం, రాజకీయ భేదాభిప్రాయాలను పక్కన పెట్టి అందరూ కలిసి ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకై నిలబడ్డాం''

**జ్ఞానేష్ బ్రో అంతా అయిపోయింది: లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ**

'జ్ఞానేష్ బ్రో అంతా అయిపోయింది..రాజీనామా చేయాల్సిన సమయం వచ్చింది. ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వీరంతా ఓటు చోరీతో దేశాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. దీనికి త్వరలోనే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. దేశంలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు దేశద్రోహంతో సమానం. బీజేపీని ఎదుర్కోవడం మాత్రమే మా లక్ష్యం కాదు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పోరాడుతున్నాం. 'సర్'లో అవకతవకలకు బాధ్యత వహిస్తూ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలి. 300 మంది లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు ఎన్నికల కమిషనర్లను కలిసేందుకు వచ్చారు. ఎన్నికల సంఘం కార్యాలయం కొద్ది దూరంలోనే ఉన్నప్పటికీ మమ్మల్ని ఎందుకు అడ్డుకుంటున్నారు. మేము దేశ ప్రజల ప్రతినిధులం. ఎన్నికల కమిషనర్లను కలవడం మా హక్కు. ఎన్నికల ప్రక్రియ, ఓటర్ల జాబితా అక్రమాలపై తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ఢిల్లీలో 9 గంటల పాటు హైటెన్షన్ కొనసాగింది. అనంతరం రాహుల్ గాంధీ, ప్రియాంక ను పోలీసులు అరెస్టు చేశారు.




### ఈసీ స్వతంత్రతను కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటుంది

**రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే**

**ఎన్నికల సంఘం స్వతంత్రతను కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోంది. మోడీ, అమిత్ షా అనుచ రుడిలా సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వ్యవహరి స్తున్నారు. ఆయనను పదవి నుంచి తొలగించాల్సిందే. ప్రజాస్వామ్య హక్కులను మోడీ ప్రభుత్వం లాక్కో వడానికి ప్రయత్నిస్తోంది. ప్రజల ఓటు హక్కులను దెబ్బతీస్తోంది, ఎన్నికల సంఘం దాని ఆదేశాల మేరకే పని చేస్తోంది. స్వాతంత్ర్యం తరువాత ప్రజలు సాధించిన సార్వత్రిక వయోజన ఓటు హక్కును బలహీనపరిచే ప్రయత్నానికి వ్యతిరేకంగా ప్రతిపక్షం పోరాడుతుంది. యువ ఓటర్లు, మహిళలు, రైతులు, పేదల హక్కులు ప్రమాదంలో ఉన్నాయి. వారి ప్రజాస్వామ్య హక్కులను బలహీనపరిస్తే ప్రజలు మౌనంగా ఉండరు.**

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం
బుధవారం | అక్టోబర్ 07 2026 | www.navatelangana.com



## హుక్కా సెంటర్ పై దాడి



• ఇద్దరు నిర్వాహకులు, 24 మంది కస్టమర్లు అదుపులోకి..

**నవతెలంగాణ - దిల్ సుఖ్ నగర్**

కర్మన్‌ఘాట్ దుర్గానగర్ కాలనీలో అక్రమంగా నిర్వహిస్తున్న హుక్కా సెంటర్‌పై సరూర్‌నగర్ పోలీసులు దాడి చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాలనీలోని 1102 కేఫ్‌లో అక్రమంగా హుక్కా నిర్వహిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు.ఈ దాడిలో హుక్కా సెంటర్ నిర్వహిస్తున్న ఇద్దరు నిర్వాహకులతో పాటు 24 మంది కస్టమర్లను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు 11 హుక్కా పాట్స్, 9 చిల్లమ్స్, 11 హుక్కా పైపులు, 3 ఫ్లేవర్స్ స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వడ్డే ఓబన్నకు ఘన నివాళి



**నవతెలంగాణ-హయత్‌నగర్**

స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న వర్ధంతి సందర్భంగా హయత్‌నగర్‌లోని ఆయన విగ్రహానికి ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎత్తిరి భీమ్‌రాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల గుండెల్లో సింహస్వప్నంగా నిలిచిన యోధుడు వడ్డే ఓబన్న అని కొనియాడారు.వియ్యాలవారి నరసింహారెడ్డి సంస్థానంలో నమ్మిన బంటుగా, ప్రజలు మెచ్చిన అధికారిగా ఉంటూ బ్రిటిష్ పాలకుల ఆగడాలను ఎదురించి తరిమికొట్టిన బలశాలి ఓబన్న అని అన్నారు. ఓబన్న చరిత్రను ప్రభుత్వాలు గుర్తించేలా పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చి రాబోయే తరాలకు ఓబన్న స్ఫూర్తిదాయక పోరాటం తెలిసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పారంద స్వామి, రంగారెడ్డి జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు మోకాసు మారి, హయత్‌నగర్ మండల నాయకులు లక్ష్మణ్, వడ్డెర కార్మిక సంఘం నాయకులు రాము, బోకాస్ మారి తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణలు తొలగించి మౌలిక వసతులు మెరుగుపరచాలి

• రహదారులు, డ్రయినేజీ, పార్కుల అభివృద్ధిపై తక్షణ చర్యలు
• వనస్థలిపురం పర్యటనలో ఎంఎంసీ కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డి



**నవతెలంగాణ-వనస్థలిపురం**

రహదారులు, డ్రయినేజీ, పార్కుల అభివృద్ధితో పాటు ఆక్రమణలు తొలగింపుపై తక్షణ చర్యలు చేపట్టాలని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. వనస్థలిపురం పరిధిలోని పలు ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించిన ఆయన పార్కులు, రహదారులు, డ్రయినేజీ, పార్కు స్థలాల పరిరక్షణ, ఆక్రమణలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.క్రాంతి హిల్స్ కాలనీలోని పార్కును పరిశీలించిన కమిషనర్ పార్కు అభివృద్ధి పనులతో పాటు రహదారి, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతుబజార్ రోడ్డులోని ఆక్రమణలను తొలగించి రహదారి విస్తీర్ణాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, మీడియన్, ట్రాఫిక్ ఐలాండ్లను అభివృద్ధి చేసి సుందరీకరణ చేపట్టాలని సూచించారు. శారదానగర్‌లో ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కమలనగర్ నుంచి శారదానగర్ వరకు బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మెడికల్ అండ్ హెల్త్ కాలనీలోని పార్కు స్థలంలో ప్రజల ఆరోగ్యానికి ఉపయోగపడేలా ఓపెన్ జిమ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు.బీఎన్‌రెడ్డినగర్‌లోని డే కేర్ సెంటర్‌ను పరిశీలించి సిబ్బందికి వేతనాలు క్రమం తప్పకుండా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మారుతీనగర్‌లో పార్కు స్థల ఆక్రమణలను పరిశీలించి, టౌన్ ప్లానింగ్ అధికారుల ద్వారా హద్దులు నిర్ధారించి వెంటనే కాంపౌండ్ వాల్ నిర్మించాలని సూచించారు.

నాగార్జుననగర్ కమ్యూనిటీ హాల్‌లో మిగిలిన అభివృద్ధి పనులకు, అవసరమైన రహదారి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి మంజూరు ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు. జహంగీర్‌నగర్‌తో పాటు వనస్థలిపురంలోని ఇతర ప్రాంతాల్లో రహదారి మార్జిన్లను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుని ప్రజా రాకపోకలకు ఇబ్బంది లేకుండా రహదారులను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ప్రజలకు మెరుగైన రహదారులు, సమర్థవంతమైన డ్రైనేజీ వ్యవస్థ, అభివృద్ధి చెందిన పార్కులు, ఆక్రమణలు రహిత ప్రజా స్థలాలు అందించడమే లక్ష్యంగా క్షేత్రస్థాయి సమస్యలను గుర్తించి శాశ్వత పరిష్కారాలు చూపేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ స్పష్టం చేశారు.

# వర్షాకాలంలోనే నీటి కటకట

• అడుగంటుతున్న భూగర్భ జలాలు..
• శీతాకాలం, వేసవిపై ప్రజల ఆందోళన





**నవతెలంగాణ-నాగోల్**

వర్షాకాలంలోనే నీటి కొరత తీవ్రతరమవుతుండటంతో రాబోయే శీతాకాలం, వేసవిలో పరిస్థితి ఎలా ఉంటుందోనని నాగోల్ ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని, బోరుబావుల్లో నీటిమట్టం తగ్గిపోతోందని స్థానికులు చెబుతున్నారు. నాగోల్‌లో రాక్‌టౌన్, సాయినగర్, లక్ష్మీనరసింహ కాలనీలతో పాటు పలు ప్రాంతాల్లో బోర్లలో గతంలో ఉన్న స్థాయిలో నీరు లభించడం లేదని పేర్కొంటున్నారు. మరోవైపు జలమండలి సరఫరాలోనూ కొన్ని ప్రాంతాల్లో అల్పపీడనం ఉండటంతో పై అంతస్తులకు నీరు చేరడం లేదని అంటున్నారు.

సాధారణంగా వర్షాకాలంలో భూగర్భ జలాలు పుంజుకోవాల్సి ఉండగా.. వర్షాభావ పరిస్థితులతో నీటి మట్టాలు తగ్గడం ఆందోళన కలిగిస్తోంది. వర్షాకాలంలోనే పరిస్థితి ఇలా ఉంటే వర్షాలు తగ్గుముఖం పట్టే శీతాకాలంలో నీటి లభ్యత ఏ స్థాయిలో ఉంటుందోనని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అనంతరం వచ్చే వేసవిలో ఉష్ణోగ్రతలు పెరగడంతో నీటి అవసరం మరింత పెరిగే అవకాశం ఉండటంతో ఇప్పటి నుంచే ముందస్తు ప్రణాళిక అవసరమని కోరుతున్నారు.

**రాక్‌టౌన్ నుంచి సాయినగర్ వరకు**

ఉమ్మడి నాగోల్ డివిజన్‌లోని రాక్‌టౌన్, సాయినగర్, లక్ష్మీనరసింహ కాలనీలతో పాటు పలు ప్రాంతాల్లో బోరుబావుల్లో నీటి లభ్యత తగ్గుతోందని స్థానికులు తెలిపారు. బోర్లను మరింత లోతుకు తీసుకెళ్లినా భవిష్యత్‌లో నీరు లభిస్తుందో లేదో అన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. జలమండలి సరఫరా ఉన్న ప్రాంతాల్లోనూ కొన్ని చోట్ల అల్పపీడనం కారణంగా పై అంతస్తులకు నీరు చేరడం లేదని పేర్కొంటున్నారు.ఇటీవల ఉమ్మడి నాగోల్ డివిజన్‌లోని 23 కాలనీలకు చెందిన జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి నీటి సమస్యను తీసుకెళ్లారు. కాలనీల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే ప్రజావాణిలో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహతోకు వినతిపత్రం అందించి తాగునీటి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**ముందస్తు ప్రణాళిక అవసరం**

వర్షాకాలంలో నీటి కొరత కనిపిస్తున్న నేపథ్యంలో రానున్న శీతాకాలం, వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఇప్పటి నుంచే ముందస్తు ప్రణాళిక రూపొందించాలని ప్రజలు కోరుతున్నారు. నీటి కొరత ఏర్పడే ప్రాంతాలను గుర్తించి ప్రత్యామ్నాయ నీటి సరఫరా ఏర్పాట్లు చేయడంతో పాటు జలమండలి పైపులైన్లలో అల్పపీడన సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.అవసరమైన ప్రాంతాల్లో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం, అత్యవసర పరిస్థితుల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసే ఏర్పాట్లను ముందుగానే సిద్ధం చేయడం, వర్షపు నీటి సంరక్షణ, ఇంకుడు గుంతలు, చెరువులు, కుంటల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచిస్తున్నారు. భూగర్భ జలాలు తిరిగి పుంజుకునేలా చర్యలు చేపట్టడంతో పాటు వేసవి అవసరాలకు అనుగుణంగా నీటి భద్రతా ప్రణాళిక రూపొందించాలని కోరుతున్నారు.

**ముందుచూపు అసలు పరీక్ష**

ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన వర్షాభావ పరిస్థితుల కారణంగా వర్షాకాలంలోనే భూగర్భ జలాలు అడుగంటుతున్న నేపథ్యంలో రాబోయే శీతాకాలం, వేసవిలో పరిస్థితి ఎలా ఉంటుందన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. వేసవి వచ్చే వరకు వేచి చూడకుండా ఇప్పటి నుంచే ప్రత్యామ్నాయ నీటి వనరులను సిద్ధం చేసి, భూగర్భ జలాల పరిరక్షణకు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## క్రమశిక్షణతోనే ఉన్నత లక్ష్యాల సాధన



• ఓయూ వీసీ ప్రొ. కుమార్ మొలుగురం

**నవతెలంగాణ-నాగోల్**

విద్యార్థులు స్వీయ క్రమశిక్షణ, సమయపాలనను అలవర్చుకుని జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్ మొలుగురం సూచించారు. వికసిత్ భారత్-2047 నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. నాగోల్‌లోని కళ్యాణలక్ష్మి గార్డెన్స్‌లో అవంతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఉమంగ్-2కె26' ఫ్రెషర్స్ డే వేడుకలకు ఆయన హాజరై మాట్లాడారు. మంచి, చెడులను విచక్షణతో ఆలోచించే జ్ఞానాన్ని విద్యార్థులు పెంపొందించుకోవాలన్నారు. చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని, స్వీయ క్రమశిక్షణ, సమయస్ఫూర్తి, సరైన ఆలోచనా విధానం విజయానికి ఎంతో అవసరమని తెలిపారు. అవంతి విద్యాసంస్థలు ఇప్పటివరకు ఆరు లక్షలకు పైగా విద్యార్థులను తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. 16 శాఖలుగా విస్తరించి విద్యారంగంలో సేవలందిస్తున్న సంస్థ కృషిని ప్రశంసించారు. విద్యార్థులు తమ ప్రతిభను దేశ ప్రగతికి ఉపయోగించి భవిష్యత్ భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.అవంతి విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మెన్ ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ యువతను ఉన్నత లక్ష్యాల సాధనకు వినియోగించుకోవాలని సూచించారు. చాట్‌జీపీటీ వంటి కృత్రిమ మేధస్సు సాధనాలను ఉపయోగించుకోవచ్చని, అయితే వాటిపై మితిమీరిన ఆధారపడకుండా సొంత ఆలోచనా శక్తిని పెంపొందించుకోవాలని అన్నారు.టాస్క్ సీఈఓ నితిన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కృత్రిమ మేధస్సుతో విద్యార్థులు భయపడాల్సిన అవసరం లేదన్నారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా నిరంతరం కొత్త నైపుణ్యాలను నేర్చుకోవాలని, నైపుణ్యాలను పెంచుకుంటే మెరుగైన ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రతినిధులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల నృత్యాలు, గీతాలాపనలు, ఎన్‌సీసీ దేశభక్తి గీతం, ర్యాంప్‌వాక్ తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి



• ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**నవతెలంగాణ - దిల్ సుఖ్ నగర్**

మహిళలు ఆర్థికంగా ఎదిగితే అన్ని రంగాల్లో రాణించడానికి అవకాశం ఉంటుందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చైతన్యపురి డివిజన్ మహిళలకు వివిధ రంగాలలో వృత్తి విద్యా కోర్సులు పై గత కొంత కాలంగా శిక్షణ ఇస్తున్నారు. శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లను ఎమ్మెల్యే సోమవారం అందజేశారు. బీఆర్ఎస్ చైతన్యపురి డివిజన్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తన సతీమణితో కలిసి హాజరై మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు అవసరమైతే సొంత నిధులతోనూ మహిళల ఆర్థికంగా ఎదిగేందుకు సహకారం అందిస్తామని తెలిపారు. ఒక మహిళ చేతిలో నైపుణ్యం ఉంటే ఆ కుటుంబం ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతుందని, ఒక కుటుంబం ఎదిగితే సమాజం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు.మహిళల ఆర్థిక స్వావలంబన సాధించి స్వయం ఉపాధి అవకాశాలను పొందాలనే లక్ష్యంతో జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. ప్రాథమిక స్థాయి నుంచి ఆధునిక కుట్టు నైపుణ్యాలతో పాటు బ్యూటీషియన్, మెహందీ వంటి ఉపాధికి ఉపయోగపడే కోర్సుల్లో సమగ్ర శిక్షణ అందిస్తున్నట్లు వెల్లడించారు.శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన మహిళలు ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని ట్రస్ట్ చైర్‌పర్సన్ కమలా సుధీర్‌రెడ్డి కోరారు. మహిళల నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక స్వావలంబన కోసం భవిష్యత్తులోనూ మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు రంగేశ్వరి నాయుడు, నాగలక్ష్మి, శోభారాణి, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తిచేయాలి..

• ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి..

**నవతెలంగాణ - మీర్ పేట్**

సీసీ రోడ్డు పనులను తొందరగా మొదలుపెట్టి త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం మీర్ పేట్ డివిజన్ పరిధిలో దాతునగర్ లోసీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పనుల సమయంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీల్లో అకాడమిక్ హైట్స్ విద్యార్థుల ప్రతిభ




• ఆరు స్వర్ణాలు, ఐదు రజత పతకాలు

**నవతెలంగాణ-బడంగ్‌పేట్**

క్రీడలతో విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు మనోధైర్యం కలుగుతుందని అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం తెలిపింది. హర్యానాలోని సోనీపట్‌లో అక్టోబర్ 2 నుంచి 4 వరకు జరిగిన జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాఠశాలకు చెందిన 14 మంది విద్యార్థులు పాల్గొని ఆరు స్వర్ణ, ఐదు రజత పతకాలు సాధించారు. స్వర్ణ పతకాలను ఒలింపిక్ రెజ్లింగ్ విజేత సాక్షి మాలిక్ చేతుల మీదుగా అందుకున్నారు. రీల్-ఎ-థాన్‌లో నుమాన్, ఆలేఖ్య సాయి, 400 మీటర్ల స్ప్రింట్‌లో తామర్లై సంజీత్, లాంగ్‌జంప్‌లో వర్షిణి, స్ప్రింట్‌లో మితాక్షి, స్కిప్పింగ్‌లో కాశ్వి స్వర్ణ పతకాలు సాధించారు. నుమాన్ నేవీ ఆఫీసర్‌గా, ఆలేఖ్య సాయి ఫ్యాషన్ డిజైనర్‌గా, తామర్లై సంజీత్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా, వర్షిణి ప్రొఫెషనల్ అథ్లెట్‌గా, మితాక్షి ఐఎఫ్ఎస్ అధికారిగా, కాశ్వి న్యాయవాదిగా ఎదగాలని తమ లక్ష్యాలను తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, పీఈటీలు అందించిన శిక్షణ, యాజమాన్యం కల్పించిన ప్రోత్సాహమే తమ విజయానికి కారణమని విద్యార్థులు పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభను పాఠశాల చైర్మెన్ సిహెచ్.తిరుపతి రెడ్డి, డైరెక్టర్లు ఈ.మధుకర్ రెడ్డి, సిహెచ్.కౌశిక్ రెడ్డి, బి.శివకుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఈ.మాధవిరెడ్డి అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

## పారదర్శకమైన రేషన్ సేవలే స్మార్ట్ కార్డుల ఉద్దేశం

• మల్‌రెడ్డి రాంరెడ్డి



**నవతెలంగాణ-ఎల్‌బీనగర్**

తెలంగాణ ప్రజలకు మరింత సులభమైన, పారదర్శకమైన రేషన్ సేవలు అందించడమే స్మార్ట్ రేషన్ కార్డుల ప్రధాన ఉద్దేశమని తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ మల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. ఎల్‌బీనగర్‌లోని ఆర్టీసీ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరై పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు రేషన్ సేవలు మరింత సులభంగా అందడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దుతున్నట్టు తెలిపారు. పేదల సంక్షేమం, ప్రజల ఆత్మగౌరవం, ప్రతి కుటుంబానికి భరోసా అనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.కార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పన్యాల జైపాల్‌రెడ్డి, మెగావత్ గణేష్‌నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దాచర్లపల్లి శ్రీపాల్‌రెడ్డి, మైనారిటీ సీనియర్ నాయకులు జానిమియా, కాంగ్రెస్ నాయకులు షరీఫ్, అజయ్, కాలనీ వాసులు పెంటారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నారాయణ ఇ-ఛాంప్స్‌లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్..

**నవతెలంగాణ - మీర్ పేట్**

మీర్ పేట్ నారాయణ ఇ-ఛాంప్స్ పాఠశాలలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు తాము నేర్చుకున్న అంశాలను తల్లిదండ్రులకు స్వయంగా వివరించి ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి జీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్రబాబు హాజరై మాట్లాడారు. విద్యార్థుల ప్రదర్శన అద్భుతంగా ఉందని, చిన్న వయసులోనే ఇంత ఆత్మవిశ్వాసంతో స్పష్టంగా మాట్లాడటం చాలా గొప్ప విషయమని ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాబ్జి, ఏడీ నాగిరెడ్డి,ఏఓ మాధవి, హైస్కూల్ సీఓ సృజన్ రాథోడ్, హైస్కూల్ ఆర్ అండ్ డి శివరంజని, ఇ-ఛాంప్స్ ఆర్ అండ్ డి మహేశ్వరి, ఇ-కిడ్స్ ఆర్ అండ్ డి మీనా, ఇ-ఛాంప్స్ సీఓ దివ్య, ఇ-ఛాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ మేరీ, ఇ-కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ అనూష విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 25 మందికి జరిమానా

**నవతెలంగాణ-మలక్‌పేట్**

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో చిక్కిన 25 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. మంగళవారం వారిని నాంపల్లిలోని 9వ జేఎంఎఫ్‌సీ కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం మొత్తం రూ.1,47,400 జరిమానా విధించింది. 22 మందికి రూ.5,100 చొప్పున రూ.1,12,200, ఒకరికి రూ.7,100, మరో ఇద్దరికి రూ.10,100 చొప్పున రూ.20,200 జరిమానా విధించింది. వీరిలో ఒకరికి జరిమానాతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలని కోర్టు ఆదేశించినట్లు మలక్‌పేట్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఆదిరెడ్డి తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికిన 25 వాహనాల్లో 22 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో, ఒక లారీ ఉన్నట్టు ఇన్‌స్పెక్టర్ వెల్లడించారు.

## శరన్నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి



**నవతెలంగాణ-బడంగ్‌పేట్**

జల్‌పల్లి సర్కిల్ పరిధిలోని శ్రీరాం కాలనీలో జరగనున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరుతూ మంగళవారం జల్‌పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వెంకట్రాంకు మాజీ కౌన్సిలర్ కే.లక్ష్మినారాయణ, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మన్న రవికుమార్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపాల వద్ద డ్రయినేజీలను శుభ్రం చేయించాలని, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని కోరారు. బతుకమ్మ నిమజ్జనం రోజున పెద్ద చెరువు వద్ద కూడా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే శ్రీరాం కాలనీలోని ప్రకాశ్ కిరణ్ షాప్ వద్ద రహదారి పూర్తిగా గుంతలమయంగా మారడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే రహదారి మరమ్మతు పనులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ వాసులు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

• అందెల శ్రీరాములు యాదవ్



**నవతెలంగాణ-బడంగ్‌పేట్**

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి వైఫల్యంతోనే మహేశ్వరం నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ విమర్శించారు. బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలో రోడ్లు, డ్రయినేజీ, పారిశుధ్యం, ఫాగింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మంగళవారం బడంగ్‌పేట్ సర్కిల్ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై భారీ నిరసన, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడంగ్‌పేట్, నాదర్‌గుల్, బాలాపూర్, మీర్‌పేట్, జిల్లెలగూడ, ప్రశాంతి హిల్స్ తదితర ప్రాంతాల్లో రోడ్ల దుస్థితి, డ్రయినేజీ సమస్యలు, పారిశుధ్య లోపం, ఫాగింగ్ కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలు అధికంగా పన్నులు చెల్లిస్తున్నప్పటికీ అందుకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యేగా సబితా ఇంద్రారెడ్డి నియోజకవర్గ ప్రజా సమస్యలపై అధికార యంత్రాంగంపై తగిన స్థాయిలో ఒత్తిడి తీసుకురావడం లేదని విమర్శించారు. ఆమె వైఫల్యం కారణంగానే అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగడం లేదని ఆరోపించారు. జీహెచ్‌ఎంసీలో విలీనం అనంతరం ఈ ప్రాంతాల సమస్యలు మరింత తీవ్రమయ్యాయని, ప్రజల సమస్యలపై ఎమ్మెల్యే అసెంబ్లీలో గళమెత్తాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే అసెంబ్లీలో ఎన్నిసార్లు మాట్లాడారని, ఆమె హయాంలో చారిత్రాత్మకంగా చెప్పుకునే ఏ అభివృద్ధి కార్యక్రమం జరిగిందో ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు. అధికార యంత్రాంగం సమస్యలను నిర్లక్ష్యం చేస్తే మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులతో కలిసి బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయానికి చేరుకుని డిప్యూటీ కమిషనర్ సమ్మయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. రోడ్ల సమస్యలను పరిష్కరించడంతో పాటు రేడియల్ రోడ్ నంబర్-26 పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర, జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ పదాధికారులు, మహిళా మోర్చా నాయకురాళ్లు, బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## రక్తదానం ఒక పవిత్రమైన కార్యం

**నవతెలంగాణ-వనస్థలిపురం**

రక్తదానం ఒక పవిత్రమైన కార్యమని, ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడే అత్యున్నత సామాజిక బాధ్యత అని బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎల్‌బీనగర్ ఇన్‌చార్జి సామ రంగారెడ్డి, సాహెబ్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు గంగం ప్రేమ్‌నాథ్ అన్నారు. మంగళవారం 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా బీజేపీ హైకోర్టు కాలనీ డివిజన్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో వారు పాల్గొని రక్తదాతలను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం కేవలం ఒక కార్యక్రమం కాదని, మరొకరి ప్రాణాలను కాపాడే గొప్ప సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలవడం తమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరూ నిజమైన ప్రాణదాతలని కొనియాడారు.రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన మధుసూదన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## హైటెన్షన్ విద్యుద్ఘాతంతో యువకుడికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-నాచారం

హైటెన్షన్ విద్యుద్ఘాతంతో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. చర్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని హెచ్‌పీసీఎల్ కేబుల్ వొర్క్స్ సమీపంలోని అశోక్‌నగర్ ప్రాంతంలో ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానిక సమాచారం మేరకు.. అశోక్‌నగర్‌లోని ఓ స్ట్రీట్ హౌస్‌లో పనిచేస్తున్న రాంసింగ్ అనే యువకుడు ఇంటి నిర్మాణ పనుల సమయంలో పైభాగంలో ఉండగా ప్రమాదవశాత్తు హైటెన్షన్ విద్యుత్ వైర్లకు సమీపంలో వెళ్లాడు. ఈ క్రమంలో విద్యుద్ఘాతం తగలడంతో అతని శరీరానికి మంటలు అంటుకుని తీవ్రంగా గాయపడినట్టు తెలుస్తోంది. హైటెన్షన్ విద్యుత్ లైన్లకు అత్యంత సమీపంలో నిర్మాణ పనులు చేపట్టడం వల్లే ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడున్న వారు స్పందించి బాధితుడు రాంసింగ్‌ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతను ఆస్పత్రిలో చికిత్స పొందు తున్నట్టు సమాచారం. అయితే అతని ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని చర్లపల్లి పోలీసులు వెల్లడించారు. ఫిర్యాదు అందిన తర్వాత కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని తెలిపారు.

## అక్రమ పెంట్‌హౌస్‌ల కూల్చివేత



నవతెలంగాణ-నాచారం

కాప్రా సర్కిల్‌లో అక్రమ పెంట్‌హౌస్‌లు కూల్చివేత చేపట్టారు. చర్లపల్లి డివిజన్‌లోని నాగార్జున నగర్ కాలనీ, ఏఎస్ రావు నగర్ డివిజన్‌లోని కమలానగర్ ప్రాంతాల్లో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న పెంట్‌హౌస్ భవనాలపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకున్నారు. కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ కే. కళ్యాణి రాణి, టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ తుల్జా సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కూల్చివేతల్లో అక్రమంగా నిర్మిస్తున్న పెంట్‌హౌస్ భాగాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ మున్సిపల్ చైన్‌మెన్లు, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది పాల్గొన్నారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం చట్టవిరుద్ధమని అధికారులు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ప్రమాదకర భవనాలపై ప్రత్యేక డ్రైవ్ కొనసాగిస్తామని స్పష్టం చేశారు. భవన యజమానులు మున్సిపల్ అనుమతులు పొందిన తర్వాతే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## శానిటేషన్ కార్మికుడికి ఎమ్మెల్యే భరోసా

- ఎమ్మెల్యే పరామర్శ.. కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం



నవతెలంగాణ-నాచారం

ప్రమాద బాధిత శానిటేషన్ కార్మికుడికి ఎమ్మెల్యే భరోసా కల్పించారు. విధులు నిర్వహిస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నాచారం డివిజన్ శానిటేషన్ కార్మికుడు నాగారం నరసింహను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శించారు. సనత్‌నగర్‌లోని ఈఎస్ఐ ఆస్పత్రికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. బాధితుడి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు. నాచారం డివిజన్‌లో శానిటేషన్ వర్కర్‌గా పనిచేస్తున్న నాగారం నరసింహ అక్టోబర్ 2న హబ్సిగూడ ప్రాంతంలో రోడ్డు శుభ్రపరిచే విధుల్లో ఉండగా వేగంగా వచ్చిన ఓ వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన తీవ్రంగా గాయపడటంతో పాటు రెండు కాళ్లు విరిగినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. వెంటనే ఆయనను సనత్‌నగర్‌లోని ఈఎస్ఐ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. నరసింహ ఆరోగ్య పరిస్థితిపై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. బాధితుడికి అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని కోరారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈఎస్ఐ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జయను కలిసి నరసింహకు మెరుగైన చికిత్స అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, గంధం నాగేశ్వరరావు, నాగారం బాబు, ఎస్ఏ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై ఎంఎంసీ కొరడా!

- అదనపు అంతస్తుల కూల్చివేత.. నిర్మాణ పనులు నిలిపివేత



నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై ఎంఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు కొరడా ఝుళిపించారు. నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలు, అదనపు అంతస్తులపై చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగం గా పలు ప్రాంతాల్లో అనధికార నిర్మాణాలను కూల్చివేయడంతో పాటు, కొనసాగుతున్న నిర్మాణ పనులను నిలిపివేశారు. మౌలాలీ సర్కిల్-4 పరిధిలోని సింహాద్రి నగర్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా చేపట్టిన అనధికార నిర్మాణాన్ని ఎంఎంసీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది కూల్చివేశారు. అదేవిధంగా మల్కాజిగిరి సర్కిల్-5 పరిధిలోని ప్రశాంత్ నగర్, పీవీఎన్ కాలనీ ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అదనపు అంతస్తులను (ఎక్స్‌ట్రా ఫ్లోర్స్) తొలగించారు. అక్కడ కొనసాగుతున్న నిర్మాణ పనులను నిలిపివేశారు. ఈ కూల్చివేతల కార్యక్రమంలో మౌలాలీ ఎంఎంసీ డిప్యూటీ కమిషనర్ (డీసీ) బాలకృష్ణ ప్రసాద్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏసీపీ) శ్రీనివాస రావుతో పాటు టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. మల్కాజిగిరి జోన్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా అనధికార నిర్మాణాలు చేపడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించ బోమని హెచ్చరించారు. భవన నిర్మాణాలు చేపట్టేవారు తప్పనిసరిగా ఎంఎంసీ నుంచి ముందస్తు అనుమతులు పొందాలని స్పష్టం చేశారు. అనుమతి పొందిన నిర్మాణ ప్లాన్‌కు భిన్నంగా అదనపు అంతస్తులు నిర్మించి నా, ఇతర నిబంధనలను ఉల్లంఘించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు భవన నిర్మాణాలకు ముందు సంబంధిత అనుమతులు పొందడంతో పాటు, ఆమోదించిన ప్లాన్‌కు అనుగుణంగానే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.

## ప్రతి కాలనీకి మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం

- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తుడిమెళ్ల మల్లికార్జున్



నవతెలంగాణ-జవహర్ నగర్

ప్రతి కాలనీకి మౌలిక వసతు లు కల్పించడమే లక్ష్యమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుడిమెళ్ల మల్లికార్జున్ అన్నారు. యాప్రాల్, కౌకూర్ ప్రాంతాల్లో తాగునీరు, మురుగునీటి పైప్‌లైన్ పనులకు సంబంధించి అధికారులు మంగళవారం కొలతలు చేపట్టారు. సామల లక్ష్మీనగర్, శ్రీరామ్‌నగర్, రెడ్డిబస్తీ, మల్లికార్జున్ నగర్ కాలనీల్లో చేపట్టనున్న పనులకు సంబంధించి హెచ్ఎండ బ్ల్యూఎస్ఎస్‌బీ యాప్రాల్ సెక్షన్ సూపర్‌వైజర్లు శ్రీకాంత్, నవీన్ కొలతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తుడిమెళ్ల మల్లికార్జున్ మాట్లాడుతూ.. మైనంపల్లి హనుమంత్‌రావు నాయకత్వంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించ డంతో పాటు మురుగునీటి సమస్యను పరిష్క రించేందుకు కృషి చేస్తున్నా మని తెలిపారు. ప్రతి కాలనీలో ప్రజలకు అవస రమైన మౌలిక సదుపా యాలు కల్పించే వరకు సమస్యలపై నిరంతరం ఫాలో అప్ చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో శివరాజ్, ప్రవీణ్‌రెడ్డి, ధర్మారావు, కిష్టయ్య, గోమారం అంజిరెడ్డి, కౌశల్‌యాదవ్, అమరేందర్ యాదవ్, మహిపాల్‌రెడ్డి, ప్రకాష్, శ్రీనివాస్, ఆంజనేయులు, డి.పీ.సింగ్, సాయి, యాదగిరి, కవిత దేవి, శారద తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో ప్రత్యేక పూజలు..

నవతెలంగాణ-శామీర్‌పేట



శామీర్‌పేట మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద గౌడ సంఘం ఆధ్వర్యం లో అన్నదాన కార్యక్ర మాన్ని చేపట్టారు. ఆలయానికి విచ్చేసిన భక్తులతో పాటు మాజీ ప్రజాప్రతి నిధులు, రాజీవ్ రహదారిపై ప్రయాణించే భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరిం చారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి పలువురు దాతలు బియ్యం, కూరగాయలు అందించి తమ వంతు సహకారం అందించారు. శామీర్‌పేటకు చెందిన గడియారం మురళీధర్ శర్మ, వారి కుటుంబ సభ్యులు 50 కేజీల బియ్యంతో పాటు కూరగాయలను అందించారు. అలియాబాద్‌కు చెందిన గుత్తికొండ సాయికృష్ణ 25 కేజీల బియ్యం, కేశవరానికి చెందిన కంచిగట్ల పోషయ్య (జగన్) 25 కేజీల బియ్యాన్ని అన్నదానానికి అందించారు. శామీర్‌పేటకు చెందిన బండి బాలరాజ్ గౌడ్-మహేశ్వరి దంపతులు, వారి కుటుంబ సభ్యులు కూడా అన్నదాన కార్యక్రమానికి సహకరించారు. శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులు, మాజీ ప్రజాప్రతి నిధులు, రాజీవ్ రహదారిపై వెళ్లే భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

# రోడ్డెక్కుతున్న నిర్లక్ష్యం..

- మైనర్ల చేతుల్లో వాహనాలు.. పట్టించుకోని బాధ్యులు!
- ర్యాష్ డ్రైవింగ్, రాంగ్‌రూట్ ప్రయాణాలతో ప్రమాదాలు
- ప్రధాన రహదారులకే ట్రాఫిక్ నిఘా పరిమితమా?







నవతెలంగాణ-బోడుప్పల్

రోడ్డెక్కుతున్న నిర్లక్ష్యం.. రహదారి భద్రతకు ముప్పుగా మారుతోంది. నిత్యం వాహనాల రద్దీతో ఉండే రహదారులపై కొందరు వాహనదారులు వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనాలు నడపడం, మైనర్లు వాహనాలతో రోడ్లపైకి రావడం, అతివేగం, ర్యాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్‌లో ప్రయాణించడం వంటి చర్యలు ఇతర వాహనదారులు, పాదచారుల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తున్నాయి. రహదారి భద్రతపై అధికారులు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం నిబంధనల ఉల్లంఘనలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**మైనర్ల చేతుల్లో వాహనాలు.. బాధ్యత ఎవరిది?**

మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ, కొందరు తల్లిదండ్రులు వాటిని పట్టించుకోవడం లేదు. వయసు రాకముందే పిల్లలకు ద్విచక్ర వాహనాలు అప్పగించడం వల్ల వారు రోడ్లపై ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. డ్రైవింగ్‌పై సరైన అవగా హన లేకపోవడం, ట్రాఫిక్ నిబంధనలపై పరిజ్ఞానం కొరవడటం, వేగంగా వెళ్లాలనే ఆతృత కారణంగా ప్రమా దాలకు ఆస్కారం ఏర్పడుతోంది. మైనర్లు వాహనాలు నడుపుతున్నా వారిని నియంత్రించాల్సిన బాధ్యత తల్లిదండ్రులతో పాటు సంబంధిత అధికారులపైనా ఉంది. మైనర్లకు వాహనాలు ఇచ్చే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు, తల్లిదండ్రులకు కూడా బాధ్యతపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.

**ర్యాష్ డ్రైవింగ్‌కు అడ్డుకట్ట ఏది?**

కొంతమంది వాహనదారులు రహదారులపై అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. వాహనాలను ఇష్టానుసారంగా నడపడం, అకస్మాత్తుగా మలుపులు తిప్పడం, ఇతర వాహనాలను ప్రమాదకరంగా ఓవర్‌టేక్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ముఖ్యంగా రద్దీగా ఉండే రహదారులపై ఇలాంటి డ్రైవింగ్ వల్ల ఎదురుగా వచ్చే వాహనదారులు, పాదచారులు ప్రమాదంలో పడే అవకాశం ఉంది. ర్యాష్ డ్రైవింగ్‌పై నిరంతర నిఘా ఉంచి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే పరిస్థితిలో మార్పు వచ్చే అవకాశం ఉంది.

**రాంగ్‌రూట్‌లో ప్రయాణం.. ఇతరులకు ప్రమాదం**

ట్రాఫిక్ రద్దీ నుంచి తప్పించుకోవాలనే ఉద్దేశంతో కొందరు వాహనదారులు రాంగ్‌రూట్‌లో ప్రయాణిస్తున్నారు. కొద్ది దూరం ఆదా చేసుకోవాలనే ఆలోచనతో ఎదురుగా వచ్చే వాహనాలకు ఇబ్బందులు కలిగించడమే కాకుండా, ప్రమాదాలకు కారణమవుతున్నారు. రాంగ్‌రూట్‌లో వచ్చే వాహనాలను తప్పించేందుకు ఇతర వాహనదారులు ఒక్కసారిగా బ్రేకులు వేయాల్సి వస్తోంది. దీంతో వెనుక నుంచి వచ్చే వాహనాలు ఢీకొనే ప్రమాదం కూడా ఉంది. రాంగ్‌రూట్ ప్రయాణం వ్యక్తిగత నిర్లక్ష్యమే కాకుండా, రహదారిపై ప్రయాణించే ప్రతి ఒక్కరి భద్ర తకు ముప్పుగా మారుతోంది. ఇలాంటి ఉల్లంఘనలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలి.

**ప్రధాన రహదారులకే పరిమితమా ట్రాఫిక్ పర్యవేక్షణ?**

ట్రాఫిక్ పోలీసులు ప్రధాన రహదారులపై మాత్రమే కాకుండా, కాలనీల రహదారులు, అంతర్గత మార్గాలు, వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉండే ప్రాంతాలపైనా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ప్రధాన కూడళ్లలో తనిఖీలు నిర్వహించడం ఎంత ముఖ్యమో, ఇతర ప్రాంతాల్లో జరుగుతున్న నిబంధనల ఉల్లంఘనలను గుర్తించడం కూడా అంతే ముఖ్యం. ప్రధాన రహదారులపై నిఘా ఉన్నప్పటికీ, అంతర్గత రహదారుల్లో మైనర్లు వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్, రాంగ్‌రూట్ ప్రయాణాలు జరుగుతున్నాయా అనే అంశాలను పరిశీలించాలి. అవసరమైన ప్రాంతాల్లో తనిఖీలు పెంచి, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలి.

**చట్టాలు కాగితాలకే పరిమితమా?**

రహదారి భద్రత కోసం ట్రాఫిక్ నిబంధనలు అమల్లో ఉన్నప్పటికీ, వాటిని ఉల్లంఘించే వారిపై నిరంతర చర్యలు తీసుకున్నప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయి. జరిమానాలు విధించడంతో పాటు, ప్రమాదకరంగా వాహనాలు నడిపేవారికి నిబంధనలపై అవగాహన కల్పించాలి. మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లి దండ్రులు బాధ్యతగా వ్యవహరించాలి. వాహనదారులు వేగ నియంత్రణ పాటిస్తూ, రాంగ్‌రూట్‌లో ప్రయాణించ కుండా, పాదచారులకు ఇబ్బందులు కలిగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. రోడ్డు ప్రమాదాలను నివారించ డం ఒక్క పోలీసుల బాధ్యత మాత్రమే కాదు. వాహన దారులు, తల్లిదండ్రులు, ప్రజలు కూడా తమ వంతు బాధ్యతను గుర్తించాలి. నిబంధనలు ఉల్లంఘించినప్పుడు మాత్రమే కాకుండా, నిరంతరం పర్యవేక్షణ కొనసాగి నప్పుడే రహదారులపై నిర్లక్ష్యానికి అడ్డుకట్ట పడుతుంది. అధికారులు క్షేత్రస్థాయిలో నిఘా పెంచి, ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజల్లో అవగాహన పెంచితేనే రహదారులు సురక్షితంగా మారతాయి.

## లేఔట్‌లో వసతులకు రోడ్డెక్కిన కుటుంబాలు

- నాలుగేండ్లుగా అందని మౌలిక సదుపాయాలు..
- జాతీయ రహదారిపై ప్లకార్డులతో నిరసన




నవతెలంగాణ-బోడుప్పల్

మేడిపల్లి హెచ్ఎండీఏ లేఔట్‌లో వసతుల కోసం కుటుంబాలు రోడ్డెక్కాయి. లేఔట్ ఏర్పాటై నాలుగేండ్లు కావొస్తున్నా మౌలిక సదుపాయాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం, హెచ్ఎండీఏ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్లాట్ల యజమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కుటుంబాలతో కలిసి సమావేశమైన ప్లాట్ల కొనుగోలుదారులు.. అనంతరం ర్యాలీగా హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపైకి చేరుకుని నిరసన తెలిపారు. అసోసియేషన్ బ్యానర్, ప్లకార్డులు చేతపట్టి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్లాట్ల యజమానులు మాట్లాడుతూ.. లేఔట్‌లో విద్యుత్ సౌకర్యం లేకుండా ఇళ్లు ఎలా నిర్మించుకోవాలని ప్రశ్నించారు. నాలుగేండ్లు గడుస్తున్నా అధికారుల్లో చలనం లేదని మండిపడ్డారు. సీపీఆర్ఐ-పర్వతాపూర్ మధ్య 60 అడుగుల అప్రోచ్ రోడ్డు సమస్యను పరిష్కరించలేదని ఆరోపించారు. పార్కుల చుట్టూ ప్రహరీలు, గేట్ల నిర్మాణంతో పాటు పచ్చదనం అభివృద్ధిని కూడా పట్టించుకోవడం లేదన్నారు. ఓవర్‌హెడ్ ట్యాంకు, సంపుల నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, హెచ్ఎండీఏ అధికారులు వెంటనే స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ప్లాట్ల యజమానులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అక్టోబర్ 6న హైదరాబాద్‌లోని అమీర్‌పేట్ హెచ్ఎండీఏ కేంద్ర కార్యాలయం వద్ద కుటుంబాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండీఏ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎంపల్లి పద్మారెడ్డి, ఈదునూరి హేమంత్‌కుమార్‌తో పాటు సతీష్, సురేష్ నాయక్, రమణారెడ్డి, డీఎస్ నాయక్, అశోక్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, హనుమాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ ప్రచారాలకు 'అంగన్‌వాడీ'లను వేదికలుగా మార్చొద్దు

- సన్మానాలు కాదు.. సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి
- సీఐటీయూ జిల్లా జాయింట్ సెక్రటరీ ఉన్ని కృష్ణ



నవతెలంగాణ-నాచారం

రాజకీయ ప్రచారాలకు అంగన్‌వాడీ కేంద్రాలను వేదికలుగా మార్చొద్దని సీఐటీయూ జిల్లా జాయింట్ సెక్రటరీ ఉన్ని కృష్ణ హెచ్చరించారు. బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో 'అంగన్ మిలన్ సేవా' పేరుతో అంగన్‌వాడీ కేంద్రాల్లో మోడీ ఫ్లెక్సీలు, బ్యానర్లతో కార్యక్ర మాలు నిర్వహించడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలు రాజకీయ ప్రచారాలకు కాకుండా ప్రజాసేవకు వేదికలుగా ఉండాలని స్పష్టం చేశారు. అంగన్ వాడీ కార్యకర్తలు, ఆయాలు ఎన్నో ఏండ్లుగా సేవలంది స్తున్నప్పటికీ వారి సమస్యలు పరిష్కారం కావడం లేదని ఉన్ని కృష్ణ అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు ఏడు నెలలు గా ఇంటి అద్దెలు చెల్లించకపోవడంతో సిబ్బంది ఇబ్బం దులు పడుతున్నారని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు గ్రాట్యుటీ, పెన్షన్ వంటి పదవీ విరమణ ప్రయోజనాలు కల్పించకపోవడం అన్యాయమన్నారు. పేద పిల్లలకు పోషకాహారం అందించే అంగన్‌వాడీ కేంద్రాలకు ఉచిత గ్యాస్ సౌకర్యం కల్పించడం లేదని విమర్శించారు. కూరగాయలు, గ్యాస్ తదితర బిల్లులను సకాలంలో చెల్లించకపోవడంతో సిబ్బందిపై ఆర్థిక భారం పడుతోందన్నారు. ఆన్‌లైన్ పనులు, బీఎల్‌వో విధులు వంటి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ పనిభారాన్ని పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐఎల్‌సీ నివేదిక ప్రకారం అంగన్‌వాడీ సిబ్బందిని కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని ఉన్ని కృష్ణ డిమాండ్ చేశారు. శాలువాలు కప్పి సన్మానాలు చేయడం కంటే అంగన్‌వాడీ సిబ్బంది సమస్యలను పరిష్కరించడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వ అనుమతులు, ఐసీడీఎస్ అధికారుల ఆదేశాలు లేకుండా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎలాంటి ప్రయివేటు లేదా రాజకీయ కార్యక్రమా లు నిర్వహించరాదని ఉన్ని కృష్ణ స్పష్టం చేశారు. అంగన్ వాడీ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

## అక్రమ ఓట్ల తొలగింపును ఆపాలి..

- మేడ్చల్ జిల్లా ఓబీసీ చైర్మెన్ గువ్వ రవి ముదిరాజ్




నవతెలంగాణ-మేడ్చల్

అక్రమ ఓట్ల తొలగింపును ఆపాలని, సీఈసీని పదవి నుంచి తొలగించాలని మేడ్చల్ జిల్లా ఓబీసీ చైర్మెన్ గువ్వ రవి ముదిరాజ్ డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల నుంచి అక్రమంగా ఓట్లను తొలగించడాన్ని తీవ్రంగా ఖండించారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా గువ్వ రవి ముదిరాజ్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థకు, రాజ్యాంగ స్ఫూర్తికి అత్యంత కీలకమైన ఓటు హక్కును నిర్వీర్యం చేసే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. స్వతంత్రంగా, నిష్పాక్షికంగా వ్యవహరించాల్సిన కేంద్ర ఎన్నికల సంఘం.. కేంద్రంలోని అధికార బీజేపీకి అనుకూలంగా ఏకపక్షంగా వ్యవహరిస్తూ ఎన్నికల వ్యవస్థను దుర్వినియోగం చేస్తోందని మండిపడ్డారు. సర్ పేరుతో దేశవ్యాప్తంగా కోట్లాది ఓట్లను అన్యాయంగా తొలగిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో సర్ ప్రక్రియ ప్రారంభానికి ముందు 3 కోట్ల 28 లక్షల ఓట్లు ఉండగా, 73 లక్షల ఓట్లను తొలగించారని గువ్వ రవి ముదిరాజ్ పేర్కొన్నారు. డ్రాఫ్ట్ జాబితాలో 2 కోట్ల 68 లక్షల పేర్లు మాత్రమే ఉన్నాయని, అందులో 93 లక్షల ఓట్లు అనుమానాస్పదంగా భావిస్తూ నోటీసులు జారీ చేశారని తెలిపారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తి నిష్పాక్షికంగా వ్యవహరించాల్సి ఉండగా.. ప్రస్తుత సీఈసీ జ్ఞానేశ్ కుమార్ బీజేపీ ఇచ్చే ఆదేశాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని గువ్వ రవి ముదిరాజ్ తీవ్రంగా ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా గెలవలేక, ఇలాంటి మోసపూరిత ఆలోచనలతో బీజేపీ మరోసారి అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు. సర్ ప్రక్రియను వెంటనే రద్దు చేసి, తొలగించిన ఓట్లను తిరిగి ఓటర్ల జాబితాలో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని కాపాడాలంటే నిష్పాక్షికంగా వ్యవహరించే అధికారులను నియమించాలని స్పష్టం చేశారు.

## జేకే కాలనీ రోడ్డు సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలి



నవతెలంగాణ-మల్కాజిగిరి

జేకే కాలనీ రోడ్డు సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని వినాయక్‌నగర్ మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి కోరారు. వినాయక్‌నగర్, కాకతీయనగర్ డివిజన్ల పరిధిలోని రోడ్డు సమస్యను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్‌ను కలిసి పలు సమస్యలను వివరించి వినతిపత్రం అందజేశారు. కాకతీయ నగర్ డివిజన్‌లోని జేకే కాలనీ సీసీ రోడ్డు అధ్వానంగా మారడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని క్యానం రాజ్యలక్ష్మి అధికారుల దృష్టికి తీసు కెళ్లారు. ఈ ప్రాంతంలో బాక్స్ డ్రెయిన్ పనులు సుమారు ఆరు నెలల క్రితమే పూర్తయ్యాయని తెలిపారు. అయి నప్పటికీ రోడ్డు పరిస్థితి దారుణంగా ఉండటంతో స్థానిక ప్రజలు, వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. రోడ్డు ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులకు అవసరమై న బడ్జెట్‌ను తక్షణమే కేటాయించాలని మాజీ కార్పొరేటర్ కోరారు. రోడ్డు దుస్థితికి సంబం ధించిన వీడియోను కూడా జోనల్ కమిషనర్‌కు అందజేశారు. క్యానం రాజ్యలక్ష్మి వినతిపై జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ సాను కూలంగా స్పందించారు. బడ్జెట్‌కు ఆమోదం తెలిపినట్టు హామీ ఇచ్చారు. దీంతో జేకే కాలనీ రోడ్డు సమస్య పరిష్కారమై, స్థానిక ప్రజలకు ఇబ్బందులు తొలగుతాయని ఆశాభావం వ్యక్తమవుతోంది.

## ఆర్టీసీ ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్‌కు మద్దతు..

- యూనియన్ గౌరవ అధ్యక్షులు ముత్యం వెంకన్న గౌడ్





నవతెలంగాణ-నాచారం

ఆర్టీసీ ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని యూనియన్ గౌరవ అధ్యక్షులు ముత్యం వెంకన్న గౌడ్ కార్మికులకు పిలుపునిచ్చారు. టీఎస్ఆర్టీసీ డిపోలో అక్టోబర్ 9న జరగనున్న కార్మిక సంఘాల ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఈ సందర్భంగా డిపోలో నిర్వహించిన ఎంప్లాయిస్ యూనియన్ ఎన్నికల ప్రచార కార్యక్రమానికి ముత్యం వెంకన్న గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం ఎంప్లాయిస్ యూనియన్ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో యూనియన్‌ను భారీ మెజారిటీతో గెలిపించి మరింత బలోపేతం చేయాలని కోరారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి యూనియన్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిపో అధ్యక్షులు జి. నరేందర్, డిపో కార్యదర్శి యుగంధర్ రెడ్డి, డిపో చైర్మన్ ఎం. రత్నం, డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్. నర్సింగ్ రావు తదితర నాయకులు పాల్గొన్నారు. కమిటీ సభ్యులు, కార్మికులు అధిక సంఖ్యలో హాజరై ఎన్నికల్లో యూనియన్ విజయానికి కృషి చేయాలని సంకల్పించారు.

## కుషాయిగూడ డిపోలో టీడబ్ల్యూయు ప్రచారం జోరు!

- బాణం గుర్తుకు ఓటేయండి.. కార్మిక సంఘాన్ని గెలిపించండి



నవతెలంగాణ-నాచారం

కుషాయిగూడ డిపోలో టీడబ్ల్యూయు ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగుతోంది. టీజీఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల నేపథ్యంలో టీఎంయు బలపరిచిన టీడబ్ల్యూయు ఆధ్వర్యంలో విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. బాణం గుర్తుకు ఓటు వేసి టీడబ్ల్యూయు అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ నాయకులు, కార్మికులు డిపో పరిధిలో ప్రచారం చేపట్టారు. డిపో గౌరవ అధ్యక్షురాలు బొంతు శ్రీదేవి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రచార కార్యక్రమంలో టీడబ్ల్యూయు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డిపోలోని కార్మికులను నేరుగా కలిసి సంఘం అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో బాణం గుర్తుకు ఓటు వేసి సంఘాన్ని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం, ఉద్యోగ భద్రత, విలీనం అంశాల అమలు, మాస్టర్ పే స్కేల్ సాధన కోసం టీఎంయూ కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడే సంఘానికి కార్మికులు అండగా నిలవాలని కోరారు. కార్మికుల ప్రయోజనాల పరిరక్షణ కోసం టీడబ్ల్యూ యు అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. టీజీఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల పోలింగ్ అక్టోబర్ 9న ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్టు నాయకులు తెలిపారు. ఈ ఎన్నికల్లో కార్మికులంతా బాణం గుర్తుపై ఓటు వేసి టీఎంయును భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## దవా చాయ్ షాప్ ప్రారంభం



**నవతెలంగాణ -కూకట్‌పల్లి**

ఆల్విన్ కాలనీ ఫేజ్-2 మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన 'దవా చాయ్' షాప్‌ను మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ప్రారంభించారు. ధాతు ఆయుర్వేదం ఫౌండర్ గుమ్మడి శ్రీనివాస్‌తో కలిసి రిబ్బన్ కట్ చేసి షాప్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 24 రకాల వనమూలికలతో తయారు చేసే దవా చాయ్ ఆరోగ్యానికి మేలు చేస్తుందని నిర్వాహకులు తెలిపారు. రోగనిరోధక శక్తి పెంపు, మలబద్ధకం, అధిక బరువు నియంత్రణకు ఉపయోగపడు తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజు గౌడ్, కొండారెడ్డి, భాస్కర్, ఈశ్వర్ రెడ్డి, స్వరాజ్యం, శ్రీనివాస్, మహేష్, ఖలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## కనీస వసతులు కల్పించాలని కలెక్టర్‌కు వినతి



**నవతెలంగాణ-జగద్గిరిగుట్ట**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ సర్కిల్ పరిధిలోని గాంధీనగర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కనీస వసతులు సత్వరమే కల్పించేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పరిష వేణు కోరారు.పాఠశాలలో మౌలిక సదుపా యాలు వెంటనే కల్పించాలని కోరుతూ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ జిల్లా కలెక్టర్‌కు రాసిన లేఖను మంగళవారం బీజేపీ శ్రేణులతో కలిసి కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరికి అందజేశారు.ఈ విషయంపై స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులను వెంటనే పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు పరిష వేణు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీజేపీ నాయకులు లావణ్య, చంద్రప్రకాష్ ముదిరాజ్, లక్ష్మి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నో బిన్.. నో ట్రేడ్'పై సమీక్షా సమావేశం



- **జీవీపీ పాయింట్ల నిర్మూలనే లక్ష్యం**

**నవతెలంగాణ -కూకట్‌పల్లి**

'నో బిన్.. నో ట్రేడ్' ప్రత్యేక డ్రైవ్ నిర్వహణపై అధికారులు, సిబ్బందితో మంగళవారం డీసీ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆల్విన్ కాలనీ సర్కిల్ ఉప కమిషనర్ చాముం డేశ్వరి సమావేశానికి అధ్యక్షత వహించారు. వ్యాపార సముదాయాల వద్ద తప్పనిసరిగా డస్ట్‌బిన్లు ఏర్పాటు చేసి, వాటిని సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కూరగాయల మార్కెట్లకు స్వచ్ఛ ఆటోలను అటాచ్ చేయాలని సిబ్బందికి తెలిపారు.అలాగే స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా హాస్టళ్లు, హోటళ్లు, షాపింగ్ మాల్స్ తదితర ప్రాంతాల నుంచి స్వచ్ఛ ఆటోల ద్వారా సేకరిస్తున్న చెత్త వివరాలను ఆన్‌లైన్‌లో స్వచ్ఛ భారత్ మిషన్‌కు అందజేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు 70 జివిపి (గార్బేజ్ వల్నరబుల్ పాయింట్లు)లను 59కి తగ్గించామని, మిగిలిన జివిపి పాయింట్లను కూడా పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేస్తామని చాముండేశ్వరి తెలిపారు.ఈ సమావేశంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ డీఈ, ఏఈలతో పాటు ఎస్ఆర్‌పీలు, ఎస్ఎఫ్ఏలు పాల్గొన్నారు.

## విద్యార్థులు అవకాశాలను సద్వినియోగించుకోవాలి





- **జిల్లా కలెక్టర్ మను చౌదరి**

**నవతెలంగాణ -కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ మను చౌదరి సందర్శించి విద్య, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, ల్యాబ్‌లు, డిజిటల్ పరికరాలు తదితర సదుపాయాలను ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివి మంచి మార్కులు సాధించాలని, భవిష్యత్తులో పోటీ పరీక్షల్లో రాణించాలని సూచించారు. కళాశాలకు అదనంగా ఏడు తరగతి గదులు అవసరమని ప్రిన్సిపల్ నాగేంద్ర కోరగా, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లతో పరిశీలన చేయించి అంచనాలు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్వర్ రెడ్డి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి



- **అధికారులకు డిప్యూటీ కమిషనర్ ఆదేశం**

**నవతెలంగాణ, కేపీహెచ్‌బీ:**

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్ సృజన ఆదేశాల మేరకు కూకట్‌పల్లి సర్కిల్–52 పరిధిలోని కైత్లాపూర్ వార్డులో మంగళవారం పునఃసమీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కూకట్‌పల్లి డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందితో కలిసి గతంలో నిర్వహించిన వార్డు స్థాయి కార్యక్రమంలో గుర్తించిన సమస్యలు, అభివృద్ధి పనులు, ప్రజా ఫిర్యాదులపై సమీక్ష చేపట్టారు.ఈ కార్యక్రమంలో వివిధ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ల (ఆర్‌డబ్ల్యూఏ) ప్రతినిధులు పాల్గొని తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గత సమావేశంలో నమోదు చేసిన అంశాలపై రూపొందించిన సమావేశ నివేదిక (ఎంఓఎం) ఆధారంగా ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, పనుల పురోగతిని డిప్యూటీ కమిషనర్ వివరించారు.ఇంకా పరిష్కారం కాని సమస్యలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ముఖ్యంగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డీఈఈ), అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ–ఎస్‌డబ్ల్యూఎం)తో పాటు ఇతర సంబంధిత అధికారులు పెండింగ్ అంశాలపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.వార్డు స్థాయి సమస్యల పరిష్కారానికి ఆర్‌డబ్ల్యూఏ ప్రతినిధులు, క్షేత్రస్థాయి సిబ్బంది అందిస్తున్న సహకారం, సమన్వయాన్ని అధికారులు అభినందించారు. ప్రజా సమస్యలను నిరంతరం పర్యవేక్షిస్తూ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి సర్కిల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ డి. యాదయ్య మృతి

**నవతెలంగాణ-మాదాపూర్**



అల్ ఇండియా సమతా సైనిక్ దళ్ మాజీ ప్రధాన కార్యదర్శి, సీనియర్ అంబేద్కర్‌వాది డాక్టర్ డి. యాదయ్య అనారోగ్యంతో మృతి చెందారు. పేదలకు తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించిన ఆయన సేవలను పలువురు కొనియా డారు. ఆయన మృతి సమాజానికి తీరని లోటని మాల మహానాడు జాతీయ అధ్య క్షులు డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ సంతాపం వ్యక్తం చేశారు. అంబేద్కర్ ఆశయాల కోసం జీవితాంతం కృషి చేసిన యాదయ్యకు అల్ ఇండియా సమతా సైనిక్ దళ్, అంబేద్కర్‌వాదులు, సామాజిక కార్యకర్తలు నివాళులర్పించారు.

# జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలి







- **ఇండియా కూటమి పక్షాలు కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్, టీజేఎస్ డిమాండ్**
- **కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన**
- **జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మ దహనం**
- **అదనపు కలెక్టర్‌కు మెమోరండం అందజేత**



**నవతెలంగాణ-సిటీబ్యూరో**

ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని ఇండియా కూటమి పక్షాలు కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్, టీజేఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఇండియా కూటమి పిలుపు మేరకు కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ, సీపీఐ ఎంఎల్ (మాస్ లైన్) టీజేఎస్ పార్టీల ఆధ్వర్యంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా, భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పి.సత్యం మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ లోని మిగిలిన ఇద్దరు సభ్యులు గడిచిన 10 నెలల కాలంలో 14 సార్లు వివిధ అంశాల్లో అసమ్మతి తెలిపినప్పటికీ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారనీ, ఇది రాజ్యాంగ విరుద్ధం అన్నారు. సర్ పేరుతో అధికార బీజేపీకి లబ్ది చేకూర్చేందుకు మూకుమ్మడిగా ప్రజల ఓట్లు తొలగించడం భారత రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి, ప్రజల పౌరసత్వాన్ని దెబ్బతీయటమేనన్నారు. దేశ పౌరులకు ఓటు హక్కు లేకుండా చేసే హక్కు సీఈసీ కి లేదన్నారు. తక్షణం సర్‌ను రద్దు చేసి కోల్పోయిన ఓట్లను తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఫారం 6లో నూతన ఓటరు చేరికకు చేర్చిన కొత్త నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు కూడా దానికి ఆమోదం ముద్ర వేయలేదని చెప్పడం జ్ఞానేశ్ కుమార్ అక్రమాలను ధ్రువీకరిస్తున్నదన్నారు. స్వతంత్రంగా, పారదర్శకంగా వ్యవహరించాల్సిన ఎన్నికల కమిషన్‌ను వారి జేబు సంస్థగా మార్చిన బీజేపీ ప్రభుత్వం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషనర్ల నియామక చట్టం 2023ను రద్దు చేసి పాత చట్టాన్ని పునరుద్ధరిస్తేనే ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించగలదన్నారు.

**స్వతంత్రత కోల్పోయిన ఎన్నికల సంఘం**

**- అర్హులైన ఒక్క ఓటును తొలగించినా సహించం : వజ్రేష్ యాదవ్**

సర్ ప్రక్రియలో జరుగుతున్న అక్రమాలు, అవకతవకలపై మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల సంఘం తన స్వతంత్రతను కోల్పోయిందని ఆరోపిస్తూ, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఓటు హక్కుతో చెలగాటం ఆడితే ఊరుకోబోమని హెచ్చరించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, అర్హులైన ప్రతి పౌరుడి ఓటును కాపాడటం ఎన్నికల సంఘం బాధ్యత అన్నారు. సర్ పేరుతో ఒక్క అర్హుడి ఓటు హక్కును తొలగించినా కాంగ్రెస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించడం, అనర్హుల పేర్లను చేర్చడం వంటి చర్యలకు ఎలాంటి అవకాశం లేకుండా ఎన్నికల సంఘం పూర్తి పారదర్శకతతో, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ప్రజల ఓటు హక్కును బలహీనపరిచే ఏ ప్రయత్నాన్నైనా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ప్రతిఘటిస్తుందని స్పష్టం చేశారు.సర్ ప్రక్రియలో చోటుచేసుకున్న ప్రతి అవకతవకలనూ ప్రజల ముందుకు తీసుకువచ్చి, బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని వజ్రేష్ యాదవ్ ప్రకటించారు. ఓటర్ల హక్కులను పరిరక్షించేందుకు అవసరమైతే ఇండియా కూటమి ఆధ్వర్యంలో మరింత పెద్దఎత్తున ప్రజా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ప్రజాస్వామ్యాన్ని, ఓటు హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.

**స్వతంత్ర సంస్థలను బలహీనపరుస్తున్న బీజేపీ : సీపీఐ**

బీజేపీ అధికారంలోకి వచ్చాక అన్ని రాజ్యాంగబద్ధ, స్వతంత్ర సంస్థలను బలహీనపరిచి ఎన్నికల్లో గెలవడానికి ఉపయోగించుకుంటున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బోస్, జిల్లా కార్యదర్శి ఉమా అన్నారు. ప్రజల ఓటు హక్కును సర్ పేరుతో తొలగించి మరోసారి పేద మధ్య తరగతి ప్రజలను ఓట్లకు దూరం చేస్తుందని, దీని ద్వారా రాబోయే ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తుందనీ, ఓటు ప్రతి భారతీయుడు హక్కు అనీ, సర్ ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జ్ఞానేశ్ కుమార్ మోడీ, అమిత్ షా ల కనుసన్నులతో నడుస్తూ వారు చెప్పినట్టు చేస్తున్నారని దానికి నిదర్శనమే నేడు అతనిపై వస్తున్న ఆరోపణలన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ రాజ్యాంగబద్ధ హక్కును కాలరాస్తున్న జ్ఞానేశ్ కుమార్ ని వెంటనే రాజీనామా చేయించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు తొలగించిన 13 కోట్ల ఓటర్లకు వారి ఓటు హక్కును పునరుద్ధరించాలన్నారు. ఈ నెల 8న చలో రాజభవన్, నవంబర్ 1న చలో పార్లమెంట్ ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోమటి రవి, ఎ.అశోక్, జి.శ్రీనివాసులు, ఐ.రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు నరేష్, సంతోష్, లింగస్వామి, శంకర్, సబిత, చింతల యాదయ్య, బంగారు నరసింహారావు, సీపీఐ ఎంఎల్ (మాస్ లైన్) జిల్లా కార్యదర్శి సదానందం, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, సమాజ్‌వాదీ పార్టీ జిల్లా అధ్యక్షుడు సురేష్ యాదవ్, టీజేఎస్ నాయకుడు లక్ష్మారెడ్డి, సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు రవికుమార్, మల్కాజ్‌గిరి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి రామకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలి

- **మంత్రులకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సంఘం సభ్యుల వినతి**



**నవతెలంగాణ -జగద్గిరిగుట్ట**

ప్రజలకు, ప్రభుత్వానికి వారధులుగా విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే–ఐజేయూ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కమిటీ సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు.ఈ మేరకు సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజుల రామారంలో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల గృహ సముదాయ భవనాల శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులను టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ప్రతినిధుల బృందం కలిసి వినతిపత్రం అందజేసింది.అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రతినిధి బృందం మంత్రులను కోరింది. దీనిపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టుల ఇళ్ల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తోందని తెలిపారు. జర్నలిస్టులకు తమ ప్రభుత్వం న్యాయం చేస్తుందని స్పష్టమైన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు గోలిపల్లి దయాకర్ రెడ్డి, కార్య నిర్వాహక అధ్యక్షులు పాలాటి సాయిబాబా, ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన మల్లేష్, జాతీయ కౌన్సిల్ సభ్యులు మారోజు నాగేంద్ర చారి, పోలేపల్లి శేషారెడ్డి, సిరిగిరి శ్రీనివాస్, జనార్దన్ రెడ్డి, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

- **మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**
- **షాపూర్‌నగర్‌లో ఓటరు నమోదుపై అవగాహన**



**నవతెలంగాణ -కుత్బుల్లాపూర్**

హైదరాబాద్–రంగారెడ్డి–మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో పట్టభద్రులకు ఓటరు నమోదు, అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు కావడానికి ఉండాల్సిన అర్హతలు, అవసరమైన ధ్రువపత్రాలు, దరఖాస్తు విధానంపై పట్టభద్రులకు అవగాహన కల్పించారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకుని, తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కూన శ్రీశైలం గౌడ్ సూచించారు. నవంబర్ 6వ తేదీ ఓటరు నమోదు చేసుకునేందుకు చివరి తేదీ అని పేర్కొంటూ, అర్హులైన పట్టభద్రులందరూ సకాలంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్–మల్కాజిగిరి డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్, టీపీసీసీ మాజీ కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి, మాజీ సర్పంచ్ దేవేందర్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాసరెడ్డి, మాజీ కౌన్సిలర్లు బొబ్బరంగారావు, ఎం.రాము గౌడ్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక పట్టభద్రులు, తదితరుల పాల్గొన్నారు.

## యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయాలి





- **లయన్స్ క్లబ్ 320బి సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చల్లా శ్రీనివాస్ రెడ్డి**

**నవతెలంగాణ -కుత్బుల్లాపూర్**



రక్తనిధిలో ఎల్లప్పుడూ తగిన నిల్వలు ఉండాలంటే యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తరచుగా రక్తదానం చేయాలని లయన్స్ క్లబ్ 320బి సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చల్లా శ్రీనివాస్ రెడ్డి కోరారు.జీడిమెట్ల ఇండస్ట్రియల్ అసోసియేషన్, లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ ఆధ్వర్యంలో జీడిమెట్లలోని జేఐఏ భవనంలో రెండు రోజుల పాటు ఉచిత వైద్య, రక్తదాన శిబిరాలను నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి చల్లా శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మల్లారెడ్డి ఆసుపత్రి వైద్య బృందం సహకారంతో ప్రతి ఏటా పలు వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రక్తదానం ద్వారా తలసేమియా బాధితులకు ఎంతో సహాయం చేయవచ్చన్నారు.శిబిరంలో సుమారు 1,000 మంది కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచిత మందులు అందజేశారు. గుండె, ఊపిరితిత్తులు, సాధారణ వైద్య పరీక్షలతో పాటు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. సుమారు 35 మంది రక్తదానం చేయగా, వారికి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో జేఐఏ అధ్యక్షుడు కోనేరు సాయి కిషోర్, సికింద్రాబాద్ నార్త్ క్లబ్ అధ్యక్షుడు ఏ. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్‌లో ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు



**నవతెలంగాణ-బాలానగర్**

మూసాపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ బాలానగర్ డివిజన్‌లో పర్యటించి ప్రజా సమస్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాజు కాలనీ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన సమావేశంలో తాగునీరు, పారిశుధ్యం, వీధిదీపాలు, బోర్‌వెల్లు, వీధి కుక్కలు, ట్రాఫిక్, రోడ్ల సమస్యలపై చర్చిం చారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో దశలవారీగా పరిష్కరిస్తామని శ్రీనివాస్ తెలిపారు. బాలానగర్ ప్రధాన రహదారిలోని శోభన ప్రాంతంలో ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అనుమతి లభించిందని, త్వరలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. నవజీవన్ నగర్ రోడ్డులో గుంతలు పూడ్చడంతో పాటు తారు రోడ్డు పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు.నర్సాపూర్ చౌరస్తా నుంచి ఫిరోజ్‌గూడ వరకు ఆక్రమణలను తొలగించి రహదారి విస్తరణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాజు కాలనీ కమ్యూనిటీ హాల్ పునర్నిర్మాణానికి త్వరలో టెండర్లు పిలుస్తామని, బహిరంగ వ్యాయామశాల, నీటి ట్యాంకును త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. అక్రమ పార్కింగ్ కారణంగా ప్రధాన రహదారులపై తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్న నేపథ్యంలో, ముఖ్యంగా అత్యవసర వాహనాలకు ఇబ్బంది లేకుండా పార్కింగ్‌ను నియంత్రించాలని అధికారులను ఆదేశించారు. స్థానిక సమస్యలపై సంబంధిత శాఖలు సమగ్ర నివేదిక రూపొందించి ప్రాధాన్యతా క్రమంలో చర్యలు చేపట్టాలని డిప్యూటీ కమిషనర్ సూచించారు.

## పారిశుధ్య పనులు తనఖీ

**నవతెలంగాణ -కూకట్‌పల్లి**



కూకట్‌పల్లి జోన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ సర్కిల్ వివేకానంద నగర్ కాలనీలో మంగళవారం పారిశుధ్య తనిఖీ నిర్వహించారు. ఆల్విన్ కాలనీ సర్కిల్ ఉప కమిషనర్ చాముండేశ్వరి పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. స్వీపింగ్ పాయింట్ల తొలగింపునకు సంబంధించి ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేసిన ఫిర్యాదుదారులతో మాట్లాడి, సమస్యకు పరిష్కారం చూపాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. కాలనీలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ డీఈ, ఏఈ, ఎస్ఆర్‌పీ, ఎస్ఎఫ్ఏలు పాల్గొన్నారు.

## ప్రాథమిక దశలో గుర్తిస్తే క్యాన్సర్ ను జయించొచ్చు



నవతెలంగాణ-అంబర్‌పేట

క్యాన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తిస్తే జయించవచ్చని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. బాగ్ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ పార్క్-1లో ఉడాన్ సంస్థ, సోనాలి ఫౌండేషన్, సీఈ కాలనీ సభ్యుల సంయుక్త ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై.. మాజీ కార్పొరేటర్ పద్మావతి డీపీరెడ్డితో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరంలో మహిళలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను గుర్తించేందుకు హెచ్ పీవీ, డీఎన్ఏ పరీక్షలు, రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కాలేరు మాట్లాడుతూ.. ప్రజల్లో క్యాన్సర్‌పై అవగాహన పెంపునకు ఇలాంటి ఆరోగ్య శిబిరాలను విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అనారోగ్యానికి గురైతే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

## బంగారం వ్యాపారి అదృశ్యం..

- పోలీసుల గాలింపు

నవతెలంగాణ-ముషీరాబార్

చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో బంగారు వ్యాపారి శ్రీనివాస్‌రావు అదృశ్యమయ్యారు. నిన్న ఉదయం చిక్కడపల్లిలోని ఇంటి నుంచి రామంతపూర్‌లోని తన జువెలరీ షాపునకు వెళ్లిన ఆయన తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. షాపులోనూ శ్రీనివాస్‌రావు కనిపించకపోవడంతో ఆయన బామ్మర్ది మురళీకృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. శ్రీనివాస్‌రావు ఆచూకీ కోసం గాలింపు చేపట్టడంతో పాటు ఇంటి నుంచి షాపు వరకు ఆయన ప్రయాణించిన మార్గంలోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తున్నారు.శ్రీనివాస్‌రావు అదృశ్యమయ్యారా.. ఎవరైనా కిడ్నాప్ చేశారా అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆయన ఫోన్ కాల్స్, చివరిసారిగా ఎక్కడ కనిపించారు, ఎవరెవరిని కలిశారనే వివరాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

## పవిత్ర వాణికి ఎమ్మెల్సీ ఇవ్వాలి




- తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం డిమాండ్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

పద్మశాలి కుటుంబం నుంచి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కుమార్తె డాక్టర్ పవిత్ర వాణికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని పద్మశాలి సంఘం పొలిటికల్ విభాగం చైర్మెన్ గుంటి నాగేష్, రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ కోరారు. సిరిసిల్ల సభలో పద్మశాలి సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ పదవి ఇస్తామని సీఎం ఎ.రేవంత్‌రెడ్డి ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యజించి, తన ఇంటినే ఉద్యమ కార్యాలయంగా మార్చి పోరాడిన కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలను గుర్తిస్తూ ఆయన కుమార్తె పవిత్ర వాణికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం సముచితమన్నారు. వైద్యురాలిగా ప్రజలకు సేవలందిస్తున్న ఆమెకు అవకాశం కల్పిస్తే పద్మశాలి కుటుంబాల ఐక్యత, అభ్యున్నతితో పాటు బలహీన వర్గాల సేవకు మరింత అవకాశం లభిస్తుందన్నారు. సీఎం ఎ.రేవంత్‌రెడ్డి పద్మశాలీల పట్ల అభిమానం చూపించి ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలని వారు కోరారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాసరావు, కోశాధికారి బింగి నవీన్, ఉపాధ్యక్షులు అశోక్, ధనంజయ్, శంకర్, కార్యదర్శి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో ఛార్జీల పెంపును సవరించాలి



- ఆజాద్ ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ మాజీద్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఆటో రిక్షా ఛార్జీలపై ప్రభుత్వం తన నిర్ణయాన్ని సవరించాలని ఆజాద్ ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ మాజీద్ డిమాండ్ చేశారు. మంగళవారం హైదర్ గూడలోని ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కనీస ఛార్జీని రూ.30 నుంచి రూ.40, కిలోమీటర్ ఛార్జీని రూ.14 నుంచి రూ.10కు నిర్ణయించాలని కోరారు. ఆటో డ్రైవర్ల కోసం ప్రత్యేక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి, సభ్యులను ఎన్నికల ద్వారా ఎంపిక చేయాలన్నారు. జీఓ.263 కింద మంజూరైన కొత్త ఆటోలకు పర్మిట్లు మంజూరు చేయాలని, ప్రయివేట్ ఫైనాన్షియర్ల వేధింపులు, అధిక జరిమానాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. లీగల్ మెట్రాలజీ శాఖ ఆమోదించిన మీటర్ మరమ్మతుదారుల జాబితాను విడుదల చేయాలని, ఆర్టీఓ కార్యాలయాల్లో లంచాలు తీసుకునే సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డ్రైవింగ్ లైసెన్సులు, వాహన పత్రాల పునరుద్ధరణ ప్రక్రియను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఉస్మాన్ బిన్ అవల్లీ, ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఒమర్, వైస్ ప్రెసిడెంట్ జి.మల్లేష్, మహ్మద్ అల్లాబక్ష్, సర్దార్ సంత్ సింగ్, సాయి కిరణ్, రాజు, శేఖర్, కుమార్, శివ, యాకూబ్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ సిద్ధాంతానికి సీఎం తూట్లు



- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్

నవతెలంగాణ –ముషీరాబాద్

జనాభా దామాషా ప్రకారం నామినేటెడ్ పదవులు కేటాయించాలన్న రాహుల్ గాంధీ సిద్ధాంతాన్ని సీఎం రేవంత్ రెడ్డి విస్మరిస్తున్నారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాదిగలకు అవకాశం కల్పించకపోవడంపై విద్యానగర్‌లోని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ మాదిగలను మోసం చేస్తోందని, గతం హామీలను విస్మరించి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారిని ప్రకటించడం మాదిగలకు ద్రోహం చేయడమేనని విమర్శించారు. జనాభా దామాషా ప్రకారం పదవులు కేటాయించాలని రాహుల్ గాంధీ పదేపదే చెబుతున్నప్పటికీ, రేవంత్ రెడ్డి ఆ సిద్ధాంతానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థులుగా మాదిగలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు పథకానికి బదులుగా 'అంబేద్కర్ అభయహస్తం' పేరుతో రూ.12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా ఆ పథకాన్ని అమలు చేయలేదన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఏ ఒక్కరికీ రుణాలు ఇవ్వలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణనలో మాదిగల జనాభా ఎక్కువగా ఉన్నట్లు ప్రకటించినప్పటికీ, పదవుల్లో మాత్రం ప్రాతినిధ్యం కల్పించలేదన్నారు. జనాభా దామాషా ప్రకారం మాదిగలకు పదవులు కేటాయించపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పెఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లూరి వెంకట్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు శ్యామ్‌రావు తదితరులున్నారు.

## జీఎన్ఐటీఎస్‌లో సీట్ల దందాపై విచారణ జరపాలి : బబ్లూగౌడ్



నవతెలంగాణ-ముషీరాబాద్

జి. నారాయణమ్మ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ లో మేనేజ్‌మెంట్, ఎన్ఆర్ఐ కోటా సీట్ల కేటాయింపులో అక్రమాలు జరుగుతున్నాయన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని జాతీయ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ కట్ట బాబ్లూ గౌడ్ డిమాండ్ చేశారు. ఎన్ఆర్ఐ కోటా సీట్లను నిబంధనలకు విరుద్ధంగా స్థానికులకు కేటాయిస్తూ, ఒక్కో సీటుకు రూ.20–25 లక్షలు, B-కేటగిరీ సీట్లకు రూ.15–20 లక్షల వరకు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థులు, తల్లిదండ్రులను భయపెట్టేందుకు ప్రయివేట్ బౌన్సర్లను వినియోగిస్తున్నారని, వారిని వెంటనే తొలగించాలని కోరారు. టీజీసీహెచ్ఈ, సాంకేతిక విద్యాశాఖ అధికారులు విచారణ చేపట్టి, ఆరోపణలు రుజువైతే అక్రమ సీట్లను రద్దు చేసి అర్హులైన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారమయ్యే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని బాబ్లూ గౌడ్ తెలిపారు.

# సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను బర్తరఫ్ చేయాలి

- తొలగించిన 13.30 కోట్ల ఓట్లను వెంటనే పునరుద్ధరించాలి
- వామపక్షాలు, కాంగ్రెస్, టీజేఎస్, ఎస్పీ, ఆర్జేడీ డిమాండ్
- 8న లోక్‌భవన్ ముట్టడి.. నవంబర్ 1న 'చలో ఢిల్లీ'కి పిలుపు
- హైదరాబాద్ కలెక్టరేట్ ఎదుట విపక్షాల మహాధర్నా, డీఆర్వోకు వినతిపత్రం అందజేత




నవతెలంగాణ-సిటీబ్యూరో

సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తన పదవి నుంచి తక్షణమే బర్తరఫ్ చేయాలని సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎం.వెంకటేష్, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈటీ నరసింహ డిమాండ్ చేశారు. 9 వామపక్ష పార్టీలు, కాంగ్రెస్, టీజేఎస్, ఎస్పీ, ఆర్జేడీల ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం డీఆర్వో డాక్టర్ నారాయణకు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సాక్షాత్తూ సుప్రీంకోర్టును సైతం బురిడీ కొట్టించిన 'గజదొంగ' జ్ఞానేశ్ కుమార్ అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 2023లో ఎన్నికల కమిషనర్ల నియామక చట్టానికి ఏకపక్ష సవరణలు తీసుకొచ్చి, ఎంపిక కమిటీ నుంచి సీజేఐను తప్పించి తమ తొత్తులను నియమించుకున్నారని విమర్శించారు. గత 10 నెలల కాలంలో తోటి కమిషనర్లు 14 సార్లు ఆయన నిర్ణయాలను వ్యతిరేకించినా, నియంతృత్వ ధోరణితో మోడీ, అమిత్ షా, ఆర్ఎస్ఎస్ అజెండానే అమలు చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీకి ఓటు వేయని వర్గాలను ఏరికోరి తొలగిస్తూ దేశ ప్రజలను 'ఓటు ఉన్నవారు', 'ఓటు లేనివారు'గా విభజించే కుట్ర జరుగుతోందని, తక్షణమే సర్ ప్రక్రియను నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు.

**13 కోట్ల ఓట్ల తొలగింపు**

**రక్తపాతం లేని మారణహోమం : కాంగ్రెస్ నేతలు**

కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్, ఖైరతాబాద్, సికింద్రాబాద్ జిల్లాల అధ్యక్షులు సైఫుల్లా, మోతే రోహిత్, దీపక్ జాన్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 13 కోట్ల 30 లక్షల మంది ఓట్లను అర్ధంతరంగా గల్లంతు చేయడం రక్తపాతం లేని మారణహోమంతో సమానమని పేర్కొన్నారు. కేంద్రంలోని మోడీ-షా ద్వయం ఓట్ చోరీ, సీట్ చోరీ, చందా చోరీ, నిషాన్ చోరీ, నేతా చోరీలకు తెగబడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్నించిన విద్యార్థులు, ప్రజా నాయకులపై అక్రమ కేసులు, లాఠీఛార్జీలు చేయిస్తూ గొంతు నొక్కేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజీలేని ఉద్యమాలు నిర్మిస్తామనీ, ఇందులో భాగంగా ఈనెల 8న హైదరాబాద్‌లోని లోక్‌భవన్ ముట్టడి, నవంబర్ 1న దేశ రాజధానిలో నిర్వహించే 'చలో ఢిల్లీ' కార్యక్రమాలను జయప్రదం చేయాలని విపక్ష నేతలు పిలుపునిచ్చారు. 2023 ఎన్నికల చట్ట సవరణలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.దశరథ్, ఎం.మహేందర్, ఎస్.రాజన్న, సౌత్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు విఠల్, మీనా, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎస్.ఛాయాదేవి, జిల్లా కార్యదర్శి స్టాలిన్, సహాయ కార్యదర్శి కమతం యాదగిరి, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు ఝాన్సీ, నాయకులు విజయ్, మహేష్, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు ప్రదీప్, టీజేఎస్ జిల్లా అధ్యక్షులు నర్సయ్య, నాయకులు సలీం పాషా, అరుణ్, ఎంసీపీఐ(యు) రాష్ట్ర నాయకులు వనం సుధాకర్, జిల్లా కార్యదర్శి అనిల్, ఎస్‌యూసీఐ(సి) నాయకులు భరత్, వీసీకే ప్రతినిధి తెలంగాణ శ్యామ్‌తో పాటు వామపక్షాలు, ఇండియా కూటమికి చెందిన వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ ప్రతిపాదనలు సమర్పించాలి






- కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల
- స్థానిక ఎమ్మెల్యేతో ప్రాంగణంలో కలియ తిరిగిన కలెక్టర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

చంచల్‌గూడ ప్రభుత్వ విద్యా ప్రాంగణంలోని పాఠశాల, కళాశాలల నూతన భవన నిర్మాణాలకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలు (డీపీఆర్) వెంటనే సమర్పించాలని ఇంజినీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ఆదేశించారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే అహ్మద్ బలాలతో కలిసి ఆమె చంచల్‌గూడ ప్రభుత్వ పాఠశాల, జూనియర్, డిగ్రీ కళాశాలల ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ.. ఈ క్యాంపస్‌లో విద్యా, క్రీడా సౌకర్యాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రూ.25 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు 3 అంతస్తుల పాఠశాల భవనం, పీజీ కళాశాల భవనం, జూనియర్ కళాశాల అదనపు పనుల ప్రణాళికలను ఇంజినీరింగ్ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ విద్యార్థుల హాజరు శాతం, విద్యా ప్రమాణాలు, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామకృష్ణ, తహసీల్దార్లు మణిపాల్ రెడ్డి, నిహారిక, జిల్లా క్రీడల అధికారి నంద కిషోర్ గోకుల్, కళాశాలల ప్రిన్సిపాళ్లు చంద్ర ముఖర్జీ, జయకృష్ణ, ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సేవలు మరింతగా విస్తరించాలి

- కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల

నవతెలంగాణ-సిటీబ్యూరో

రెడ్ క్రాస్ సంస్థ ద్వారా అందించే సేవా కార్యక్రమాలను జిల్లాలో మరింత విస్తరించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్, జిల్లా రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రియాంక ఆల పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన హైదరాబాద్ జిల్లా రెడ్ క్రాస్ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన పాలకవర్గ ప్రతినిధులు కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన చైర్మెన్ ఎ.వి. రావు, వైస్ చైర్మెన్ వి. మణిదీప్, 15 మంది మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు, భీమిరెడ్డి ప్యానెల్ సభ్యులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమం, మానవతా సేవల్లో రెడ్ క్రాస్ ఎల్లప్పుడూ ముందంజలో ఉండేలా కృషి చేయాలని ఆమె ఆకాంక్షించారు. రెడ్ క్రాస్ సంస్థ భవిష్యత్‌లో మరింతగా ప్రజలకు సేవలందించాలని సూచించారు.



## పోస్టింగ్ కేటాయింపులో బీసీ అధికారులకు అన్యాయం

- ఎంపీ ఆర్.కృష్ణయ్య
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ

నవ తెలంగాణ - ముషీరాబాద్

ఐఏఎస్, ఐపీఎస్, గ్రూప్-1, గ్రూప్-2, ఎగ్జిక్యూటివ్, ఇంజినీరింగ్ లాంటి తదితర ఉన్నత స్థాయి అధికారుల పోస్టింగ్స్ లలో బీసీలకు అన్యాయం చేస్తున్నారని, దీనిని సరిదిద్ది బీసీలకు ప్రాముఖ్యత కలిగిన పోస్టులను ఇవ్వాలని మంగళవారం రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ ద్వారా తెలిపారు. హైదరాబాద్ - రంగారెడ్డి, మేడ్చల్, వరంగల్ లాంటి అర్బన్ ప్రాముణ్యత కలిగిన ఉన్నత ఉద్యోగాలలో ముఖ్యంగా రెవెన్యూ శాఖ - పోలీస్ శాఖ ఉన్నత ఉద్యోగులలో పోకల్ పోస్టులు బీసీలకు ఇవ్వడం లేదన్నారు. బీసీ అధికారులు కూడా ఐఏఎస్, ఐపీఎస్, గ్రూప్-1, గ్రూప్-2, ఎగ్జిక్యూటివ్, ఇంజినీరింగ్ పరీక్షలలో మెరిట్ లో పాసై వచ్చారని పేర్కొన్నారు. వీరికి మెరిట్ లేదా ! ఎందుకు ఈ వివక్ష బీసీలంటే ఎందుకు చిన్న చూపు బీసీలలో పుట్టడమే నేరమా అని ప్రశ్నించారు. బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లో సైతం బీసీలకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. బీసీ సంక్షేమ శాఖకు ప్రిన్సిపల్ సెక్రెటరీ, బీసీ కమిషనర్ పోస్టులను కూడా బీసీలకు ఇవ్వలేదని పేర్కొన్నారు. ఈ



దుస్థితి గతంలో ఎప్పుడు లేదని వాపోయారు. బీసీ సంక్షేమ శాఖలో ఎటువంటి అభివృద్ధి లేదని తెలిపారు. ఇతర పోస్టులకు నాన్ బీసీలను నియమించడంతో బీసీ ఉద్యో గులను వేధిస్తున్నారని ఆరోపించారు. బీసీ విద్యార్థులకు హాస్టల్ సీట్లు దొరకక చదువు మనుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ సంక్షేమ శాఖ బీసీ వ్యతిరేక శాఖగా మారిందని వాపోయారు. సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని పోకల్ పోస్టులలో బీసీ ఉద్యోగులకు అన్యాయం జరగకుండా సరిదిద్దాలని కోరారు.

## చాదర్‌ఘాట్ పీఎస్ పరిధిలో పటిష్ట భద్రతా..

- సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి..
- యువత, విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం : సీఐ బ్రహ్మ మురారి




నవతెలంగాణ–చార్మినార్

పాతబస్తీలోని రద్దీ ప్రాంతమైన చదర్‌ఘాట్‌లో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు పటిష్ట చర్యలు చేపడుతున్నారు. గాంధీ బస్‌స్టేషన్, కోఠి, మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, సంతోష్‌నగర్ వైపు వెళ్లే ప్రధాన మార్గాలు ఇక్కడ కలవడంతో నిత్యం భారీగా వాహనాల రాకపోకలు సాగుతుంటాయి. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణతో పాటు సైబర్ నేరాల నివారణ, యువత–విద్యార్థుల భద్రత, రాత్రివేళ పెట్రోలింగ్, అనుమానాస్పద కార్యకలాపాలపై నిఘాకు పోలీసులు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ అంశాలపై చదర్‌ఘాట్ సీఐ బ్రహ్మ మురారి కాసాని 'నవతెలంగాణ'తో మాట్లాడారు.

**నవతెలంగాణ: చదర్‌ఘాట్ పరిధిలో ప్రధాన సమస్యలు ఏమిటి?**

**సీఐ:** చదర్‌ఘాట్ కీలక ప్రాంతం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు, వాహనాలు వస్తుంటాయి. ట్రాఫిక్ రద్దీతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు సమాన ప్రాధాన్యం ఇస్తున్నాం. సమస్యలు తలెత్తే ప్రాంతాలను గుర్తించి చర్యలు తీసుకుంటున్నాం.

**నవతెలంగాణ: ట్రాఫిక్ నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?**

**సీఐ:** రద్దీ ప్రాంతాల్లో అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నాం. ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుంటూ వాహనాల రాకపోకలు సజావుగా జరిగేలా చూస్తున్నాం. ఉదయం, సాయంత్రం రద్దీ సమయాల్లో ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. రోడ్లపై వాహనాలను నిలపకుండా ప్రజలకు సూచిస్తున్నాం.

**నవతెలంగాణ: యువత, విద్యార్థుల భద్రతపై మీ చర్యలు ఏమిటి?**

**సీఐ:** విద్యాసంస్థల పరిసరాలు, విద్యార్థులు, యువత ఎక్కువగా సంచరించే ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచుతున్నాం. యువతను తప్పుదారి పట్టించే కార్యకలాపాలపైనా నిఘా కొనసాగుతోంది. విద్యార్థులు ఏ సమస్య ఎదురైనా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకు రావాలి. తల్లిదండ్రులు కూడా పిల్లలతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలి.

**నవతెలంగాణ: సైబర్ నేరాలపై ప్రజలకు ఎలాంటి సూచనలు చేస్తున్నారు?**

**సీఐ:** సైబర్ నేరాల విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. బ్యాంకు, పోలీసు లేదా ప్రభుత్వ అధికారులమని చెప్పి ఫోన్ చేసే వ్యక్తులను నమ్మి వ్యక్తిగత వివరాలు ఇవ్వకూడదు. ఓటీపీ, పాస్‌వర్డ్, ఏటీఎం, బ్యాంకు ఖాతా వివరాలను ఎవరితోనూ పంచుకోకూడ దు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకూడదు. ఉద్యోగాలు, పెట్టుబడులు, బహుమతులు, రుణాల పేరుతో వచ్చే సందేశాలపై జాగ్రత్తగా ఉండాలి. సైబర్ మోసానికి గురైతే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలి.

**నవతెలంగాణ: పెట్రోలింగ్, బందోబస్తు ఎలా కొనసాగిస్తున్నారు?**

**సీఐ:** పరిస్థితులకు అనుగుణంగా పెట్రోలింగ్, బందోబస్తు నిర్వహిస్తున్నాం. ముఖ్యమైన ప్రాంతాల్లో పోలీసుల ఉనికి ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. రాత్రివేళల్లోనూ పెట్రోలింగ్ కొనసాగిస్తూ అనుమానాస్పద పరిణామాలను ముందుగానే గుర్తించి నివారించేలా సిబ్బందికి సూచనలు ఇస్తున్నాం.

**నవతెలంగాణ: ప్రజలు పోలీసులకు ఎలాంటి సహకారం అందించాలి?**

**సీఐ:** శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అవసరం. ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. ఏ సమస్య ఉన్నా పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించేందుకు ప్రజలు సంకోచించా ల్సిన అవసరం లేదు.

**నవతెలంగాణ: ప్రజలకు మీ సందేశం ఏమిటి?**

**సీఐ:** ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన బాధ్యత. ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ నేరాల నివారణ, యువత–విద్యార్థుల భద్రతకు నిరంతరం కృషి చేస్తున్నాం. ప్రజలు పోలీసులకు సహకరిస్తూ చట్టాలను గౌరవిస్తే మరింత ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించగలం. ప్రజల భద్రత విషయంలో రాజీ లేకుండా వ చదర్‌ఘాట్ పరిధిలో పూర్తి భరోసా కల్పించడమే మా లక్ష్యం.

## బతుకమ్మ అతిపెద్ద పండుగ



- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

నవతెలంగాణ-అంబర్‌పేట

తెలంగాణలో బతుకమ్మ పండుగ మహిళలకు అతిపెద్ద పండుగ అని, అక్టోబర్ 17న అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలను విజయవంతం చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం అంబర్‌పేట చే నెంబర్ చౌరస్తా మహా ప్రతాప్ ఫంక్షన్ హాల్ లో బీజేపీ అంబర్‌పేట నియోజకవర్గం ఆధ్వర్యంలో మహిళా చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ.. రాష్ట్రంలో బతుకమ్మ పండుగకు ఒక ప్రత్యేకత ఉందని, మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో పండుగను ఆడుతూ పాడుతూ నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కృష్ణ యాదవ్, బీజేపీ పార్టీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గౌతమ్ రావు, కార్యదర్శి ఓ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ వై అమృత, కన్నె ఉమా రమేష్ యాదవ్, సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడెల్లి అజయ్ కుమార్, స్వప్న,కవిత,రజిత, ఝాన్సీ రెడ్డి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి



- ప్రభుత్వ సలహాదారుడు హనుమంతరావు

నవతెలంగాణ-అంబర్‌పేట

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని, మహిళలు స్వయం శక్తితో ఎదగాలని అందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ సలహాదారులు, మాజీ ఎంపీ వి. హనుమంతరావు అన్నారు. తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్, మైనార్టీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో మంగళవారం మైనార్టీ మహిళలకు ఇందిరమ్మ మైనార్టీ మహిళ శక్తి స్కీం కింద 150 మందికి కుట్టుమిషన్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మహిళలకు కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పేద ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబెదుల్లా కోత్వాల్, మాజీ కార్పొరేటర్లు విజయ్ కుమార్ గౌడ్,పులి జగన్, బీఆర్ఎస్ నాయకులు అప్రోచ్ పటేల్, లింగ రావు, బుచ్చిరెడ్డి, మహేష్ ముదిరాజ్, నాయకులు ఆర్ లక్ష్మణ్ యాదవ్, రావుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
బుధవారం | అక్టోబర్ 07, 2026 | www.navatelangana.com

# ఆర్ఎఫ్‌పీటీసీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

**నవతెలంగాణ-సిటీబ్యూరో**

హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మంగళవారం కింగ్‌కోఠి క్లస్టర్ పరిధిలోని ఆర్ఎఫ్‌పీటీసీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా హాజరు రిజిస్టర్, రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఔషధాల లభ్యత, లాబొరేటరీ కేంద్రాన్ని, వివిధ రికార్డులు. పరిశుభ్రత పరిస్థితులను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలనీ, సమయపాలన పాటించాలని సూచించారు. నాన్ కమ్యూనికేబుల్ డిసీస్ సర్వే, స్క్రీనింగ్, ఫాలో అప్ ప్రతిరోజూ చేసి తప్పకుండా సమాచారాన్ని అప్లోడ్ చేయాలని సూచించారు. అన్ని రకాల మందులను పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానల్లో నిల్వ ఉంచుకోవాలని కోరారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్ ను అర్హులైన బాలికలకు త్వరితగతిన ఇప్పించాలని సూచించారు. అనంతరం గర్భిణుల సంరక్షణ, శిశు టీకాలు, అంటువ్యాధుల నివారణ, సీజనల్ వ్యాధులు నియంత్రణ, మలేరియా, డెంగీ, చికున్‌గునియా నివారణకు ఇంటింటి ఆరోగ్య సర్వేలను సమర్థవంతంగా నిర్వహించడంతోపాటు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. డీఎంఅండ్‌హెచ్‌ఓ వెంట ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సాయిబాబా, వైద్యాధికారులు, సిబ్బంది ఉన్నారు.



# వృద్ధులకు ప్రేమతో సేవ చేయాలి

**నవతెలంగాణ-బడంగ్‌పేట్**

వృద్ధులు భారం కాదని, వారికి ప్రేమ, ఆప్యాయతతో సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని శ్రీరామ వృద్ధాశ్రమం నిర్వాహకులు రాం బాబు బొల్లంపల్లి అన్నారు. మంగళ వారం కుర్మల్‌గూడలోని శ్రీరామ వృద్ధాశ్రమంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కుటుంబాలకు దూర టంగా లేదా వివిధ కారణాలతో ఒంటరిగా జీవిస్తున్న వృద్ధులకు అండగా నిలుస్తూ ఆశ్రమం మాన వతా సేవలను కొనసాగిస్తోంద న్నారు.వృద్ధులకు ప్రశాంతమైన, సురక్షితమైన వాతావరణంతో పాటు కుటుంబ సభ్యుల మాదిరిగా ప్రేమ, ఆప్యాయత, గౌరవాన్ని అందిస్తున్నా మని తెలిపారు. వృద్ధుల అవసరాల ను గుర్తించి సంరక్షణ, పోషకా హారం, ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిగత అవసరాల్లో సహాయం అందిస్తు న్నామన్నారు. ఒంటరితనానికి గురికాకుండా వారితో ఆత్మీయంగా మెలుగుతూ మానసిక ప్రశాంతత కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.వృద్ధాప్యంలో ఆరోగ్య సంరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని, అవసరమైన సమ యంలో వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలి పారు. పండుగలు, ప్రత్యేక రోజుల ను వృద్ధులతో కలిసి నిర్వహిస్తూ వారి జీవితాల్లో ఆనందాన్ని నింపు తున్నామన్నారు. వృద్ధులను నిర్లక్ష్యం చేయకుండా వారి జీవిత అనుభవాలను గౌరవించి, వారికి సమయం కేటాయించాలని కోరారు. వృద్ధుల సంక్షేమానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని, సేవా భావం కలిగిన దాతలు ముందుకు వచ్చి ఆశ్రమ సేవలకు సహకరిం చాలని విజ్ఞప్తి చేశారు. శ్రీరామ వృద్ధాశ్రమం: ప్లాట్ నం.115, ఎన్ఎఫ్ కుర్మల్‌గూడ, నాదర్‌గుల్ డివిజన్, బడంగ్‌పేట్ సర్కిల్, హైదరాబాద్. హెచ్‌పీ పెట్రోల్ పంప్ ఎదురుగా.సంప్రదించండి: 8019779801, 9493725800 నెంబర్లకు అని తెలిపారు.





వెంకటరెడ్డి నగర్ లో దుర్గామాత ఆగమన్ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు గడ్డం సాయి కిరణ్, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

# ఉపాధ్యాయుడి కుటుంబానికి పీఆర్‌టీయూ-టీఎస్ చేయూత

- ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి చేతులమీదుగా ఆర్థిక సహాయం అందజేత

**నవతెలంగాణ-సిటీబ్యూరో**

హైదరాబాద్ జిల్లా బండ్లగూడ మండల పరిధిలోని జీబీపీఎస్ బైరూన్ గౌలిపుర పాఠశాల ఉపాధ్యా యుడు శివ ప్రసాద్ అకాల మరణం పట్ల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి, విచా రం వ్యక్తం చేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థి స్తూ, ఉపాధ్యాయుడి కుటుంబానికి పీఆర్‌టీయూ-టీఎస్ సంఘం తరపు న చేయూతను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడు తూ.. శివ ప్రసాద్ మరణం ఉపా ధ్యాయ రంగానికి తీరని లోటని, వారి కుటుంబానికి పీఆర్‌టీయూ-టీఎస్ ఎల్లవేళలా అండగా ఉంటుం దని భరోసా ఇచ్చారు. ఉపాధ్యా యుల సంక్షేమం కోసం సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ చైర్మెన్ సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుపతి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేష్ గౌడ్, ఆనంద్ కుమార్ రెడ్డి, రాష్ట్ర జిల్లా బాధ్యులు రాజేంద్ర ప్రసాద్, వెంకట్ రెడ్డి, సురేష్ రెడ్డి, సురేందర్, శ్రీనివాస్, లింగయ్య, గోవర్ధన్, పాల్వాయి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొని పరామర్శించారు.

---

**BEFORE THE HON'BLE DEBT RECOVERY TRIBUNAL-1: AT HYDERABAD**
**IA No.2535 of 2026**
**IN**
**MA.IR 1154 of 2026**
**IN**
**O.A. NO. 323 OF 2025**

BETWEEN:
1. Kante Mallesh, S/O. Kante Narsimha, R/o: 14-117, Seethavarigudem, Pochampally, Yadadri Dist, Telangana-508284.
2. Kante Mamatha, W/o. Kante Mallesh, R/o: 14-117, Seethavarigudem, Pocham pally, Yadadri Dist, Telangana 508284.
................ Petitioners/defendants

AND

Indian Overseas Bank, Adarshnagar Branch, 5-9-3-5A, Paigah Plaza Building palace colony Road, New MLA Quarters, Adarshnagar, Bashirbagh,Hyderabad-500063, Represented by its Constituent Attorney and 4 others
.....Respondent/Applicant

TO
1. **M/s.BRIZTRON SOFTECH PRIVATE LIMITED,** Registered office/ Corporate Office: Door No.8-3-191/24, 4th floor, Teja Paradise, Vengalrao Nagar, Hyderabad , Telangana – 500 038.
2. **Thumuluri Sridevi, W/o. Thanneru Naresh Kumar,** R/o. Flat No.511, Green Court, Apartments, Raghavareddy Function Hall, Nizampet, Kukatpally, Hyderabad -500 085, Telangana
3. **Thanneeru Naresh Kumar, S/o. Thanneeru VenkatasubbaRao,** Flat No.511, Green Court Apartments, Raghavareddy Function Hall, Nizampet, Kukatpally, Hyderabad -500 085, Telangana

**NOTICE**

Please take notice that the above named petitioners filed the IA NO 2535 /2026 in MA. IR 1154/2026 in OA. NO 323/2025 **to condone the delay of 202 days in filing the petition to set aside the exparte order dated 08-01-2026 in OA NO. 323 OF 2025. The honorable tribunal is pleased to ordered notice to No.1 to 3 above and** posted the Matter on 19/10/2026 at 10.30 am for hearing before the Honorable Presiding officer, DRT-I Hyderabad. You are directed to appear before this Hon'ble Tribunal on 19-10-2026 at 10.30 a.m. either in person or through an Advocate . Otherwise, this Hon'ble tribunal will proceed with matter in your absence.

**T. VIDYA RANI**
ADVOCATE
F.NO 501
SVR's Surya Arcade,
1-10-244 Ashoknagar,
Hyderabad -20

---

**IN THE COURT OF THE HON'BLE XIth JUNIOR CIVIL JUDGE:CITYCIVIL COURT AT: SECUNDERABAD.**
**O.S.No. 691 of 2026**

**Between:**
Amar Prasad Bandaru & Oths ...Plaintiffs
And
To Whomsoever it may concern and another ...Defendants
To,
To Whom so ever it may concern (Defendant No.1)

Take notice that the above suit is filed against "To whom so ever it may concern" and another and is arrayed as Defendant No.1. If any-one is interested they are directed to appear in person or through Advocate before the Hon'ble Court on the date of 29-10-2026 at 10.30 A.M. else the matter will be heard and decided in their absence.

**// By order of Court //**

**Sd/-**
**Counsel for Plaintiffs**
**(Sri YVS) Y.V.Kishore**
**H.No.6-1-343/2,**
**Padmarao Nagar,**
**Secunderabad.**

---

**BEFORE THE HON'BLE V SENIOR CIVIL JUDGE, CCC, HYDERABAD**
**O.S. No. 664 of 2024**

**Between:**
Ravi Suri S/o Late Dr.C.Roy
Aged about 50 years Business,
Road No.4 Banjara Hills,
Hyderabad ...Plaintiff
Vs
Mr. Kallem Pandu Ranga Reddy & Others ...Defendants

Addressed to:
1.Mr. Kallem Pandu Ranga Reddy Aged 60 years, S/o K. Tirupathi Reddy Hno.2-156, Near GHMC Office Road, Patancheru, Medak Telangana - 502319.
2.Mr.K.Rohit Reddy Aged 33 yrs, S/o K. Pandu Ranga Reddy Hno.2-156, Near GHMC Office Road, Patancheru, Medak Telangana - 502319.
3.Mr.K.Pranav Reddy, Aged 29yrs, S/o K.Pandu Ranga Reddy, Hno.2-156, Near GHMC Office Road, Patancheru, Medak - Telangana - 502319.
4.Mr. Kandala Praveen Reddy Aged 51 years, S/o Late K. Sri Hari Reddy R/o Flat No.203, III Floor, JKM Avenue Apartment, Opp: Himayathnagar Post Office., Hyderabad - 500029.

Please take notice that that above suit filed by plaintiff against all of you for specific performance of the agreement of sale dt: 04-04-2016 and other Ancillary Reliefs stands posted for your appearance before he said court on 16-10-2026, at 10:30 am and in case, you should fail to appear in person or through your counsel at the said time and date, the matter will be decided in your absence.

**K.Ranganathan**
**(Advocate )**
**Counsel for plaintiff**
10-3-18/A/2 to 5, East marredpally
SECUNDERABAD-500017
Ph: 27731424

---

**IN THE COURT OF THE VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD**
**O. S. No. 2742 of 2025**

**Between:**
**Canara Bank, Narayanaguda Branch** **...Plaintiff**
And
**Sri Ravindra Ratolikar & 2 Others** **..Defendants**
To
**Sri. Sanjeeva Deshmukh**
H.No.5-1-221, Jambagh, Hyderabad-500095
**...Defendant**

Whereas the Plaintiff has instituted a Summary Suit under Order XXXVII CPC for recovery of **Rs.8,87,290.75** with interest and costs, you, the Defendant, are hereby called upon to enter appearance within 10 days from the date of publication of this notice. Failing which, the Plaintiff shall be entitled to obtain a decree as prayed for

**//BY ORDER OF THE COURT//**
**M/s. Chavan & Associates Law Firm**
**Advocates & Solicitors,**
**Adv. Chavan Dhananjay Chamber**
at Flat No.101, 1st Floor, MJ Khiaban Apartment, H.No.3-4-851/Part, above Sri Veerabhadra Kirana Stores, Barkatpura Chaman, Hyderabad-500027.
(M) 9833023625; (O) 040 2932 3625;
Email: caalawfirm@outlook.com
Counsel for the Plaintiff

---

## PUBLIC NOTICE

THIS IS TO INFORM TO ALL GENRAL PUBLIC THAT MR TIPPERNENI LAKSHMI PRASAD AND OTHERS ATTEMPTING TO SALE PLOTS IN D NO.67-1-6 SURVEY NO 164/3 MUNICIPAL WARD NO.29 BLOCK NO 67 EXTENT ACER 4.00 GUNTAS DIVIDED INT PLOTS AT RAMANAIHPETAVIDYUTHNAGAR,OPP, Vinayak temple. LB Nagar P.O. KAKINADA.AP HERE BY CAUTIONED THAT WE CLAIM RIGHTS AND INTERESTS IN AFORESAID SCHEDULE PROPERTY AND ACCORDING TO THAT THE GENEREAL PUBLIC HEREBY CAUTIONED NOT TO PURCAHSE FROM TIPPERNENI LAKSHMI PRASAD AND OTHERS.

**ISSUED BY**
**P SRIRAMACHANDRAMURTHY**
**DR P VENKAT RAO**
**PATURI RAMJI**
**PATURI SRIHARI**
**+44 20 7983 4000**

---

## DOCUMENT LOST- PUBLIC NOTICE

The General Public are hereby informed that my client Sri. Kandikanti Ashok, S/o.Ramulu, R/o.Plot No.45, CRPF Colony, Injapur Village, Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District, while travelling from Injapur to Vanasthalipuram via Sahebnagar on his motorcycle on 05/10/2026 during the evening hours, lost his Original Link Document, i.e., Sale Agreement-cum-General Power of Attorney (with Possession) bearing Document No.1062/ 2008, dated 10/03/2008, registered before the Sub-Registrar Office, Vanasthalipuram. The said document relates to Plot No.45 (South Part), admeasuring 100 Sq. Yds., in Survey No.244, situated at Injapur Village, Abdullapurmet Mandal, Ranga Reddy District. It is hereby informed that the said original document is lost and is not in the possession of my client. If anybody finds or comes across the said original document, they are requested to kindly contact the undersigned Advocate at the address/phone number given below.

**N.SANTHOSH KUMAR**
**Advocate**
Off: Plot No: 20, Durga Nagar colony, Phase-2, Injapur Village,Abdullapurmet Mandal, Ranga Reddy District.
Cell No: 9848933543

---

**BEFORE THE HONOURABLE DISTRICT CONSUMER COMMISSION-II AT:HYDERABAD**
**C.C.NO. 191 2026**

**Between:**
1. Uppara Nagaveni, D/o. Uppara Thimmaiah, Aged about 23 years, Occ: Nil, R/o. 2-62, Rangepalli Village, Somandepalli Mandal, Sri Sathya Sai District, Andhra Pradesh-515122 Email:nagaveni-uppara9@Gmail.com,
Phone No: 9347784601 ...Complainant

AND

Career Pedia,
Rep. by its Managing Director
Rahul Reddy Mabbu, Cabin No.1,
First Floor, A & A Lake Front,
Opposite Durgam Cheruvu,
Hyderabad - 500081, Telangana.
...Opposite Party No. 1
Varthana Finance Pvt. Ltd.,
Rep. by its Manager, Registered Office at Varasiddhi, 3rd Floor, 5 B.C-110, Service Road, Third Block, HRBR Layout,
Bangalore - 560043.
Email: care@varthana.com
Phone: 080-68455777.
...Opposite Party No. 2
To,
...Opposite Party No. 1

Please note that, the above named Complainant have filed Consumer Case C.C.NO. 191 2026 directing the opposite parties to repay an amount of Rs.44,392/-along with interest at the rate of 24% per annum Any person or persons having any objection with regard to above case shall appear before the above court at 10:30 A.M. on 22.10.2026 either in person or through an advocate. Otherwise the matter will be decided as per law.

**#By the order of Court#**
**M. RAVI KUMAR**
**CH.RAJU**
**Advocate(s)**
#2-3-655/34, New Durga Nagar,
Amberpet, Hyderabad,
Telanagana - 500013,
Contact No.97007 80159.

---

## పబ్లిక్ నోటీసు

సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ శ్రీమతి రూషి హష్మి గారు వికారాబాద్ జిల్లా, పూడూరు మండలం, మిట్టకంకల్ గ్రామంలో గల సర్వే నెం. 93, 93/A, 94/A మరియు 94/AA లలో మొత్తం Ac.15.03 Guntas విస్తీర్ణం గల వ్యవసాయ భూమిని రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 414/2013, తేదీ 11-02-2013, SRO పరిగి, వికారాబాద్ జిల్లా ద్వారా కొనుగోలు చేసి, సదరు భూమికి యజమానిగా మరియు స్వాధీనదారుగా ఉన్నారు. నా క్లయింట్ తన ఫారం నుండి మన్నెగూడకు ప్రయాణిస్తున్న సమయంలో ఒరిజినల్ సేల్ డీడ్ డాక్యుమెంట్‌ను పోగొట్టుకున్నారు. ఒక కవర్‌లో ఉంచిన సదరు పత్రాల కోసం ఎంతగా వెతికినప్పటికీ అవి లభించలేదు. దీంతో నా క్లయింట్ చెంగోముల్ పోలీస్ స్టేషన్ను సంప్రదించగా, అక్కడ G.D. ఎంట్రీ నమోదు చేయబడింది. అనంతరం వెతికినప్పటికీ పత్రాలు లభించకపోవడంతో, పోలీస్ అధికారులు No. Misc/NOC/CGL-PS/VKB/2026, తేదీ 21-09-2026 గల సర్టిఫికెట్‌ను జారీ చేసి, పోయిన కవర్ మరియు అందులోని ఒరిజినల్ సేల్ డీడ్ లభించలేదని ధృవీకరించారు. కావున, సదరు కవర్ మరియు పత్రాలు ఎవరికైనా దొరికినట్లయితే లేదా ఎవరి వద్దనైనా ఉన్నట్లయితే, వాటిని నా క్లయింట్‌కు అప్పగించవలసిందిగా కోరడమైనది. అలాగే, ఈ విషయమై ఎవరికైనా ఏవైనా క్లెయిమ్‌లు లేదా అభ్యంతరాలు ఉన్నట్లయితే, తగిన ఆధార పత్రాలతో 7 (ఏడు) రోజులలోపు క్రింద సంతకం చేసిన న్యాయవాదిని సంప్రదించవలెను. 7 (ఏడు) రోజుల అనంతరం చేయబడే ఎటువంటి క్లెయిమ్ లేదా అభ్యంతరం పరిగణనలోకి తీసుకోబడదు. అనంతరం నా క్లయింట్ సదరు ఆస్తికి సంబంధించిన సర్టిఫైడ్ కాపీని ఒరిజినల్‌గా పరిగణిస్తూ ఆస్తికి సంబంధించిన వ్యవహారాలను కొనసాగిస్తారు. కావున ఈ పబ్లిక్ నోటీసు జారీ చేయడమైనది.

**బొంగోని సాయిరాం గౌడ్**
**అడ్వకేట్**
లా ఛాంబర్స్,
4-3-324/1, II & III ఫ్లోర్స్,
బ్యాంక్ స్ట్రీట్, కోఠి, హైదరాబాద్.
మొబైల్ నెం. 9963077666

---

**IN THE COURT OF THE CHAIRMAN: M.A.C.T–CUM-XV ADDITIONAL DISTRICT JUDGE AT: IBRAHIMPATNAM.**
**O.P.No. 8 of 2024**

**Between:**
Amboth Nanu and others ...Claimants.
AND
Nareddy Koteswar Reddy and others ...Respondents.
To,
G.Chenna Reddy S/o.Mohan Reddy, age: Major, Occu:Business & Agriculture, R/o.H.No.9-7-138/1, Yadagiri Nagar Road, Champapet, Hyderabad .....R3

Please take notice that the above named petitioner filed the above O. P against you, Nareddy Koteswar Reddy and Bussu Praveen Kumar Reddy, seeking compensation. The said case is stands posted on 15-10-2026 for your appearance. Therefore you are hereby required to be present before the Court of the Hon'ble Chairman, M.A.C.T-Cum- XV Addl. District Judge, at Ibrahimpatnam on 15-10-2026 at 10.30 a.m., either in person or through an Advocate, failing which the case will be decided Ex-Parte.

**//BY ORDER OF THE COURT//**
**V.Jagan Mohan,**
**Advocate.**
**Counsel for the Petitioner.**

---

## పబ్లిక్ నోటీస్

దీని ద్వార సర్వసాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు మండలం, చిట్కుల్ గ్రామంలోని "లీగ్ ప్రైమ్ అవెన్యూ" (HMDA లేఅవుట్ పర్మిట్ నెం.000349/LO/Plg/HMDA/2021) లో గల ప్లాట్ నెం.318 (విస్తీర్ణం 462.85 చదరపు గజాలు) కు సంబంధించిన అసలు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.6429/2025 (తేదీ: 21-03-2025, జాయింట్ సబ్-రిజిస్ట్రార్-2, పటాన్చెరు ఆఫీసు నందు రిజిస్టర్ అయినది) 05.09.2026 తేదీన పొరపాటున కనిపించకుండా పోయినది / పోగొట్టుకోబడినది.

ఆస్తి వివరములు (హద్దులు) : ఉత్తరం: ప్లాట్ నెం.319, దక్షిణం : ప్లాట్ నెం. 317, తూర్పు: ఇతరుల స్థలం, పడమర: 30 అడుగుల రోడ్డు

సదరు అసలు డాక్యుమెంట్ దొరికినవారు దానిని దుర్వినియోగం చేయకుండా, దయచేసి కింద పేర్కొన్న చిరునామాలో గానీ లేదా ఫోన్ నంబరులో గానీ సంప్రదించి అందజేయగలరు. అందించిన వారికి తగిన బహుమానం (రివార్డు) ఇవ్వబడును.

తేదీ: 07.10.2026
స్థలం సంగారెడ్డి / హైదరాబాదు

S. Madhusudhan Rao, Advocate
Flat No.102, Siddhartha Residency,
Kavuri Hills, Madhapur,
Hyderabad 500081.

చిరునామా : RACESH C PATEL (Owner) ప్లాట్ నెం.7, బృందావన్, ఆనంద్ నగర్ కాలనీ, న్యూబోయిన్పల్లి, సికింద్రాబాద్ / హైదరాబాద్-500011, తెలంగాణ. ఫోన్ నెం : 9849397780

---

**IN THE COURT OF THE CHAIRMAN: M.A.C.T –CUM-XV ADDITIONAL DISTRICT JUDGE AT IBRAHIMPATNAM.**
**O.P.No. 10 of 2024**

**Between:**
Amboth Lalu and others ...Claimants.
AND
Nareddy Koteswar Reddy and others ...Respondents.
To,
G.Chenna Reddy S/o. Mohan Reddy, age: Major, Occu:Business & Agriculture,R/o. H.No.9-7-138/1, Yadagiri Nagar Road, Champapet, Hyderabad. ...R3

Please take notice that the above named petitioner filed the above O. P against you, Nareddy Koteswar Reddy and Bussu Praveen Kumar Reddy, seeking compensation. The said case is stands posted on 15-10-2026 for your appearance. Therefore you are hereby required to be present before the Court of the Hon'ble Chairman, M.A.C.T-Cum- XV Addl. District Judge, at Ibrahimpatnam on 15-10-2026 at 10.30 a.m., either in person or through an Advocate, failing which the case will be decided Ex-Parte.

**//BY ORDER OF THE COURT//**
**V.Jagan Mohan,**
**Advocate.**
**Counsel for the Petitioner.**

---

**IN THE COURT OF THE PRL.SENIOR CIVIL JUDGE: AT BHONGIR YADADRI- BHUVANAGIRI DIST(T.G)**
**O.S NO. 312 OF 2024**

**Between;**
1.Thirumani.Shankaraiah S/O. Late Anjaiah, aged about 63 years occu: Agriculture,
2. Thirumanai. Parvathamma w/o. Shankaraiah, aged 55 years, Occ: Agriculture, Both R/O. Annampatla village, Bibinager mandal, Yadadri-Bhuvanagiri Dist,. ...Plaintiffs
And
Karri Veera Venkata Satyanarayana Reddy s/o. Rama Krishna Reddy, aged 54 years Occ: Business, R/O. H.NO.3-64, Street no.8, Habsiguda, Hyd-500007. ...Defendant

**NOTICE**

Please take notice that the above suit filed by the plaintiff against you for suit for perpetual Injunction to not to interfere in to the suit schedule property same is posted for your appearance on 14-10-2026 at 10-30 A.M. You may therefore appear on the above date in person or through an Advocate duly instructed without fail, if you not appear the suit will be heard and decided as set expert.

**(BY ORDER OF THE COURT)**
**S.NARSIMHA YADAV,**
**ADVOCATE, BHONGIR TOWN.**
**YADADRI-BHUVANAGIRI DIST.**
**Cell no.7780365696**

---

**BEFORE THE HONOURABLE DISTRICT CONSUMER COMMISSION-II , AT:HYDERABAD**
**C.C.NO. 193 2026**

**Between:**
Annapu Reddy Triveni.W/o.Jagan Mohan Reddy R/o.H.No.1-53,
Near Anjaneya Swamy Temple,
Main Road, Mannesultan Palem,
Bellamkonda, Palnadu - 522411.
Email: pelluritriveni3@gmail.com
Phone No.7981949411 ...Complainant

AND

Career Pedia,
Rep. by its Managing Director
Rahul Reddy Mabbu, Cabin No.1,
First Floor, A & A Lake Front,
Opposite Durgam Cheruvu,
Hyderabad-500081, Telangana.
...Opposite Party No. 1
Varthana Finance Pvt. Ltd.,
Rep. by its Manager, Registered Office at Varasiddhi, 3rd Floor, 5 B.C-110, Service Road, Third Block, HRBR Layout, Bangalore - 560043. Email:care@ varthana .com Phone: 080-68455777.
...Opposite Party No. 2
To,
...Opposite Party No. 1

Please note that, the above named Complainant have filed Consumer Case C.C.NO. 193 2026 directing the opposite parties to repay an amount of Rs.64,111/- along with interest at the rate of 24% per annum Any person or persons having any objection with regard to above case shall appear before the above court at 10:30 A.M. on 22.10.2026 either in person or through an advocate. Otherwise the matter will be decided as per law.

**#By the order of Court#**
**M. RAVI KUMAR**
**CH.RAJU**
**Advocate(s)**
#2-3-655/34, New Durga Nagar,
Amberpet, Hyderabad,
Telanagana - 500013,
Contact No.97007 80159.

---

**BEFORE THE HONOURABLE DISTRICT CONSUMER COMMISSION-II AT:HYDERABAD**
**C.C.NO. 190 2026**

**Between:**
1.Peddireddy Shruthi D/o.
Thirupathi Reddy, age about: 28 years, Occ: Nil, R/O. 4-20,
Singaram( Dongala), Dongala Singram, Shayampet, Waranagal, Telangana-506349. Peddireddy. shruthi12@gmail.com
Phone No. 7702480602 ...Complainant

AND

Career Pedia,
Rep. by its Managing Director
Rahul Reddy Mabbu, Cabin No.1,
First Floor, A & A Lake Front,
Opposite Durgam Cheruvu,
Hyderabad-500081, Telangana.
...Opposite Party No. 1
Varthana Finance Pvt. Ltd.,
Rep. by its Manager, Registered Office at Varasiddhi, 3rd Floor, 5 B.C-110, Service Road, Third Block, HRBR Layout,
Bangalore - 560043. Email: care@varthana.com
Phone: 080-68455777.
...Opposite Party No. 2
To,
...Opposite Party No. 1

Please note that, the above named Complainant have filed Consumer Case C.C.NO. 190 2026 directing the opposite parties to repay an amount of Rs.. 93,896/- along with interest at the rate of 24% per annum Any person or persons having any objection with regard to above case shall appear before the above court at 10:30 A.M. on 22.10.2026 either in person or through an advocate. Otherwise the matter will be decided as per law.

**#By the order of Court#**
**M. RAVI KUMAR**
**CH.RAJU**
**Advocate(s)**
#2-3-655/34, New Durga Nagar,
Amberpet, Hyderabad,
Telanagana - 500013,
Contact No.97007 80159.

---

**IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE AT BHONGIR**
**O.S.NO. 20 OF 2022**

**BETWEEN:**
Mr. B. Sathaiah ...Plaintiff
AND
Mr. D Aravindra Kumar and others ....Defendants

**NOTICE**

**To,**
Gundla Lava Reddy S/o. Yadi Reddy, aged about 51 years, Occ: Business, R/o. H.No. 1-10-1/255/ 57, Sai Nagar Colony, Kushaiguda, Medchal-Malkajgiri dist. ...Defendant No.3

Please take notice that the above named plaintiff filed the above suit for deceleration of title, perpetual Injunction and cancellation of registered GPA, ASGPA & Sale Deed against the above named defendant No.3 and others and the abovecase posted to 13-10-2026 for your appearance. In spite of this notice if you the above named defendant No.3 fails to appear before the above said court on 13-10-2026 at 10:30 A.M. either in person are through an advocate failing which the matter will be decided on merits

**( By order of the court)**
**Sd/-**
**Nakkala Malleshwar**
**Advocate-Bhongir**
**Cell No. 9248059997**

---

**IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT SECUNDERABAD**
**O.S No.710 of 2026**

**Between:-**
1.Mr.K Pramod Jain S/o Mr. Karinidan Jain, Age 69 years, Occ: Business, R/o 10-2-224/1, West Marredpally, Opp Basant Sheloy Nursing Home, Secunderabad-26, T.S, India.
2. Mrs. Sweta Jain W/o Abhishek Jain, D/o Mr.K Pramod Jain Age 42 years, Occ: Housewife, R/o Plot No.115, Old Vasavi Nagar, Karkhana, Secunderabad-15, T.S, India.
3.Mr.Rahul Kumar Jain S/o Mr.K Pramod Jain, Age 40 years, Occ: Business, R/o 10-2-224/1, West Marredpally, Opp Basant Sheloy Nursing Home, Secunderabad-26, T.S, India.
4.Mr.Piyush Jain S/o Mr.K Pramod Jain, Age 37 years, Occ: Business, R/o 10-2-224/1, West Marredpally, Opp Basant Sheloy Nursing Home, Secunderabad-26, T.S, India. Plaintiff No. 1 to 4, are Rep by GPA Holder Mr. K Pramod Jain S/o Mr. Karinidan Jain, Age 69 years, Occ: Business, R/o 10-2-224/1, West Marredpally, Opp Basant Sheloy Nursing Home, Secunderabad-26, T.S, India.
....Plaintiffs/Petitioners
AND
1.The Tahsildhar Marrepally MRO Office CGW9+55C, Mahendra Hills, East Marredpally, Secunderabad, T.S-26
To
2.All Concerned
....Defendants/Respondents
All Concern

Please take the Notice that in OS No.710 of 2026 on the file of the Hon'ble XI Junior Civil Judge, City Civil Court At Secunderabad. This is to inform that All Concern i.e., the general public (Defendant No.2) that the plaintiffs have filed the above suit for declaring themselves and obtaining the Legal Heirs status of Late Mrs. Maya Jain expired on 07-02-2025. Any person having any objection may appear before the above Honorable Court on 05-11-2026 at 10.30 am either in person or through your counsel with material papers if any.

**(BY ORDER OF THE COURT)**
**N. VIMAL KUMAR**
**ADVOCATE**
Off:3-4-218, Flat No.202, Arihant Darshan Apartment, Kachiguda, Hyderabad-27 Ph: 9396537756

---

**BEFORE THE HONOURABLE DISTRICT CONSUMER COMMISSION-II, AT:HYDERABAD**
**C.C.NO. 194 2026**

**Between:**
1.L.Neelesh,S/o.L. Maruthi,
Aged about 24 years, Occ: Nil,
R/o. H.No. 191-333/1, Road No.2,
191 Colony, Nizampet,
Hyderabad-500090.
Email: saineelesh4@Gmial.com
Phone No: 7095793106 ...Complainant

AND

Career Pedia,
Rep. by its Managing Director
Rahul Reddy Mabbu, Cabin No.1,
First Floor, A & A Lake Front,
Opposite Durgam Cheruvu,
Hyderabad - 500081, Telangana.
...Opposite Party No. 1
Credit Fair Capital,
Rep. by its Manager, 4TH Floor,
Plot No-5, Surya Mahal, Bharucha Road, Kala Ghoda, Mumbai,
Maharashtra.
...Opposite Party No. 2
To,
...Opposite Party No. 1

Please note that, the above named Complainant have filed Consumer Case C.C.NO. 194 2026 directing the opposite parties to repay an amount of Rs. 93,880/- along with interest at the rate of 24% per annum Any person or persons having any objection with regard to above case shall appear before the above court at 10:30 A.M. on 22.10.2026 either in person or through an advocate. Otherwise the matter will be decided as per law.

**#By the order of Court#**
**M. RAVI KUMAR**
**CH.RAJU**
**Advocate(s)**
#2-3-655/34, New Durga Nagar,
Amberpet, Hyderabad,
Telanagana - 500013,
Contact No.97007 80159.

---

**IN THE COURT OF THE DISTRICT JUDGE-1 AND EX-OFFICIO MEMBER OF MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL, AHMEDPUR, TALUKA AHMEDPUR & DISTRICT LATUR. (MAHARASHTRA STATE)**
**M.A.C.P. No. 54/2025**

Raisa & 4 Ors.Vs.Pornima & 2Ors
Exh. No. 21.

To,
RESPONDENT NO.1.
Pornima S/o. Ravi Waghmare
Age- 40 Yrs, Occu. Business,
R/o. H.No.B1-305, LIG Colony,
Annojiguda, Singapore Township,
Ghatkesar, Medchal M-Giri,
Medchal M-Giri, Telangana-
501301 Owner of Truck No.
TS-07-UN-4786

Take notice that the above named petitioner, claimants have made application to this tribunal claiming compensation U/Sec. 166 Motor V. Act from you. You being one of the above said respondent No.1 is hereby warned to appear before this tribunal in person or by a pleader duly instructed on the Dated 01/12/2026 at 11.00 a.m. in District Judge-1 & Ex-Officio Member of MACT, Ahmedpur. It show cause against the application, failing where in the said M.A.C.P. application will be heard and determined ex-parte.

Given under my hand and seal of this court this 06/10/2026.

**//By Order//**
**Superintendent**
**District Court-1 Ahmedpur.**
**Dist. Latur.**
**Maharashatra (State)**

---

**IN THE COURT OF THE CHAIRMAN: M.A.C.T –CUM-XV ADDITIONAL DISTRICT JUDGE AT IBRAHIMPATNAM.**
**O.P.No. 9 of 2024**

**Between:**
Vangala Manemma and others ...Claimants.
AND
Nareddy Koteswar Reddy and others ...Respondents.
To,
G.Chenna Reddy S/o. Mohan Reddy, age: Major, Occu: Business & Agriculture, R/o. H.No.9-7-138/1, Yadagiri Nagar Road, Champapet, Hyderabad. ...R3

Please take notice that the above named petitioner filed the above O. P against you, Nareddy Koteswar Reddy and Bussu Praveen Kumar Reddy, seeking compensation. The said case is stands posted on 15-10-2026 for your appearance. Therefore you are hereby required to be present before the Court of the Hon'ble Chairman, M.A.C.T-Cum- XV Addl. District Judge, at Ibrahimpatnam on 15-10-2026 at 10.30 a.m., either in person or through an Advocate, failing which the case will be decided Ex-Parte.

**//BY ORDER OF THE COURT//**
**V.Jagan Mohan,**
**Advocate.**
**Counsel for the Petitioner.**

---

**IN THE COURT OF THE HON'BLE 1st ADDITIONAL SENIOR CIVIL JUDGE MEDCHAL–MALKAJGIRI DISTRICT, NEREDMET**
**I.A. No. 881 of 2025**
**IN**
**O.S. No. 181 of 2013**

**Between:**
Rajeshwari Balraj Yelgulwar W/o B.N.Yelgulwar, aged about 67 yrs Occupation: Housewife R/o Apt 12, Mulund, Guru Kripa Society, Opp. St.Mary's School, Trimurthi Marg, Mulund West, Mumbai – 400080.
...Petitioner/Plaintiff No. 1
AND
Naini Chanda Amar Raj (Died, represented through LRs) S/o Late Naini Ramaswamy, aged about 70 years Occupation: Retired Government Employee R/o H.No. 1-7-913/12/1, Ramnagar, Musheerabad, Hyderabad.
...Respondent / Plaintiff No. 2
AND
2. Naini Etender S/o Late Naini Ramaswamy, aged about 56 years Occupation: Private Employee Presently R/o 3212 Mason Drive, Plano, TX 75025, USA Repre sented by GPA Holder Balraj Nagnath Yelgulwar, aged 70 years R/o B.N. Yelgulwar, 12, Mulund, Guru Kripa Society, Opp.St.Mary's School, Trimurthi Marg, Mulund West, Mumbai – 400080.
3.Pragnya @ Apoorva Naini D D/o Late Naini Vivekanand,aged about 25 years Occupation: Student R/o 102 Pallemoni Livings, Sneha Nagar, Street No. 8, Habsiguda, Hyderabad – 500003.
4.Mrs.Indra Devi W/o Late Naini Vivekanand, aged about 53 years Occupation: Housewife R/o 102 Pallemoni Livings, Sneha Nagar, Street No. 8, Habsiguda, Hyderabad–500003.
...Respondents
/Defendants No. 2 to 4

**NOTICE**

The above-named petitioner/plaintiff has filed O.S. No. 181 of 2013 for partition and separate possession against the respondents, along with I.A. No. 881 of 2025 seeking amendment of the suit schedule property. The Hon'ble Court has permitted service of notice to Respondent No. 3 and Respondent No. 4 by way of publication. You are hereby directed to appear before the Hon'ble Court on 12-10-2026 at 10:30 A.M., either in person or through an Advocate. Failure to appear will result in the matter being decided ex parte ( Since earlier court notices have remained unserved) against you.

**(BY ORDER OF THE HON'BLE COURT)**
**Yeddu Prabhaker**
**(Advocate)**
Flat No. 203, Sri Sai Residency,
CPR Colony, Quthbullapur, Near
Chintal, Hyderabad – 500045,
Telangana State
Mobile: 9030562404
COUNSEL FOR PLAINTIFF /
PETITIONER NO. 1

---

**IN THE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE: R.R.DISTRICT AT: L.B.NAGAR**
**I.A.No.175 of 2025**
**in**
**I.A.No.690 of 2023**
**in**
**I.A. No. 1331 of 2017**
**in**
**I.A.No.714 of 2012**
**In**
**O.S.No.1006 of 2008**

**Between:**
G.Ramchanderjee & others
...Petitioners/Petitioners/Petitioner/ Petitioners/Plaintiffs
And
Gogikar Baloji & others
...Respondents/Respondents/Respondents/Respondents/Defendants
To,
1.U.Babu Rao S/o. late Jaganatha Rao, R/o.4-8-609, Gowliguda, Hyderabad.
2.U.Surya Rao S/o.Late Jaganatha Rao R/o. 3-1-452/1, Nimboliadda, Hyderabad.

Please take notice that the above mentioned I.A.No.175 of 2025 in O.S.No. 1006 of 2008 filed by the Petitioners/Plaintiffs against you, to receive document and same is posted for your appearance on 16-10-2026 at 10-30 A.M. before the above said Court. Therefore, you are directed to appear on the said date and time either in person or through authorized Advocate else the matter will be decided as per the material available on recode.

**(BY ORDER OF THE COURT)**
**D.Mohan Reddy**
**Advocates**

---

## PUBLIC NOTICE

The General Public is hereby informed that my client SMT.INTURI PRIYANKA, W/o. PACHVA PRAMOD KUMAR, Aged about 35 years, R/o. Plot No.115/A, Road No.12, Munz Villa, Banjara Hills, Hyderabad-500034. My client represents me that she has lost Original Link documents vide Registered of Sale Deeds vide Doct. Nos.1). Document No. 1-2008-001302, 2). Document No. 1-2005-002555, 3). Document No. 1-2005-002554 and 4). Document No. 1-2002-003636 of Plot Nos. 11, 12, 13, 14 & 15, in Survey No. 184/D, Situated at B. Madharam, within Suryapet Municipal Limits, Suryapet District, Telangana State while travelling from JBS to LB Nagar by Bus No.290 on 03rd October, 2026 at about 04.00 PM and in this regard she has lodged a police complaint, if anyone finds the aforesaid original sale deed referred above the same may be returned to the undersigned and further the public are hereby warned not to deal with any persons in respect of the above referred property without the knowledge of my client and if any persons whomsoever have any claim over the above referred property possessing the original sale deed. The same may be lodged to the undersigned within 07 days from the date of this notice failing which it shall be deemed that there are no claims or objections from any other person whomsoever.

**C.P.SIVANAND**
**Advocate**
#P.No.40, Picket, Vijaynagar Colony,
Behind Nanking Restaurant,
Secunderabad-26, TG.(M):9014944729

---

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: KUSHAIGUDA**
**TRANSFER O.P.No. 15 OF 2026**

**Between:**
Mr.Lakshmi Narendra Babu Somisetty, S/o:Late Satyanranana, Aged about:52yrs, Occ: Pvt. Employee, Permanent resident of Flat No.401, H.No.2-2-1129/1.Swagruha Sinivas Apartment, Ramalayam Street, New Nallakunt Hyderabad-500044, Telangana Presently working and residing at 713, Crest Book Dr, Flower Mound TX75028, Repre sented by his Registered Special Power of Attorney Holder Mr.Muppidi Sunil Kumar, S/o: M.Venkatesham, A/a.54yrs, Occ: Business R/o:H.No.7-2-493, Mankamma thota Karimnagar Telangana State. ....Petitioner
AND
1.Smt.B.Padma, W/o:B.Anjaiah A/a :34 yrs, Occ: House wife, R/o: H.No.4-300/26/B, Venkata Sai Nagar, Annogiguda, Pocharam Municipality, Ghatkesar Mandal, MedchalMalkajgiri District.
2.Smt.M.Laxmi, W/o:M.Srinu Aged about:43yrs, Occ: House Wife R/o: H.No.4-300/26/1, Venkata Sai Nagar, Annogiguda, Pocharam Municipality, Ghatkesar Mandal, MedchalMalkajgiri District.
3.Smt.Kondala Hemalatha, W/o. Kondala Chandra Mohan, A/a.44 yrs, Occ:Housewife, R/o.H.No. 4-1-224, Rajiv Nagar,Nacharam, Hyderabad 500076
4.Joint sub-Register Ghatkesha, Medchal-Malkajgiri District.
...Respondents

**NOTICE TO RESPONDENT No. 3**

To,
Smt.Kondala Hemalatha, W/o. Kondala Chandra Mohan, R/o. H.No. 4-1-224, Rajiv Nagar, Nacharam, Hyderabad 500076

TAKE NOTICE that the above-named petitioner, Mr. Lakshmi Narendra Babu Somisetty, represented by his Registered Special Power of Attorney Holder, Mr. Muppidi Sunil Kumar, has filed the above Transfer Petition seeking transfer of O.S. No. 889 of 2025, pending on the file of the Hon'ble I Additional Junior Civil Judge-cum-V Additional Judicial Magistrate of First Class, Medchal-Malkajgiri District at Medipally, to the file of the Hon'ble Principal Junior Civil Judge-cum-IV Additional Judicial Magistrate of First Class, Medchal-Malkajgiri District at Medipally, where O.S. No. 1 of 2024 is pending, so that both the suits may be tried together and disposed of by a common judgment, or by such coordinated trial as may be deemed appropriate by the Hon'ble Court. You are hereby called upon to appear either in person or through a duly authorized pleader before the Hon'ble Principal District Judge, Medchal-Malkajgiri District at Kushaiguda, on 04.11.2026 at 10:30 A.M., and show cause, if any, against the relief sought in the above Transfer Petition. In default of your appearance, the above Transfer Petition will be heard and determined in your absence and in accordance with law. Given under the orders of the Hon'ble Court.

**(By Order of the Court)**
**N.SeetaLaxmi**
**Advocate,**
17-1-388/P/37 Saidabad,
Hyderabad, 9849169616.



నవతెలంగాణ-బేగంపేట

సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో కొండపురం మహేష్ యాదవ్, ఆనంద్ పాటిల్, అరుణ్ భట్, చందు వర్మలు ప్రత్యేక పూజలు చేశారు.


నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
14
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
బుధవారం | అక్టోబర్ 07, 2026 | www.navatelangana.com


## తార్నాక బ్రాంచ్ స్కూల్‌ను మూసివేయాలి

- డీఈఓ ఆఫీస్‌లో ఎమ్మార్పీఎస్ వినతి



నవతెలంగాణ- ఉస్మానియా యూనివర్సిటీ

తార్నాకలోని ఖమ్మం శ్రీ చైతన్య గ్లోబల్ ఒలింపియాడ్ స్కూలు పేరును శ్రీ చైతన్య స్కూల్‌గా మార్చుకొని విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్న తార్నాక బ్రాంచ్ స్కూల్‌ను వెంటనే మూసివేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు హైదరాబాద్ జిల్లా డీఈఓ ఆఫీసులో అసిస్టెంట్ డైరెక్టర్ బి. శ్రీనివాస రెడ్డిని కలిసి, పాఠశాల పర్మిషన్‌ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ బి. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంద్రు నరసింహారావు మాదిగ, నాయకులు సురేష్ మాదిగ, అజయ్ కుమార్ మాదిగ ఉన్నారు.

## గోదావరి జలాల వినియోగానికి
# మౌలిక వసతులు సిద్ధం చేయాలి

- తట్టిఖానా, బంజారాహిల్స్ రిజర్వాయర్లను పరిశీలించిన జలమండలి ఎండీ
- అగ్రసేన్ సర్కిల్–తట్టిఖానా మధ్య ప్రతిపాదిత 900 మి.మీ. ప్రధాన పైప్‌లైన్ అలైన్‌మెంట్ పరిశీలన
- కేబీఆర్ పార్క్ పరిసరాల్లో వివిధ జలవనరుల అనుసంధానానికి మిస్సింగ్ లింకుల గుర్తింపు
- ట్యాంకర్ల ప్రయాణ, ఫిల్లింగ్ సమయం తగ్గించేలా అదనపు ఫిల్లింగ్ పాయింట్లు ఏర్పాటు చేయాలి
- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కొత్త రిజర్వాయర్ల నిర్మాణానికి స్థలాలను గుర్తించాలి



నవతెలంగాణ - సిటీబ్యూరో

సంవత్సరం 2027 చివరి నాటికి నగరానికి అందుబాటులోకి రానున్న అదనపు గోదావరి జలాలను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు అవసరమైన నీటి సరఫరా మౌలిక వసతులను ఇప్పటి నుంచే సిద్ధం చేయాలని జలమండలి ఎండీ కె. అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన తట్టిఖానా, బంజారాహిల్స్ రిజర్వాయర్ ప్రాంగణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నీటి సరఫరా వ్యవస్థ, ప్రతిపాదిత పైప్‌లైన్లు, ట్యాంకర్ ఫిల్లింగ్ సదుపాయాలు, భవిష్యత్ అవసరాలపై అధికారులతో సమీక్షించారు. అగ్రసేన్ సర్కిల్ నుంచి తట్టిఖానా రిజర్వాయర్ వరకు ప్రతిపాదించిన 900 మి.మీ. వ్యాసం గల ఎంఎస్ ప్రధాన పైప్‌లైన్ అలైన్‌మెంట్‌ను ఎండీ పరిశీలించారు. ఈ పైప్‌లైన్ ద్వారా ప్రశాసన్‌నగర్ రిజర్వాయర్ మెయిన్,వెంకటగిరి రిజర్వాయర్ ఇన్‌లెట్ మెయిన్‌లను పరస్పరం అనుసంధానం చేయాలని ప్రతిపాదించారు.ఈఅనుసంధానంతో తట్టిఖానా రిజర్వాయర్‌కు నీటి సరఫరా మరింత బలోపేతం కావడంతో పాటు 2027 చివరి నాటికి అందుబాటులోకి వచ్చే అదనపు గోదావరి జలాలను సమర్థవంతంగా వినియోగించుకునే అవకాశం ఉంటుందని అధికారులు వివరించారు. కేబీఆర్ పార్క్ పరిసరాల్లో అమల్లో ఉన్న వన్‌వే ట్రాఫిక్ విధానాన్ని దృష్టిలో ఉంచుకుని ట్యాంకర్ల ప్రయాణ సమయాన్ని తగ్గించేలా అనువైన ప్రాంతాల్లో కొత్త ట్యాంకర్ ఫిల్లింగ్ పాయింట్లను గుర్తించాలని ఎండీ ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న ఫిల్లింగ్ పాయింట్లపై ఒత్తిడి తగ్గడంతో పాటు ట్యాంకర్లు వేగంగా ప్రజలకు చేరుకునేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. అదేవిధంగా ట్యాంకర్‌కు నీరు నింపే సమయాన్ని తగ్గించేందుకు అవసరమైన చోట్ల పంపింగ్ సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు.

**కేబీఆర్ పార్క్ చుట్టూ మిస్సింగ్ లింకుల గుర్తింపు:**

కేబీఆర్ పార్క్ పరిసరాల్లో అందుబాటులో ఉన్న వివిధ జలవనరులను పరస్పరం అనుసంధానించి అవసరాన్ని బట్టి ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి నీటిని మళ్లించేందుకు వీలుగా మిస్సింగ్ లింకులను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. తద్వారా నీటి సరఫరా వ్యవస్థ మరింత సమర్థవంతంగా, అవసరాలకు అనుగుణంగా పనిచేసేలా చూడాలన్నారు. 2027 చివరి నాటికి అందుబాటులోకి వచ్చే అదనపు గోదావరి జలాలను పూర్తిస్థాయిలో వినియోగించుకునేందుకు అవసరమైన కొత్త రిజర్వాయర్ల నిర్మాణానికి అనువైన స్థలాలను ఇప్పటి నుంచే గుర్తించాలని స్పష్టం చేశారు.

అనంతరం బంజారాహిల్స్ రిజర్వాయర్ ప్రాంగణాన్ని పరిశీలించిన ఎండీ.. ప్రతిపాదిత కాంపౌండ్ వాల్ నమూనాను పరిశీలించారు. ప్రాంగణంలో వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం లేకుండా ప్రస్తుతం ఉన్న ట్యాంకర్ ఫిల్లింగ్ పాయింట్లను అనువైన ప్రాంతాలకు మార్చేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భవిష్యత్ పరిపాలనా, నిర్వహణ అవసరాలను దృష్టిలో ఉంచుకుని బంజారాహిల్స్ రిజర్వాయర్ ప్రాంగణంలోనే కొత్త సెక్షన్, సబ్ డివిజన్ కార్యాలయాల నిర్మాణానికి అనువైన స్థలాన్ని గుర్తించాలని అధికారులను ఆదేశించారు. అదనపు జలాలు అందుబాటులోకి వచ్చిన తర్వాత మౌలిక వసతుల కోసం ఎదురుచూడకుండా, ఇప్పటి నుంచే పైప్‌లైన్లు, రిజర్వాయర్లు, అనుసంధాన వ్యవస్థలను ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేయాలని ఎండీ అశోక్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రభు, కిరణ్ కుమార్, పాటు సంబంధిత జీఎం తదితర అధికారులు పాల్గొన్నారు.

- ఖైరతాబాద్‌లో ఆశావాహుల పోటాపోటీ పర్యటనలు
- అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలతో ద్వితీయ శ్రేణి నేతల సంబరాలు
- మళ్లీ తెరపైకి పాత నేతలు
- ధనార్జనే ధ్యేయంగా సాగే ఓ 'వైట్ కాలర్ ఉద్యోగం'లా మారిపోతున్న రాజకీయం




## ఎన్నికలొస్తేనే
# ప్రజలు గుర్తుకొస్తారా..?

నవతెలంగాణ –బంజారాహిల్స్

ఒకప్పుడు రాజకీయం అంటే సేవ, త్యాగానికి నిదర్శనంగా ఉండేది. కానీ నేడు అది ధనార్జనే ధ్యేయంగా సాగే ఓ 'వైట్ కాలర్ ఉద్యోగం'లా మారిపోయిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇన్నాళ్లూ ఖైరతాబాద్ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారాన్ని ఏ ప్రజాప్రతినిధి గానీ, రాజకీయ పార్టీల నేతలు గానీ పట్టించుకున్న దాఖలాలు లేవు. గడిచిన రెండేళ్లుగా బస్తీలు, కాలనీల్లో సమస్యలు అలానే తిష్టవేసి ఉన్నా "ఎక్కడ వేసిన గొంగడి అక్కడే" అన్న చందంగా పరిస్థితి తయారైంది. అయితే నెల రోజులుగా పరిస్థితుల్లో మార్పు వచ్చింది. మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్, కాంగ్రెస్ నాయకురాలు పి. విజయారెడ్డి, బీజేపీ నేత చింతల రామచంద్రారెడ్డిలు మీడియా ఛానళ్లలో ఆర్భాటం చేస్తూ, తామే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసినట్లు ప్రకటనలు గుప్పిస్తున్నారని స్థానికుల నుంచి ఆరోపణలు వస్తున్నాయి.

**అసెంబ్లీ, కోర్టు తీర్పుల నేపథ్యంలో చలనం**

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అభ్యర్థిత్వం, అనర్హత అంశంపై అసెంబ్లీ స్పీకర్, కోర్టు తీర్పుల నేపథ్యంలో అన్ని పార్టీల నాయకులు ఒక్కసారిగా చురుగ్గా ప్రజల్లోకి వెళ్తున్నారు. ఇన్నాళ్లూ సైలెంట్‌గా ఉంటూ సొంత పనులు చూసుకున్న నేతలు.. ఇప్పుడు కేవలం ఎమ్మెల్యే పదవి కోసమే మళ్లీ ప్రజల ముందుకు వస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. మరోవైపు, ఖైరతాబాద్ జోలికి ఇప్పట్లో వెళ్లొద్దంటూ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఎన్నికల సంఘానికి స్పష్టం చేసిన నేపథ్యంలో, నియోజకవర్గానికి చెందిన ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు సంబరపడుతున్నారు.

**'జెన్-జీ' నాడిని పట్టలేకపోతున్న సీనియర్లు**

ఖైరతాబాద్ నియోజకవర్గంలో సుమారు 35 శాతానికి పైగా యువత (Gen-Z) ఓట్లు ఉన్నాయి. అయితే ఆయా పార్టీల సీనియర్ నాయకులు మాత్రం నేటి యువత ఆలోచనలకు అనుగుణంగా మారలేకపోతున్నారు. జెన్-జీ యువత వేస్తున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక అయోమయంలో పడుతున్నారు. మరోపక్క ప్రధాన పార్టీల సీనియర్ నేతలు తమను పట్టించుకోవడం లేదని ద్వితీయ శ్రేణి నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. "కొత్త నీరు వచ్చి పాత నీరు కొట్టుకుపోయింది" అన్నట్లుగా నేతల ప్రవర్తన ఉందంటూ బహిరంగంగానే దుమ్మెత్తిపోస్తున్నారు. ఏళ్లకు ఏళ్లుగా కుటుంబాలను, సమయాన్ని, సొంత డబ్బులను పార్టీ కోసం వెచ్చించినప్పటికీ తమకు తగిన గుర్తింపు, పదవులు ఇవ్వలేదని బీజేపీ నేత చింతల రామచంద్రారెడ్డి వైఖరిపై కొందరు సొంత పార్టీ నాయకులే ఆరోపణలు గుప్పిస్తున్నారు.

**రేసులోకి కవిత పార్టీ, టీడీపీ..?**

ఈసారి ఖైరతాబాద్ ఎన్నికల బరిలో కల్వకుంట్ల కవిత నాయకత్వంలోని పార్టీ అభ్యర్థులను దింపేందుకు సమాయత్తమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో కొన్ని బస్తీలు, కాలనీలకు చెందిన నేతలు ఆమె వైపు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. అలాగే తెలంగాణలో పనులు ముగించుకుని ఏపీకే పరిమితమైందనుకున్న కూటమి పార్టీ (టీడీపీ) కూడా ఈ ఎన్నికలపై ఆసక్తి చూపడం స్థానికంగా చర్చనీయాంశమైంది.

**మళ్లీ తెరపైకి పాత నేతలు!**

ఒకప్పుడు నియోజకవర్గంలో ఓ వెలుగు వెలిగిన మాజీ కార్పొరేటర్లు గొల్లబోయిన రాజు యాదవ్, పెళ్లికళ మహేష్ యాదవ్‌లు మళ్లీ క్రియాశీలకం అవుతున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లోనే రాజు యాదవ్ ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు ప్రయత్నించినా, కొందరు నేతల వలన వెనక్కి తగ్గాల్సి వచ్చింది. నియోజకవర్గంలో బీసీ సామాజిక వర్గం ఓట్లు దాదాపు 35 శాతం ఉండటం, దళితులు, మైనార్టీలను కలుపుకొని పోతే విజయం సాధించవచ్చనే అంచనాతో ఈ ఇద్దరు మాజీ కార్పొరేటర్లు మళ్లీ పావులు కదుపుతున్నారు. బీసీ వర్గానికి చెందిన నేతలు కావడం, కార్పొరేటర్లుగా పనిచేసిన అనుభవం ఉండటంతో ఈసారి పోటీలో నిలవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# తలసాని శ్రీనివాస్ జన్మదిన వేడుకలు





నవతెలంగాణ-బేగంపేట

మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలను మంగళవారం నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. తర్వాత అన్నదాన కార్యక్రమాలు ప్రారంభించారు. మోండా మార్కెట్ లో నిర్వహించిన వేడుకలలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ చిత్రపటానికి చిరు వ్యాపారులు పాలాభిషేకం చేశారు.

**బేగంపేట డివిజన్...**

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని మాజీ కార్పొరేటర్ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఆయన ప్రారంభించారు.

**విద్యార్థులకు ఆర్థిక సాయం..**

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో తలసాని సాయి కిరణ్ యాదవ్ 6 గురు పేద విద్యార్థులకు ఫీజు కోసం ఒకొక్కరికి 10 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు.

**మోండా డివిజన్ లో..**

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదినం సందర్భంగా మోండా డివిజన్ లోని మార్కెట్ లో మధు, పాట్ మార్కెట్ లో జనరల్ మార్కెట్ ట్రేడర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు తలసాని సాయి కిరణ్ యాదవ్ హాజరయ్యారు. తర్వాత కేక్ కట్ చేశారు. స్థానికంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, మార్కెట్ ప్రధాన కార్యదర్శి మధు, నాయకులు వెంకటేష్ జాదవ్, మహేందర్, హమీద్, ఆసీఫ్, సంతోష్, ఆయూబ్ తదితరులు పాల్గొన్నారు.

**బన్సీలాల్ పేట డివిజన్..**

డివిజన్ లోని జబ్బార్ కాంప్లెక్స్ వద్ద మాజీ కార్పొరేటర్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్ అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. అదేవిధంగా బోయిగూడలోని ఫ్లోరా హోటల్ వద్ద నిర్వహించిన వేడుకలలో ఆయన పాల్గొని కేక్ కట్ చేశారు.



సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన అనిల్..తర్వాత పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.






## పాత నేరస్తుడి అరెస్ట్

- పెట్టుబడి పేరుతో రూ.25 లక్షల మోసం

నవతెలంగాణ - బంజారాహిల్స్

అధిక వడ్డీలు ఆశచూపి పెట్టుబడుల పేరుతో రూ.25 లక్షలు మోసం చేసిన పాత నేరస్తుడిని బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధురాల రోసిరెడ్డి అనే వ్యక్తి పలువురి వద్ద పెట్టుబడులు సేకరిస్తూ మోసాలకు పాల్పడుతున్నాడు. తనకు తెలిసిన 'ఫార్చ్యూన్ 99 హోమ్స్' అనే సంస్థలో పెట్టుబడి పెడితే అధిక వడ్డీలు ఇస్తానని, ఒకవేళ ఇవ్వలేకపోతే స్థిరాస్తులు రాసిస్తానని నమ్మబలికాడు.

ఈ క్రమంలోనే ఒక బాధితుడి వద్ద రూ. 25 లక్షలు స్వీకరించాడు. డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో, ఒప్పందం ప్రకారం జడ్చర్ల వద్ద ఉన్న వెయ్యి చదరపు గజాల స్థలాన్ని రాసిచ్చాడు. ఆ తర్వాత బాధితులకు ముఖం చాటేసి, తన చిరునామా మారుస్తూ తప్పించుకు తిరగడం మొదలుపెట్టాడు. దీంతో మోసపోయామని గ్రహించిన బాధితులు బంజారాహిల్స్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. రోసిరెడ్డిపై గతంలోనూ పలు మోసం కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

- పేదలకు అండగా ప్రభుత్వం
- ఎమ్మెల్యే నవీన్ యాదవ్



నవతెలంగాణ - జూబ్లీహిల్స్

బాధితుడి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన ఆర్థిక సాయం చెక్కును జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ అందజేశారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గం, రహమత్ నగర్‌లోని బంగారు మైసమ్మ దేవాలయం సమీపంలో నివాసముంటున్న చింతల నరేష్ కొన్ని రోజుల కిందట బైక్‌పై వెళ్తూ ప్రమాదానికి గురయ్యాడు. ఈ ఘటనలో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే నవీన్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన తక్షణమే స్పందించి బాధితుడి కుటుంబానికి అండగా నిలిచారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 4 లక్షల ఆర్థిక సాయం మంజూరయ్యేలా చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నరేష్ కుటుంబ సభ్యులకు రూ. 4 లక్షల విలువైన చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టకాలంలో ఉన్న పేద కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిరాం, గణేష్, భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్ల క్రమబద్ధీకరణ రద్దు చేయాలి

- ఫేక్ సర్టిఫికెట్ల అక్రమాలపై సీబీఐ, జడ్జితో విచారణ జరిపించాలి
- కొత్త జేఎల్ నోటిఫికేషన్ విడుదల చేయాలి
- ఓయూ, తెలంగాణ నిరుద్యోగ జేఏసీ డిమాండ్

నవతెలంగాణ - ఉస్మానియా యూనివర్సిటీ

2023 కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్ల క్రమబద్ధీకరణ ప్రక్రియను వెంటనే రద్దు చేయాలని, ఫేక్ సర్టిఫికెట్లతో రెగ్యులరైజ్ అయిన మొత్తం లెక్చరర్లను ఉద్యోగాల నుంచి తొలగించాలని జేఏసీ, తెలంగాణ నిరుద్యోగ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి, నిరుద్యోగ నేతలు మాట్లాడుతూ ఫేక్ సర్టిఫికెట్ల ఆధారంగా రెగ్యులరైజ్ అయిన 35 మంది కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్లను ఇంటర్మీడియట్ బోర్డు సర్వీసు నుంచి తొలగించడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. గెజిటెడ్ స్థాయి పోస్టులను ఎలాంటి పోటీ పరీక్షలు లేకుండా క్రమబద్ధీకరించడం వలన లక్షలాది మంది నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. 35 మంది తొలగింపుతోనే ఈ ప్రక్రియలో ఎంతటి అక్రమాలు, అవినీతి జరిగాయో స్పష్టమవుతోందని పేర్కొన్నారు. అర్హత లేని వారికి ప్రమోషన్లు ఇవ్వడం వలన ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే పేద, గ్రామీణ, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందక నష్టం జరుగుతుందన్నారు. ఈ మొత్తం క్రమబద్ధీకరణ వ్యవహారంపై సీబీఐ, లేదా రిటైర్డ్ న్యాయమూర్తితో సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. తప్పుడు డాక్యుమెంట్లను ఆమోదించిన ఇంటర్ బోర్డు అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి తక్షణమే స్పందించి, అక్రమాలకు నిలయంగా మారిన పాత క్రమబద్ధీకరణను రద్దు చేసి, నూతన జేఎల్ (JL) నోటిఫికేషన్ విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి, నిరుద్యోగ ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి, నిరుద్యోగ సంఘాల నాయకులు డాక్టర్ ఎస్. నాగేశ్వరరావు, ఓయూ శంకర్, ఉదయ్, అజయ్, మహేష్, వేదాంత మౌర్య, కిరణ్, రంజిత్, మనోజ్, విష్ణు పాల్గొన్నారు.



# సూపర్ సూప్స్...



**వాతావరణం వల్ల చాలా మంది జలుబు, దగ్గు, జ్వరం వంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటప్పుడు నోటికి ఏదీ అంతగా రుచించదు. ఇటువంటప్పుడు వేడి వేడి సూప్ తాగితో నోటికీ, గొంతుకు రెండింటికీ ఎంతో మంచిది. వేడి వేడి సూపు గొంతులోకి దిగుతుంటే వచ్చే ఆ హాయి ఎంతో బాగుంటుంది. అలాంటి రుచికరమైన, ఆరోగ్యకరమైన కొన్ని సూప్‌లను ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు. మరి వాటిని ఎలా చేసుకోవాలో ఈ రోజులు తెలుసుకుందాం...**

## మునక్కాడలతో..



**కావాల్సిన పదార్థాలు:** సన్నగా తరిగిన మునక్కాడలు - ఆరు నుంచి ఎనిమిది వరకు, తరిగిన అల్లంవెల్లులి, పచ్చిమిర్చి- చెంచా, పసుపు, మిరియాలపొడి- చిటికెడు, ఉప్పు, నీళ్లు, నూనె- సరిపడా.

**తయారు చేసే విధానం:** మునక్కాడలను కుక్కర్‌లో వేసి మూడు విజిల్స్ వచ్చేంత వరకు ఉడికించాలి. తర్వాత బయటికి తీసి మిక్సీ పట్టి ఆ మిశ్రమాన్ని పక్కకుపెట్టుకోవాలి. ఒక కడాయిలో నూనె పోసి వేడయ్యాక అల్లంవెల్లులి, పచ్చిమిర్చి, పసుపు వేసి కలపాలి. కాసేపయ్యాక మిక్సీ పట్టిన మునక్కాడ మిశ్రమం వేసి మొత్తం కలిసేలా కలపాలి. రెండు నిమిషాల తర్వాత కొద్దిగా నీళ్లు, ఉప్పు, మిరియాలపొడి వేసి కలిపి ఐదు నిమిషాలు మరగనివ్వాలి. అంతే వేడి వేడి మునక్కాడల సూప్ రెడీ.

## కొత్తిమీర నిమ్మరసం

**కావాల్సిన పదార్థాలు:** చిన్నగా తరిగిన కొత్తిమీర- కప్పు, నిమ్మరసం- రెండు చెంచాలు, నూనె, ఉప్పు, నీళ్లు- తగినన్ని, తరిగిన అల్లంవెల్లుల్లి, మిరియాలపొడి, కార్న్‌ఫ్లోర్- చెంచా.

**తయారు చేసే విధానం:** ఒక చిన్న పాత్రలో కార్న్‌ఫ్లోర్ వేసి నీళ్లు పోసి ఉండలు



లేకుండా కలపాలి. తర్వాత ఒక కడాయిలో నూనె పోసి వేడయ్యాక అల్లం వెల్లుల్లి, కొత్తిమీర వేసి ఐదు నిమిషాలు ఉడకనివ్వాలి. తర్వాత కార్న్‌ఫ్లోర్ మిశ్రమం, నీళ్లు, ఉప్పు, మిరియాలపొడి వేసి మరో ఐదు నిమిషాలు ఉడకనివ్వాలి. సూప్ ఉడికిన తర్వాత స్టవ్ ఆఫ్ చేసి నిమ్మరసం పిండాలి. కొత్తిమీరకు బదులు పుదీనా వేసి కూడా చేయొచ్చు.

## పాలకూరతో..

**కావాల్సిన పదార్థాలు:** పాలకూర కట్ట- ఒకటి (సన్నగా తరగాలి), ఉల్లిగడ్డ, అల్లంముక్క- చిన్నది, వెల్లుల్లిరెబ్బలు- రెండు, నూనె, నీళ్లు, ఉప్పు- తగినంత, మిరియాల పొడి, కార్న్‌ఫ్లోర్, నిమ్మరసం - చెంచా, పాలు - రెండు చెంచాలు.

**తయారు చేసే విధానం:** ఒక కడాయిలో నూనె పోసి వేడయ్యాక అల్లం, పచ్చిమిర్చి, పాలకూరను వేసి ఐదు నిమిషాలపాటు ఉడకనివ్వాలి. పాలకూర ఉడికాక స్టవ్ ఆఫ్ చేసి దించేసుకోవాలి. చల్లారాక ఆకుకూర మిశ్రమం, ఉప్పు, మిరియాలపొడి, నిమ్మరసం, నీళ్లు వేసి మిక్సీ పట్టుకోవాలి. ఒక చిన్న బౌల్‌లో కార్న్‌ఫ్లోర్‌లో పాలు పోసి ఉండలు లేకుండా కలపాలి. మిక్సీ పట్టిన మిశ్రమాన్ని ఒక పాత్రలోకి తీసుకుని కార్న్‌ఫ్లోర్ మిశ్రమాన్ని క్రీమీలా గార్నిష్ చేసుకుంటే సరి. ఎంతో హెల్దీ అయిన పాలక్ సూప్ రెడీ! పాలకూరకు బదులు బచ్చలికూర, ఇంకా ఏదైనా ఆకుకూరతో కూడా ఇలా సూప్ చేసుకోవచ్చు.





## ఉల్లికాడలతో..

**కావాల్సిన పదార్థాలు:** చిన్నగా, సన్నగా తరిగిన ఉల్లికాడలు- కప్పు, అల్లంవెల్లుల్లి- చెంచా(తరిగిన), బిర్యానీ ఆకు-ఒకటి, ఉప్పు, నూనె, నీళ్లు- సరిపడా, వెన్న, మిరియాలపొడి- చెంచా, కార్న్‌ఫ్లోర్- రెండు చెంచాలు, చక్కెర- చిటికెడు.

**తయారు చేసే విధానం:** ఒక చిన్న గిన్నెలో కార్న్‌ఫ్లోర్ వేసి కొద్దిగా నీళ్లు పోసి ఉండలు లేకుండా కలపాలి (చిక్కటి పేస్ట్‌లా అవుతుంది). తర్వాత ఒక పాన్ పెట్టి వెన్న కరిగించి బిర్యానీ ఆకు, ఉల్లికాడలు వేసి పది నిమిషాలపాటు వేగనివ్వాలి. తర్వాత కొద్దిగా నీళ్లు పోసి మరో రెండు నిమిషాలు ఉడకనివ్వాలి. కాసేపయ్యాక కార్న్‌ఫ్లోర్ మిశ్రమం వేసి కలిపి ఇంకాసేపు మరిగితే ఉల్లికాడల సూప్ రెడీ. ■

# ఉద్యోగం మీకో బ్రాండ్ ఇమేజ్

**ఉద్యోగం కేవలం లైఫ్ సెటిల్‌మెంట్‌కు కాదు. సమాజంలో మీకంటూ ఒక బ్రాండ్ ఇమేజ్‌ను తెచ్చిపెడుతుంది. అలాంటి వృత్తి జీవితాన్ని ఎంతలా ప్రేమిస్తే, కెరీర్‌లో అంతలా దూసుకుపోతాం. కానీ, కొంతమంది మాత్రం ఉద్యోగాన్ని ఒక జైలు శిక్షలా భావిస్తూ రోజులు వెళ్లదీస్తుంటారు. అయితే జాబ్‌లో అసంతృప్తిగా ఉంటూ ఇలా భారంగా బండి లాగితే కెరీర్ గ్రాఫ్ పడిపోతుంది. అంతేకాదు అప్పటివరకు గడించిన ఉద్యోగానుభవం పైనా రిమార్క్ పడే అవకాశాలు ఉంటాయి. అందుకే ఈ అసంతృప్తికి కారణమేంటో తెలుసుకొని వాటిని దూరం చేసుకోవడం మంచిది. ఇంతకీ, ఉద్యోగుల్లో అసంతృప్తికి దారి తీస్తున్న ఆ కారణాలేంటి? వాటి నుంచి బయటపడాలంటే ఎలాంటి టిప్స్ ఫాలో అవ్వాలో తెలుసుకుందాం.**

- కొంతమందికి ఎంత పనిచేస్తున్నా, దానికి తగ్గ ప్రతిఫలం దక్కదు. దాంతో వారి మనసులో 'ఎంత చేసినా వృథానే' అన్న భావన కలుగుతుంది. ఇది కూడా ఉద్యోగంపై ఇంట్రెస్ట్ తగ్గడానికి, కెరీర్ అసంతృప్తితో ముందుకు సాగడానికి కారణమవుతుంది.
- ఉద్యోగులు తక్కువ సంఖ్యలో ఉన్న కంపెనీల్లో ఎక్కువ పని భారం పడుతుంటుంది. దానివల్ల కూడా ఒత్తిడి ఎదురవుతుంది. జాబ్‌లో అసంతృప్తికి ఇదీ ఓ కారణమే.
- కొందరిలో ఏఐ వంటి కొత్త టెక్నాలజీల వల్ల తమ కొలువుకు ఎక్కడ ముప్పు వాటిల్లుతుందోనన్న భయం ఉంటుంది. నేటి రోజుల్లో ఉద్యోగ అసంతృప్తికి, ఒత్తిడికి కారణమవుతున్న వాటిల్లో ఇదీ ఒకటని చెప్పుకోవచ్చు.
- కొంతమంది ఉద్యోగుల విషయంలో తమ పైఆఫీసర్స్ నుంచి సరైన మద్దతు, ఆశించిన ప్రోత్సాహం దక్కదు. ఇది కూడా ఉద్యోగంలో అసంతృప్తి ఫీల్ కలగడానికి కారణమవుతుందంటున్నారు.
- జాబ్ చేసే మహిళలకు వర్క్-లైఫ్ బ్యాలన్స్ ముఖ్యం. ఈ రెండింటినీ బ్యాలన్స్ చేసుకున్నప్పుడే అటు పర్సనల్ లైఫ్ , ఇటు కెరీర్‌నూ ఆస్వాదించగలరు. కానీ కొందరు పలు కారణాల వల్ల దీన్ని బ్యాలన్స్ చేసుకోలేకపోతున్నారు. అది వారి వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాల్లో సంతృప్తి లేకుండా చేస్తుంది.
- ఆఫీస్ వాతావరణమే కాదు, సహోద్యోగులతో మంచి సత్సంబంధాలు లేకపోవడం వల్ల కూడా కొంతమందికి ఉద్యోగంలో సంతృప్తి ఉండదు.

**మరి ఏం చేయాలి?**

- రీజన్ ఏదైనా ఉద్యోగంలో అసంతృప్తి దరిచేరితే అది కెరీర్‌కే మంచిది కాదు. అందుకే ఈ అసంతృప్తిని వీలైనంత త్వరగా దూరం చేసుకోవడం మంచిది. ఈ క్రమంలో కొన్ని టిప్స్ పాటించడం మంచిది.
- ఉద్యోగంలో అసంతృప్తి భావనను దూరం చేసుకోవాలంటే పని వాతావరణాన్ని ఆహ్లాదకరంగా మార్చుకోవడం ముఖ్యం. కనుక మీ మనసుకు ప్రశాంతతనిచ్చే మొక్కలు, వస్తువులను ఏర్పాటుచేసుకోవడం, పనికి తగినవిధంగా ప్లాన్ వేసుకోవడం, మిమ్మల్ని ప్రోత్సహించే కొలీగ్స్‌తో ఫ్రెండ్ షిప్ చేయడం వంటివి చేయాలి.
- జీవితంలో ఎలాంటి టార్గెట్స్ లేకుండా ముందుకు సాగడం వల్ల కూడా ఒక దశలో అసంతృప్తికి లోనయ్యే ఛాన్స్ ఉంటుంది. అందుకే ఉత్సాహంగా



పనిచేయాలంటే కెరీర్‌కి సంబంధించి నిర్దిష్ట లక్ష్యాలను ఏర్పరచుకోండి.
- విశ్రాంతి లేకుండా వర్క్ చేయడం వల్ల ఒత్తిడి పెరుగుతుంది. దాంతో చేసే పని మీద ఇంట్రెస్ట్ కూడా తగ్గుతుంది. అందుకే మధ్యమధ్యలో బ్రేక్ తీసుకోవడం, చిన్న చిన్న డెస్క్ వర్కవుట్లు చేయడం వల్ల తిరిగి పునరుత్తేజితం పొందచ్చు. అలాగే అప్పుడప్పుడూ వర్క్ నుంచి షార్ట్ బ్రేక్ తీసుకొని ఫ్యామిలీతో కలిసి వెకేషన్లకూ ప్లాన్ చేసుకోవచ్చు. తిరిగొచ్చాక పనిపై పూర్తి దృష్టి పెట్టగలరు.
- ఉద్యోగ భద్రతకు సంబంధించిన భయాలు, అసంతృప్తుల్ని దూరం చేసుకోవాలంటే, మారుతోన్న సాంకేతికతలను బట్టి కొత్త స్కిల్స్ నేర్చుకోవడం ఉత్తమమైన మార్గం. ఇది కొత్త అవకాశాల్ని కల్పించడంతో పాటు కెరీర్ అభివృద్ధికి కూడా దోహదం చేస్తుంది.
- 'ఎంత వర్క్ చేసినా ఫలితం శూన్యం' అనుకునే బదులు, మీ పనితీరు, కంపెనీ డెవలప్‌మెంట్‌లో మీరు పోషించిన రోల్ గురించి పైఅధికారులకు తెలియజేయాలి. అందుకు సంబంధించి మీరు రూపొందించిన రిపోర్ట్స్ వారికి చూపించాలి. వారు మీ కష్టాన్ని తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటారు. తద్వారా మీ కెరీర్‌లో అసంతృప్తి దూరమవుతుంది. ■

## ఆ 45 ఎకరాల గుర్తింపునకు సర్వే చేయండి

( మొదటిపేజీ తరువాయి )

నమోదై ఉందని, కానీ తాజా సర్వేలో 343 ఎకరాల భూమి మాత్రమే ఉన్నట్టు గుర్తించామని అధికారులు ఈ సందర్భంగా వివరించారు. రికార్డులో ఉన్న భూమికి, వాస్తవంగా ఉన్న భూమికి మధ్య 45 ఎకరాల వ్యత్యాసం ఉందని వారు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆ 45 ఎకరాల భూమిని తేల్చేందుకు ఎర్రవల్లి, శివారు వెంకటాపురం గ్రామాల్లో సర్వేకు నోటిఫికేషన్ విడుదల చేయాలంటూ సీఎం అధికారులను ఆదేశించారు. సర్వే నెంబర్ 325 సమీపంలోనే మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, ఆయన కుటుంబ సభ్యులకు భూములు ఉన్నందున, వారి భూముల రికార్డులను సమర్పించాలని నోటీసులు జారీ చేస్తామని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. సర్వే నంబర్ 325లో గుర్తించే భూమిని స్థానికంగా అర్హులైన రైతులకు పంపిణీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అలాగే, తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబాల కోసం 'తెలంగాణ అమరవీరుల కాలనీ'ని నిర్మించాలని సీఎం ఆదేశించారు.అమరవీరుల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించి, అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలతో కాలనీని అభివృద్ధి చేయాలని సూచించారు. కాలనీ నిర్మాణ బాధ్యతలను గృహ నిర్మాణ శాఖకు అప్పగించాలని, వచ్చే జూన్ 2లోగా తెలంగాణ అమరవీరుల కాలనీ నిర్మాణాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. కొండపాక మండలం వెలికట్ట గ్రామ పరిధిలో అసైన్డ్ భూములు, మిషన్ భగీరథ భూములు మినహా మిగిలిన భూముల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ తోపాటు ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఎల్‌నినో నేపథ్యంలో రిజర్వాయర్లు, చెరువుల నీటిని జాగ్రత్తగా వినియోగించాలని సీఎం అధికారులకు సూచించారు. మల్లన్న సాగర్ నీటిని అనధికారికంగా వినిగియోంచే వారిని గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

**రాహుల్ గాంధీ అరెస్ట్ ప్రజా స్వామ్యనికి గొడ్డలి పెట్టు .: టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**

దేశంలో ఓట్ల తొలగింపు, సర్ ప్రక్రియ లో జరిగిన అక్రమాలపై ప్రశ్నించినందుకు లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ తో పాటు ఇండియా కూటమి నాయకులను అరెస్ట్ చేయడం ప్రజా స్వామ్య విధానాలకు గొడ్డలిపెట్టు లాంటిదని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. మంగళవారం ఢిల్లీలో ఆయన మీడియా తో మాట్లాడుతూ ఇండియా కూటమి ఆధ్వర్యంలో ప్రజా స్వామ్య యుతంగా, శాంతి యుతంగా ఈ.సి ముందు దీక్ష చేసేందుకు వెళ్తుంటే పోలీసులు అడ్డుకోవడం దారుణమని పేర్కొన్నారు. ఇది మోడీ నియంత పాలనకు నిదర్శమని దుయ్యబట్టారు.

## కరువు పరిస్థితులపై నివేదిక ఇవ్వండి

( మొదటిపేజీ తరువాయి )

ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, విపత్తుల నిర్వహణ శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, కార్యదర్శులు దాసరి హరిచందన, గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలోని 18 జిల్లాల్లో 320 మండలాల్లో తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడినట్టుగా ప్రాథమికంగా గుర్తించామని అధికారులు తెలిపారు. కరువు పరిస్థితులపై ప్రణాళిక, రెవెన్యూ, భూగర్భజలవనరులు, వ్యవసాయం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మంచి నీటి సరఫరా తదితర శాఖల నుంచి సమగ్ర వివరాలను సేకరించాలని సూచించారు. నిబంధనల ప్రకారం కరువు ప్రభావిత మండలాలను గుర్తించాలని ఆదేశించారు. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు కొనసాగిన నైరుతి రుతుపవనాల సీజన్‌లో నమోదైన వర్షపాతం సహా 12 ప్రామాణిక అంశాలను పరిగణనలోకి తీసుకుని సమగ్ర కరువు నివేదికను రూపొందించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలు, నిర్దేశిత ప్రమాణాలను పాటిస్తూ కరువు ప్రభావిత మండలాలను ప్రకటించే ప్రక్రియను చేపట్టాలని చెప్పారు. అలాగే దీనికి సంబంధించిన పూర్తి స్థాయి నివేదికను ఈనెలాఖర్లోగా మాసాంతంలోగా సిద్ధం చేయాలని సీఎస్ ఆదేశించారు. ఎల్ నినో ప్రభావంపై రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో, ఆ సమావేశానికి అవసరమైన అన్ని వివరాలతో సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని ఆయన అధికారులను కోరారు.

# ముంచుకొస్తున్న కరెంటు కష్టాలు

( మొదటిపేజీ తరువాయి )

పడిపోయింది. ఇదిలావుంటే పవన విద్యుదుత్పత్తి కూడా అంతంత మాత్రంగానే ఉంది. బగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్లలో మెయింటెనెన్స్ పనులు జరుగుతుండడంతో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. జల-పవన విద్యుదుత్పత్తి తగ్గడం, బగ్గు ప్లాంట్లలో జరుగుతున్న మెయింటెనెన్స్ పనులు, పెరిగిన పారిశ్రామిక డిమాండ్...ఇవన్నీ కలగలిసి విద్యుత్ కొరతకు కారణమయ్యాయని ఎలారా సెక్యూరిటీస్ పరిశోధక విశ్లేషకుడు రూపేష్ సంఖే 'రాయిటర్స్' వార్తా సంస్థకు తెలిపారు.

**బగ్గు ప్లాంట్లలో ఉత్పత్తి పెరిగినా...**

2023 ఆగస్ట్ తర్వాత విద్యుత్ కొరత అత్యధిక స్థాయికి చేరడం ఇదే మొదటిసారి. విద్యుత్ కొరత సెప్టెంబరులో 560 మిలియన్ కిలోవాట్ గంటలకు చేరింది. 2023 ఆగస్ట్ తర్వాత విద్యుత్ కొరతలో ఇదే అత్యధిక స్థాయి. రోజురోజుకూ పెరిగిపోతున్న విద్యుత్ డిమాండ్‌ను తీర్చడానికి బగ్గు ఆధారిత విద్యుదుత్పత్తిని గణనీయంగా పెంచినప్పటికీ కొరత తప్పడం లేదు. గత సంవత్సరం సెప్టెంబరుతో పోలిస్తే పోయిన నెలలో విద్యుదుత్పత్తి 13.3 శాతం పెరిగింది. కానీ జల విద్యుత్ ఉత్పత్తి పడిపోవడం, బగ్గు ప్లాంట్లలో జరుగుతున్న మెయింటెనెన్స్ పనుల కారణంగా ఉత్పత్తిలో ఏర్పడిన లోటును భర్తీ చేయడం సాధ్యపడడం లేదు. గ్రిడ్ ఇండియా డేటా ప్రకారం సుమారు 41 గిగావాట్ల సామర్థ్యం కలిగిన విద్యుత్ ప్లాంట్లలో ఉత్పత్తి నిలిచిపోయింది. ఆందోళన కలిగించే మరో ముఖ్యమైన విషయమేమంటే సుమారు 47 శాతం బగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్లు కీలక ఇంధన నిల్వల కొరతను ఎదుర్కొంటున్నాయి. వాటి వద్ద నిర్దేశించిన సరఫరాలలో నాలుగో వంతు కంటే తక్కువగానే ఈ నిల్వలు ఉన్నాయి.

**సరఫరా-డిమాండ్ మధ్య భారీగా అంతరం**

పున్ణపంపిణీకి అందుబాటులో ఉన్న విద్యుత్‌లో ఇప్పటికే అధిక భాగాన్ని రాష్ట్రాలకు కేటాయించడంతో వాటి నుంచి వచ్చే తాజా అభ్యర్థనలకు అంగీకరించడం కేంద్రానికి చాలా కష్టంగా ఉంది. అవసరాలకు మించి ఉత్పత్తి జరుపుతున్న రాష్ట్రాల నుంచి విద్యుత్‌ను తీసుకొని లోటుతో బాధపడుతున్న రాష్ట్రాలకు సరఫరా చేయడం మినహా కేంద్రం చేసేదేమీ లేదని అధికారులు అంటున్నారు. ఈ ఏడాది వేసవి కాలం సుదీర్ఘంగా ఉంటుందని రాష్ట్రాలు ఊహించలేదు. దీంతో అవి విద్యుత్ కొనుగోలుకు సంబంధించిన ప్రణాళికలను రూపొందించుకోలేకపోయాయి. విద్యుత్ రేటు అధికంగా ఉండడంతో పవర్ ఎక్స్ఛేంజ్‌ల నుంచి రాష్ట్రాలు కరెంటును కొనుగోలు చేయాల్సి వస్తోంది. అధిక పారిశ్రామిక డిమాండ్, సుదీర్ఘమైన వేడి వాతావరణం, తగ్గిపోయిన జల-పవన విద్యుదుత్పత్తి, బగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్లలో మెయింటెనెన్స్ పనులు వంటి పరిణామాలు విద్యుత్ సరఫరా, డిమాండ్ మధ్య అంతరాన్ని మరింత పెంచుతున్నాయి.

**కీలకంగా మారిన బ్యాటరీ నిల్వ**

దేశంలో ఎదురవుతున్న విద్యుత్ కొరత పునరుద్పాదక ఇంధన విస్తరణ విషయంలో ఎదురవుతున్న సవాలును ఎత్తిచూపుతోంది. వాస్తవానికి మన దేశంలో సౌర విద్యుదుత్పత్తి వేగంగానే జరుగుతోంది. కానీ తగినంత బ్యాటరీ నిల్వలు లేకపోవడంతో పగటిపూట ఉత్పత్తి అయిన విద్యుత్‌ను రాత్రి సమయంలో ఎదురవుతున్న డిమాండ్‌ను తీర్చడానికి ఉపయోగించుకోవడం సాధ్యపడడం లేదు. పునరుద్పాదక ఇంధనాన్ని ఉత్పత్తి చేసే వారిని బ్యాటరీ నిల్వ వ్యవస్థలతో మరింత వేగంగా అనుసంధానించాలని విద్యుత్ మంత్రిత్వ శాఖ భావిస్తోంది. బ్యాటరీ నిల్వ తగినంతగా ఉంటే పగటిపూట ఉత్పత్తి అయిన సౌర విద్యుత్‌ను నిల్వ చేసి, సాయంత్రం లేదా రాత్రి సమయాలలో డిమాండ్‌కు అనుగుణంగా ఉపయోగించుకోవచ్చు. దీనివల్ల బగ్గు, జల విద్యుత్ ప్లాంట్లపై ఒత్తిడి తగ్గుతుంది. ఏదేమైనా ప్రస్తుతానికి కరెంటు కష్టాలు తీవ్రం కావడంతో అనేక రాష్ట్రాలు అదనపు సరఫరాల కోసం కేంద్రం వైపు చూడక తప్పడం లేదు.

# విద్యుత్ చార్జీలు పెంచొద్దు

( మొదటిపేజీ తరువాయి )

ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఒకవైపు కరెంట్ కోతలు మరోవైపు కరెంటు బిల్లులతో వాతలు పడే పరిస్థితి ఉందని చెప్పారు. ట్రూ-అప్ చార్జీల పేరుతో ప్రజల నడ్డి విరిచేందుకు ప్రభుత్వం సిద్ధమైందని విమర్శించారు. రూ.5,420 కోట్లు ప్రజలపై భారాలు మోపాలనుకోవడం దుర్మార్గమైన నిర్ణయమని విమర్శించారు. ఈ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు.

**అనేక ఇబ్బందుల్లో ప్రజలు**

ఎల్‌నినో, ధరల పెరుగుదల, తాగునీటి కష్టాలు, కరెంటు కోతలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. రూ.5,420 కోట్ల ట్రూఅప్ చార్జీలను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. పరిపాలన చాతగాక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులెత్తేశారని హరీశ్‌రావు విమర్శించారు. దీంతో విద్యుత్ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని చెప్పారు. విద్యుత్ సంస్థలను అప్పుల ఊబిలోకి నెట్టిందన్నారు. భారం మాత్రం ప్రజలపై వేస్తున్నారని అన్నారు. 2016-17 నుంచి 2021-22 వరకు ట్రూ-అప్ చార్జీలు రూ.12,718.40 కోట్లు ప్రజలపై భారాలు వేయాలని ఈఆర్సీ చెప్పినా వినియోగదారులపై మోపేందుకు కేసీఆర్ అనుమతించలేదని గుర్తు చేశారు.

**ఇది ప్రజాపాలన కాదు... ప్రజా పీడన**

ఇది ప్రజాపాలన కాదనీ, ప్రజా పీడన అని హరీశ్‌రావు విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం విద్యుత్ రంగానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి రూ.91 వేల కోట్లు ఖర్చు చేసి జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కంలను అభివృద్ధి చేసిందని వివరించారు.

విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 7,778 మెగావాట్ల నుంచి 19,450 మెగావాట్లకు పెంచిందని గుర్తు చేశారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక విద్యుత్ ఉత్పత్తి పెంచేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు.

కరోనా, ఎల్‌నినో కంటే కాంగ్రెస్ ప్రమాదం

కరోనా, ఎల్‌నినో కంటే కాంగ్రెస్ ప్రమాదకరమని హరీశ్‌రావు అన్నారు. అవకాశం ఉండి నీళ్లివ్వడం లేదనీ, కరెంట్ ఉత్పత్తి చేయడం లేదని చెప్పారు. ఆరు గంటలు కూడా కరెంట్ రాని పరిస్థితి వచ్చిందన్నారు.

పాలన వైఫల్యాన్ని, చాతగాని తనాన్ని ఎల్‌నినో పేరు చెప్పి, కుంటి సాకులు చెప్పి ప్రభుత్వం తప్పించుకుంటున్నదని అన్నారు. ఎల్‌నినోకు బొగ్గు ఉత్పత్తికి కారణమేంటని ప్రశ్నించారు.

సింగరేణిలో బొగ్గు ఉన్నా థర్మల్ పవర్ కేంద్రాలకు సరఫరా చేయలేని పరిస్థితి ఉందన్నారు. పాలన కంటే ప్రతిపక్షాల మీద బురద జల్లడం మీద సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి కేంద్రీకరించారని విమర్శించారు.

కరెంటు కోతలతో పాత రోజులు తెచ్చారని అన్నారు. గతంలో చంద్రబాబుకు షాక్ ఇచ్చారనీ, ఇప్పుడు విద్యుత్ చార్జీలను పెంచితే రేవంత్‌రెడ్డికీ షాక్ తప్పదని హెచ్చరించారు.

**విద్యుత్ రంగ ప్రయివేటీకరణను రాహుల్ అడ్డుకోవాలి**

విద్యుత్ రంగ ప్రయివేటీకరణను రాహుల్‌గాంధీ అడ్డుకోవాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తొలుత ట్రాన్స్‌కో, తర్వాత జెన్‌కో, డిస్కంలను ప్రయివేటుపరం చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ చేయొద్దని రాహుల్‌గాంధీ అంటున్నారని గుర్తు చేశారు. తెలంగాణలో విద్యుత్ రంగాన్ని ప్రయివేటుపరం చేయడంపై స్పందించాలని కోరారు.

**బషీర్‌బాగ్ ఉద్యమం కాల్పుల దాకా వెళ్లింది**

26 ఏండ్ల క్రితం చంద్రబాబు అడ్డగోలుగా విద్యుత్ చార్జీలు పెంచినందుకు బషీర్‌బాగ్ ఉద్యమం కాల్పులదాకా వెళ్లిందని హరీశ్‌రావు గుర్తు చేశారు. నాడు విద్యుత్ బిల్లుల పెంపుపై పోరాటం చేసిన సీపీఐ(ఎం), సీపీఐ ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్ణయాల్లో భాగం కావొద్దని కోరారు. బీఆర్ఎస్ చేసే పోరాటంలో కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుంటే మరో ప్రజా పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, సి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, కాలేరు వెంకటేశ్, బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల, నాయకులు జి దేవీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 8 వేల మెగావాట్ల విద్యుత్ అదనపు భారం

**నవ తెలంగాణ -చింతలపాలెం**

రాష్ట్రంలో విద్యుత్ వినియోగం పెరగడంతో 8 వేల మెగావాట్ల అదనపు భారం అయినా కోతలు లేకుండా సరఫరా చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం పులిచింతల ప్రాజెక్టు వద్ద జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని మంగళవారం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, ఇప్పటివరకు జరిగిన ఉత్పత్తి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. యూనిట్ కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన అనంతరం అధికారులు ఏర్పాటు చేసిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను తిలకించారు. అనంతరం మీడియాతో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జలవిద్యుత్ ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో ఉత్పత్తికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. విద్యుత్ డిమాండ్ భారీగా పెరగడంతోపాటు జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గినప్పటికీ ప్రజలకు ఎక్కడా కోతలు లేకుండా సరఫరా చేస్తున్నా మని తెలిపారు. గతంలో ఇదే సమయంలో రాష్ట్ర విద్యుత్ పీక్ డిమాండ్ 15 వేల మెగావాట్లు ఉండగా, ప్రస్తుతం దాదాపు 20 వేల మెగావాట్లకు చేరింద న్నారు. వర్షాభావ పరిస్థితులతో నదులు, ప్రాజెక్టుల్లో నీటి లభ్యత తగ్గడంతో జలవిద్యుత్ ఉత్పత్తి సుమారు 4 వేల మెగావాట్లు తగ్గిందని చెప్పారు. దీంతో మొత్తంగా 8 వేల మెగావాట్ల అదనపు భారం ఏర్పడినప్పటికీ ట్రాన్స్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సంస్థలు సమర్థంగా పనిచేస్తూ నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నాయని వెల్లడించారు. రాబోయే రోజుల్లో వర్షాలు ఆశించిన స్థాయిలో లేకపోతే నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని నిపుణులు, శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని తెలిపారు. ఉన్న నీటిని మనుషులు, పశువులు, పక్షుల తాగునీటి అవసరాలకు జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. విద్యుత్ రంగంలో నిరంతరం శ్రమిస్తున్న జెన్‌కో సిబ్బందికి అభినందనలు తెలిపారు. సామాజిక అభివృద్ధి (సిఎస్ఆర్ ఫండ్స్) ప్రాజెక్ట్ పరిధిలోని మండలాల్లో ఉన్న గ్రామాల్లో సామాజిక న్యాయం, అభివృద్ధి కోసం సిఎస్ఆర్ ఫండ్స్ మంజూరు చేసేందుకు డిప్యూటీ సీఎం అంగీకారం తెలిపారు.

**భూనిర్వాసిత రైతులకు ఉద్యోగాలు : ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

ప్రాజెక్ట్ నిర్మాణం కోసం భూములు కోల్పోయిన నిర్వాసితులకు పూర్తిస్థాయిలో ఉద్యోగాలు కల్పిస్తామని భారీ నీటి పారుదల, పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీనిచ్చారు. పులించింతల ప్రాజెక్ట్ 120 మెగావాట్ల సామర్థ్యం కలిగి ఉందని, సాధారణంగా ప్రతి సంవత్సరమూ సుమారు 4,000 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి కావాల్సి ఉండగా, ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం వల్ల ఉత్పత్తి 70శాతం వరకు తగ్గిందని వివరించారు. గతంలో పలు కారణాల వల్ల తొలగించిన కాంట్రాక్ట్ సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకుంటామని, వారిని పర్మినెంట్ చేస్తామని స్పష్టం చేశారు.

**మునగాలలో కమ్యూనిటీ కిచెన్‌కు శంకుస్థాపన**

మునగాల మండలం యస్ ఎం పేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం రూ.9.6 కోట్లతో నిర్మించనున్న సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌కు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. 1,020 పాఠశాలల్లోని దాదాపు 60 వేల మంది విద్యార్థులకు పరిశుభ్రమైన, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వేడివేడి అల్పాహారం అందించేందుకు ఈ గ్రీన్‌ఫీల్డ్ కిచెన్‌ను నిర్మిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు ఉదయాన్నే టిఫిన్ అందించే పథకానికి సంబంధించిన సెంట్రలైజ్డ్ కిచెన్ నిర్మాణ కార్యక్రమం చేపట్టామని చెప్పారు.అదేవిధంగా గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో 200కోట్లతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను డిప్యూటీ సీఎం, మంత్రి పరిశీలించారు. వారి వెంట కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్, ఎస్పీ నరసింహా, పులిచింతల జెన్కో ఎస్ఈ దేశ్య నాయక్, డీఎస్పీ శ్రీనివాసరెడ్డి,వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# అయ్యర్ అదరహో

## ఛేదనలో శ్రేయస్ అజేయ సెంచరీ తొలి టీ20లో భారత్ ఘన విజయం

## వెస్టిండీస్ 171/10, భారత్ 172/2

**పొట్టి ఫార్మాట్‌లో టీమ్ ఇండియా జైత్రయాత్ర కొనసాగుతోంది. తొలి టీ20లో వెస్టిండీస్‌పై 8 వికెట్లతో ఘన విజయం సాధించిన భారత్ ఈ ఫార్మాట్‌లో వరుసగా పదో విజయం ఖాతాలో వేసుకుంది. కెప్టెన్‌గా విజయాలు దక్కినా.. బ్యాటర్‌గా శ్రేయస్ అయ్యర్ (102 నాటౌట్) తొలిసారి సత్తా చాటాడు. ఛేదనలో అజేయ సెంచరీతో చెలరేగిన శ్రేయస్ అయ్యర్ లక్నోలో మ్యాచ్‌ను ఏకపక్షం చేశాడు. శ్రేయస్ అయ్యర్ సెంచరీతో 172 పరుగుల లక్ష్యాన్ని భారత్ 14.4 ఓవర్లలోనే ఊదేసింది.**



**నవతెలంగాణ-లక్నో :** తొలి టీ20లో వెస్టిండీస్‌పై భారత్ ఘన విజయం సాధించింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-0తో ఘనంగా మొదలెట్టింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (102 నాటౌట్, 43 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్స్‌లు) అజేయ సెంచరీతో కదం తొక్కాడు. కెరీర్ తొలి టీ20 సెంచరీ సాధించిన శ్రేయస్ అయ్యర్.. నాయకుడిగా తొలిసారి దీటైన ఇన్నింగ్స్‌తో జట్టును ముందుండి నడిపించాడు. ఇషాన్ కిషన్ (37 నాటౌట్, 27 బంతుల్లో 5 ఫోర్లు) సైతం రాణించటంతో 172 పరుగుల లక్ష్యాన్ని భారత్ 14.4 ఓవర్లలో ఊదేసింది. మరో 32 బంతులు మిగిలి ఉండగానే 8 వికెట్ల తేడాతో గెలుపొందింది.

అంతకుముందు, తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 19.1 ఓవర్లలో 171 పరుగులకు కుప్పకూలింది. కెప్టెన్ షయ్ హోప్ (52, 37 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లు), షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ (56, 34 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధ సెంచరీలతో విండీస్ మంచి స్కోరు సాధించింది. శతక హీరో శ్రేయస్ అయ్యర్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. భారత్, వెస్టిండీస్ రెండో టీ20 శుక్రవారం రాజ్‌కోట్‌లో జరుగనుంది.

**శ్రేయస్ శతక్కొట్టాడు**

ఛేదనను భారత్ దూకుడుగా మొదలెట్టింది. తొలి బంతినే సిక్సర్‌గా మలిచిన అభిషేక్ శర్మ (21, 10 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) తనదైన శైలిలో రెచ్చిపోయాడు. సంజు శాంసన్ (11) సైతం దూకుడు చూపించాడు. కానీ ఓపెనర్లు ఇద్దరూ ఎంతోసేపు క్రీజులో నిలువలేదు. 3.3 ఓవర్లలో 35 పరుగులకే ఓపెనర్లు డగౌట్‌కు చేరారు. పిచ్ నుంచి స్పిన్‌కు అనుకూలత కనిపించటంతో మ్యాచ్ ఉత్కంఠగా సాగటం ఖాయమే అనిపించింది. కానీ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (102 నాటౌట్), ఇషాన్ కిషన్ (37 నాటౌట్) జోడీ విండీస్ ఆశలను ఆవిరి చేసింది. లక్నోలో తిరుగులేని రికార్డున్న శ్రేయస్ అయ్యర్ విండీస్ బౌలర్లను ఉతికారేశాడు. 8 ఫోర్లతో 28 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించిన అయ్యర్.. మరో 14 బంతుల్లోనే సెంచరీ అందుకున్నాడు. ఆరు సిక్సర్లు, మరో రెండు బౌండరీలతో విశ్వరూపం చూపించాడు. మరో ఎండ్‌లో ఇషాన్ కిషన్ చక్కగా సహకారం అందించాడు. శ్రేయస్ అయ్యర్ మెరుపు ఇన్నింగ్స్‌తో భారత్ అలవోకగా గెలుపు గీత దాటేసింది.

**ఆ ఇద్దరు మెరువగా**

తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్‌ను కెప్టెన్ షయ్ హోప్ (52) మరోసారి ఆదుకున్నాడు. హోప్ మెరుపులతో మంచి ఆరంభమే దక్కినా.. కామిల్ పూరన్ (12) వికెట్‌తో అర్ష్‌దీప్ సింగ్ బ్రేక్ ఇచ్చాడు. అక్షర్ పటేల్ పవర్‌ప్లే ఆఖరు ఓవర్లో రెండు వికెట్లు పడగొట్టి మెయిడిన్ ఓవర్‌తో విండీస్‌ను ఒత్తిడిలోకి నెట్టాడు. హెట్మయర్ (2), రోవ్‌మాన్ పావెల్ (0) పవర్‌ప్లేలోనే నిష్క్రమించారు. రూథర్‌ఫోర్డ్ (56)తో జతకట్టిన హోప్ నాల్గో వికెట్‌కు అర్ధ సెంచరీ భాగస్వామ్యం నమోదు చేశాడు. హోప్ అవుటయ్యాక.. మిడిల్ ఆర్డర్ సైతం కుప్పకూలింది. దీంతో విండీస్ మరో ఐదు బంతులు ఉండగానే ఆలౌటైంది. భారత బౌలర్లలో నమన్ ధిర్ ((3/31), కుల్‌దీప్ యాదవ్ (2/33), అక్షర్ పటేల్ (2/26) రాణించారు.





# 2036 ఒలింపిక్స్ రేసులో ఏడు దేశాలు

## ఆతిథ్యం పోటీలో భారత్, జర్మనీ, ఖతార్, కొరియా, దక్షిణాఫ్రికా, టర్కీ, హంగరీ అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ వెల్లడి

**లాసానె(స్విట్జర్లాండ్):** 2036 ఒలింపిక్స్ ఆతిథ్య రేసులో భారత్ సహా ఏడు దేశాలు పోటీపడుతున్నాయని అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) మంగళవారం వెల్లడించింది. ఒలింపిక్స్ ఆతిథ్య హక్కుల ప్రక్రియలో మార్పులు చేసేందుకు ఐఓసీ అధ్యక్షురాలు క్రిస్టీ అన్ని దేశాల నుంచి సలహాలు, సూచనలు కోరిన సంగతి తెలిసిందే. ఐఓసీ ఫ్యూచర్ హోస్ట్ కమిషన్ ఈ ఏడు దేశాల ప్రపోజల్స్‌ను పరిశీలించనుంది. ఈ ఏడు దేశాలతో పాటు మరోవరైనా ఆతిథ్యంపై ఆసక్తి కనబరిస్తే అక్టోబర్ 31లోగా ఆసక్తి వ్యక్తీకరణ చేయాలని ఐఓసీ సూచించింది. ఆతిథ్య హక్కులు కేటాయించేందుకు ఎన్నో సాంకేతిక అంశాలు పరిశీలించాల్సి ఉంటుంది. క్రీడల మాస్టర్ ప్లాన్, అథ్లెట్ ఎక్స్‌పీరియన్స్, ఫండింగ్ స్ట్రాటజీ, పొలిటికల్-పబ్లిక్ సపోర్టు, గేమ్స్ డెలివరీ క్యాపబిలిటీస్, లెగసీ స్ట్రాటజీ వంటి అంశాలను కమిషన్ పరిశీలిస్తుంది. 2036 ఒలింపిక్స్‌ను అహ్మదాబాద్ నగరంలో నిర్వహించేందుకు భారత్ 2024లోనే ఆసక్తి కనబరిచిన సంగతి తెలిసిందే. ఇందుకోసం భారత ఒలింపిక్ అసోసియేషన్ (ఐఓఏ) ఆసక్తి వ్యక్తీకరణ చేసింది. ఐఓఏతో పాటు కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ, గుజరాత్ ప్రభుత్వం సైతం ఐఓసీ ఫ్యూచర్ హోస్ట్ కమిషన్ ముందు మాస్టర్ ప్లాన్ ప్రజంటేషన్ ఇవ్వనున్నాయి. ఒలింపిక్స్ నిర్వహణలో క్రీడాకారుల ఎక్స్‌పీరియన్స్‌కే పెద్ద పీట వేయాలని ఐఓసీ అధ్యక్షురాలు క్రిస్టీ అభిప్రాయపడింది.

'2036 ఒలింపిక్స్ నిర్వహణపై ఐఓసీతో ప్రస్తుతం భారత్, జర్మనీ, హంగరీ, ఖతార్, దక్షిణ కొరియా, దక్షిణాఫ్రికా, టర్కీలు చర్చలు జరుపుతున్నాయి. 2036 ఒలింపిక్స్ తర్వాత ఆతిథ్యం కోసం కొన్ని దేశాలు సంప్రదింపులు జరుపుతున్నాయి. 2036 ఆసక్తి వ్యక్తీకరణకు అక్టోబర్ 31 తుది గడువు. ఫ్యూచర్ హోస్ట్ కమిషన్ ముందు నవంబర్‌లో ప్రపోజల్స్ ప్రజంటేషన్స్ ఉంటాయని' ఐఓసీ ఓ ప్రకటనలో తెలిపింది.

ఇదిలా ఉండగా, ఫ్యూచర్ హోస్ట్ కమిషన్ ఈ ఏడు దేశాల ప్రపోజల్స్ ప్రజంటేషన్స్ అనంతరం సాంకేతిక కొలమానాల ప్రకారం మార్కులు వేసి ఆ నివేదికను ఐఓసీకి అందజేస్తుంది. 2029లో జరిగే అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ ఎగ్జిక్యూటివ్ బోర్డు సమావేశంలో ఓటింగ్ ఆధారంగా 2036 ఒలింపిక్స్ హోస్ట్ సిటీని ఎంపిక చేయనున్నారు.



# నాయకత్వానికి సెలవ్

## కెప్టెన్సీ నుంచి తప్పుకున్న హర్మన్‌ప్రీత్ కౌర్



**న్యూఢిల్లీ :** భారత మహిళల క్రికెట్‌కు తొలి ఐసీసీ టైటిల్ ప్రపంచకప్ అందించిన నాయకి హర్మన్‌ప్రీత్ కౌర్ నాయకత్వ బాధ్యతలను త్యజించింది. 2025 మహిళల వన్డే వరల్డ్‌కప్ విజయంతో భారత క్రికెట్‌కు జోష్ అందించిన హర్మన్‌ప్రీత్ కౌర్.. తాజాగా ఆసియా క్రీడల్లో భారత్‌ను చాంపియన్‌గా నిలబెట్టింది. 37 ఏండ్ల హర్మన్‌ప్రీత్ కౌర్ భారత్‌కు మూడు ఫార్మాట్లలో కెప్టెన్‌గా వైదొలుగుతున్నట్టు మంగళవారం తన సోషల్‌మీడియా ఖాతాలో వెల్లడించింది. హర్మన్‌ప్రీత్ కౌర్ ఐదు టెస్టులు, 51 వన్డేలు, 155 టీ20ల్లో భారత్‌కు కెప్టెన్సీ వహించింది. బీసీసీఐ కార్యదర్శి దేవాజిత్ సైకియా, చీఫ్ కోచ్ అమోల్ ముజుందార్, వైస్ కెప్టెన్ స్మృతీ మంధానలు సోమవారం గువహటిలో భారత క్రికెట్ రోడ్‌మ్యాప్‌పై చర్చించగా.. ఒక్క రోజు వ్యవధిలోనే హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీ నుంచి తప్పుకోవటం గమనార్హం. కెప్టెన్‌గా తప్పుకున్నా, భారత జట్టులో కీలక ప్లేయర్‌గా హర్మన్‌ప్రీత్ కౌర్ కొనసాగనుంది. వైస్ కెప్టెన్ స్మృతీ మంధాన నాయకత్వ పగ్గాలు అందుకోనుంది.

# భువనేశ్వర్‌కు పిలుపు

## న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌కు భారత జట్టు



**ముంబయి :** సీనియర్ పేసర్, దేశవాళీ సహా ఐపీఎల్‌లో అదరగొడుతున్న భువనేశ్వర్ కుమార్ నాలుగేండ్ల తర్వాత మళ్లీ భారత జట్టులోకి వచ్చాడు. భువనేశ్వర్ కుమార్‌తో పాటు గాయంతో ఆసియా క్రీడలకు దూరమైన స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి సైతం జట్టులోకి ఎంపికయ్యాడు. ఈ నెల 16న భారత జట్టు న్యూజిలాండ్ పర్యటనకు బయల్దేరనుండగా.. 22న తొలి టీ20తో ఐదు మ్యాచ్‌ల సిరీస్ ఆరంభం కానుంది. వరుణ్ రాకతో రవి బిష్ణోయ్ చోటు కోల్పోగా.. హార్దిక్ పాండ్య ఫిట్‌నెస్ సమస్యలతో సెలక్షన్‌కు అందుబాటులో లేదు.

**భారత టీ20 జట్టు :**

శ్రేయస్, అభిషేక్, శాంసన్, వైభవ్, కిషన్, తిలక్, అక్షర్, దూబె, నితీశ్, నమన్, ప్రిన్స్, మయాంక్, అర్ష్‌దీప్, భువనేశ్వర్, వరుణ్, కుల్‌దీప్.

# కెప్టెన్‌గా మంధాన

## జింబాబ్వేతో సిరీస్‌కు భారత జట్టు ఎంపిక



**ముంబయి :** భారత మహిళల జట్టు ఆల్ ఫార్మాట్ కెప్టెన్‌గా స్టార్ బ్యాటర్ స్మృతీ మంధాన ఎంపికైంది. 2013 నుంచి జాతీయ జట్టులో కొనసాగుతున్న మంధాన.. వైస్ కెప్టెన్‌గా నాయకత్వ బృందంలో కొనసాగింది. ఆసియా క్రీడల విజయానంతరం హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్‌గా తప్పుకోగా స్మృతీని కెప్టెన్‌గా బీసీసీఐ ప్రకటించింది. ఈ నెల 16 నుంచి స్వదేశంలో జింబాబ్వేతో జరుగనున్న వైట్‌బాల్ సిరీస్ నుంచి భారత్‌కు మంధాన నాయకత్వం వహించనుంది. హర్మన్‌ప్రీత్ కౌర్ ప్లేయర్‌గా కొనసాగుతుండగా, దీప్తి శర్మ వైస్ కెప్టెన్‌గా ఎంపికైంది.

# డీసీ హెడ్ కోచ్‌గా గంగూలీ

**న్యూఢిల్లీ :** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) తొలి టైటిల్ వేటలో ఢిల్లీ క్యాపిటల్స్ తన 'ఓజీ' గ్యాంగ్‌ను ఒక్కటి చేస్తోంది!. రిషబ్ పంత్‌ను లక్నో సూపర్‌జెయింట్స్ నుంచి ట్రేడింగ్‌లో సొంతం చేసుకున్న ఢిల్లీ క్యాపిటల్స్ తాజాగా భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీని హెడ్ కోచ్‌గా నియమించింది. యువరాజ్ సింగ్ బ్యాటింగ్ కోచ్‌గా ఖరారైనా, ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. 2026 ఐపీఎల్‌ను ఆరో స్థానంతో ముగించిన ఢిల్లీ క్యాపిట్స్ కోచింగ్ సిబ్బందిని మార్పు చేసేందుకు సిద్ధమైంది. గత రెండేండ్లు హేమంగ్ బదాని డీసీ చీఫ్ కోచ్‌గా పనిచేశారు. టీమ్ డైరెక్టర్ వేణు గోపాల్‌రావు, బౌలింగ్ కోచ్ మునాఫ్ పటేల్, ఇయాన్ బెల్ (సహాయక కోచ్)లను సైతం తొలగించే అవకాశం ఉంది.





# ఆర్చర్ చికితకు ఘన స్వాగతం

**నవతెలంగాణ-హైదరాబాద్**

2026 ఆసియా క్రీడల్లో రెండు బంగారు పతకాలు సాధించిన తెలంగాణ యువ ఆర్చర్ తానిపర్తి చికితకు ఘన స్వాగతం లభించింది. ఆసియా క్రీడల ముగింపు వేడుకల అనంతరం మంగళవారం హైదరాబాద్‌కు చేరుకున్న చికితకు శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, క్రీడాశాఖ, క్రీడా ప్రాధికార సంస్థ , ఒలింపిక్ సంఘం, ఆర్చరీ సంఘం అధికారులు సహా కోచ్‌లు, క్రీడాకారులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చికిత, ఆమె తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు.

# మైసూరులో 'దాదా' షూటింగ్



అగ్ర కథానాయకుడు బాలకృష్ణ, దర్శకుడు గోపీచంద్ మలినేని కాంబోలో రాబోతున్న మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'దాదా'. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు.

ఈ సినిమా నుంచి విడుదలైన 'ఎంట్రీ ఆఫ్ యాన్ ఎరా' గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన లభించింది. అనంతరం విడుదలైన టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియో కూడా ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. ఈ సినిమాలో బాలకృష్ణ రగ్గడ్, స్టైలిష్, పవర్‌ఫుల్ అవతార్‌లో కనిపించనున్నారు. ఆయన లుక్, పాత్ర మ్యాసీవ్ బజ్ క్రియేట్ చేశాయి.

ఈ సినిమా షూటింగ్ నేటి (బుధవారం) నుంచి మైసూరులో పునః ప్రారంభమైంది. ఇటీవల గాయపడిన బాలకృష్ణ కోలుకుని తిరిగి షూటింగ్ సెట్స్‌లోకి అడుగు పెట్టారు. కీలకమైన, లెన్తీ షెడ్యూల్‌లో ఆయన చిత్రబృందంతో కలిసి పాల్గొంటున్నారు. ప్రస్తుతం జరుగుతున్న షెడ్యూల్‌లో ప్రధానంగా టాకీ పార్ట్‌ను చిత్రీకరిస్తున్నారు. బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వచ్చిన 'వీరసింహారెడ్డి' తర్వాత మరోసారి వస్తున్న సినిమా కావడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రంలో మంచు మనోజ్, కాజల్ అగర్వాల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు అని మేకర్స్ తెలిపారు.

ఈ సినిమా డిసెంబర్ 24న క్రిస్మస్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాకి సంగీతం: ఎస్. తమన్, డీవోపీ: అరవింద్ ఎస్ కశ్యప్, ఎడిటర్: నవీన్ నూలి, ప్రొడక్షన్ డిజైనర్: ఏఎస్ ప్రకాశ్, డైలాగ్స్: సాయి మాధవ్ బుర్రా, ఫైట్స్: రామ్ లక్ష్మణ్, రవి వర్మ, వెంకట్.

# నవచిత్రం

## అందరికీ గౌరవం తెచ్చే సినిమా



ఆంధ్రప్రదేశ్‌కి చెందిన లెజెండరీ జానపద గాయని గరివిడి లక్ష్మి జీవితం ఆధారంగా ఆమె పేరుతోనే ఓ సినిమా ప్రేక్షకులు ముందుకు రానుంది. గరివిడి లక్ష్మి పాత్రలో ఆనంది నటించారు. గౌరి నాయుడు జమ్ము దర్శకత్వం వహించారు.

పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ సినిమా ఈ నెల17న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. హీరో అడివి శేష్, దర్శకులు బాబీ కొల్లి, హరీష్ శంకర్, మారుతి ఈ వేడుకకు హాజరయ్యారు.

హీరో అడివి శేష్ మాట్లాడుతూ,'గరివిడి లక్ష్మి కథను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్న నిర్మాతలకు ధన్యవాదాలు. డైరెక్టర్ చాలా నిజాయితీగా ఈ కథను చెప్పారు. ఈ ట్రైలర్ చూస్తున్నప్పుడు ఆ ప్రపంచంలో కలిసిపోయాను' అని అన్నారు. ''మహానటి'లో సావిత్రిగా నటించిన కీర్తి సురేష్ కి ఎంత పేరు వచ్చిందో, అలాగే ఆనందికి కూడా గరివిడి లక్ష్మి అంత మంచి పేరు తీసుకొస్తుందని నమ్ముతున్నాను' అని డైరెక్టర్ బాబీ చెప్పారు. డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ, 'ఇలాంటి పాత్రలు చేయడం అంత ఈజీ కాదు. ఎంతో బలంగా నమ్మి తీస్తే ఎంత నిజాయితీగా వస్తుందో ఈ సినిమా చూస్తే తెలుస్తుంది' అని తెలిపారు. 'ఈ సినిమాను విశ్వ చాలా ప్యాషనేట్‌గా చేశారు. ఇలాంటి ఒక మంచి కథను ప్రపంచానికి చెప్పాలనుకోవడం నిజంగా హ్యాట్సాఫ్. కృతి చాలా చిన్న వయసులో చాలా పెద్ద గౌరవం వచ్చే సినిమా చేస్తుంది. ఇది అందరికీ గౌరవం తెచ్చే సినిమా అవుతుంది. గౌరీ నాయుడు చాలా అద్భుతంగా తీశాడు. ఆనంది అద్భుతమైన నటి. ట్రైలర్‌లో తన పెర్ఫార్మెన్స్ టచ్ చేసింది' అని హరీష్ శంకర్ చెప్పారు.

# థ్రిల్ చేసే షో..



భారతదేశంలో ప్రత్యేక ఒరిజినల్స్‌కు పేరుపొందిన ప్రముఖ స్ట్రీమింగ్ సర్వీస్ ప్రైమ్ వీడియో, 'ది ట్రెయిటర్స్ తెలుగు' ట్రైలర్‌ను మంగళవారం విడుదల చేసింది. నమ్మకం, మోసం, ద్రోహం చుట్టూ సాగే ఈ ఉత్కంఠభరితమైన గేమ్‌కు ట్రైలర్ ఆసక్తికరమైన పరిచయాన్ని అందించింది. ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ రియాలిటీ ఫార్మాట్‌ను తెలుగు ప్రేక్షకుల కోసం ప్రత్యేకమైన స్థానిక హంగులతో తీసుకొస్తున్నారు. విభిన్న రంగాలకు చెందిన 20 మంది సెలబ్రిటీలు ఈ గేమ్‌లో పాల్గొంటున్నారు.

చిన్మయి శ్రీపాద, హర్ష వర్ధన్, ప్రగతి మహా వాది, శ్రీదేవి చౌదరి, నిఖిల్ విజయేంద్ర సింహ, విద్యు రామన్, విష్ణు ఓయ్, శ్రావ్య వర్మ, డాక్టర్ మేఘనాథ్ రెడ్డి, మౌనీషా చౌదరి, స్వీకర్ అగస్తి, ఆశికా పదుకొనే, వర్షా డి'సౌజా, ప్రణవ్ అలియాస్ అభినవకవి, ఎస్ఎస్ వర్ధన్, రహత్ అచంట, గౌరవ్ సునీల్, సాయి రోనక్, పుప్పాల ధనుంజయ, ఫాల్గుణి బంగేరా ఈ షోలో పాల్గొంటున్నారు. హీరో తేజ సజ్జ రియాలిటీ షో హోస్ట్‌గా తొలిసారి పరిచయం అవుతున్నారు. 10 ఎపిసోడ్లుగా తెలుగు, ఇంగ్లీష్ సబ్‌టైటిల్స్‌తో ప్రైమ్ వీడియోలో ప్రతి గురువారం మధ్యాహ్నం 12 గంటలకు స్ట్రీమింగ్ కానుంది.

తేజ సజ్జ మాట్లాడుతూ, 'ది ట్రెయిటర్స్ తో ఎక్సైట్మెంట్, థ్రిల్ ని తెలుగు ఆడియన్స్ ముందుకు తీసుకురావడం చాలా ఆనందంగా ఉంది. ఇది చాలా పెద్ద హిట్ షో. తెలుగు ఎంటర్‌టైన్‌మెంట్‌కు ఇది ఒక బిగ్ మూమెంట్ అని నేను భావిస్తున్నాను' అని అన్నారు.

# అందమైన ప్రేమ కథ



ఏగన్, శ్రీదేవి, ఫెమినా జార్జ్ ప్రధాన పాత్రల్లో రూపొందుతున్న సినిమా 'హైకూ'. యువరాజ్ చిన్నసామి రచన, దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రానికి హరి హరన్ రామ్ అదనపు స్క్రీన్‌ప్లే అందించారు.

విజన్ సినిమా హౌస్ బ్యానర్‌పై డా. డి. అరుళానందు, మాథ్యూ అరుళానందు నిర్మిస్తున్నారు. తాజాగా చిత్ర బృందం ట్రైలర్‌ను విడుదల చేసింది.

అమ్మాయిల కాలేజ్‌లో అబ్బాయి జాయిన్ అవ్వడం, కాలేజ్ మొత్తానికి ఒకే అబ్బాయి ఉండటం అనే విచిత్ర పరిస్థితులను చూపిస్తూ ట్రైలర్‌ను అద్భుతంగా కట్ చేశారు. ముందుకు వెళ్తున్న కొద్దీ స్నేహం, ప్రేమ అనే ఎమోషన్స్‌ని చూపించారు. ఇక కాలేజ్ లైఫ్, జాబ్ లైఫ్‌లో ఉన్న లవ్ స్టోరీతో కథలోని సంఘర్షణను అందంగా తెరకెక్కించారు. ట్రైలర్ చివర్లో వచ్చే 'ఒక అమ్మాయిని లవ్ చేస్తున్నప్పుడు.. బాగా చూసుకోవాలి.. వన్స్ తను వదిలేసి వెళ్లిపోవాలని డిసైడ్ అయితే కాళ్లు పట్టుకుని బతిమిలాడినా ఉపయోగం ఉండదు' డైలాగ్‌తో 'హైకూ' కథ సారాంశాన్ని చెప్పేశారు.

'ఈ సినిమా ఓ అందమైన ప్రేమ కథగా ప్రేక్షకుల్ని ఆకట్టుకునేందుకు ఆడియెన్స్ ముందుకు రాబోతోందని ఈ ట్రైలర్ చెబుతోంది. మ్యూజిక్ ఎంతో సూథింగ్‌గా ఉండగా.. విజువల్స్ మనసుని హత్తుకునేలా ఉన్నాయి. ఈ సినిమా షూటింగ్ పూర్తికాకముందే ఈ చిత్ర డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకోవడం విశేషం. ఫ్యామిలీ, యూత్ ఆడియెన్స్‌కి నచ్చే అందమైన ప్రేమ కథా చిత్రంగా ఇది ఈనెల 23న గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఇది మీ హృదయాలను హత్తుకునే ప్రేమకథ అవుతుందనే నమ్మకం ఉంది'అని మేకర్స్ తెలిపారు.

# నవ్వించే 'కామ్రేడ్ కళ్యాణ్'

శ్రీ విష్ణు 'కామ్రేడ్ కళ్యాణ్'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. జానకిరామ్ మారెళ్ల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని కోన వెంకట్ సమర్పిస్తున్నారు. స్కంద వాహన మోషన్ పిక్చర్స్ ఎల్ఎల్‌పీ బ్యానర్‌పై వెంకట కృష్ణ కర్నాటి, సీతా కర్నాటి నిర్మిస్తున్నారు. ఈనెల 9న ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు.

కళ్యాణ్ ఓ లోకల్ థియేటర్‌ను నడుపుతుంటాడు. అతని అమ్మ మాత్రం నందమూరి బాలకృష్ణకు వీరాభిమాని. సరదాగా సాగిపోయే కళ్యాణ్ జీవితంలోకి ఒడిశాకు చెందిన ఓ అమ్మాయి వస్తుంది. ఆమెతో ప్రేమలో పడతాడు. అయితే భాషా సమస్య వీరి ప్రేమకు అడ్డంకిగా మారుతుంది. ఇంతలో కళ్యాణ్ కోసం పోలీసులు వేట మొదలుపెడతారు. అతను మోస్ట్ వాంటెడ్ నక్సలైట్ అని తెలిసి కథ ఒక్కసారిగా సీరియస్ మలుపు తిరుగుతుంది. జైలులో ఉన్న తమ నక్సలైట్ సహచరులను విడిపించేందుకు కళ్యాణ్, అతని గ్యాంగ్ ఓ కీలక రాజకీయ నాయకుడిని కిడ్నాప్ చేయడం ఆసక్తిని పెంచుతుంది.



ఇప్పటివరకు కనిపించిన సరదా ప్రపంచం వెనుక ఉన్న అసలు సంఘర్షణను ఈ ట్విస్ట్ బయటపెడుతుంది. 1992లో ఆంధ్రా-ఒడిశా సరిహద్దు నేపథ్యంలో కథ ఆసక్తికరంగా సాగుతుంది. ట్రైలర్‌లో శ్రీ విష్ణు అదరగొట్టారు. మొదటి సన్నివేశం నుంచే తనదైన కామెడీ టైమింగ్‌తో ఆకట్టుకున్నారు. ఒడిశా అమ్మాయి పాత్రలో మహిమా నంబియార్ ఫ్రెష్‌నెస్ తీసుకొచ్చారు. శ్రీ విష్ణుతో ఆమె కెమిస్ట్రీ ఆకట్టుకునేలా ఉంది. అతని తల్లిగా రాధికా శరత్‌కుమార్ బాలకృష్ణకు వీరాభిమానిగా ఆమె పాత్ర ఆసక్తిని పెంచుతుంది అని చిత్ర యూనిట్ తెలిపింది.

# అన్ని చోట్లా హౌస్‌ఫుల్స్

విక్రమ్ సహిదేవ్, సంధ్యా వశిష్ట, తారక్ పొన్నప్ప ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'అనకాపల్లి'. ఖగేష్ తమ్మినేని దర్శకత్వ వహించారు. భవ్య శ్రీ మూవీ మేకర్స్, నక్కిన నెరేటివ్స్ బ్యానర్ల మీద కాండ్రేగుల నాయుడు, త్రినాథరావు నక్కిన నిర్మించారు. ఇటీవల విడుదలైన ఈ సినిమా విశేష ప్రేక్షకాదరణతో మంచి విజయం సాధించింది.

ఈ సందర్భంగా మంగళవారం మేకర్స్ థాంక్యూ మీట్ నిర్వహించారు. త్రినాథరావు నక్కిన మాట్లాడుతూ,'సోమవారమే కాదు.. ఈ రోజు (మంగళవారం) కూడా మంచి ఫ్లోటింగ్ ఉంది. అన్ని చోట్లా హౌస్ ఫుల్స్ పడుతున్నాయి. సినిమాకు అన్ని వైపుల నుంచి రెస్పాన్స్ వస్తోంది.



పర్ఫామెన్స్ పరంగా ఆర్టిస్టులందరికీ మంచి పేరు వస్తోంది' అని అన్నారు.

'ఈ సినిమా సక్సెస్‌లో పాల్గొనడం ఆనందంగా ఉంది. విక్రమ్ నా కొడుకు అవ్వడం, అతని మీద ఒక సినిమా తీయడానికి త్రినాథ్ రావు, నాయుడు ముందుకు రావడం గొప్ప విషయం. 'ఎవడి గోలవాడిదే' సినిమాని ఫస్ట్ వీక్‌కే తీసేస్తామని అన్నారు. కానీ అదే థియేటర్లో చివరకు సిల్వర్ జూబ్లీ జరిగింది. అలానే ఈ సినిమా కూడా గొప్ప విజయాన్ని సాధించి, దసరా ధమాకాగా నిలుస్తుంది. సోమవారం నైట్ షోలు కూడా ఫుల్స్ అయ్యాయి' అని లగడపాటి శ్రీధర్ చెప్పారు.

కాండ్రేగుల నాయుడు మాట్లాడుతూ, 'రెండు వందల థియేటర్లలో మా మూవీని రిలీజ్ చేశాం. ఇంత మంచి ఆదరణ లభిస్తున్న ఈ సినిమాకి కాకుండా ఇతర భాషల చిత్రాలకు థియేటర్లను ఇస్తున్నారు. మా సినిమాకి చాలా చోట్ల హౌస్ ఫుల్స్ పడుతున్నాయి. మేం మంచి మూవీని తీశాం. మా చిత్రానికి ఇంకా థియేటర్లు ఇవ్వాలని డిస్ట్రిబ్యూటర్లను కోరుతున్నాను' అని తెలిపారు.

# 2 వారాలు ముందుగానే..

నరేష్ వీకే, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, రాజ్ వెడ్స్ రాంబాయి ఫేమ్ అఖిల్ ఉద్దెమారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా 'క్రేజీ కల్యాణం'. యారో సినిమాస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం. 2గా బూసం జగన్ మోహన్ రెడ్డి నిర్మించారు. బద్రప్ప గాజుల దర్శకుడు.

ఈ నెల 30న ఈ సినిమా రిలీజ్ కావాల్సి ఉండగా రెండు వారాల ముందుగానే ఈనెల 16వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఈ కొత్త రిలీజ్ డేట్ ను మేకర్స్ మంగళవారం అనౌన్స్ చేశారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ తోనే మూవీ లవర్స్ దృష్టిని బాగా ఆకర్షించింది. ఈ చిత్రంలోని లిరికల్ సాంగ్స్ కూడా చాట్ బస్టర్స్ అయ్యాయి. యూత్ తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్ లోనూ ఈ సినిమాపై మంచి అంచనాలు ఉన్నాయి. 'ఆద్యంతం వైవిధ్యభరితంగా సాగే సినిమా ఇది. ఇది మామూలు కళ్యాణం కాదు.. క్రేజీ కళ్యాణం అని ప్రేక్షకులందరూ ప్రశంసించేలా ఉంటుంది' అని మేకర్స్ తెలిపారు.



ఈ సినిమాకి ఆర్ట్ డైరెక్టర్ - సాయి కదిర, ప్రొడక్షన్ డిజైనర్ - శ్రీపాల్ మాచర్ల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ - అఖిల్ సాయి శ్రీమూర్తి, లిరిక్స్ - గోరటి వెంకన్న, చైతన్య ప్రసాద్, కాసర్ల శ్యామ్, ఎడిటర్ - శ్రావణ్ కటికనేని, డీవోపీ - శ్యామ్ దూపాటి, మ్యూజిక్ - సురేష్ బొబ్బిలి, స్క్రీన్ ప్లే - శ్రీనివాస రవీంద్ర (ఎంఎస్ఆర్), ప్రొడ్యూసర్ - బూసం జగన్ మెహన్ రెడ్డి, స్టోరీ, స్క్రీన్ ప్లే , డైలాగ్స్, డైరెక్షన్ - బద్రప్ప గాజుల.


This newspaper is Published and printed by NANDYALA NARSIMHA REDDY, From M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad, Near RTC Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, On behalf of Navatelangna Printers Private Limited, Edited by RAMPALLY RAMESH and Printed At M.H Bhavan, 1st Floor No.21/1, Azamabad, Near RTC Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State. PRGI REGD NO : TELTEL/2014/59462

# గ్రంథాలయాల గోస

## నిధుల పెండింగ్‌తో కష్టతరమవుతున్న నిర్వహణ

**దాతలు ఇస్తేనే కొత్త బుక్కులు కొనుగోలు చేసేది** | **సిబ్బందికి మూడు నెలలుగా నిలిచిన వేతనాలు** | **నియామకాలు లేక ఉన్న వారిపై పనిభారం**

**నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి**

గ్రంథాలయాలు.. జ్ఞాన సమూపార్జనకు నిలయాలు. సమాజాన్ని చైతన్యవంతం చేసే 'ఆలయాలు'. అంతటి ప్రాధాన్యత ఉన్న గ్రంథాలయాలు నిధుల సమస్యలతో సతమతమవుతున్నాయి. వాటికి రావాల్సిన కాంటిజెన్స్ నిధులు విడుదల కాకపోవడంతో నిర్వహణ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. కొత్త పుస్తకాలు సైతం కొనుగోలు చేయలేని పరిస్థితి నెలకొంది. ఎవరైనా దాతలు ముందుకొచ్చి కొనుగోలు చేసి ఇస్తేనే కొత్త పుస్తకాలు వస్తున్నాయి తప్పా.. పాఠకుల అవసరాలకు తగ్గట్టు కొనుగోలు చేసే పరిస్థితి లేకుండా పోయింది. ఆఖరికి రోజువారి వార్తా పత్రికలకు సైతం బిల్లులు చెల్లించలేక.. సదరు ఏజెన్సీలను బతిమిలాడుతూ పేపర్లు వేయిస్తున్నారు. దీనికి తోడు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు, పార్ట్ టైం వర్కర్‌లకు, హెల్పర్‌లకు మూడు నుంచి నాలుగు నెలలుగా వేతనాలు అందడం లేదు. ప్రస్తుతం బతుకమ్మ, దసరా, దీపావళి పండుగలు రానుండగా అందరితో కలిసి వేడుకలు నిర్వహించుకోలేని పరిస్థితి నెలకొందని వారు వాపోతున్నారు. ఏండ్ల నుంచి పని చేస్తున్నా అరకొర వేతనమే ఉన్నా.. అవి కూడా సకాలంలో రాకపోవడంతో కుటుంబ పోషణ కోసం వడ్డీలకు అప్పులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు.

గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిజామాబాద్‌లో జిల్లా కేంద్ర గ్రంథాలయంతో పాటు 24 శాఖలు ఉన్నాయి. కామారెడ్డిలో జిల్లా కేంద్రంతో పాటు 18 శాఖలు ఉన్నాయి. ఇరు జిల్లా కేంద్రాల్లో ఉన్న ప్రధాన బ్రాంచ్‌లకు రెగ్యూలర్‌గా 220 నుంచి 250 మంది పాఠకులు, పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు వస్తున్నారు. నిజామాబాద్ జిల్లాలో ఉన్న శాఖల నిర్వహణకు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది వేతనాలకు కలిపి నెలకు సుమారు రూ.8 నుంచి 9 లక్షలు, కామారెడ్డిలో సుమారు రూ.5 లక్షల వరకు ప్రతినెలా కాంటింజెన్స్ నిధులు విడుదల చేయాల్సి ఉన్నా పెండింగ్‌లో పెడుతున్నారు. ఫలితంగా పేపర్ బిల్లులతో పాటు కరెంట్, వాటర్ బిల్లుల చెల్లింపులు నిలిచిపోయాయి. దీంతో పాటు ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి సైతం వేతనాలు పెండింగ్ పడుతున్నాయి. ప్రస్తుతం హెల్పర్‌కు రూ.14 వేలు, రికార్డు అసిస్టెంట్‌కు రూ.16,500, పార్ట్ టైం వర్కర్‌కు రూ.16 వేలు, గ్రంథపాలకులకు నెలకు రూ.19000 వేతనం ఉంది. ఔట్ సోర్సింగ్ కింద ఏండ్లుగా పని చేస్తున్నా వేతనాలు పెరగకపోగా.. అవి కూడా సక్రమంగా రాకపోవడంతో సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే బిల్లులు మంజూరు చేసి తమకు వేతనాలు చెల్లించేలా ప్రభుత్వం చొరవ చూపాలని సిబ్బంది కోరుతున్నారు.

**1988 నాటివే.. కొత్త నియామకాల్లేవ్**

గ్రంథాలయాల్లో కొత్త నియామకాలు లేక ఉన్న వారిపైనే అదనపు పని భారం పడుతుంది. 1988లో చేపట్టిన నియామకాలు తప్పా.. మళ్లీ చేపట్టిన దాఖలాలు లేవు. మధ్యలో కారుణ్య నియామకాలు, బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేశారే తప్పా.. పూర్తిస్థాయిలో నియామకాలు చేపట్టకపోవడం గమనార్హం. కామారెడ్డి జిల్లాలో మొత్తం 53 మంది సిబ్బంది ఉండాల్సి ఉండగా.. ప్రస్తుతం 11 మంది రెగ్యూలర్ ఉద్యోగులు మాత్రమే ఉన్నారు. మరో 20 మంది ఔట్ సోర్సింగ్ సిబ్బంది పని చేస్తున్నారు. కామారెడ్డి 31 పోస్టులు మంజూరు ఉండగా.. ప్రస్తుతం ఏడుగురు మాత్రమే రెగ్యూలర్ సిబ్బంది ఉండగా.. మరో 12 మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ఉన్నారు. నియామకాలు లేకపోవడంతో ఉన్న వారికే అదనపు శాఖలకు ఇన్‌చార్జ్‌గా కేటాయిస్తుండటంతో తీవ్ర పనిభారంతో సతమతమవుతున్నారు. 8 గంటల పాటు గ్రంథాలయాలు తెరవాల్సి ఉండగా.. కామారెడ్డిలో ఉద్యోగ అభ్యర్థుల అవసరాల రీత్యా ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు కొనసాగుతుంది.

**సెస్సూ పెండింగే..**

గ్రంథాలయాలకు 'సెస్' ప్రధాన ఆదాయ వనరు. ట్యాక్స్‌ల రూపంలో ప్రజల నుంచి వసూలు చేసే ప్రతి రూపాయి మీద గ్రంథాలయానికి 8 పైసలు జీపీలతో పాటు మున్సిపాలిటీలు అందజేయాల్సి ఉంటుంది. కామారెడ్డి జిల్లాలో సుమారు రూ.2.27 కోట్ల సెస్ రావాల్సి ఉండగా.. కలెక్టర్ ప్రత్యేక చొరవతో ఇటీవల రూ.98 లక్షలు వసూలు కాగా.. వాటి చెక్ క్లియరెన్స్ ఇంకా పెండింగ్‌లోనే ఉంది.

**కొత్త పుస్తకాలు అందుబాటులో ఉంచాలి : సమత. పీజీ, బీఎడ్. కామారెడ్డి**

గ్రూప్స్ కోసం ప్రిపేర్ అయ్యేందుకు కొన్ని నెలలుగా గ్రంథాలయానికి వస్తున్నా. ఇక్కడ వసతులు బాగున్నాయి. కానీ తీవ్ర పోటీ ఉంటుంది. ముందు వచ్చిన వారికే చైర్‌లు ఉంటున్నాయి. ఇంకా కొన్ని కుర్చీలు వేయించాలి. పోటీ పరీక్షల కోసం సిద్ధమవుతున్న వారికి ఇంకా కొత్త పుస్తకాలు అందుబాటులో ఉంటే బాగుంటుంది. దాతల సహకారంతో ఇక్కడ వసతులు కల్పిస్తున్నారు.



# లైంగిక దాడి నిందితులను బహిష్కరించండి

**కార్నెల్ యూనివర్సిటీ విద్యార్థుల భారీ ర్యాలీ**
**బాధితురాలికి సంఘీభావం**

**ఇథాకా (న్యూయార్క్) :** సామూహిక అత్యాచారానికి గురైన సహ విద్యార్థినికి సంఘీభావం తెలుపుతూ, రేపిస్టులపై ఐవీ లీగ్ పాఠశాల కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కార్నెల్ విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థులు సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థినిపై జరిగిన లైంగిక వేధింపుల ఘటన అమెరికాలో తీవ్ర సంచలనం కలిగించింది. ఘటనపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని, క్యాంపస్‌లో జరిగే లైంగిక దాడులన్నింటికీ ఒకే విధమైన శిక్షలు విధించాలని, లైంగిక హింస-వేధింపుల ఫిర్యాదుల విషయంలో ఎలా స్పందించాలనే దానిపై క్యాంపస్ పోలీసులకు మెరుగైన శిక్షణ ఇవ్వాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. కార్నెల్ వర్సిటీ అధ్యక్షుడు మైఖెల్ కోట్లికాఫ్, పాలనా యంత్రాంగంలోని ఇతర సభ్యులు తమ పదవులకు రాజీనామా చేయాలని కూడా వారు పట్టుపట్టారు. వీరి విధానాలు క్యాంపస్‌లో 'అత్యాచార సంస్కృతి'ని కొనసాగించాయని మండిపడ్డారు. సామూహిక అత్యాచార ఘటనతో సంబంధం ఉన్న ఏ విద్యార్థినైనా బహిష్కరించాల్సిందేనని, వారి డిగ్రీలను కూడా రద్దు చేయాలని నినాదాలు చేశారు. ఈ ప్రదర్శనలో వందలాది మంది విద్యార్థులు, అధ్యాపకులు, సామాజిక కార్యకర్తలు పాల్గన్నారు. 'ఒకే పోరాటం...ఒకే యుద్ధం', 'న్యాయం లేకుంటే శాంతి లేదు' అంటూ నినాదాలు చేస్తూ ప్రాంగణంలో కలియదిరిగారు. 'జేన్ డోకు న్యాయం చేయాలి', 'మేము బాధితుల పక్షాన నిలబడతాం', 'ఊరడింపు మాటలు కాదు...జైలు శిక్షలు కావాలి' అని రాసి ఉన్న ప్లకార్డులు ధరించారు.



ఘటనతో సంబంధమున్న క్యాంపస్ ఫ్రాటర్నిటీ సభ్యులపై సరైన విచారణ జరిపి వారిని శిక్షించడంలో విశ్వవిద్యాలయం విఫలమైందని బాధితురాలైన జేన్ డో (పేరు మార్చడం జరిగింది) ఆరోపించారు. 2024 అక్టోబరులో ఫ్రాటర్నిటీకి చెందిన అనేక మంది సభ్యులు తనకు మత్తుమందులు, మద్యం ఇచ్చి స్పృహ కోల్పోయిన తర్వాత లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆమె తెలిపారు. ఈ మేరకు బాధితురాలు గత నెలలో ఓ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఘటన జరిగిన సమ యంలో ఆమె వయసు 20 సంవత్సరాలు. ఏడుగురు ఫ్రాటర్నిటీ సభ్యులతో పాటు ఫ్రాటర్నిటీ ఛాప్టర్, స్థానిక బార్, తాను చదువుతున్న పాఠశాలను, దాని విశ్వవిద్యాలయాన్ని ఆమె తన దావాలో ప్రతివాదు లుగా చేర్చారు. సంఘటన జరిగిన కొన్ని వారాల తర్వాత బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో యూనివర్సిటీ అధికారులు అంతర్గత విచారణ జరిపించారు. దర్యాప్తు సంస్థలు కూడా విచారణను చేపట్టాయి. అయితే ఈ కేసులో క్రిమినల్ అభి యోగాలు మోపేందుకు స్థానిక ప్రాసిక్యూటర్ నిరా కరించారు. విచారణ నివేదికపై తాను తీసుకున్న చర్యలను కార్నెల్ సమర్థించుకుంది. ఛాప్టర్‌ను మూసి వేసింది. ఫ్రాటర్నిటీ సభ్యులపై బహిష్కరణ వేటు వేసింది. ఆంక్షలతో పాటు పలు క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. కాగా ఆరోపణలు ఎదుర్కొం టున్న వారు తాము నిరపరాధులమని చెప్పారు. పరస్పర అంగీకారంతోనే లైంగిక చర్య జరిగిందని కొందరు తెలిపారు. కాగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి యూనివర్సిటీ పాలకులు శిక్షలను తగ్గించుకునే అవ కాశాన్ని కల్పించడాన్ని బాధితురాలు తప్పు పట్టారు. దావా వేసినప్పటి నుంచి తమకు బెదిరింపులు వస్తున్నా యని బాధితురాలు, ఆమె న్యాయవాది చెప్పారు.

# సీఎం కార్యాలయంపై సీబీఐ దర్యాప్తు

## పంజాబ్ ప్రభుత్వ పిటిషన్ విచారణకు సుప్రీం అంగీకారం

**న్యూఢిల్లీ :** పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కార్యాలయంపై వచ్చిన అవినీతి ఆరోపణలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడానికి సిబిఐని ఆదేశిస్తూ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు జారీ చేయడంపై పంజాబ్ ప్రభుత్వం వేసిన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించడానికి సుప్రీం కోర్టు మంగళవారం అంగీకరించింది. ఈ ఉత్తర్వులు సమాఖ్యవాదం మౌలిక సూత్రాలనే ఉల్లంఘి స్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాదులు వికాస్ సింగ్, షాదాన్ ఫరాసత్‌లు పేర్కొన్నారు. త్వరలో పంజాబ్‌లో ఎన్నికలు జరగనున్నాయని, ఈ నేపథ్యంలో ఆరోపణలపై దర్యాప్తునకు సీబీఐని ఆదేశించారని చెప్పారు. బదిలీలు తదితరాల వంటి పాలనాపరమైన అంశాలకు సంబంధించి ఆరోపణలు వచ్చాయని కానీ హైకోర్టు మాత్రం క్రిమినల్ కేసును నమోదు చేయాలని సోమవారం ఆదేశించిందని చెప్పారు. రాష్ట్రంలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ తరహాకేసులు బనాయించబడ్డాయన్నారు. పైగా సమాఖ్య వ్యవస్థ మౌలిక సూత్రమే ఉల్లంఘిం చబడిందని పేర్కొన్నారు.దీనిపై చీఫ్ జస్టిస్ సూర్య కాంత్ స్పందిస్తూ, రాబోయే 24గంటల్లో ఈ కేసును విచారించడానికి కోర్టు ప్రయత్నిస్తుందని చెప్పారు. లేదా కచ్చితంగా 8వ తేదీన విచారి స్తామని చెప్పారు.బదిలీలు, పోస్టింగ్‌ల్లోఅవినీతి, విధాన పరమైన అవకతవకలు, టెండర్ల కోసం నగదు, ఇతరత్రా తీవ్రమైన అంశాలకు సంబంధిం చి ఆప్ ప్రభుత్వంతో సంబంధాలున్న వ్యక్తులపై, ప్రభుత్వ ఉద్యోగులపై ఇడి ఆరోపణలు చేసింది. దీనిపై దాఖలైన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యంపై విచారణ జరిపిన డివిజన్ బెంచ్ , మొత్తంగా ఈ అంశంపై పారదర్శకమైన, సమగ్ర దర్యాప్తు అవసరమని అభిప్రాయపడింది.




# అదనపు డీసీపీ బాధ్యతకు బ్రేక్

**లైంగిక వేధింపుల ఆరోపణలే కారణం**
**ఢిల్లీ ప్రభుత్వం నిర్ణయం**
**మహిళా జర్నలిస్టుల ఫిర్యాదులపై నేర విభాగం విచారణ**



**న్యూఢిల్లీ :** జంతర్‌మంతర్‌లో అక్టోబర్ 3న జరిగిన నిరసన సందర్భంగా మహిళా జర్నలిస్టును లైంగికంగా వేధించారన్న ఆరోప ణలు ఎదుర్కొంటున్న ఢిల్లీ ఏసీపీ వివేక్ భగత్‌కు అప్పగించిన అదనపు డీసీపీ ప్రమోషన్‌ను ప్రభుత్వం నిలిపివేసింది. ఆరోపణలపై పూర్తిస్థాయి విచారణ జరిగి, అది సంతృప్తికరంగా ముగిసే వరకు ఆ బాధ్యతలు స్వీకరిం చబోనని భగత్ స్వయంగా కోరినట్టు ఢిల్లీ ప్రభుత్వం తెలిపింది. ప్రస్తుత బాధ్య తలతో అదనపు డీసీపీగా నియమించిన 12 మంది 'డానిప్స్' అధికారుల్లో భగత్ కూడా ఉన్నారు. అయితే ఆయన అభ్యర్థన మేరకు అక్టోబర్ 5న జారీ చేసిన ఉత్తర్వులను సవరించి, మిగిలిన 11 మంది అధికారులకు మాత్రమే అదనపు బాధ్యతలు కొనసాగించనున్నట్టు ప్రభుత్వం వెల్లడించింది.

**మహిళా జర్నలిస్టుల ఫిర్యాదులు**

అక్టోబర్ 3న ఎన్నికల సంఘం పనితీరు, ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ, సీఈసీపై ఆరోపణల నేపథ్యంలో జంతర్‌మంతర్‌లో జరిగిన నిరసన సందర్భంగా ముగ్గురు మహిళా జర్నలిస్టులు ఢిల్లీ పోలీసు అధికారులపై లైంగిక వేధింపుల ఆరోపణలు చేశారు. వారి ఫిర్యాదులను ఢిల్లీ పోలీసులు స్వీకరించి, నిష్పక్షపాత విచారణ కోసం నేర విభాగానికి పంపారు. ఈ ఆరోపణలపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ పలువురు స్వతంత్ర జర్నలిస్టులు పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్ ఎదుట కూడా నిరసన చేపట్టారు.

# ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డికి బెయిల్

**షరతులతో ఉప్పరపల్లి కోర్టు మంజూరు**



**హైదరాబాద్ :** లైంగిక వేధింపుల కేసులో అరెస్టైన ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డికి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. రూ.25 వేల చొప్పున 2 పూచీకత్తులు సమర్పించాలని, ప్రతి ఆదివారం పోలీసుల ఎదుట విచారణకు హాజరుకావాలని న్యాయమూర్తి బెయిల్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 67 రోజుల తర్వాత ఉప్పరపల్లి కోర్టు మంగళవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.

**అసలేం జరిగిందంటే?**

హైదరాబాద్లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీలో మహిళా ట్రైనీ ఐపీఎస్పై లైంగిక వేధింపులు, బ్లాక్మెయిలింగ్కు పాల్పడ్డారనే ఆరోపణలపై ఉదయ్ కృష్ణారెడ్డిపై జులై 18న అత్తాపూర్ పోలీసుస్టేషన్లో కేసు నమోదైంది. తనకు ఉదయ్ కృష్ణారెడ్డి అసభ్యకరమైన మెసేజ్లు పంపించాడని, తన సెల్ఫోన్ లాక్కొని పాస్వర్డ్ చెప్పాలని బెదిరించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో అత్తాపూర్ పోలీస్ స్టేషన్లో ఉదయ్పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. మరోవైపు తనపై వచ్చిన ఫిర్యాదులు, ఆరోపణలు అవాస్తవమంటూ ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి ఇన్స్టా వేదికగా పోస్టు చేశారు. చట్టంపై, న్యాయస్థానాలపై తనకు పూర్తిగా నమ్మకం ఉందని, న్యాయం గెలుస్తుందని అతడు పేర్కొన్నారు. అనంతరం మోతీనగర్లో ఉన్న బంధువుల నివాసానికి వచ్చిన ఉదయ్ కృష్ణారెడ్డి మద్యం సేవించి అపస్మారక స్థితికి వెళ్లాడు. కానీ అంతకు ముందు ఆత్మహత్యాయత్నం చేసి, ఆస్పత్రి పాలైనట్లుగా ప్రచారం జరిగింది. ఆస్పత్రిలో చికిత్స అనంతరం ఉదయ్, గత నెల 22వ తేదీన ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. కీలక పరిణామాల అనంతరం ఉదయ్ కృష్ణారెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ మహిళా భద్రత విభాగం డీసీపీ లావణ్య నేతృత్వంలో విచారణ జరిపారు. ఈ కేసులో అత్తాపూర్ పోలీసులు ఇప్పటికే వివిధ మార్గాల్లో కొన్ని ఆధారాలు, ఫోన్ ఛాటింగ్ వివరాలు సేకరించారు.

# అమ్మకాల కంటే కొత్త ఇండ్లే ఎక్కువ

**పెరుగుతున్న నిల్వల ఒత్తిడి**
**దేశంలో రియాల్టీ మందగమనం.. : నైట్‌ఫ్రాంక్ ఇండియా రిపోర్ట్**

**న్యూఢిల్లీ:** దేశీయ నివాస రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో అమ్మకాల వేగం మందగించింది. అమ్మకాల కంటే కొత్త ఇళ్ల సరఫరా ఎక్కువవుతుండటంతో ఇన్వెంటరీ (నిల్వల) ఒత్తిడి క్రమంగా పెరుగుతోంది. డిమాండ్ కంటే సరఫరా ఎక్కువగా ఉందని నైట్ ఫ్రాంక్ ఇండియా తాజా నివేదిక వెల్లడించింది. 2026 జనవరి–సెప్టెంబర్ మధ్య దేశంలోని ఎనిమిది ప్రధాన నగరాల్లో 2,58,238 ఇండ్లు అమ్ముడయ్యాయి. ఇదే సమయంలో డెవలపర్లు 2,79,899 కొత్త నివాసాలను మార్కెట్‌లోకి తీసుకొచ్చారు. అంటే అమ్మకాల కంటే దాదాపు 21,700 ఇండ్లు అధికంగా కొత్తగా మార్కెట్‌లోకి వచ్చాయి. కొత్త ప్రాజెక్టులు అమ్మకాల కంటే ఎక్కువగా ఉండటం వరుసగా 16వ త్రైమాసికంలోనూ కొనసాగడం మార్కెట్‌లో స్తబ్దతను సూచిస్తోంది. కొత్త ఇండ్ల అందుబాటు పెరగడంతో వాటిని విక్రయిం చడానికి పట్టే సమయం కూడా ఎక్కువవు తోంది. 2025 మూడో త్రైమాసికంలో ఒక ఇంటిని విక్రయిం చడానికి సగటున 5.8 త్రైమాసికాలు (ఏడాదిన్నర పైగా) పట్టగా.. 2026 మూడో త్రైమాసికానికి ఇది 6.1 త్రైమాసికాలకు పెరిగింది. వరుసగా నాలుగు త్రైమాసి కాలుగా ఇదే పరిస్థితి కొనసాగడం రియల్ ఎస్టేట్ రంగంలో ఆందోళనలు పెంచుతోంది. 2023 రెండో త్రైమాసికం తర్వాత ఇదే అత్యధిక ఎదురుచూపు కావడం విశేషం. జనవరి–సెప్టెంబర్ మధ్య కొత్త ఇండ్ల లాంచ్‌లు గత ఏడాదితో పోలిస్తే 4 శాతం పెరిగాయి. సెప్టెంబర్ త్రైమాసికంలో కొత్త ప్రాజెక్టుల కంటే అమ్మకాల వేగం తక్కువగా ఉండటంతో మార్కెట్‌లో అందుబాటులో ఉన్న ఇండ్ల నిల్వలు మరింత పెరిగే పరిస్థితి ఏర్పడింది. అయితే మందగమనం అన్ని నగరాల్లో ఒకేలా లేదని నైట్‌ఫ్రాంక్ తెలిపింది. ఢిల్లీ–ఎన్‌సిఆర్‌లో జనవరి–సెప్టెంబర్ మధ్య ఇండ్ల అమ్మకాలు 11 శాతం తగ్గి 35,574 యూనిట్లకు పడిపోయాయి.

ఎనిమిది ప్రధాన మార్కెట్లలో అమ్మకాలు తగ్గిన ఏకైక ప్రాంతం ఎన్‌సిఆర్ కావడం గమనార్హం. రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్ల మధ్య విలువైన ఇండ్ల అమ్మకాలు ఏకంగా 39 శాతం తగ్గి 4,033 యూనిట్లకు పరిమితమయ్యాయి. మరోవైపు ముంబయిలో అమ్మకాలు 1 శాతం, బెంగళూరులో 5 శాతం, కోల్‌కతాలో 4 శాతం, హైదరాబాద్‌లో 2 శాతం, అహ్మదాబాద్‌లో 2 శాతం పెరిగాయి. స్థూలంగా రూ.50 లక్షల లోపు ఇళ్ల అమ్మకాలు 14 శాతం తగ్గగా.. రూ.1–2 కోట్ల విభాగంలో 6.8 శాతం, రూ.2–5 కోట్ల విభాగంలో ఏకంగా 19.4 శాతం పెరుగుదల నమోదయ్యింది. దీంతో మొత్తం అమ్మకాల్లో రూ.1 కోటి పైబడిన ఇండ్ల వాటా 50 శాతం నుంచి 55 శాతానికి పెరిగింది.



**తగ్గని ఇండ్ల ధరలు..**

అమ్మకాలు నెమ్మదించినప్పటికీ ఇండ్ల ధరలు మాత్రం తగ్గలేదు. 2026 మూడో త్రైమాసికంలో అన్ని ప్రధాన మార్కెట్లలోనూ నివాస గృహాల ధరలు పెరిగాయి. ఎన్‌సిఆర్, బెంగళూరు మినహా చాలా నగరాల్లో ఏడాదికేడాదితో పోల్చితే ధరల పెరుగుదల 3–6 శాతం మధ్య ఉంది. ఎన్‌సిఆర్‌లో గురుగావ్ ధరలు 4 శాతం, నోయిడాలో 7 శాతం, గ్రేటర్ నోయిడాలో 11 శాతం, ఘాజియాబాద్‌లో 14 శాతం పెరిగాయి. రానున్న పండుగ సీజన్‌లో అమ్మకాలు పుంజుకుంటాయా, లేక కొత్త సరఫరా మరింత పెరిగి ఇన్వెంటరీ ఒత్తిడిని తీవ్రతరం చేస్తుందా అన్నది కీలకంగా మారింది. ఆర్‌బిఐ ప్రస్తుత భేటీలో వడ్డీ రేట్లపై తీసుకునే నిర్ణయాలు రియల్ ఎస్టేట్ డిమాండ్‌పై ప్రభావం చూపనుంది.

**బిజినెస్**




# ఎన్ఎస్ఈ షేర్ 9 శాతం పతనం..!

**ఐపీఓ ధర కంటే దిగువకు..**
**రూ.41,000 కోట్ల సంపద ఆవిరి**

**ముంబయి :** నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఇ) షేర్ లిస్టింగ్ రోజు నమోదైన లాభాలను కోల్పోయి ఐపిఒ ధర కంటే దిగువకు పడిపోయింది. సెప్టెంబర్ 24న రూ.1,785 ఐపిఒ ధరతో పోలిస్తే స్వల్ప లాభంతో రూ.1,800 వద్ద లిస్టయిన షేరు.. అదే రోజు రూ.1,878 గరిష్ఠాన్ని తాకింది. దీంతో ఎన్ఎస్ఇ మార్కెట్ విలువ రూ.4.64 లక్షల కోట్లకు చేరింది. అయితే ఆ తర్వాత అమ్మకాల ఒత్తిడి పెరగడంతో సోమవారం షేరు రూ.1,712 కనిష్ఠానికి పడిపోయింది. లిస్టింగ్ గరిష్ఠంతో పోలిస్తే దాదాపు 9 శాతం, ఐపిఒ ధరతో పోలిస్తే 4 శాతం నష్టపోయింది. షేరు పతనంతో ఎన్ఎస్ఇ గరిష్ఠ మార్కెట్ విలువ నుంచి దాదాపు రూ.41,000 కోట్ల సంపద ఆవిరైంది. ప్రస్తుతం సుమారు రూ.4.27 లక్షల కోట్ల మార్కెట్ విలువతో దేశంలోని అత్యంత విలువైన కంపెనీల జాబితాలో 12వ స్థానానికి పడిపోయింది.

మార్కెట్లకు చమురు ధరల ఊరట

అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గడం, బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్లతో దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజు లాభాల్లో ముగిశాయి. మంగళవారం సెన్సెక్స్ 685.34 పాయింట్లు పెరిగి 73,067.81కు చేరింది. నిఫ్టీ 220.35 పాయింట్లు లాభపడి 22,776.10 వద్ద ముగిసింది. రూపాయి విలువ డాలర్‌కు 96.43గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ చమురు ధర 98.64 డాలర్లుగా నమోదయ్యింది.

# సీడీకే గ్లోబల్ సీఈఓగా సుధాకర్ రామకృష్ణ



**హైదరాబాద్:** ఆటోమోటివ్ రిటైల్ సాఫ్ట్‌వేర్ సంస్థ సీడీకే గ్లోబల్ అధ్యక్షుడు, సిఇఒగా సుధాకర్ రామకృష్ణ నియమితులయ్యారు. అక్టోబర్ 5 నుంచి ఆయన ఈ బాధ్యతలు చేపట్టారు. క్లౌడ్, సైబర్ భద్రత, నెట్‌వర్కింగ్ రంగాల్లో సుధాకర్‌కు దశాబ్దాల అనుభవం ఉందని సంస్థ తెలిపింది.

## కార్పొరేట్ క్రెడిట్ నాణ్యత పటిష్ఠం : కేర్‌ఎడ్జ్

**న్యూఢిల్లీ :** భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, సరఫరా అంతరాయాలు, చమురు ధరల అస్థిరత ఉన్నప్పటికీ 2026-27 తొలి అర్ధభాగంలో భారత కంపెనీల రుణ చెల్లింపు సామర్థ్యం మెరుగుపడిందని కేర్‌ఎడ్జ్ ఓ రిపోర్ట్‌లో తెలిపింది. క్రిసిల్ క్రెడిట్ నిష్పత్తి 1.50 రెట్ల నుంచి 2.18 రెట్లకు, ఐసిఆర్ఏ నిష్పత్తి 3.2 రెట్లకు, కేర్‌ఎడ్జ్ నిష్పత్తి 3.95 రెట్లకు పెరిగాయని పేర్కొంది. దేశీయ డిమాండ్, ఎగుమతుల పునరుద్ధరణ, తక్కువ రుణభారం దీనికి దోహదపడ్డాయని కేర్‌ఎడ్జ్ రేటింగ్స్ చీఫ్ రేటింగ్ ఆఫీసర్ సచిన్ గుప్తా వెల్లడించారు. ఆటో అనుబంధ పరిశ్రమలు, టెక్స్‌టైల్స్, రియల్ ఎస్టేట్ వంటి రంగాలు మంచి వృద్ధిని కనబరచగా, చిన్న కమోడిటీ ట్రేడింగ్ సంస్థల్లో మాత్రం కొన్ని డౌన్‌గ్రేడ్లు నమోదయ్యాయని సీనియర్ డైరెక్టర్ రంజన్ శర్మ తెలిపారు.

## ఎలక్ట్రానిక్స్ మార్ట్ పండగ ఆఫర్

**హైదరాబాద్ :** ఎలక్ట్రానిక్స్ మార్ట్ ఇండియా అక్టోబర్ 11 నుంచి పండగ ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని బజాజ్ ఎలక్ట్రానిక్స్ దుకాణాల్లో కొనుగోలు చేసే వారికి రూ.1 కోటి నగదు, 20 మారుతి ఆల్టో కే10 కార్లు గెలుచుకునే అవకాశం కల్పించినట్లు పేర్కొంది. ఎల్ఈడీ టీవీలు, స్మార్ట్‌ఫోన్లు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, ఏసీలపై తగ్గింపు ధరలు, నగదు వెనక్కి చెల్లింపు, వడ్డీ లేని వాయిదా సదుపాయాలు అందుబాటులో ఉంటాయని తెలిపింది.

## ఏఐప్లస్ స్మార్ట్‌ఫోన్లపై ప్రత్యేక ధరలు

**హైదరాబాద్ :** ఏఐప్లస్ నోవా, పల్స్ సిరీస్ స్మార్ట్‌ఫోన్లపై ప్రత్యేక ధరలను ప్రకటించింది. పల్స్ 2, పల్స్ 2 ఎఫ్ఈ మోడళ్లు రూ.8,999 నుంచి, నోవా 2 5జీ రూ.11,999 నుంచి, నోవాఫ్లిప్ 5జీ ఫోల్డబుల్ ఫోన్ రూ.49,999కు లభించనున్నాయి. బ్యాంకు ఆఫర్లతో కూడిన ఈ ధరలు పరిమిత కాలం ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్‌లో అందుబాటులో ఉంటాయని సంస్థ తెలిపింది.



## స్కోడా కొత్త స్లావియా ఫేస్‌లిఫ్ట్ విడుదల

**న్యూఢిల్లీ:** స్కోడా ఆటో ఇండియా కొత్త స్లావియా ఫేస్‌లిఫ్ట్‌ను రూ.10 లక్షల ప్రారంభ ఎక్స్‌షోరూమ్ ధరతో మార్కెట్లోకి తీసుకొచ్చింది. గరిష్ఠ ధర రూ.18.84 లక్షలు. ఆరు వేరియంట్లలో లభించే ఈ కారులో 1.0 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్‌కు కొత్త 8-స్పీడ్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్, 360 డిగ్రీ కెమెరా, పెద్ద టచ్‌స్క్రీన్, రియర్ సీట్ మసాజ్ వంటి సదుపాయాలు ఉన్నాయి.

## మళ్లీ ట్రిలియనీర్‌గా ఎలన్‌మస్క్..

**వాషింగ్టన్ :** అంతరిక్ష పరిశోధన సంస్థ స్పేస్‌ఎక్స్ షేర్ల విలువ మళ్లీ పుంజుకోవడంతో టెస్లా సిఇఒ ఎలన్ మస్క్ నికర విలువ మరోసారి ట్రిలియన్ డాలర్ల మార్కును దాటింది. సోమవారం ముగిసిన మార్కెట్ విలువ ప్రకారం ఆయన సంపద 1.046 ట్రిలియన్ డాలర్ల(దాదాపు రూ.96 లక్షల కోట్లు)కు చేరినట్లు ఫోర్బ్స్ అంచనా వేసింది. గత జూన్‌లో స్పేస్‌ఎక్స్ ఐపిఒ తర్వాత పదమూడు అంకెల సంపద కలిగిన తొలి వ్యక్తిగా ఎలన్ మస్క్ చారిత్రక రికార్డు సృష్టించారు. అయితే ఆ తర్వాత స్పేస్‌ఎక్స్ షేర్ల ధర కొంత తగ్గడంతో ఆయన సంపద క్షీణించింది. సోమవారం ఒక్కరోజే దాదాపు 8 శాతం పెరగడంతో మస్క్ సంపద మళ్లీ ట్రిలియన్ డాలర్ల మైలురాయిని దాటిందని ఫోర్బ్స్ పేర్కొంది. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ 371 బిలియన్ డాలర్లతో రెండో స్థానంలో, గూగుల్ సహ వ్యవస్థాపకుడు లారీ పేజ్ 284 బిలియన్ డాలర్లతో మూడో స్థానంలో నిలిచారని ఫోర్బ్స్ వెల్లడించింది. ఎలన్ మస్క్ సంపదలో ఎక్కువ భాగం స్పేస్‌ఎక్స్, టెస్లా కంపెనీలలోని వాటాలపైనే ఆధారపడి ఉంటుంది.

## సీఈసీపై ఇండియా కూటమి తప్పుడు ప్రచారం

**బీజేపీ అధ్యక్షులు రాంచందర్‌రావు**

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎన్నికల సంఘంపై ఇండియా కూటమి తప్పుడు ప్రచారం చేస్తున్నదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్‌రావు విమర్శించారు. ఫారమ్-6, ఫారమ్-7లను ఏదో భూతంలా చూపిస్తూ ఓట్లు తొలగిస్తున్నారనే అపోహలను సృష్టిస్తున్నదని తెలిపారు. ఫారమ్-6 అనేది ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఉపయోగించే ప్రక్రియ మాత్రమే... దీనిపై రాహుల్ గాంధీ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికల సంఘం ఫారమ్-6, ఫారమ్-7 అంశాలపై ఇప్పటికే స్పష్టమైన, వివరణాత్మక ఆదేశాలిచ్చిందన్నారు. ముగ్గురు ఎన్నికల కమిషనర్ల సమ్మతి లేకుండా కీలక నిర్ణయాలు తీసుకున్నారనే ప్రచారం పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు. 2025 జూన్ 24న బీహార్‌లో చేపట్టిన సర్ ప్రక్రియ ఎన్నికల సంఘం ఏకగ్రీవ నిర్ణయంతోనే జరిగిందన్నారు. సర్‌పై ఎన్నికల సంఘం తీసుకున్న ఏకగ్రీవ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు కూడా సమర్థించిందని గుర్తు చేశారు. ఎన్నికల సంఘంలో ముగ్గురు కలిసి నిర్ణయం తీసుకోలేదంటూ రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని చెప్పారు. 2.8 కోట్ల మంది మరణించిన వారి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించాలని కాంగ్రెస్ నేతలు అంటున్నారా... మరి చనిపోయిన వారి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించాలా? వద్దా? సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## నేడు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్నాతకోత్సవం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 27వ స్నాతకోత్సవం బుధ వారం ఉదయం జూబ్లీ హిల్స్ లోని యూని వర్సిటీ క్యాంపస్ భవనం వెంకట్రామ్ ఆడిటోరియంలో జరగనుందని రిజిస్ట్రార్ డా. ఎల్విజే రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ స్నాతకోత్సవానికి రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ ఛాన్సలర్ శివ్ ప్రతాప్ శుక్లా ముఖ్య అతిథిగా హాజరై ఎం.ఫిల్, పీహెచ్.డీ పట్టాలు, బంగారు పతకాలు, బుక్ ప్రైజ్ లను ప్రదానం చేయనున్నట్టు పేర్కొన్నారు. న్యాక్ మాజీ డైరెక్టర్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.ఎస్. ప్రసాద్ స్నాతకోత్సవ ప్రసంగం చేయనున్నట్టు తెలిపారు. స్నాతకోత్సవంలో ప్రముఖ చిత్ర నిర్మాత, రచయిత, నటులు బి. నరసింగరావుకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయనున్నట్టు వెల్లడించారు.స్నాతకోత్సవంలో ప్రభుత్వ అధికారులు, ఉన్నత విద్యాసంస్థల అధికారులు, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న వివిధ విశ్వవిద్యాలయాల వైస్-ఛాన్సలర్లు, విశ్వ విద్యాలయ భాగస్వాములు, డైరెక్టర్లు హాజరు కానున్నారు. స్నాతకోత్సవంలో మొత్తం 36,145 మంది విద్యార్థులకు డిగ్రీ/పీజీ/డిప్లొమా/సర్టిఫికెట్లు కోర్సుల్లో పట్టాలు ప్రదానం చేయనున్నట్టు పేర్కొన్నారు. స్నాతకోత్సవంలో 38 బంగారు పతకాలు, 23 మంది పరిశోధక విద్యార్థులకు పిహెచ్.డి, ఒకరికి ఎం.ఫిల్ డిగ్రీ ప్రదానం చేయను న్నారు. ఈ స్నాతకోత్సవంలో 26 మంది పురుష ఖైదీలు, ఒక మహిళా ఖైదీతో సహా మొత్తం 27 మంది (చెర్లపల్లి సెంట్రల్ జైలు, రాజమండ్రి సెంట్రల్ జైలు, కడప సెంట్రల్ జైలు నుండి) డిగ్రీలు అందుకోనున్నారు. స్నాతకోత్సవానికి వచ్చే విద్యార్థులకు జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్, పెద్దమ్మగుడి మెట్రో స్టేషన్లు , జర్నలిస్ట్ కాలనీ బస్సు స్టాప్ నుంచి ఉచిత రవాణా సౌకర్యం కల్పించినట్టు తెలిపారు.

## మైక్రో ఎకనామిక్స్.. విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకం

**ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి**

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మైక్రో ఎకనామిక్స్ పుస్తకం విద్యార్థులకు ఉపయోగపడుతుందని తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్ లోని మండలి కార్యాలయంలో ఆయన రాజేంద్రనగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామ రవీంద్ర రెడ్డి రచించిన మైక్రో ఎకనామిక్స్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అలాంటి పుస్తకాలు మరిన్ని రచించి తన సేవలను కొనసాగించాలని రచయితను ప్రోత్సహించారు. ప్రస్తుత పాఠ్యప్రణాళికలో సాంకేతికతను సమన్వయం చేసేందుకు మండలి చేపడుతున్న వినూత్న చర్యలను అధ్యయనం చేయాలని రచయితకు సూచించారు. తెలంగాణలోని బీఏ ప్రథమ సంవత్సరం, ప్రథమ సెమిస్టర్ విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని ఈ పుస్తకాన్ని ప్రత్యేకంగా రూపొందించినట్టు సామ రవీందర్ రెడ్డి తెలిపారు. మైక్రో ఎకనామిక్స్ ప్రాథమిక సూత్రాలను అర్థం చేసుకోవాలనుకునే ఇతర విద్యార్థులకు కూడా ఈ పుస్తకం ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు.

## హూతీలతో సౌదీకి ముప్పు

**రంగంలోకి పాక్, తుర్కియే**

**ముక్కా రక్షణ కూటమి కీలక నిర్ణయం**



జిద్దా : యెమెన్‌లోని హూతీల దాడులతో సౌదీ అరేబియాలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఈ నేపథ్యంలో సౌదీకి మద్దతుగా పాకిస్తాన్, తుర్కియే నేరుగా రంగంలోకి దిగేందుకు సిద్ధమయ్యాయి. మూడు దేశాలు కలిసి ఏర్పాటు చేసిన ముక్కా రక్షణ కూటమి కీలక నిర్ణయం తీసుకుంది. సౌదీ అరేబియాకు అవసరమైన సైనిక బలగాలు, రక్షణ సామర్థ్యాలను వేగంగా మోహరించాలని నిర్ణయించింది. దీంతో ఇప్పటివరకు ఒప్పందం స్థాయిలో ఉన్న కూటమి, ఇప్పుడు ఆచరణలోకి వెళ్లే దిశగా అడుగులు వేసింది.

**అత్యవసర సమావేశం**

సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లో సోమవారం ముక్కా రక్షణ కూటమికి చెందిన ప్రత్యేకాత్మక రాజకీయ, రక్షణ కమిటీ అత్యవసరంగా సమావేశమైంది. సౌదీ ఎదుర్కొంటున్న భద్రతా ముప్పులు, ఇటీవలి దాడులపై ఇందులో చర్చించారు. పాకిస్తాన్ తరఫున ఉప ప్రధాని ఇషాక్ దార్, రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్, ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ సమావేశానికి హాజరయ్యారు. సమావేశం అనంతరం విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో కీలక నిర్ణయాలను వెల్లడించారు.

# కరెంట్ 'బ్రేక్‌డౌన్'



## విద్యుత్‌రంగంపై ఎల్‌నినో పిడుగు

**40-45 శాతం మేర అధిక విద్యుత్ డిమాండ్**

**సరఫరా చేసే వేళల్లో ఫీడర్‌లపై ఒత్తిడితో బ్రేక్‌డౌన్**

**ముందుకొస్తున్న లోవోల్టేజ్ సమస్యలు**

**సరిపడా సిబ్బంది లేక.. మరమ్మతులు ఆలస్యం**

**కరెంట్ కోతలతో రోడ్డెక్కుతున్న రైతులు**

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా విద్యుత్ కనెక్షన్‌లు**

| కేటగిరి | నిజామాబాద్ | కామారెడ్డి |
|---|---|---|
| వ్యవసాయ మీటర్‌లు | 1,91,463 | 1,18,952 |
| గృహ వినియోగం | 5,57,611 | 2,85,527 |
| కమర్షియల్, ఇండస్ట్రీలు | 1,01,875 | 49,111 |
| మొత్తం కనెక్షన్‌లు | 8,68,219 | 4,53,590 |

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఎల్‌నినో ఎఫెక్ట్.. ఒక్కో రంగంపై తన ప్రభావం చూపుతోంది. ఇది వరకే వర్షాభావ పరిస్థితులతో పలు చోట్ల పంటలు ఎండిపోతున్న పరిస్థితి నెలకొనగా.. 37 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో భూగర్భ జలాలు సైతం అడుగంటుతున్నాయి. ఒక వైపు ఉక్కపోత నుంచి ఉపశమనం పొందేందుకు, మరో వైపు బోరుమోటార్లతో పంటను కాపాడుకునేందుకు 'విద్యుత్'పై ఆధారపడటంతో క్రమంగా డిమాండ్ పెరగసాగింది. సాధారణంగా కేటాయించిన కోటా కంటే 40 నుంచి 45 శాతం వరకు అధికంగా సరఫరా చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో ఫీడర్‌లపై లోడ్ పెరిగి బ్రేక్‌డౌన్, లో వోల్టేజ్ సమస్యలు తలెత్తుతున్నాయి. దీంతో కరెంట్ సరఫరాలో కోతలు పడుతుండటంతో వెనువెంటనే మరమ్మతులు చేసేందుకు సరిపడా సిబ్బంది లేక పనులు ఆలస్యం అవుతున్నాయి. ఫలితంగా రైతులు రోడ్డెక్కుతున్నారు. పంట చివరి దశలో నీరు ఇవ్వలేకపోతే ఎల్‌నినోను తట్టుకొని ఇప్పటి వరకు గట్టెక్కించిన పంట ఎండిపోయే ప్రమాదం నెలకొందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

గతేడాది ఆర్థిక సంవత్సరంలో వినియోగించిన విద్యుత్‌కు అనుగుణంగా తర్వాత సంవత్సరానికి విద్యుత్ సరఫరా చేసేందుకు గాను విద్యుత్ ఉత్పత్తి సంస్థలతో ఒప్పందం కుదుర్చుకొని దాని ప్రకారం సరఫరా చేస్తుంటారు. ఆ లెక్కన నిజామాబాద్ జిల్లాకు ప్రస్తుతం 6.40 మిలియన్ యూనిట్(ఎంయూ)లు సరఫరా చేసేందుకు కోటా కేటాయించారు. కానీ ఎల్‌నినో ప్రభావంతో డిమాండ్ పెరిగిపోగా ప్రస్తుతం 10.707 ఎంయూ సరఫరా చేస్తున్నారు. అదే విధంగా కామారెడ్డి జిల్లాకు రోజు వారి కోటా 3.87 ఎంయూ కేటాయించగా.. 7.24 ఎంయూ, 7.118 ఎంయూ సరఫరా కొనసాగుతుంది. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా కేటాయించిన కోటా కంటే అధిక డిమాండ్ నెలకొనడం, డిమాండ్‌కు తగ్గట్టు ఉత్పత్తి కాని సమయంలో గ్రిడ్‌ల మీద తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంటుంది.

**సరిపడా సిబ్బంది లేక మరమ్మతులు ఆలస్యం**

ప్రస్తుతం భూగర్భ జలాలు సైతం తగ్గడంతో.. బోరుమోటార్లు నీటిని ఎత్తిపోసేందుకు సాధారణం కంటే 10 శాతం అదనంగా విద్యుత్‌ను వినియోగిస్తుండటంతో కూడా డిమాండ్ అమాంతంగా పెరిగిపోతుంది. ఈ క్రమంలో ఫీడర్‌లపై లోడ్ అధికంగా పడటంతో విద్యుత్ సరఫరాల్లో కొన్ని చోట్ల సమస్యలు తలెత్తుతున్నాయి. దీంతో పాటు లో వోల్టేజీ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. వీటిని సరి చేసేందుకు గాను ప్రస్తుతం సరిపడా సిబ్బంది లేక మరమ్మతులు ఆలస్యం అవుతున్నాయి. ఈ క్రమంలో కరెంట్ కోతలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నిజామాబాద్ జిల్లాకు ఫీల్డ్ సిబ్బంది 1709 పోస్టులు మంజూరు కాగా 456 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రధానంగా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండే జూనియర్ లైన్‌మెన్ పోస్టులు 274కు గాను ఏకంగా 244 ఖాళీలు ఉండటం గమనార్హం. ఇంజనీర్ పోస్టులు 19 ఖాళీలు ఉన్నాయి. కామారెడ్డి జిల్లాలో ఫీల్డ్ సిబ్బందిలో 261 ఖాళీలు, సబ్ స్టేషన్ ఆపరేటర్ పోస్టుల్లో 130 ఖాళీలు ఆరేండ్లుగా వెక్కిరిస్తున్నాయి. సిబ్బందిని నియమించి, డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరా అయ్యేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే ఎల్‌నినోను తట్టుకొని ఇప్పటి వరకు కాపాడుకుంటూ వచ్చిన పంటలు.. చివరి దశలో కరెంట్ లేక నీరు అందించకుంటే ఎండిపోయే ప్రమాదం ఉందని ఆవేదన చెందుతున్నారు.



### ఎప్పటికప్పుడు రెస్పాండ్ అవుతున్నాం



జిల్లాకు కేటాయించిన కోటా కంటే అదనంగా నెలకొన్న డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరా చేస్తున్నాం. ఎక్కడైనా ఓవర్ లోడ్‌తో ఫీడర్ బ్రేక్‌డౌన్ అయిన సమయంలో వెంటనే స్పందిస్తున్నాం. సదరు ఫీడర్ పరిధిలో సరఫరా నిలిచినపోయిన సమయానికి అనుగుణంగా అదనపు సమయం రైతులకు విద్యుత్ సరఫరా చేస్తున్నాం. గృహ వినియోగదారులు కరెంట్ వృథాను అరికట్టాలి. అవసరం మేరకే ఉపయోగించుకోవాలి.

**- ఈ.సాలియ, ఎస్ఈ, టీజీఎన్‌పీడీసీఎల్, కామారెడ్డి**

### టైమ్‌కి కరెంట్ రావట్లే

ఒక వైపు వర్షాలు లేవు. ఇంకోవైపు టైమ్‌కి కరెంట్ కూడా వస్తలేదు. పత్తి, వరి ప్రస్తుతం చేతికి వచ్చే దశలో ఉన్నాయి. ఈ సమయంలో కరెంట్ ఇవ్వకపోతే ఇన్ని రోజులు పడ్డ కష్టానికి ఫలితం ఉండదు. సరిగ్గా కరెంట్ సరఫరా చేయట్లేదని ఆందోళన చేస్తే ఇప్పుడు మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 వరకు, అర్ధరాత్రి 12 నుంచి ఉదయం 6 వరకు ఇస్తున్నారు. పంటలు చేతికి వచ్చే వరకు సరిగ్గా కరెంట్ సరఫరా చేయాలి.

**- తానాజీ, పెద్దకొడప్‌గల్, కామారెడ్డి**

# రేవంతుద్దీన్ కాదు.. అబద్ధాలుద్దీన్

**ముఖ్యమంత్రి సభలో తిట్లు తప్ప చేసిందేమీ లేదు**

**కేటీఆర్ నియోజకవర్గంలో మౌలిక వసతుల లేమి**

**రాజన్న ఆలయంలో కాంక్రీట్‌కు బదులు కృష్ణశిలతో నిర్మాణాలు చేపట్టాలి**

**నర్మాల లింక్ ప్రాజెక్టును తక్షణమే పూర్తి చేయాలి**

**కొనుక్కుంటారో.. అడుక్కుంటారో.. 24 గంటల విద్యుత్ ఇవ్వాల్సిందే : టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత**




నవతెలంగాణ - వేములవాడ

''ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిరిసిల్ల పర్యటనలో తిట్లు తప్ప నిధులు ఇవ్వలేదు.. ఆయన రేవంతుద్దీన్ కాదు.. అబద్ధాలుద్దీన్.. 'యువ సామ్రాట్' కేటీఆర్ సైతం తన నియోజకవర్గాన్ని గాలికొదిలేశారు'' అని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. కొనుగోలు చేస్తారో.. అడుక్కుంటారో తెలియదు.. నవంబర్ నెలాఖరు వరకు రైతులకు 24 గంటల విద్యుత్ ఇవ్వాల్సిందే అని డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో ఆమె మీడియాతో మాట్లాడారు.

రాజన్న ఆలయంలో కోడెలకు సరైన ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు అందకపోవడం, మరణించిన అనంతరం శాస్త్రోక్తంగా అంత్యక్రియలు నిర్వహించకపోవడం బాధాకరమన్నారు. ఈ అంశంపై కేంద్ర మంత్రి, ఎంపీ బండి సంజయ్ స్పందించాలని డిమాండ్ చేశారు. రాజన్న ఆలయాభివృద్ధికి ఉన్న రూ.250 కోట్ల నిధులతో కాంక్రీట్ నిర్మాణాలు కాకుండా, ఆగమశాస్త్ర సంప్రదాయాలకు అనుగుణంగా కృష్ణశిలతో శాశ్వత నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. రాజన్న చెరువు దుర్గంధాన్ని తొలగించి, అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మించాలని అన్నారు. రూ.5 కోట్లతో నిర్మించిన మార్కెట్లను వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

బోరుబావులపై ఆధారపడిన సిరిసిల్ల జిల్లా రైతులకు విద్యుత్ కోతలు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. మిడ్‌మానేరు-అప్పర్ మానేరు నర్మాల లింక్ ప్రాజెక్టును తక్షణమే పూర్తి చేసి 1.10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని, లేనిపక్షంలో పాదయాత్రలు, సైకిల్ యాత్రలు చేపడతామని హెచ్చరించారు. రుద్రంగి రిజర్వాయర్ (0.5 టీఎంసీలు), ధూమ్‌పేట వరద కాలువ ఆధారిత లిఫ్ట్ పనులను వేగవంతం చేయాలని కోరారు. సెస్‌ను ఎన్పీడీసీఎల్‌లో విలీనం చేసి రైతులకు అన్యాయం చేశారని విమర్శించారు. సెస్‌లో జరిగిన రూ.32 కోట్ల అవినీతి, ఎన్నికల ముందు జరిగిన అగ్నిప్రమాద ఘటనపై సిట్టింగ్ జడ్జితో స్వతంత్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. గల్ఫ్‌లో మరణించిన 112 మంది కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలన్నారు. నేరళ్ల బాధితులకు 3 ఎకరాల భూమి, ఉద్యోగం, రూ. కోటి పరిహారం ఇవ్వాలని, సిరిసిల్ల ఎస్పీ దీనిపై శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు.

కొత్త అక్రిడిటేషన్ నిబంధనలతో జర్నలిస్టుల గొంతు నొక్కాలని చూస్తున్నారని, ఉర్దూ మీడియాను చిన్నచూపు చూడొద్దని అన్నారు. వేములవాడ, సిరిసిల్ల జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. బీడీ కార్మికుల కోసం కేటాయించిన 15 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణం ఎక్కడ ఆగిందో ప్రభుత్వం చెప్పాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి సెగ్మెంట్‌లోనూ ప్రధాన రాజకీయ పార్టీలకు టీఆర్ఎస్ గట్టి పోటీ ఇస్తుందని చెప్పారు.

**కేటీఆర్ నియోజకవర్గంలోనూ మౌలిక వసతుల లేమి**

సిరిసిల్ల నియోజకవర్గంలో మాజీ మంత్రి కేటీఆర్ వైఫల్యాలను కవిత ఎండగట్టారు. కేటీఆర్‌ను 'యువ సామ్రాట్'గా చెప్పుకునేవారు, ఆయన నియోజక వర్గంలోని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కాలేజీలో ల్యాబ్‌లు లేక విద్యార్థులు జగిత్యాలకు వెళ్లాల్సిన పరిస్థితిపై ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. మెడికల్ కాలేజీలో ఒకే గదిలో 16 మంది విద్యార్థులు ఉంటున్నారని, 140 మంది విద్యార్థినులకు ఒకే వాటర్ ఫిల్టర్ ఉంచడం, అర్ధరాత్రి బస్సు సౌకర్యం లేక ఆటోల్లో వెళ్లాల్సి రావడం సిగ్గుచేటన్నారు. సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సంకపల్లి సుమలత శర్మ, నియోజకవర్గ ఇన్‌చార్జి ఎమ్‌డి అబ్దుల్ మజీద్, జిల్లా నాయకులు మల్లేష్ యాదవ్, ఉమ్మడి జిల్లా ముఖ్య నాయకులు ఉన్నారు.



# ప్రజలపై ఇంత నిర్బంధం ఎందుకు?

**పోలాస సుధాకర్ మృతదేహాన్ని చూసేందుకు వెళ్లకుండా ఎమ్మెల్యేను అడ్డుకున్న పోలీసులు**

నవతెలంగాణ-భీంగల్

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలోని భీంగల్ పోలీస్ స్టేషన్‌లో పొలాస సుధాకర్ అనే వ్యక్తి సోమవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే. అయితే సుమారు 90 శాతం కాలిన గాయాలతో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఆయన మంగళవారం ఉదయం మృతిచెందాడు. పోలాస సుధాకర్ మృతదేహానికి నివాళులర్పించేందుకు బయలుదేరిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డిని పోలీసులు హైదరాబాద్‌లోని ఆయన నివాసం వద్ద ముందస్తుగా అడ్డుకున్నారు. భీంగల్ రానివ్వకుండా తనను అడ్డుకున్న పోలీసులను ఉద్దేశించి వేముల ప్రశాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "చనిపోయిన మనిషిని కడసారి చూడటానికి కూడా వెళ్లనివ్వరా? కనీసం చివరి చూపు చూసి నివాళులర్పించేందుకు వెళ్లే అవకాశం కూడా లేదా?" అని ప్రశ్నించారు. ప్రజా పాలన అని చెప్పుకుంటున్న ప్రభుత్వం.. ఒక ప్రజాప్రతినిధిని తన ఇంటి నుంచి బయటకు వెళ్లనివ్వకుండా నిర్బంధించడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలాస సుధాకర్ ఏ రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తి కాదని, ఒక సాధారణ కుటుంబానికి చెందిన వ్యక్తిగా చిన్న టీ స్టాల్ నిర్వహించుకుంటూ జీవనం సాగించేవారని తెలిపారు. ఒక సామాన్య వ్యక్తి పోలీస్ స్టేషన్‌లో ఆత్మహత్యాయత్నం చేసి, తీవ్రంగా కాలిన గాయాలతో ప్రాణాలు కోల్పోయాడని అన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. తన నియోజకవర్గానికి చెందిన వ్యక్తి మృతి చెందడంతో కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతదేహానికి నివాళులర్పించేందుకు మాత్రమే తాను వెళ్తున్నానని అన్నారు. అయినప్పటికీ పోలీసులు తనను ఇంటి వద్దే అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. చనిపోయిన వ్యక్తిని కడసారి చూపు కూడా దక్కకుండా అడ్డుకోవడం ఏం పాలన అని, ప్రజా పాలన పేరుతో ఇంత నిర్బంధం ఎందుకు అని, ఒక సాధారణ వ్యక్తి మృతిపై సానుభూతి వ్యక్తం చేయడానికి కూడా ప్రజాప్రతినిధికి స్వేచ్ఛ లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పోలాస సుధాకర్ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటనకు దారితీసిన పరిస్థితులపై ప్రభుత్వం నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# ఉద్యోగాలు కోల్పోయిన ఆర్టీసీ కార్మికులకు భరోసా

**సీఎం ప్రజావాణిలో 196 దరఖాస్తుల స్వీకరణ : స్టేట్ ఇన్‌చార్జ్ గద్వాల విజయలక్ష్మి**

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో మంగళవారం నిర్వహించిన 259వ సీఎం ప్రజావాణి కార్యక్రమంలో 13 గ్రూపులు, 348 మంది ద్వారా 196 దరఖాస్తులు అందాయి. ఈ మేరకు ప్రజావాణి స్టేట్ ఇన్‌చార్జ్, ప్రణాళికా సంఘం వైస్ చైర్‌పర్సన్ గద్వాల విజయలక్ష్మి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రెవెన్యూ శాఖకు 67, బీసీ సంక్షేమ శాఖకు 24, మున్సిపల్ శాఖకు 26, ఇతర శాఖలకు 79 దరఖాస్తులను స్వీకరించామని వివరించారు. సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించామని తెలిపారు. ఆర్టీసీలో వివిధ కారణాలతో ఉద్యోగాలు కోల్పోయిన కార్మికులు ప్రజావాణికి వచ్చి విధుల్లోకి చేర్చుకునేలా చర్యలు తీసుకోవాలని సీఎం ప్రజావాణిలో కోరారని తెలిపారు. రవాణా శాఖ మంత్రి సహా ఆర్టీసీ ఎండీతో మాట్లాడి సహాయం చేస్తామని భరోసా ఇచ్చామని పేర్కొన్నారు. ఇప్పటికే 317 మందికి ఆర్టీసీలో ఉద్యోగాలు కోల్పోయిన కార్మికులు తిరిగి విధుల్లో చేరే విధంగా చర్యలు తీసుకున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ నోడల్ అధికారి కె విద్యాసాగర్, డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏసీపీ ఉమేందర్, ఎన్ఆర్ఐ సలహా మండలి వైస్ చైర్మెన్ మంద భీంరెడ్డి, సభ్యులు స్వదేశ్ పరికిపండ్ల, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్వల్పంగా తగ్గిన ఏసీ మిర్చి ధర

**అన్నదాత నిరాశ**

**తక్కువగా జెండా పాట**



నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఖమ్మం వ్యవసాయ మార్కెట్ రీజియన్ పరిధిలోనే అతిపెద్ద వాణిజ్య కేంద్రంగా వెలుగొందుతోంది. ప్రతిరోజూ వేలాది మంది రైతులు తమ రక్తాన్ని చెమటగా మార్చి పండించిన మిర్చి, పత్తి పంటలను ఇక్కడికి తరలిస్తుంటారు. మార్కెట్‌లో మంగళవారం జరిగిన వేలం పాటల్లో ఏసీ మిర్చి క్వింటాలుపై రూ.100 మేర తగ్గడంతో రైతులు తీవ్ర నిరాశకు గురయ్యారు. అటు నాన్ ఏసీ మిర్చి ధర మాత్రం ఎలాంటి మార్పు లేకుండా స్థిరంగా కొనసాగుతోంది. నాణ్యమైన పంటను మార్కెట్‌కు తెచ్చినా ఆశించిన స్థాయిలో గిట్టుబాటు ధర లభించకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ఏసీ మిర్చి ధర క్వింటాలుకు రూ. 22,400 గా నమోదు కాగా, నాన్ ఏసీ మిర్చి ధర క్వింటాలుకు రూ. 16,400 గా స్థిరపడింది. అలాగే కొత్త పత్తి ధర క్వింటాలుకు జెండాపాట ప్రకారం రూ. 8,400 గా పలుకినట్టు మార్కెట్ కమిటీ అధికారులు వెల్లడించారు. సోమవారం మార్కెట్ ధరలతో పోల్చి చూస్తే ఏసీ మిర్చి కొత్త ధరలు క్వింటాలుకు రూ. 100 చొప్పున తగ్గాయి. అయితే నాన్ ఏసీ మిర్చి ధర స్థిరంగా కొనసాగడం ఒక్కటే కొంతవరకు ఊరట కలిగిస్తోంది. క్వింటాలుపై రూ.100 తగ్గడం అనేది చిన్న అంశంగా అనిపించినా.. ఎకరాల కొద్దీ విస్తీర్ణంలో వేల రూపాయల పెట్టుబడి పెట్టి, టన్నుల కొద్దీ దిగుబడిని మార్కెట్‌కు తీసుకొచ్చే రైతుకు ఈ స్వల్ప తగ్గుదల కూడా నష్టాల భారాన్ని పెంచుతుంది. ఇటీవల కాలంలో విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. దీనికి తోడు కూలీల ఖర్చులు, రవాణా చార్జీలు, యంత్రాల అద్దెలు రైతు నడుము విరుస్తున్నాయి. ఎకరా మిర్చి లేదా పత్తి సాగు చేయడానికి లక్షల రూపాయల పెట్టుబడి అవుతుండగా, పంట చేతికి వచ్చే సమయంలో మార్కెట్‌లో ధరలు మందగించడం కష్టజీవులను తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెడుతోంది.

కోల్డ్ స్టోరేజీల్లో మిర్చిని దాచుకోవడానికి రైతులు నెలకు వేలాది రూపాయలు అద్దెలు చెల్లిస్తుంటారు. నాణ్యత తగ్గకుండా కాపాడుకుంటూ, మంచి ధర వచ్చాక అమ్ముకుందామని భావించే వారికి, మార్కెట్లో ధరలు తగ్గడం తలకు మించిన భారమవుతుంది. క్వింటాలుకు రూ. 22,400 లభించడం సాంకేతికంగా మంచి ధరే అయినప్పటికీ, నిల్వ ఖర్చులు, వడ్డీ భారాన్ని పరిగణనలోకి తీసుకుంటే రైతుకు మిగిలే నికర లాభం చాలా స్వల్పంగా ఉంటోంది. నాన్ ఏసీ మిర్చి క్వింటాకు రూ. 16,400 వద్ద స్థిరంగా ఉన్నప్పటికీ, పెరుగుతున్న పెట్టుబడి వ్యయంతో పోలిస్తే ఇది మరింత పెరిగితే తప్ప రైతుకు పూర్తి ఊరట లభించదు.

పత్తి విషయానికి వస్తే జెండాపాటలో రూ. 8,400 ధర నమోదు కావడం మార్కెట్ డిమాండ్‌ను సూచిస్తున్నప్పటికీ, రూ. 100 కోత పడటం రైతుల అసంతృప్తికి కారణమైంది. వాతావరణ మార్పులు, అకాల వర్షాలు, పురుగుల తాకిడి వంటి ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుని పంటను మార్కెట్‌కు తీసుకురావడమే ఒక పెద్ద సాహసం. అటువంటి పరిస్థితుల్లో వ్యాపారులు కొనుగోలు సమయంలో తేమ శాతం, నాణ్యత నెపంతో ధరలు తగ్గించడం అన్నదాతలను మరింత కుంగదీస్తోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తి, మిర్చికి ఉండే డిమాండ్ ఆధారంగా ఇక్కడ ధర నిర్ణయం జరుగుతుందని మార్కెట్ నిపుణులు చెబుతున్నప్పటికీ, అంతర్గతంగా స్థానిక వ్యాపారుల సిండికేట్ కూడా ధరలను ప్రభావితం చేస్తోందనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వం, మార్కెట్ కమిటీలు తక్షణమే స్పందించి రైతు ప్రయోజనాలను పరిరక్షించాల్సిన బాధ్యత ఉందని రైతులు, రైతు సంఘాలు అంటున్నాయి. మార్కెట్‌లో జెండాపాట వేలం ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా చూడటంతో పాటు, ఏకపక్షంగా ధరలు తగ్గకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాయి.